తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-1-2019 శనివారం సంపుటి : 24 సంచిక : 337 పేజీలు :16 వెల : 6.50

రాఫెల్‌పై లోక్‌సభలో రచ్చ..రచ్చ


శుక్రవారం లోక్‌సభలో రాఫెల్‌పై వివరణ ఇస్తున్న రక్షణ మంత్రి సీతారామన్

బోఫోర్స్ కాంగ్రెస్‌ను ముంచింది..

రాఫెల్ మోడీని పెంచుతుంది..

- రక్షణమంత్రి నిర్మలా సీతారామన్

నా ప్రశ్నలకు జవాబు దాటవేస్తున్నారు

మేం అధికారంలోకి వస్తే.. రాఫెల్ డీల్‌పై విచారణ జరిపిస్తాం

- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్

2లో


లోక్‌సభలో రాహుల్

బోరు 'జారితే' నీటికి ఫీజులే!



జూన్ 1 నుంచి వసూలుకు కేంద్రం నిర్ణయం

కామిరెడ్డి నాగిరెడ్డి, భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త, జనవరి 4: భూగర్భ జలాల వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 'రుసుముల' చెల్లింపు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రాంతాలనుబట్టి, భూగర్భ జలాల పరిస్థితులనుబట్టి ఈ రుసుములు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఈ ఏడాది జూన్ నెల 1 నుంచే అమలులోకి తీసుకువస్తున్నారు. దేశంలో అనేక ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టంపడిపోతూ ఆందోళనకర పరిస్థితులు ఏర్పడుతుండటం, అవసరాలకు మించి భూగర్భ జలాలను వినియోగిస్తూ చేయడంవంటి వాటిని నివారించేందుకు 'సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ' ఇటీవల కొన్ని నూతన నిబంధనలు అమలులోకి తెచ్చింది. ఈ నిబంధనల ప్రకారం ఇకనుంచి భూగర్భజలాలు వినియోగించేకునేందుకు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగాఅనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. సెంట్రల్ గ్రౌండ్‌వాటర్‌బోర్డ్, రాష్ట్రాల భూగర్భ జలాల విభాగాలతో కలిసి సంయుక్తంగా దేశంలోని 6,584 ప్రాంతాల్లో 2013 సంవత్సరంలో భూగర్భ జలాల స్థితిగతులను పరిశీలించింది. ఈ పరిశీలనలో దేశంలో వివిధ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆందోళనకర స్థాయిలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, విచ్చలవిడిగా వినియోగించడమే దీనికి కారణమని గుర్తించారు. పరిశీలన జరిపిన 6,584 ప్రాంతాల్లో దాదాపు 40 శాతం ప్రాంతాలు భూగర్భ జలాల మట్టంపడిపోతూ ఆందోళనకరంగా మారాయని ప్రభుత్వం గుర్తించింది. దేశంలో పరిశీలన జరిగిన ప్రాంతాల్లో 4,520 ప్రాంతాలు సాధారణ స్థాయిలో ఉండగా, 681 ప్రదేశాల్లో 'సెమీ క్రిటికల్ (ఆందోళనకరంగా)', మరో 253ప్రదేశాల్లో 'సెమీక్రిటికల్ (ప్రమాదకర స్థాయిలో)', మిగిలిన 1,034 ప్రదేశాల్లో 'ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ (తీవ్ర ప్రమాదకర స్థాయిలో)' భూగర్భ జలాలున్నాయని గుర్తించారు. దేశంలోనే తమిళనాడు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల తర్వాత ఐదు, ఆరు స్థానాలలో ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలలోకూడా పరిస్థితులు దిగజారుతున్నాయని గుర్తించారు. తెలంగాణలో 443 ప్రదేశాలలో భూగర్భ జలాలను పరిశీలించగా, 74 చోట్ల ఆందోళనకరంగా, 12 చోట్ల ప్రమాదకరంగా, మరో 46 చోట్ల తీవ్ర ప్రమాదకర స్థాయిలలో భూగర్భ జలాలు దిగజారాయి. ఆంధ్రప్రదేశ్‌లో 670 ప్రదేశాల్లో పరిశీలన చేయగా, 54 చోట్ల ప్రమాదకరంగా, 17చోట్ల తీవ్ర ప్రమాదకరంగా, మరో 61చోట్ల అత్యంత ప్రమాదకరస్థాయిలో భూగర్భ జలాల వినియోగం ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితులలో భూగర్భ జలాలను కాపాడు ≫2

మంత్రులు లేరు, ఉద్యోగులు రారు!


◆ కళతప్పిన సచివాలయం ◆ తగ్గిన సందర్శకుల తాకిడి



హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పరిపాలనకు గుండెకాయలాంటి సచివాలయం కళ తప్పింది. మంత్రులు ఎవరూ లేకపోవడంతో అధికారులదే హాజరుకూడా తగ్గుముఖం పట్టింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగి దాదాపు నెల రోజులు అవుతున్నా మంత్రి మండలిని ఏర్పాటు చేయకపోవడంతో సచివాలయంలోని వారి పేషీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వస్తున్నా ఆయన చూడాల్సిన బాధ్యతలు ఎక్కువగా ఉండడంతో అన్నింటినీ పట్టించుకునే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో సచివాలయంలో పలువురు విధులు సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అడిగే వారు ఎవరూ లేకపోవడంతో ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో, అసలు వస్తారో లేదో అనేది సందిగ్ధమే అవుతోంది. సచివాలయంలో బయోమెట్రిక్ హాజరులేకపోవడంతో అధికారులు, ఉద్యోగులదే ఆడింది ఆట, పాడింది పాటగా తయారైంది. అధిక శాతం మంది సచివాలయానికి రాకుండా ఇతర వ్యాపకాలపై నిమగ్నమయ్యారు. ఫలితంగా రాష్ట్ర సచివాలయం రానురానూ తన ప్రాభవాన్ని కోల్పోతోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కెసిఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టిన తదుపరి హోంమంత్రిని మాత్రమే ఏర్పాటుచేశారు. మిగిలిన మంత్రి పదవులు ఎరికీ కేటాయించలేదు. దీంతో సచివాలయంలోని మంత్రుల పేషీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరోపక్క ఐఎఎస్ అధికారులు కొందరు అవసరాన్నిబట్టి సచివాలయానికి వస్తున్నారు. ప్రధానంగా చీఫ్ సెక్రటరీ సమావేశాలను నిర్వహించే సమయంలోనే అధికారులు వస్తున్నారు. మిగిలిన రోజుల్లో పలువురు దాదాపు రావడం తగ్గించేశారు. ఐఎఎస్‌లు అంతా ప్రగతిభవన్‌చుట్టూ తిరుగుతున్నారు. ఇక సచివాలయంలో కిందిస్థాయి సిబ్బంది సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్రటరీలు, డిప్యూటీ సెక్రటరీలతోపాటు, మిగిలిన ఉద్యోగుల్లో ఎక్కువమంది ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో వివిధ ప్రభుత్వ విభాగాల కార్యాలయాలు పూర్తిస్థాయిలో అధికారులు, ఉద్యోగులు రాకపోవడంతో అవి వెలవెలబోతున్నాయి. ఎవరైనా పనులమీద ఎప్పుడు వచ్చినా మీటింగ్‌కు వెళ్లారనే సమాధానం మాత్రమే వస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరికొందరు ఉద్యోగులు సహఉద్యోగులతో ముచ్చట్లు పెట్టుకుంటూ కాలక్షేపం చేయడం సర్వసాధారణమైంది. సచివాలయంలో నడుస్తున్న క్యాంటీన్ కూడా జనం ఎక్కువగా లేకపోవడంతో వెలవెలబోతోంది. క్యాంటీన్ వద్ద సందర్శకులకన్నా పోలీసు సిబ్బందే ఎక్కువగా కనిపిస్తున్నారు. మంత్రులు లేకపోవడం, కిందిస్థాయి అధికారులు, ఉద్యోగుల సమయ పాలనను పాటించకపోవడంతో సచివాలయానికి వచ్చే సందర్శకుల సంఖ్యకూడా గణనీయంగా తగ్గిపోయింది. ఎప్పుడూ సందర్శకులతో కళకళలాడిన సచివాలయం నేడు ఊసూరుమంటోంది. అటెండర్ మొదలుకుని ఉన్నతాధికారి వరకూ కార్యాలయాలకు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల నుండి ప్రజా సమస్యలను పరిష్కరించుకునే నిమిత్తం వచ్చే వారికి పనులు జరగడం లేదు. ఎప్పుడు వచ్చినా ఏ ఒక్క అధికారీ అందుబాటులో ఉండడం ≫2

6 నుంచి సిఎం కెసిఆర్ దుబాయ్ పర్యటన

హైదరాబాద్, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, జనవరి 2: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ 6న దుబాయ్ పర్యటనకు వెళ్లనున్నారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇటీవల దుబాయ్ పర్యటనచేసి వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు సిఎం కెసిఆర్ అధికారికంగా వెళ్లి అక్కడి నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు సాధించాలని భావిస్తున్నారు. యుఎఇలో జరిగే పెట్టుబడుల సదస్సుకు ఆయన హాజరవుతారని అంటున్నారు. ఆయన పర్యటన ≫2



అనుమానాస్పదంగా విద్యార్థిని మృతి


బిందు (ఫైల్)

ఆలేరు, జనవరి 4, ప్రభాతవార్త: అనుమానాస్పదంగా విద్యార్థిని మృతిచెందిన సంఘటన శుక్రవారం ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలోని బ్యాక్ టూ బ్యాక్ పోలిస్టిక్ అర్బన్ కేర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా తిరు మలగిరి ≫2

కొత్త పథకాలొద్దు

- ❑ పరిమితికి మించి ఖర్చుచేస్తే చర్యలు తీసుకుంటాం
- ❑ జిహెచ్ఎంసి, మున్సిపల్ కార్పొరేషన్లకు కోడ్ వర్తించదు



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇప్పటికే అమలులో ఉన్న పథకాలు యధావిధిగా కొనసాగుతాయనీ...కొత్త పథకాలు చేపట్టరాదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో కోడ్ వర్తించదని పేర్కొన్నారు. శుక్రవారం ఆయనిక్కడ పంచాయతీ ఎన్నికలపై జనరల్, వ్యయ పరిశీలకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలలో ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేయడం జరిగిందని చెప్పారు. సాధారణ, వ్యయ పరిశీలకులతో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణతో పాటు ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించామని చెప్పారు. సాధారణ, వ్యయ పరిశీలకులకు జిల్లాలు కేటాయించామని చెప్పారు. ప్రతీ జిల్లాకు పరిశీలకులను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా రిగ్గింగ్ జరిగితే రీపోలింగ్ జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. పరిమితికి మించి ఎన్నికలలో ఖర్చు చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత ఎన్నికలలో ఖర్చులు చూపెట్టని వారిని అనర్హులుగా ప్రకటించామని చెప్పారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ పంచాయతీలో పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. అదనపు బలగాలు కూడా అందుబాటులో ఉంటాయనీ, ఇప్పటివరకు ఒక్క కోడ్ ఉల్లంఘన కేసు కూడా నమోదు కాలేదని వెల్లడించారు. ఏ ఒక్క గ్రామ పంచాయతీలోనూ ఎన్నికలను నాయకుల ఒత్తిడితో ఏకగ్రీవం చేయరాదనీ, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలపై పరిశీలకులదే తుది నిర్ణయమనీ, రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, రేషన్‌డీలర్లుకూడా పోటీ చేయవచ్చని స్పష్టం చేశారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాలు ఆన్‌లైన్‌లో పెట్టడం జరిగిందన్నారు. ఓటర్లకు అవసరమైన ఫోటో ఓటర్ స్లిప్పులు పంచడానికి కూడా అవసరమైన చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వవాహనాలు, భవనాలు అధికారదుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో బ్యాలెట్ బాక్సులపై కూడా అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో ≫2

సంక్రాంతికి 4600 ప్రత్యేక బస్సులు

9 నుంచి 14వరకు టిఎస్ఆర్టీసీ ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నుంచి సొంతూర్లకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం టిఎస్ఆర్టీసీ 4600లకు పైగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించారు. ఈమేరకు ప్రత్యేక బస్సుల ఏర్పాటుపై శుక్రవారం ఎంజిబిఎస్‌లో టిఎస్ఆర్టీసీ, ఎపిఎస్ఆర్టీసీ ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. 9వ తేదీ నుంచి సంక్రాంతి పండుగకు వెళ్లే ప్రయాణీకుల సందడి మొదలుకానుంది. అదేరోజు నుంచే ప్రత్యేక బస్సులను ≫2

బోరు 'జారితే' నీటికి ఫీజులే!

≫ కునేందుకు, నీటి వినియోగానికిగాను కూడా నియంత్రించేందుకు నూతన నిబంధనలు రూపొందించి, అమలుచేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నిబంధనలలో భాగంగానే బోర్ల త్రవ్వకాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, అందుకుగాను నిర్దేశిత రుసుములు (ఫీజులు) చెల్లించేలా కఠినమైన విధానాలు అమలుచేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నిబంధనలు వచ్చే జూన్ ఇకటవ తేదీ నుంచి అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

పరిస్థితులనుబట్టి గుర్తించిన ప్రాంతాలవారీగా, పరిమాణాలవారీగా చెల్లించాల్సిన రుసుముల వివరాలివే

1. తాగునీరు, గృహావసరాలకోసం భూగర్భ జలాలను వినియోగించే వారిని మూడు కేటగిరీలుగా విభజించి రుసుములను ఖరారు చేశారు. నెలకు 25 క్యూబిక్ మీటర్లలోపు నీటిని వినియోగించేవారు ఎలాంటి రుసుములు చెల్లించనవసరం లేదు. 25 నుంచి 50 క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగించేవారు ప్రతి క్యూబిక్ మీటరు నీటికి రూ.1 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అదే 50 క్యూబిక్ మీటర్లకంటే మించి భూగర్భజలాలు వినియోగించుకునేవారుమాత్రం క్యూబిక్ మీటరుకు రూ.2 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ కేటగిరీలోనే ప్రభుత్వ నీటి సరఫరా వ్యవస్థలు, ప్రభుత్వ వసతుల కల్పన ప్రాజెక్టులలో ఈ భూగర్భ జలాల వినియోగానికి సంబంధించిమాత్రం నెలకు క్యూబిక్ మీటరుకు రూ. 50 పైసల చొప్పున చెల్లిస్తే సరిపోతుందని పేర్కొన్నారు.

2. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు సంబంధించిమాత్రం కాస్త అధికంగానే రుసుములను ఖరారు చేశారు. రోజుకు 50 క్యూబిక్ మీటర్లలోపు వినియోగానికి అనుమతులున్న యూనిట్లకు సంబంధించి ఖరారు చేసిన రుసుములిలా ఉన్నాయి. భూగర్భ జలాలు సాధారణ స్థితిలో ఉన్న ప్రాంతాల్లో రోజుకు 200 క్యూబిక్ మీటర్లలోపు నీటిని వినియోగించుకునేవారు ప్రతి క్యూబిక్ మీటరు నీటికి రోజుకు రూ.1 చొప్పున, రోజుకు 200 నుంచి 1000 క్యూబిక్ మీటర్ల లోపు రూ.2 చొప్పున, రోజుకు 1000 నుంచి 5000 క్యూబిక్ మీటర్ల లోపు రూ.3 చొప్పున, 5000 క్యూబిక్ మీటర్లకంటే మించి వినియోగించుకునే వారు రూ. 5 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం నిర్దేశించింది. సెమీ క్రిటికల్ ఈ రుసుములను వరుసగా రూ.2, 3, 5, 8గా నిర్ణయించారు. క్రిటికల్ ప్రాంతాల్లో వరుసగా రూ.4, 6, 8, 10గా నిర్ణయించారు. ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ ప్రాంతాల్లో వరుసగా రూ.6, 10, 16, 20గా నిర్ణయించారు.

3. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు సంబంధించి రోజుకు 50 క్యూబిక్ మీటర్లకు మించి వినియోగానికి అనుమతులున్న యూనిట్లకు సంబంధించి ఖరారుచేసిన రుసుములిలా ఉన్నాయి. భూగర్భ జలాలు సాధారణ స్థితిలో ఉన్న ప్రాంతాల్లో రోజుకు 200 క్యూబిక్ మీటర్లలోపు నీటిని వినియోగించేవారు ప్రతి క్యూబిక్ మీటరు నీటికి రోజుకు రూ.3 చొప్పున, రోజుకు 200 క్యూబిక్ మీటర్ల నుంచి 1000 క్యూబిక్ మీటర్ల లోపు వినియోగించుకునేవారు ప్రతి క్యూబిక్ మీటరు నీటికి రోజుకు రూ. 5 చొప్పున, 1000 నుంచి 5000 లోపు క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగించుకునేవారు ప్రతి క్యూబిక్ మీటరు నీటికి రోజుకు రూ.10 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇవే కేటగిరీలలో రుసుములను సెమీ క్రిటికల్ ప్రాంతాల్లో వరుసగా రూ.5, 10, 15, 20గా నిర్ణయించారు. క్రిటికల్ ప్రాంతాల్లో వరుసగా రూ.10, 20, 40, 60గా నిర్ణయించారు. ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ ప్రాంతాల్లోనైతే ఈ రుసుములను వరుసగా రూ.20, 40, 60, 100గా నిర్ణయించారు.

4. మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు సంబంధించి కూడా ప్రత్యేకంగా రుసుములను నిర్ణయించారు. ఇలాంటి ప్రాజెక్టుల విషయంలో సాధారణ స్థితి ఉన్న ప్రాంతాల్లో రోజుకు 200 క్యూబిక్ మీటర్ల లోపు నీటిని వినియోగించేవారు రూ. 1, 200 నుంచి 1000 లోపు క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగించే వారు రూ. 2, 1000 నుంచి 5000 క్యూబిక్ మీటర్ల లోపు నీటిని వినియోగించేవారు రూ. 2.50, 5000 క్యూబిక్ మీటర్ల పైగా నీటిని వినియోగించే వారు రూ.3 చెల్లించాల్సి ఉంటుంది. సెమీ క్రిటికల్ ప్రాంతాలలో ఇవే పరిమాణాలలో నీటి వినియోగానికి సంబంధించి రుసుములను వరుసగా రూ.2, 2.50, 3, 4గా నిర్ణయించారు. క్రిటికల్ ప్రాంతాల్లో వరుసగా రూ.3, 4, 5, 6గా నిర్ణయించారు. ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ ప్రాంతాల్లో వరుసగా రూ.4, 5, 6, 7గా నిర్ణయించారు.

అనుమానాస్పదంగా విద్యార్థిని మృతి

≫ (సాగర్)కి చెందిన కేతా వత్ బిందు(14) గత ఆరేళ్లుగా మందనపల్లిలోని బ్యాక్ టూ బ్యాక్ పొలిస్టిక్ అర్బన్ కేర్‌లో ఉంటూ ఆలేరులోని జెఎంజె పాఠశాలలో ప్రస్తుతం 9వ తరగతి చదువుతుందన్నారు. శుక్రవారం తెల్లవారు ఉదయం బాత్రూంలోకి వెళ్లి తిరిగి రాకపోవడంతో సహ విద్యార్థినిలు హోమ్ ఇన్‌ఛార్జ్ దేవదాసుకు తెలిపారు. బాత్రూం డోర్లు తెరిచిచూడగా అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించి జనగాం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనుమానాస్పదంగా కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ జె.వెంకట్‌రెడ్డి తెలిపారు.



తమ సస్పెన్షన్‌కు నిరసనగా పార్లమెంట్ వద్ద శుక్రవారం ప్రదర్శన జరుపుతున్న అన్నాడిఎంకె ఎంపీలు

నా ప్రశ్నలకు జవాబు దాటవేశారు: రాహుల్

న్యూఢిల్లీ, జనవరి 4: రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్తనాటకం ప్రారంబించారని, తాను లోక్‌సభలో రాఫెల్ డీల్‌పై వేసినప్రశ్నలకు ఏ ఒక్క దానికి సమాధానం ఇవ్వలేదని, తాను వేసిన ప్రశ్నలకు కేవలం ఔను, లేదా కాదు అని మాత్రమే సమాధానం కోరితే అవితప్ప మిగిలిన అనవసర ప్రసం గం అంతా చెప్పారని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాఫెల్ డీల్‌పై జరిగిన చర్చ లో పాల్గొన్న రాహుల్ తాను చర్చించిన అంశాలను మీడియాకకు వివరించారు. తాను వేసిన ప్రశ్నలకు రక్షణ మంత్రి పలాయనం చిత్తగించారని ఆరోపించారు. రాఫెల్ డీల్‌పై తాను వేసిన ఏ ఒక్క ప్రశ్నకు నిర్మలాసీతారామన్ సమాధానం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. చర్చను ముగిస్తూ తాను రెండేరెండుప్రవ్నలు వేసానని, సుదీర్ఘ సంప్రదింపుల తర్వాత ఎవరెవరు పాల్గొన్నారని, ఎయిర్‌ఫోర్స్ చీఫ్, రక్షణ మంత్రి, కార్యదర్శులు, ఎయిర్‌ఫోర్స్ అధికారులు వంటి వారున్నారని, ప్రధానమంత్రి ఈ డీల్‌పై బైపాస్ పర్జరీచేసినపుడు ఎయిర్‌ఫోర్స్ అధికారులు అభ్యంతరం వ్యక్తంచేసారన్నారు. ఈప్రశ్నలకు సమాధానం ఔనా కాదా అని కోరితే ఏ ఒక్కప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారనానరు. వీటికి జవాబు చెప్పాల్సిందిపోయి రక్షణమంత్రి డ్రామా ప్రారంబించారని, తనను అవమానించారని, తనను అబద్ధాలకోరుగా చిత్రించారని ఆరోపించారు. దేశ యువతనుద్దేశించి గాంధీ మాట్లాడుతూ రక్షణమంత్రి యువతనుసైతం తప్పుదోవ పట్టించారన్నారు. తాను అడిగిన సూటిప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా దాటవేసారన్నారు. ప్రధాన మంత్రి పార్లమెంటుకు రాలేదని, గోవాముఖ్యమంత్రి తన వద్ద రాఫెల్‌డీల్ ఫైలు ఉందని, పీఎం వద్దకు తెస్తానని చెపుతున్నారని, రక్షణమంత్రి మాత్రం రెండున్నరగంటల ప్రసంగంలో తన ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు ఇవ్వలేదని ఆరోపించారు. రాఫెల్‌డీల్‌పై తమ ప్రభుత్వం అధికారంలోనికివచ్చినతర్వాత సమగ్ర విచారణ జరిపిస్తామని వెల్లడించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ విడుదలచేఇన ప్రకటనలో రాఫెల్ ఒప్పందంపై రక్షణమంత్రిత్వశాఖ, న్యాయశాఖలు అభ్యంతరాలువ్యక్తం చేసినట్లు చెపుతున్న ఫైల్‌నోట్‌లను విడుదలచేసింది.

మంత్రులు లేరు, ఉద్యోగులు రారు!

≫ లేదన్న ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. సచివాలయం నిర్వహణపై తగిన శ్రద్ధ తీసుకోకపోవడంతో దొంగతనాలకు సైతం ఆస్కారం ఏర్పడుతోందనే భావన పలువురిలో నెలకొంది. ఈనేపథ్యంలోనే సచివాలయంలో దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్ సీ బ్లాక్ పక్కనే ఉండే డీ బ్లాక్‌లో ఇటీవల దొంగలు జనరేటర్ బ్యాటరీని ఎత్తుకెళ్లడం సంచలనం అయ్యింది. కాగా దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నందున వాటిని పారదర్శకంగా కొనసాగించడం కోసం సచివాలయ వ్యవస్థ పటిష్టంగా ఉండాల్సినా అందుకు విరుద్ధంగా పరిస్థితి ఉందనే చర్చ సాగుతోంది. నిత్యం సాయంత్రం 3 నుండి 5 గంటల వరకూ సచివాలయానికి వచ్చే సందర్శకుల కోసం అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాల్సి ఉన్నా అది ఎక్కడా అమలు కావడం లేదు. రాష్ట్ర స్థాయి అధికారులెవరూ కింది స్థాయి ప్రజాప్రతినిధులకు అందుబాటులో దొరకని పరిస్థితులు సమస్యలను మరింత జటిలం చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు సచివాలయానికి వచ్చినా అధికారులను కలుసుకోలేకపోతున్నారు. ఇక కిందిస్థాయి నుండి ఉన్నత స్థాయి వరకూ ప్రభుత్వంలో పనిచేసే ప్రతీ ఉద్యోగి విధి నిర్వహణ సమయాన్ని పాటించే విధంగా చూడాల్సిన సాధారణ పరిపాలన శాఖ కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని అంటున్నారు. అన్ని విభాగాల్లోనూ బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని గతంలో ఆదేశాలు ఇచ్చినా అవి పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. బయోమెట్రిక్ విధానం అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నేతల అభ్యంతరాల కారణంగా నిలిచిపోయింది. దీని ఫలితంగా ఉదయం సచివాలయానికి రావాల్సిన అధికారులు, ఉద్యోగులు మధ్యాహ్నం 12 గంటలు అయినా ఇంకా వస్తూనే ఉంటున్నారు. వీటన్నింటినీ పట్టించుకోకపోవడంతో రాష్ట్ర సచివాలయం పనితీరు అపహాస్యం పాలవుతోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

కొత్త పథకాలొద్దు

≫ పంచాయతీ రాజ్ కమిషనర్ నీతూ ప్రసాద్, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్‌కుమార్, ఎన్నికల పరిశీలకులైన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

నాగిరెడ్డితో సిఎస్, డిజిపి భేటీ

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఎన్నికలు జరిగే ప్రాంతాలలో శాంతిభద్రతలు, బడ్జెట్, రవాణా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది నియామకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, అదనపు డిజిపి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

వారం - వర్జ్యం

5-1-2019 శనివారం
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
మార్గశిరమాసం, మూల కార్తె, కృష్ణపక్షం
అమావాస్య పూర్తి
మూల మ. 03.08
వ. మ. 1.23-3.08
పున: వ. రా. 1.46-3.33
రా. ఉ. 9.00-10.30
యమ మ. 1.30-3.00

6 నుంచి సిఎం కెసిఆర్ దుబాయ్ పర్యటన

≫ 13 లోగా ముగించు కుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారని తెలిసింది. ఆయన వెంట అధికారుల బృందం కూడా వెళ్లనుందని తెలిసింది. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ముఖ్యకార్యదర్శి నర్సింగ్‌రావు, ఐటీ శాఖ కార్యదర్శి జయేశ్‌రంజన్, మున్సిపల్ శాఖ కార్యదర్శి అరవింద్‌కుమార్ తదితర అధికారులు ఉంటారు. వీరి పర్యటనకు సంబంధించి జిఏడి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వారి విధులను ఇతర అధికారులకు అప్పగించారు. సంక్రాంతి పండుగ తర్వాతనే కేబినెట్ విస్తరణ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ చేయాలని అనుకుంటున్నారు. అయితే ఆయన పర్యటన వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు.

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:186 DrawDate on:04/01/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 793840
2nd Prize Rs.7.000/- 35487
3rd Prize Rs.3.500/-
01507 13943 25015 36079 48542
67685 76651 86107 95260 99206
4th Prize Rs.200/-
0464 1215 1693 5330 5939 7154 7336
7356 8254 8747
5th Prize Rs.100/-
0264 1009 1378 4204 4488 5224 5439
8258 8863 9631
6th Prize Rs.50/-
0003 1651 3020 4755 6579 7833 9322
0075 2026 3235 4786 6631 7855 9491
0527 2057 3351 4917 6753 7956 9504
0575 2090 3375 4976 6800 7993 9506
0669 2135 3505 5214 6980 8112 9525
0673 2198 3509 5274 7130 8198 9547
0674 2350 3755 5281 7381 8245 9559
0738 2386 4045 5491 7386 8348 9576
0842 2398 4194 5547 7462 8496 9925
1069 2457 4239 5613 7590 8498 9948
1179 2512 4411 5616 7594 8548
1249 2803 4445 5834 7611 8841
1359 2822 4462 5964 7636 8862
1437 2853 4597 6109 7689 8904
1530 2936 4641 6475 7775 9261

KUIL SERIES
1st Prize Rs.50.000/- 633828
2nd Prize Rs.7.000/- 40453
3rd Prize Rs.3.500/-
02493 10763 11761 12647 26623
31472 39455 63809 70241 74120
4th Prize Rs.200/-
0009 0318 1107 1580 2729 4334 5165
7678 8380 9298
5th Prize Rs.100/-
0440 4376 5559 5982 7175 7482 8136
8284 9074 9473
6th Prize Rs.50/-
0064 1879 4444 5344 6646 7939 9285
0104 2310 4459 5622 6704 8023 9358
0463 2396 4482 5865 6719 8168 9433
0508 2431 4622 5904 7016 8219 9435
0793 2443 4688 5962 7023 8298 9534
0850 2569 4719 6195 7026 8434 9578
0985 3088 4728 6263 7039 8633 9581
1052 3218 4859 6306 7049 8749 9621
1123 3568 4892 6447 7093 8812 9709
1185 3634 5007 6464 7298 8830 9754
1191 3904 5090 6503 7526 8968
1583 4283 5137 6519 7603 9062
1603 4341 5189 6569 7627 9090
1758 4417 5249 6588 7777 9110
1763 4422 5288 6645 7844 9254

ROSA DEER GOLD FRIDAY
Draw No:186 DrawDate on:04/01/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 731477
2nd Prize Rs.7.000/- 35578
3rd Prize Rs.3.500/-
10340 22983 32254 55211 55998
57768 65987 75542 78990 79673
4th Prize Rs.200/-
0155 1877 2660 3128 3556 4276 7111
7433 8176 9112
5th Prize Rs.100/-
1789 1988 2645 3475 3656 4628 6285
6750 7667 7862
6th Prize Rs.50/-
0079 1457 2948 4801 5900 7018 8847
0149 1506 3016 4945 5909 7021 8909
0259 1579 3111 4947 5994 7233 9191
0352 1705 3213 4949 6198 7324 9250
0422 1727 3221 4980 6252 7370 9304
0447 1837 3364 5146 6389 7713 9413
0504 2049 3492 5177 6468 8103 9519
0543 2230 3712 5184 6580 8108 9857
0553 2248 3818 5287 6658 8128 9934
0751 2323 3827 5371 6662 8130 9983
0869 2520 4163 5414 6705 8161
0943 2585 4266 5467 6732 8605
1005 2774 4300 5610 6858 8676
1173 2784 4463 5665 6890 8766
1219 2791 4562 5755 6913 8798

DEER SERIES
1st Prize Rs.50.000/- 887927
2nd Prize Rs.7.000/- 07773
3rd Prize Rs.3.500/-
04509 09921 15390 46110 50008
63538 76622 77216 82493 94143
4th Prize Rs.200/-
2507 3478 4200 5571 5814 7946 9077
9515 9762 9840
5th Prize Rs.100/-
0345 2549 2690 2842 3387 3996 5955
7084 7197 7554
6th Prize Rs.50/-
0021 2630 3792 4901 6103 7566 9175
0248 2688 3825 4902 6153 7853 9277
0323 2707 3831 4910 6215 8042 9297
0435 2873 3872 4975 6216 8070 9300
0510 2926 3879 5218 6413 8146 9457
0564 2984 3952 5242 6528 8154 9554
0596 3109 4067 5362 6575 8207 9633
0841 3146 4281 5430 6742 8257 9827
0852 3261 4370 5484 6902 8316 9907
0871 3398 4391 5511 6912 8412 9908
1383 3424 4573 5636 6958 8507
1819 3529 4713 5663 7141 8743
1960 3563 4716 5824 7379 8807
1972 3708 4742 5848 7404 8876
2552 3759 4844 5917 7459 9143

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:186 DrawDate on:04/01/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 446368
2nd Prize Rs.7.000/- 09724
3rd Prize Rs.3.500/-
12726 16242 19611 21298 22335
26315 34536 63333 64318 72757
4th Prize Rs.200/-
1402 2577 3037 3365 4061 5574 7389
7501 8364 9893
5th Prize Rs.100/-
2451 2733 2753 2927 3507 4168 6021
8069 9040 9544
6th Prize Rs.50/-
0164 1525 3114 4809 6495 7801 8955
0285 1567 3158 4845 6664 7818 9022
0321 1672 3230 4971 6923 7843 9164
0380 1832 3250 5044 7078 7889 9195
0625 1896 3612 5356 7100 7924 9233
0890 1979 3698 5399 7308 8209 9293
0964 2076 4024 5402 7309 8234 9336
0993 2121 4223 5560 7402 8345 9526
1132 2393 4238 5652 7437 8384 9630
1210 2523 4258 5684 7447 8440 9765
1257 2687 4480 5759 7451 8511
1287 2818 4551 5859 7488 8617
1327 2958 4645 5870 7558 8686
1330 2998 4747 5899 7682 8755
1423 3062 4762 6363 7800 8835

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 465197
2nd Prize Rs.7.000/- 74898
3rd Prize Rs.3.500/-
32588 46300 47334 47885 53260
62902 63043 76212 92113 98642
4th Prize Rs.200/-
0269 1656 3530 3866 6168 6540 7126
7443 8499 9599
5th Prize Rs.100/-
1105 1125 1138 5244 6151 6763 8629
8886 9958 9987
6th Prize Rs.50/-
0491 2227 3649 4959 6512 7856 9201
0660 2306 3696 5016 6599 8025 9224
0742 2334 3785 5074 6634 8087 9275
0769 2392 3891 5188 6688 8123 9331
0977 2442 4053 5312 6823 8184 9414
1115 2678 4147 5447 7250 8421 9587
1198 2713 4279 5556 7259 8695 9784
1231 2777 4348 5629 7352 8850 9817
1234 2781 4358 5737 7463 8927 9864
1363 2805 4606 5752 7523 8938 9923
1539 2833 4677 5811 7608 9075
1601 3119 4831 6174 7643 9125
1615 3148 4869 6281 7671 9187
1718 3196 4893 6401 7733 9188
1929 3301 4936 6424 7806 9196

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:186 DrawDate on:04/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 114946
2nd Prize Rs.7.000/- 48127
3rd Prize Rs.3.500/-
16524 17727 42727 57740 59920
71128 89311 93504 95778 96271
4th Prize Rs.200/-
0230 0492 0875 3014 3215 3746 6942
8009 8013 8255
5th Prize Rs.100/-
1780 1934 3671 4033 4098 5654 6229
8659 9749 9917
6th Prize Rs.50/-
0040 1362 2643 3934 5703 7227 8504
0072 1554 2709 4034 5817 7263 8628
0092 1581 2884 4259 5820 7358 8632
0095 1592 2900 4360 5822 7367 8713
0484 1679 3040 4473 5844 7516 8731
0494 1681 3090 4484 5965 7557 8884
0672 1851 3159 4774 6138 7665 9045
0686 1885 3228 4849 6238 7782 9350
0887 1919 3247 4899 6448 7907 9563
0965 1938 3416 5173 6832 7930 9655
1042 1943 3421 5208 6845 8116
1055 2234 3629 5276 6889 8189
1092 2315 3720 5313 7015 8283
1146 2572 3847 5389 7031 8302
1354 2625 3854 5434 7195 8418

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 654727
2nd Prize Rs.7.000/- 70685
3rd Prize Rs.3.500/-
00990 10505 20499 33170 38651
41949 44566 49025 52385 90063
4th Prize Rs.200/-
0006 0719 1917 4191 4456 4553 4627
5252 6459 8491
5th Prize Rs.100/-
1854 2946 3214 3676 5985 6102 6962
6993 7056 8026
6th Prize Rs.50/-
0001 2598 3739 4830 6367 7891 9252
0090 2599 3862 4865 6437 7897 9328
0102 2655 3907 4978 6791 7977 9382
0125 2783 3988 5122 6999 8210 9478
0161 2846 4005 5334 7028 8297 9622
0279 2868 4103 5409 7114 8423 9635
0437 2880 4152 5518 7283 8446 9636
0966 3112 4310 5773 7307 8597 9704
1102 3156 4522 5781 7318 8600 9800
1134 3438 4524 5858 7366 8613 9820
1482 3545 4525 5895 7491 8667
1553 3557 4647 6033 7496 8722
1777 3653 4666 6140 7519 8739
1922 3724 4676 6221 7520 8818
2438 3726 4802 6249 7690 9066

SWARNALAXMI DIAMOND FRIDAY
Draw No:186 DrawDate on:04/01/19
SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 398413
2nd Prize Rs.7.000/- 25990
3rd Prize Rs.3.500/-
03726 12676 12964 16338 30237
53334 54596 77962 87822 91193
4th Prize Rs.200/-
1334 1390 2106 2273 4245 5573 5851
7085 8240 8817
5th Prize Rs.100/-
0600 1604 3025 3086 5238 5906 7411
8451 8898 9600
6th Prize Rs.50/-
0111 1405 2895 4100 5857 7148 8518
0133 1473 2992 4208 5942 7183 8779
0156 1600 3015 4385 5961 7222 8948
0170 1726 3140 4464 6068 7262 9031
0184 1865 3167 4783 6204 7330 9249
0301 1969 3173 4983 6283 7430 9412
0364 1978 3389 5117 6293 7465 9489
0630 2007 3397 5259 6428 7527 9623
0737 2118 3566 5377 6440 7623 9860
0825 2174 3579 5458 6660 7846 9982
0831 2465 3710 5470 6676 7888
1028 2529 3843 5533 6689 8119
1100 2542 3972 5633 6712 8223
1261 2620 4031 5662 6761 8247
1399 2719 4070 5685 6991 8486

జగన్‌పై హత్యాయత్నం కేసు ఎన్ఐఎ చేతుల్లోకి

ఎపి హైకోర్టు ఆదేశం



విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త: ఏపీలో చర్చనీయాంశంగా మారిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసు అనుకున్నట్టే ఎన్ఐఎ చేతుల్లోకి వెళ్ళింది. శు క్రవారం రాష్ట్ర హైకోర్టు ఈ కేసును ఎన్ఐఏకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో దర్యాప్తు సంస్థ ఈ కేసును దర్యప్తు చేయనుంది. ఎన్ఐఏ యాక్టు ప్రకారం ఎన్ఐఏకు బదిలీ చేయాలని వైయస్ తరపున న్యాయవాది గత విచారణలోనే కోర్టును కోరారు. ముఖ్యంగా ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి మరింత ఆలస్యమైతే సాక్ష్యాధారాలు తారుమారు అయ్యే అవకాశం ఉందని జగన్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. గతంలోనే ఈ కేసునకు సంబంధించి ఎన్ఐఏకి తప్పగించడంపై కేంద్ర, రాష్ట్రాలను గతంలోనే హైకోర్టు అడిగి తెలుసుకుంది. ఈ కేసును ఎన్ఐకి అప్పగించడంపై కేంద్రం నిర్ణయం తీసుకోకపోతే తామే నిర్ణయం తీసుకుంటామని కూడా హైకోర్టు తేల్చి చెప్పిన మాదిరిగానే శుక్రవారం ఈ నిర్ణయం తీసుకుంది. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టుకు ఎన్ఐఏకి ఈ కేసును అప్పగించడంపై ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. దీంతో ఎన్ఐఏ అతి త్వరలోనే ఈ కేసునకు సంబంధించి పూర్వాపరాలను తెలుసుకునేందుకు విశాఖ రానుంది. గత అక్టోబర్ 26న విశాఖ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేకిత్తించింది. దీనికి ప్రధాన కారణం ఏపీ ప్రతిపక్ష నేతగానే కాకుండా రాజకీయ దురంధరుడు ఏపీ రాజకీయాలను ఒంటిచేత్తో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి తనయుడు కావడే. ఇటీవల నగర పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా, జగన్ హత్యాయత్నం కేసునకు సంబంధించి అనేక విషయాలను పాత్రికేయులకు వివరించారు. అది జరిగి రెండు రోజులు కాకుండానే హైకోర్టు ఈ కేసును ఎన్ఐఏకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నిన్నటి వరకూ ఏదైతే సిట్ దర్యాప్తు బృందం సేకరించిన సాక్ష్యాలను ఓ నివేదిక రూపంలో ఇప్పటికే హైకోర్టుకు సమర్పించారు. దాని ఆధారంగానే తదుపరి దర్యాప్తునకు ఎన్ఐఏ షురూ చేయనుంది.

సంక్రాంతికి 4600 ప్రత్యేక బస్సులు

≫ నడపాలని నిర్ణయించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు నగరం నలుమూలల నుంచి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి నడిపే ప్రత్యేక బస్సులతో ఇటు ప్రయాణీకులకు, అటు ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుకు టిఎస్ఆర్టీసీ, ఎపిఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పరస్పర సహకారంతో ప్రయాణీకులకు మెరుగైన సేవలందించాలని ఈ సమన్వయ సమావేశంలో నిర్ణయించారు.

గతేడాది 3200 బస్సులు, ఈసారి 4600 ప్రత్యేక బస్సులు

గతేడాది 2018 జనవరిలో సంక్రాంతి సందర్భంగా 3200 ప్రత్యేక బస్సులను టిఎస్ఆర్టీసీ నడిపింది. ఈసారి ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని ముందుగానే ఊహించి 4600 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించారు. ఎపిఎస్ఆర్టీసీ సంక్రాంతి ప్రత్యేక బసు ్సలను ఎల్‌బినగర్‌లోని చింతలకుంట నుండి నడపడానికి ఏర్పాట్లు చేస్తుంది. సంక్రాంతి పండుకు ముందు రోజులైన 12వ తేదీ రెండో శనివారం, 13వ తేదీ ఆదివారం ప్రభుత్వ ఉద్యోగులకు కలిసి రానున్నాయి. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 9వ తేదీ నుంచి సంక్రాంతి ప్రత్యేక బస్సులను నడుపాలని నిర్ణయించారు. 11, 12, 13 తేదీల్లో ప్రయాణీకుల రద్దీ విపరీతంగా ఉంటుందని భావించిన టిఎస్ఆర్టీసీ అధికార యంత్రాంగం ఆరోజున కనీసం వేయికి తక్కువ కాకుండా ప్రత్యేక బస్సులను నడుపాలని నిర్ణయించింది. అవసరమైతే వీలనైనన్నీ బస్సులను సిద్ధంగా ఉంచుకోవాలని కూడా నిర్ణయించారు.

బోఫోర్స్ కాంగ్రెస్‌ను ముంచింది

లోక్‌సభలో నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, జనవరి 4: బోఫోర్స్ కుంభకోణం కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టను దిగజార్చిందని, అయితే ఎన్‌డిఎ ప్రభుత్వంలో జరిగిన రాఫెల్ డీల్‌తో మోడీని మళ్లీ అధికారంలోనికి తీసుకువస్తుందని రక్షణ మంత్రి నిర్మలాసతీరామన్ వెల్లడించారు. లోక్‌సభలో రెండుగంటలపాటు రాఫెల్ డీల్‌పై ఇచ్చిన ఆమె సమాధానంలో రాఫెల్‌పై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతంచేస్తుందని తూర్పారబట్టారు. ప్రతిపక్షం విమర్శలన్నీ అర్ధరహితమని అన్నారు. అవాస్తవాలతో దేశప్రజలను తప్పుదారిపట్టిస్తోందని, రాఫెల్‌యుద్ధవిమానాల డీల్ పారదర్శకంగా జరిగిందని అంతర్ ప్రభుత్వాలమధ్య జరిగిన ఒప్పందంగా పేర్కొన్నారు. బోఫోర్స్ కుంభకోణం కాంగ్రెస్ పార్టీని పతనం అంచుకు చేర్చిందని, రాఫెల్ డీల్‌మాత్రం ప్రధాని మోడీని మళ్లీ అధికారంలోకి తెస్తుందని ధీమా వ్యక్తంచేసారు. లోక్ సభలో శుక్రవారం రాఫెల్ డీల్‌పై ఇచ్చిన వివరణ ప్రతిపక్షం నిరసనలకు ఆజ్యంపోసింది. అంశాలవారీగా రాఫెల్ డీల్‌పై వివరణిస్తూనే ప్రతిపక్షం ఆరోపణలపై తూర్పారబట్టారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ ఆఫ్‌సెట్ కాంట్రాక్టుపై జరిపిన ధరవరలనుసైతం వివరించారు. కాంగ్రెస్‌పార్టీ ఈ డీల్‌ను స్తంభింపచేసిందని, ఆపార్టీ అధికారంలో ఉన్నపుడు ఆరికి సొమ్ములు అందకపోవడంతో జాతీయభద్రతనుసైతం విస్మరించిందని వెల్లడించారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా రక్షణ మంత్రిత్వశాఖ గడచిన ఐదేళ్లుగా పనిచేసిందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. రాఫెల్ నిర్ణయం జాతీ శ్రేయస్సుకోసం చేసిన నిర్ణయమని బోఫోర్స్‌గురించి తాను మాట్లాడబోనని, బోఫోర్స్ కుంభకోణం రాఫెల్‌కు లేదని అన్నారు. బోఫోర్స్ వారిని పతనం అంచుకు చేర్చిందని, రాఫెల్ మమ్మల్ని మళ్లీ తెచ్చిందని రాఫెల్ ఖచ్చితంగా మోడీని అధికారంలోనికి తెస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరోపణలను ఖండిస్తూ రక్షణమంత్రి ఎయిర్‌ఫోర్స్ ప్రభుత్వానికి రెండు స్క్వాడ్రన్‌లు లేదా 36 రాఫెల్ జెట్‌లను నడిపేందుకు సిద్ధంగా ఉన్న దశలో కొనుగోలుచేయాలని సిఫారసుచేసిందని, 18 విమానాలకు బదులు 36 కొనుగోలు చేయాలనిసూచించిందని వెల్లడించారు. యుపిఎ హయాంలో కేవలం 18 విమానాలకే డీల్‌నడిపారని గుర్తు చేసారు. జాతీయ భద్రతపైసైతం కాంగ్రెస్‌పార్టీ రాజీపడిందని, పార్టీకోశాగారం నిండకపోవడంతో పెండింగ్‌లో పడేసారని అన్నారు. 126 యుద్ధవిమానాల కొనుగోలుకు పార్టీకోశాగారం నిండలేదని ఆమె ఆరోపించారు. ఎన్‌డిఎప్రభుత్వం హయాంలో మొట్టమొదటి రాఫెల్ 2019లో వస్తోందని, 36 జెట్‌యుద్ధ విమానాలు 2022లో వస్తాయని అన్నారు. ఇక ధరలపరంగాచూస్తే సీతారామన్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రాథమిక ధరలేదని, కాంగ్రెస్ పార్టీ రూ.526 కోట్లు నిర్ణయించిందని వెల్లడించారు. అయితే ఎన్‌డిఎప్రభుత్వం జరిపిన సంప్రదింపుల ఫలితంగా యుపిఎ హయాంలోని ధరకంటే తొమ్మిదిశాతం ధర తగ్గిందని వెల్లడించారు. రూ.526 కోట్లు రూ.1600 కోట్లను బేరీజువేస్తూ యాపిల్స్, బత్తాయిలకున్న తేడా ఉందని వెల్లడించారు. 2007లో కోట్‌చేసిన ధర 2016లో ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. వారి ఉత్పత్తివ్యయం పెరిగినందునే ఎక్కువ వేసారని, విదేశీ కరెన్సీ మార్పులు కూడా ఇందుకు మూలమని వెల్లడించారు. ముందు ఆయుధంలేని విమానంతో ఉన్న ధరను ఆయుధాలతోకూడిన విమానధరలతో పోల్చలేమని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తోందని హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌ను నిర్వీర్యంచేసింది ఆ ప్రభుత్వమేనన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం లక్షకోట్ల విలువైన కాంట్రాక్టులను హాల్‌కు కేటాయించిన అంశాన్ని ఆమెగుర్తుచేసారు. యుపిఎ హయాంలో రాఫెల్ డీల్ సంప్రదింపులను ఆమెప్రస్తావిస్తూ డీల్‌ను నిలిపివేసారని, ఎయిర్‌పోర్స్ సమస్యలు ఎదుర్కొంటున్నా పట్టించుకోలేదని, వీరు డీల్‌ను పూర్తిచేయలేదని, మీకు సూట్‌కాలేదని వదిలేసారని, ఈ డీల్‌వల్ల మీకు సొమ్ములురానందే వదిలేసారని ఆరోపించారు. ఎంతోకొంతజరిగేంతవరకూ డీల్‌నేప్రారంభించలేదని ఆమె ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఎంతోప్రాధాన్యతాక్రమంలో వీటిని పూర్తిచేసిందని గుర్తుచేసారు. 126 జెట్ విమానాలను 36కు కుదించామన్నారు. కాంగ్రెస్ పార్టీ 18 ఎగిరేందుకు సిద్ధంగా ఉన్నవాటిని డీల్‌చేస్తే తాము మొత్తం 36 విమానాలను సిద్ధంగాఉన్నదశలో డీల్‌పూర్తిచేసామన్నారు. అడాగ్‌గ్రూపకు సంబంధించిన ఆఫ్‌సెట్ కాంట్రాక్టుపై ఆమె మాట్లాడుతూ కంపెనీ 53 సార్లు రాయితీల, రద్దులు యుపిఎ ప్రభుత్వ హయాంలో పొందిందని గుర్తుచేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేస్తున్నట్లు తనకు ఫ్రెంచ్ నేత ఎలాంటి రహస్యం లేదని చెప్పారన్న ఆరోపణలపై సీతారామన్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఆ నేత పేరునుప్రకటించాలని సభలో ప్రస్తావించాలని డిమాండ్‌చేసారు. రక్షణమంత్రి,ఆర్ధికమంత్రి అరుణ్‌జైట్లీ సభలో మాట్లాడుతున్న సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు చిత్రాలను క్లిక్‌చేస్తూ ఏరోప్లేన్ పేపర్ చిత్రాలను గాలిలోనికి వదలడం సభా సాంప్రదాయాలను తుంగలోనికితొక్కినట్లేనని నిర్మలాసీతారామన్ దుయ్యబట్టారు.

వార్తాఫలం

మేషం: నూతన వస్తుప్రాప్తి. సంఘములో కలయిక పరువు మర్యాదతో సంచారములు చేస్తారు.

వృషభం: రాజకీయ నాయకులు నిందలు పొందుతారు. వృత్తులందు అధిక ధనలాభాలు కలుగుతాయి.

మిథునం: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా నుండును. ధైర్యసాహసాలతో ముందుకు పోతారు.

కర్కాటకం: నూతన వస్తుప్రాప్తి. సంఘంలో పరువు, మర్యాదలతో సంచారములు చేస్తారు.

సింహం: కుటుంబంలో కలహాలు పెరుగుతాయి. వ్యవహారములందు అపజయం చవిచూస్తారు.

కన్య: నూతన వస్తుప్రాప్తి. సంఘములో పరువు మర్యాదలతో సంచారములు చేస్తారు.

తుల: కొత్త వస్త్రములు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

వృశ్చికః: నూతక వస్తుప్రాప్తి. సంఘములో కలయిక. పరువు మర్యాదలతో సంచారములు చేస్తారు.

ధనస్సు: కొత్త వస్త్రములు బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

మకరం: నూతన వస్తుప్రాప్తి, సంఘములో కలయిక పరువు మర్యాదలతో సంచారములు చేస్తారు.

కుంభం: కొత్త వస్త్రములు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

మీనం: పెద్దల వల్ల ముఖ్య ప్రయోజనాలను సాధిస్తారు. ధనాభివృద్ధి కలుగును.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

రాష్ట్రాభివృద్ధిలో ప్రభుత్వానికి అవార్డుల పంట

- సింగపూర్ యూనివర్శిటీచే లీడర్‌షిప్ ర్యాంక్
- సీఎం బాబు విజన్‌తోనే ప్రగతి
- కల్యాణి యోజనలో దేశంలో 3 జిల్లాలు టాప్

అమరావతి, జనవరి4, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర విభజన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి ప్రజాకర్షక పథకాల అమలుపై కొనితీని చేయడంతో దేశస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో ఒక్క ఏపికే 675అవార్డులు దక్కాయి. బాబు తొలినుంచి విజన్‌తో పనిచేయడంలో వయాడక్ట్‌తో తొలి ఆరునెల పాలనలో 11.5శాతం వృద్ధిరేటు సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిచిన ఏకైక సీఎం బాబేనని చెప్పవచ్చును.అలాగే తాజాగా సింగపూర్ దేశంలోని జాతీయ విశ్వవిద్యాలయం ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో భాగంగా జాతీయస్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడంలోను వాటిని వినియోగించడంలోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లీడర్‌షిప్ లభించింది. విదేశీయులు అనుకున్న విధంగా 14మిలియన్ల స్మార్ట్‌ఫోన్లు పంపిణీకి చర్యలు తీసుకొని జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిచింది.ఈజ్ ఆఫ్ డూయింగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహారాష్ట్ర,ఢిల్లీ పరిశోధనా టీమ్‌లు సింగపూర్‌తోను ఆసియా కాంపిటేటివ్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, ఏటిసి తాజాగా ఏపిఎస్ ఐడిబిలలో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ర్యాంకు లభించిన సీఎం చంద్రబాబు నాయుడును డైనమిక్ నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకుడిగా సింగపూర్ జాతీయ యూనివర్సిటీ గుర్తించి అవార్డును అందజేసింది.కృషి కల్యాణి యోజనలో దేశంలోనే ఏపికి చెందిన విజయనగరం, కడప, విశాఖపట్నం జిల్లాలు ప్రధమ స్థానంలో నిలి చాయి.

వయాడక్ట్‌తో నూతన ఆవిష్కర ణలు, జవాబు దారీతనం, డిజిటలైజేషన్, ఉబరైజేషన్, కన్వరెన్స్, టెక్నాలజీ, ట్రాన్స్‌ఫర్మేషన్, పరిశ్రమలు, ఉత్పత్తి,



ప్రపంచస్థాయిలో సింగపూర్ అవార్డు తీసుకుంటున్న సీఎం చంద్రబాబు

నైపుణ్యరంగం, పెట్టుబడులు, ఉద్యోగాలు, పర్యాటకం, కీలకప్రాజెక్టు, పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, స్మార్ట్ సిటీ మిషన్, రాష్ట్ర ఆర్థికసంఘం, ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్,ఆసియా మౌలిక వసతుల పెట్టుబడుల బ్యాంకులు ఆర్థిక సహాయం, ఆకర్షణీయ నగరాల అభివృద్ధి,ఆధునిక సాంకేతిక వినియోగం తదితరాలపై రాష్ట్రానికి అవార్డుల పంట పండింది. ఇక భవిష్యత్ ప్రణాళిక తీసుకుంటే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో భారీ ప్రాజెక్టులను చేపట్టి ప్రపంచస్థాయిలో గుర్తింపుకు సీఎం బాబు ముందుచూపుతో పనిచేస్తుండడంతో ర్యాంకులు, అవార్డులు, ప్రశంసాపత్రాలు పొందడంలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. అలాగే విశాఖలో మెడ్‌టెక్ జోన్ ప్రారంభించి దేశానికి తలమానికంగా ఉద్యోగ, ఉపాధి కల్పించడానికి నెలకొల్పి తద్వారా రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటుచేసి తద్వారా సంబంధిత ప్రాంతాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం కల్పించేందుకు కార్పొరేషన్‌ద్వారాకైజెన్ రూపమూపి సంబంధిత ప్రాంత ప్రజ లకు ఆక్సిజన్ లభ్యంకోసం ఏర్పాట్లు మొదలయ్యాయి. అలాగే వైద్యం, ఆరోగ్యం, పెంపొందించి మాతాశిశు మరణాలను తగ్గించడానికి 17పథకాలతో వివిధ శాఖలను సమన్వయం చేసి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత బాబుకే దక్కింది. ముఖ్యంగా గ్రామీణ,పట్టణాల్లో మౌలికసదుపాయాలు కల్పించి పౌరసేవలకు ఆధునిక సాంకేతిక అనుసంధానంతో ప్రభుత్వం సఫలీకృతమైం ది. రూ.15.48 లక్షల కోట్ల ప్రపంచ పెట్టుబడుల ద్వారా 32.35 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ప్రపంచంలోనే అతి సుందరంగా అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ ఆకర్షణీయ నగరాలుగా, స్మార్ట్ సిటీమిషన్ ద్వారా అనంతపురం, నెల్లూరు, ఒంగోలు, ఏలూరు, కర్నూలు, శ్రీకాకుళం అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలిచాయి. ముఖ్యంగా పట్టణంలో పేదరిక నిర్మూలన కోసం పట్టణ మహిళలకు జీవనోపాధి పెంచడానికి స్వయం సహాయక గ్రూపుల్లో ప్రతి సభ్యురాలి కుటుంబానికి రూ.1.20 లక్షల వార్షికా దాయం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ఇప్పటివరకు ఆ సంఘాలకు రూ.13,925కోట్లు నిధులు సమీకరించడం స్త్రీనిధి క్రింద రూ.550.75కోట్లు వడ్డీలేని రుణాలుగా రూ.472.22 కోట్లు చొప్పున కేటాయించారు. రవాణా సౌకర్యాలను పెంచడానికి రూ. 7525 కోట్లతో 5482 కిమీ రహదార్లు చేపట్టారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వైజాగ్‌లో రూ.8300 కోట్లతో మెట్రోరైలు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనున్నారు. త్వరలో విశాఖ లైట్ మెట్రోరైల్ ప్రాజెక్టుకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. అలాగే విజయవాడ-కేసీ కెనాల్, అమరావతి-గుంటూరు-తెనాలిలను కలుపుతూ 110కిమీ పొడువున సెమీ హైస్పీడ్ సర్క్యులర్ ట్రైన్ కారిడార్ పనులకు ప్రణాళికలను రూపొందించారు. అలాగే పారిశ్రామిక, వ్యాపార మౌలిక సదుపాయాల్లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.27లక్షల కోట్లతో మౌలికవసతులు, రూ.16 వేల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, ఉపాధిహామీ పథకం అమల్లో 59.17 లక్షల ఆస్తులను సృష్టించి దేశంలోనే ప్రధమస్థానంలో నిలిచింది. తాజాగా పారిశ్రామిక పెట్టుబడులకు ప్రొత్సా హం, ప్రాజెక్టులకు సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మండలకి సో 7చ్‌గోల్డ్ అవార్డు దక్కింది. ఇక పారిశ్రామికంగా గడిచిన నాలుగేళ్ళలో రూ.15.48కోట్ల ఒప్పందాలతో రూ.1.77 లక్షల కోట్లతో 810పరిశ్రమల ఏర్పాటుచేసి 2.51 లక్షల మందికి ఉపాధి, ఉదో య్యగాల ప్రక్రియ ఊపందుకొంది.

. ఆటోమొబైల్స్,ఫుడ్ ప్రొసెసింగ్, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, జౌళి, పర్యాటక రంగాల్లో నెంబర్‌వన్‌గా నిల్చిం ది. రూ. 24615కోట్ల పెట్టుబడులతో కియో మోటార్స్, ఇసుజు మోటార్,అపోలో టైర్లు, అశోక్‌లేలాండ్, భారత్ ఫోర్డ్,హీరో గ్రూపు సంస్థలు, ఫ్యాక్స్‌కాన్, సెల్కాన్ సం స్థల ద్వారా 35లక్షల ఫోన్లు తయారీ అగ్రగామిగా నిల్చింది.

వేలిముద్రలు పడకపోయినా రేషన్ ఇవ్వాల్సిందే : మంత్రి పితాని

ఆచంట-ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో అర్హులైనవారందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టామని అయితే కొంత మంది పేదలకిచ్చే పథకాలను తాముకూడా అందుకునేందుకు అర్హత లేకపోయినా దరఖాస్తులు చేసి అధికారులుపైనా ప్రజాప్రతినిధులు పైనా వత్తిడి తేవటం సరికాదని రాష్ట్ర ఉపాధి కల్పనాశాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు.శుక్రవారం ఆచంట మండలం వల్లూరు,భీమలాపురం,కరుగోరుమిల్లి కందరవల్లి గ్రామాల్లో మంత్రి పర్యటించి సభల్లో మాట్లాడారు.రేషన్,పెన్షన్ తీసుకునేవారి బయోమెట్రిక్ పడకపోయినా విధిగావారికి ఇవ్వాల్సినవి ఖచ్చితంగా ఇచ్చితీరాల్సిందేనని అన్నారు. ఈమేరకు ఆదేశాలుకూడా జారీచేయటం జరిగిందన్నారు.డిశంబరు 31లోగా దరఖాస్తు చేసుకున్నవారికి రేషన్ కార్డులు ఇస్తారన్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఇల్లు నిర్మించుకున్నవారికి రూ 60వేలు ఇస్తారని మంత్రి తెలిపారు.గ్రామాభివృద్ధికి ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకునేందుకు గ్రామాల్లో ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మంత్రి వివరించారు. ఎంపిసి చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు సానబోయిన గోపాలకృష్ణ జడ్.పి.టి.సి బండి రామారావు మేకా పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

దొమ్మేరులో మంత్రి జవహార్

రాష్ట్రప్రభుత్వం గత 4సంవత్సరాలలో సంక్షేమానికి రూ లక్ష కోట్లు ఖర్చు చేయటం జరిగిందని మంత్రి కె.ఎస్. జవహర్ అన్నారు.శుక్రవారం దొమ్మేరు గ్రామంలో రూ 22 కోట్లతో అభివృద్ధి పనులు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలవల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు.గారపాటి శ్రీదేవి కె.విజయకుమార్ పాల్గొన్నారు.

మహాద్వారం వరకు వేళ్లేందుకు త్వరలో క్యూలైన్లు ఏర్పాటు

డయల్ యువర్ ఇవోలో టిటిడి ఇవో ఏకెసింఘాల్

తిరుమల, జనవరి4 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారి ఆర్జిత సేవలకు సంబంధించి ఏప్రిల్ నెల కోటాలో మొత్తం 63,311 టికెట్లను శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు టిటిడి ఇవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఆన్‌లైన్ డిప్ విధానంలో 10,061 సేవాటికెట్లు విడుదల చేశామని ఇందులో సుప్రభాతం 7836, తోమాల 130, అర్చన 130, అష్టదళ పాదపద్మారాధన 240, నిజపాద దర్శనం 1725 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో జనరల్ కేటగిరిలో 53250 సేవాటికెట్లు ఉండగా వీటిలో విశేష పూజ 2500, కల్యాణం 11875, ఉంజల్‌సేవ 3750, ఆర్జితబ్రహ్మోత్సవం 6875, వసంతోత్సవం 12650, సహస్రదీపాలంకారసేవ 15600 టికెట్ల ఉన్నాయని వివరించారు. అనంతరం అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఇవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇవో సమాధానాలిచ్చారు. తాడికల్లు నుంచి రామారావు శ్రీవారి దర్శనానికి క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచిఉండాల్సి వస్తోందని, దర్శనానికి పట్టే సమయాన్ని ముందుగా ప్రకటిచండి. లగేజి కౌంటర్ల ను పెంచండి. టైంస్లాట్ సర్వదర్శనం టోకెన్లు మరిన్ని పెంచండి. కంపార్ట్‌మెంట్ల నుంచి వెలుపలికి వచ్చిన తర్వాత ఉన్న క్యూలలో మరుగుదొడ్ల వద్ద భక్తుల రద్దీని అరికట్టండి. తెలుగు పంచాంగం క్యాలెండర్లు ఎక్కువగా ముద్రించండి అని సలహా ఇచ్చారు. ఇందుకు ఇవో అనిల్ కుమార్ సింఘాల్ సమాధానమిస్తూ శ్రీవారి దర్శనానికి పడుతున్న సమయాన్ని ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాలద్వారా తెలుపుతున్నామని, అవసరమైన చోట్ల లగేజి కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, టైంస్లాట్ టోకెన్లు పొందిన భక్తులు నిర్ధేశించిన సమయానికి మాత్రమే కంపార్ట్‌మెంట్ల వద్దకు చేరుకోవాలి. మరుగుదొడ్ల వద్ద భక్తుల రద్దీ నియంత్రణకు తగిన చర్యలు చేపడుతాం. కంపార్టుమెంట్ల నుండి వెలుపలుకు వచ్చే భక్తులు మూడు వరుసల్లో మహాద్వారం వరకు వెళ్ళేందుకు త్వరలో క్యూలైన్లు ఏర్పాటుచేస్తామన్నారు. బెంగళూరు నుంచి ముకుంద ...భక్తులు ముందుగా వరాహస్వామివారిని దర్శించుకున్నాక శ్రీవారిని దర్శించుకునేలా క్యూలైన్లు మార్చండి..ఇవో సమాధానమిస్తూ అలా చేయడం అసాధ్యమని భక్తులు ముందుగా వరాహస్వామివారిని దర్శించుకున్నాక శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలోకి ప్రవేశిస్తున్నారు. విశాఖపట్నం నుంచి డి.వి.ఆర్ శర్మ.. వృద్ధులు, దివ్యాంగులు దర్శనం కోసం వేచివుండే సమయాన్ని తగ్గించండని కోరారు. ఇవో సమాధానమిస్తూ.. ఇప్పటికే వారికి కేటాయించిన సమయాన్ని బాగా తగ్గించాం. నెలలో రెండురోజుల పాటు అదనంగా కేటా యిస్తున్న టికెట్లలో కొన్నింటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతామన్నారు. బెంగళూరు నుంచి లక్ష్మీనారాయణ, తిరుమల లో శ్రీవారి కల్యాణం టికెట్ బుక్ చేసుకన్నాను. ఒకరి బదులు మరొకరు రావచ్చా అని ప్రశ్నకు ఇవో సమాధనమిస్తూ సాధ్యం కాదన్నారు. విజయ వాడ-కెవిఎన్ శర్మ, విజయవాడలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో టిటిడి పుస్తక ప్రదర్శనశాల పెట్టలేదు. టిటిడి ప్రచురణలకు రాయితీలు ఇవ్వండి. ఇవో సమాధానమిస్తూ పుస్తకమహోత్సవాలలో తప్పకుండా టిటిడి పుస్తక ప్రదర్శనశాలను ఏర్పాటు చేస్తామన్నారు.

తెలంగాణలో మహిళలపై తగ్గిన వేధింపులు

- 'షీ' బృందాల పనితీరు అద్భుతంగా ఉంది : ఐజి స్వాతి లక్రా వెల్లడి

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: రాష్ట్రంలో మహిళలు, విద్యార్థినిలు, మైనర్ బాలికలపై జరుగుతున్న వేధింపులను పూర్తిగా నివారించేందుకు నాలున్నరేళ్ల క్రితం ఏర్పాటైన షీ బృందాలు అద్భుత ఫలితాలు సాధించాయని శాంతి భద్రతల ఐజి, షీ బృందాల అధిపతి స్వాతి లక్రా తెలిపారు. 2014 నుంచి 2018 ఏడాది చివరి వరకు జరిగిన ఘటనల తరువాత మొత్తం మీద మహిళలపై వేధింపులు 12 శాతం తగ్గాయని శుక్రవారం నాడు స్వాతి లక్రా మీడియాకు వెల్లడిం చారు. 2014-2015 మధ్య కాలంలో 26 శాతం వరకు నేరాలను నివారించగా 2018 చివరి నాటికి ఇది 12 శాతం తగ్గాయని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు 1655 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయగా ఇందులో 320 నిర్భయ చట్టం కింద నమోదయ్యాయని, 73 కేసులు ఐటి చట్టం పరిధిలో వున్నాయని, 104 పోస్కో చ ట్టం కింద వున్నాయని, ఇదే సమయంలో 3876 పెట్టి కేసులు నమోదు చేశామని ఆమె వెల్లడించారు. మహిళలను వేధించిన ఘటనలోంల ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10,644 మందికి కౌన్సిలింగ్ నిర్వహించామని, వీరిపై నిరంతరం నిఘా వుంచామని, 4008 మంది ఆకతాయిలను మందలింపుతో వదిలివేశామని ఆమె తెలిపారు.

అదే పనిగా మహిళలను వేధించే వారిపై పిడి చట్టం కింద కేసులు నమోదు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. మహిళలను వేధించే వారి భరతం పట్టేందుకు తాము రెండు మార్గాలను ఎంచుకున్నామని ఇందులో మొదటిది నేరగాళ్లను నేరుగా ఆధారాలతో సహా పట్టుకోవడం కాగా రెండవది వాట్సాప్ లేదా ఫేస్‌బుక్, ట్విటర్, హాక్ ఐ, ఈ-మెయిల్, పోస్టల్ ద్వారా అందే ఫిర్యాదుల ద్వారా నిందితులను పట్టుకుంటామని ఆమె వెల్లడించారు. ఈ తరహా కేసుల్లో నిందితులను పట్టుకునేందుకు షీ బృందాల పోలీసులు సివిల్ దుస్తుల్లో వుంటారని, ప్రతీ బృందం ఆయా ప్రాంతాలలోని డిఎస్‌పిల ఆధ్వర్యంలో పనిచేస్తుందని, ఒక్కో బృందంలో ఎస్‌ఐతో పాటు ఏఎస్‌ఐ, హెడ్ కానిస్టేబల్, మహిళా కానిస్టేబుల్, ఇద్దరు లేదా ముగ్గురు కానిస్టేబుళ్ల వుంటారని స్వాతి లక్రా తెలిపారు. ప్రతీ కేసులో నిందితుల అరెస్టు సమయం లో అన్ని ఆధారాలు సేకరిస్తామని, చట్టపరిధికి లోబడి వ్యవహరిస్తామని ఆమె తెలిపారు. కొన్నిసార్లు సామాజిక మాధ్యమాల ద్వారా అందే ఫిర్యాదులను కూడా పరిశీలించి ఇందులో నిజం వుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. మహిళలపై జరిగే వేధింపుల నివా రణకు పగడ్బందీగా వ్యవహరించిం నందువల్లే నేరాలు గణనీయంగా తగ్గాయని ఆమె పేర్కొన్నారు.

కాగా షీ బృందంలోని సభ్యులకు ముందుగానే శిక్షణ ఇచ్చి ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పిస్తామని ఆమె వెల్లడించారు. నేరగాళ్ల పట్టివేతలో టెక్నాలజిని కూడా వాడడం జరుగు తుందని, ఈ క్రమం లోనే వేలాది మంది ఈవ్‌టీజర్లను ఆధారాలతో సహా పట్టుకోగలిగామని ఆమె పేర్కొన్నారు. దేశంలో ఏపి అన్నీ రంగాల్లో అగ్రగామిగా నిలిచి ఫలితంగా అవార్డులు పొందడమే అభివృద్ధికి నిదర్శనం.

పది రోజుల్లో టిపిసిసికి కొత్త కమిటీలు

- ఎన్నికల కోసం ఐదు కమిటీలు యుద్ధ ప్రాతిపదికన నియామకం

హైదరాబాద్, జనవరి 04, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్ కొత్త కమిటీలతో యుద్ధానికి సిద్ధం అవుతోంది. ఈనెల 3న ఢిల్లీలో జరిగిన ఏఐసిసి కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, ఇంచార్జ్‌ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్గనైజేషన్ కమిటీ అన్ని పీసీసీలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా అన్ని పిసిసిలను తిరిగి నియమించాలనీ, వాటితో పాటు ఎన్నికల కోసం కొత్తగా ఐదు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఇచ్చిన ఆదేశాలతో కాంగ్రెస్‌లో నాయకులు మళ్లీ పదవుల కోసం పరుగులు తప్పనిసరి అయ్యేలా ఉంది. ఏఐసిసి ఆర్గనైజేషన్ కార్యదర్శి జేడి శీలం పీసీసీలకు పంపిన లేఖల ప్రకారం టైమ్ షెడ్యూల్ కమిటీలను పూర్తి చేసి ఏఐసిసికి నివేదిక ఇవ్వాలని ఉంది. ప్రధానంగా ఈనెల 8లోగా ఎన్నికల కోసం పిసిసి స్థాయిలో 5 కమిటీలను ఏర్పాటు చేయాలనీ, ఇందులో కో ఆర్డినేషన్ కమిటీ, ప్రదేశ్ ఎన్నికల కమిటీ, ప్రచార కమిటీ, పబ్లిసిటి కమిటీ, మీడియా కో ఆర్డినేషన్ కమిటీ నియమించి ఈ కమిటీలు 15వ తేదీ నుంచి కమిటీలు పనులు ప్రారంభించాలని ఆదేశించింది. అలాగే, ప్రధానంగా సంస్థాగతంగా పిసిసి, డిసిసి, సిటీ కమిటీలు, బ్లాక్ కమిటీలను ఈనెల 15లోగా నియమించాలనీ, బూత్ కమిటీలు అన్నీ జనవరి 30 వరకు పూర్తి చేయాలని ఫిబ్రవరి నెలాఖరు నాటికి కొత్తగా నియామకమైన బూత్, బ్లాక్, అసెంబ్లీ స్థాయి కమిటీలను శిక్షణ పూర్తి చేయాలని ఏఐసిసి ఆదేశించింది. కొత్తగా బూత్ లెవల్ నుంచి పిసిసి కమిటీల వరకూ నియామకానికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని పూర్తి వివరాలను ఫార్మెట్ రూపంలో ఫిబ్రవరి 5లోగా ఏఐసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శికి సమర్పించాలని ఆదేశించింది. అలాగే, ఎన్నికల సంఘం సవరించిన ఓటర్ల జాబితా విషయంలో పార్టీ లోతుగా పరిశీలించాలనీ, మార్పు చేర్పులు చేసేందుకు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి ఆ జాబితాను ఈనెల 25లోగా, ఎన్నికల సంఘం సమర్పించాలని ఆదేశించారు. అలాగే, ఎన్నికలు సమీపిస్తుండటంతో పిసిసి కమిటీలలో ఉన్న కార్యనిర్వాహక అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేకంగా పని విభజన చేసి బాధ్యతలు అప్పగించాలనీ, అలాగే, ప్రతీ పిసిసి కమిటీలో ఐదుగురితో ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక సంస్థాగత కమిటీలకు సంబంధించిన పనులను పూర్తి చేయడం, లోక్‌సభ ఎన్నికల ప్రణాళికను సిద్ధం చేయడం, మ్యానిఫెస్టో అంశాలకు సంబంధించిన సలహాలు, సూచనలకు అనుగుణంగా అనుబంధ విభాగాలు కమిటీలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని అది ఎలాంటి జాప్యం లేకుండా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళికా బద్దంగా చేపట్టాలని ఏఐసిసి పిసిసిలను ఆదేశించింది.

విడతల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నాం : ఉత్తమ్

అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి, కారణాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. విడతలవారీగా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో పార్లమెంటరీ నియోజకవర్గాల సమీక్ష సమావేశాల సందర్భంగా మొదటగా ఆదిలాబాద్, పెద్దపల్లి పార్టమెంట్ నియోజకవర్గాల సమావేశం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ ఓటమిపై సమీక్షతో పాటు పంచాయతీ ఎన్నికలు, పారల్మెంటు ఎన్నికలు, కొత్త డీసీసీల నియామకాలపై చర్చ జరిగిందన్నారు. సమీక్షలో వచ్చిన అనుభవాలతో పార్లమెంట్ ఎన్నికలకు వెళతామన్నారు. సీఎల్పీ సమావేశం ఎప్పుడన్నది ఇంకా తెలియదనీ, తాను రెండు రోజుల పాటు విదేశాలకు వెళుతున్నట్లు ఉత్తమ్ చెప్పారు.

సిబిఐపి అవార్డు అందుకున్న మంత్రి దేవినేని, అధికారులకు అభినందనలు

విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: గత ఏడు దశాబ్దాలుగా రైతాంగంఎదురుచూస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని అత్యంత శరవేగంతో పూర్తి చేస్తున్నందుకు కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సిబిఐపి అవార్డు అందుకున్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్ ఎన్ వెంకటేశ్వరరావు, ఛీఫ్ ఇంజనీర్ వి శ్రీధర్‌లకు జలవనరుల శాఖ ఉద్యోగుల పక్షాలన సంఘ నేతలు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్లు సంఘ నేతలు బి చిరంజీవి, వై లంకేశ్వరరావు, ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ నగర శాఖ ఉపాధ్యక్షులు ఎన్‌కె నజీరుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోనే తలమానికమైన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారాదేశాన్ని సస్యశ్యామలం చేయలనే సంకల్పంతో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనప్పటికి వాటిని అధిగమించి శరవేగంతోపోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నందుకు కేంద్రం సిబిఐపి అవార్డును ప్రకటించిందన్నారు.

ఎన్నికలకు ముందే మంత్రి పదవుల పంపకాలు!

- 'ట్రక్కు' గుర్తుతో 2 లక్షల ఓట్లు మావి పోయాయి!!
- ప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేతలకు దిమ్మతిరిగింది
- వచ్చే ఎన్నికలకోసం బూత్‌స్థాయి కమిటీలు పటిష్టం చేసుకోవాలి
- టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త : ఎన్నికలకు ముందే కాంగ్రెస్ నేతలు మంత్రి పదవుల పంపకాలను చేపట్టారని టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ దుయ్యబట్టారు. ప్రజలిచ్చిన తీర్పుతో చాలామంది కాంగ్రెస్ నేతలు రాజకీయాల నుంచి రిటైర్మెంట్ కానున్నారనీ.. మరికొంతమంది ఇప్పటికే మీడియాకు ముఖం చేటేశారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా, హుజుర్‌నగర్, చొప్పదండి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేతలకు దిమ్మతిరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన వారెవరూ గెలవలేదని, తమకు వెళ్లొద్దని కొంతమంది సూచించారని కానీ..సిఎం కేసిఆర్..అలాంటి మాటలను పట్టించుకోకుండా ముందస్తు ఎన్నికలకెళ్లి చరి త్రను తిరిగి రాశారని కేటిఆర్ వ్యాఖ్యానించారు. నాలుగింట..మూడొంతుల మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. నిశ్శబ్ద విప్లవం అని ఉత్తమ్ అంటే..తాను శబ్ధ విప్లవమే వస్తుందని అన్నానని.. తెలంగాణ ప్రజలు గుంజి కొడితే..ఆ శబ్ద విప్లవానికి ఉత్తమ్ గూబ పగిలిందన్నారు. అధికారం వచ్చిందనే గర్వం కార్యకర్తలకు పనికిరాదని..ప్రజలతోనే మమేకం కావాలని కేటిఆర్ పిలుపునిచ్చారు. ఉత్తమ్‌కు చాలా అహంకారముందని..జెడ్పీ మీటింగ్ పెడితే జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ఏనాడు హాజరు కాలేదని కేటిఆర్ గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో హుజుర్‌నగర్ చరిత్ర తిరగరాయాలని..గెలుపు కోసం పక్కా ప్రణాళికతో పని చేయాలన్నారు. హుజూర్‌నగర్‌లో టక్కు గుర్తుతో కలిపి టిఆర్‌ఎస్‌కు 50% ఓట్లు వచ్చాయన్నారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్‌కు చెందిన పెద్ద పెద్ద నేతలు ఓడిపోయారని, నాగార్జునసాగర్‌లో జానారెడ్డి కూడా ఓడిపోయారు. ఆరోగ్యం బాగోలేని సోనియాను కూడా తీసుకొచ్చి ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల కోసం బూత్‌స్థాయి కమిటీలు పటిష్టం చేసుకోవాలని, 10 ఇళ్లకో కార్యకర్తను నియమించుకోవాలని, 100 ఒక కార్యకర్త ఉండాలని, సిరిసిల్లలో పటిష్టమైన బూత్ కూమిటీలతోనే తనకు మెజారిటీ పెరిగిందని ఆయన వెల్లడించారు.

చంద్రబాబునాయుడును తరిమికొడితే.. కాంగ్రెస్ మళ్లీ పట్టుకొచ్చిందని కేటిఆర్ పేర్కొన్నారు. చంద్రబాబు వచ్చిన రూ.500 కోట్లతో కాంగ్రెస్ కుట్రలు చేసిందన్నారు. కాంగ్రెస్ నేతలు అమరావతికి గులాములుగా మారినా..తెలంగాణ ప్రజలు మాత్రం తమ అస్థిత్వాన్ని చాటుకున్నారన్నారు. 2014లో 63 సీట్లు గెలిస్తే..ఇప్పుడు 88 సీట్లు గెలిచామని తెలిపారు 47% ఓట్లతో 75% సీట్లు సాధించామని తెలిపారు. కాంగ్రెస్ నేతలకు బుర్రలు పనిచేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుకు కా ంగ్రెస్ నేతలకు దిమ్మ తిరిగిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేసే పరిస్థితి లేదన్నారు. పంచాయతీ ఎన్నికల్లో టిఆర్‌ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా పని చేయాలని కార్యకర్ ్తలకు కేటిఆర్ సూచించారు.

2014 శాసనసభ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో టిఆర్‌ఎస్‌కు 6 సీట్లు గెలిచామని..ఉద ్యమం సమయం నుండి టిఆర్‌ఎస్ నేతలు కష్టపడి



తెలంగాణభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

పనిచేయడం వల్లే మొన్నటి ఎన్నికల్లో మహామహులే మట్టికరిచారని కేటిఆర్ పేర్కొన్నారు. చంద్రబాబు, రాహుల్‌గాంధీ, మోడీ చివరకు ఆరోగ్యం బాగా లేకున్నా సోనియాతో ప్రచారం చేసినా టిఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మాండంగా ఆదరించారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు ఇచ్చే రూ.500 కోట్లకు ఆశపడి కాంగ్రెస్ టిడిపికి దాసోహమైందని కేటిఆర్ ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల ఉద్యమస్ఫూర్తిని ప్రదర్శించి టిఆర్‌ఎస్‌ను, కేసిఆర్‌ను అకు 7న చేర్చుకున్నారన్నారు. బిజెపికి వంద సీట్లలో డిపాజిట్లలో కోల్పోయిందన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందన్నట్లు కేసిఆర్ సింగిల్‌గా వచ్చి గెలిచారన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కా ంగ్రెస్ నేతలు బుర్రలు పాడయ్యాయన్నారు. పొన్నాల లక్ష్మయ్య మళ్లీ ఎన్నికలు పెట్టమని డిమాండ్ చేస్తుంటే నవ్వాలో ఏడ్వాలో తెలియటం లేదని కేటిఆర్ వ్యాఖ్యానించారు. ఓటర్లు ఇచ్చిన తీర్పుకు కాంగ్రెస్ నేతలు కొంతమంది రిటైర్‌మెంట్ తీసుకున్నారనీ, మరికొంత మంది మీడియాకు కూడా దూరమయ్యారన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పట్లో లేచే పరిస్థితి లేదన్నారు. ఓడిన చోటనే వెతుక్కోవాలన్నట్లుగా హుజూర్‌నగర్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు.

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేసే పరిస్థితి లేదని కేటిఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో టిఆర్‌ఎస్ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి వీలైనన్నీ ఏకగ్రీవం చేసుకోవాలన్నారు. 3400కు పైగా తండాలు గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. తండాల్లో చాలా చోట్ల ఎన్నికలు ఏకగ్రీవంగా ఉండే పరిస్థితి ఉందన్నారు. పార్టీని పటిష్టంగా మార్చి పార్లమెంటు ఎన్నికల్లోనూ మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. కేసిఆర్ చొప్పదండి అల్లుడు..అన్ని విధాలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారం వస్తుందని కలలు కని మంత్రి పదవులు సైతం పంచుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

ట్రక్కు గుర్తుతో 2 లక్షల ఓట్లు పోయాయి..!

ఇటీవల జరిగిన ఎన్నికల్లో 47 శాతం ఓట్లు టిఆర్‌ఎస్‌కు పడ్డాయని కేటిఆర్ స్పష్టం చేశారు. ట్రక్కు గుర్తుతో సుమారు 2 లక్షల ఓట్లు టిఆర్‌ఎస్‌కు దూరమయ్యాయని..లేదంటే 50% ఓట్లు వచ్చేవన్నారు. పంచాయతీ, పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచాలని నేతలకు ఆయన సూచించారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ వారి విశ్వాసాన్ని అభిమానాన్ని చూరగొనాలని కేటిఆర్ ఈసందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

వైఎస్సార్సీలో చేరనున్న సినీనటుడు అలీ?

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త : సినీనటుడు అలీ త్వరలో వైఎస్సార్సీసిపిలోకి రానున్నట్లు సమాచారం. ఈనెల 9న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ సమక్షంలో ఆయన పార్టీలో చేరనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇటీవల అలీ జగన్‌ను కలిసి ఆపార్టీలోచేరే అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఈనెల 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో ముగియనుంది. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసే బహిరంగ సభలో అలీ పాల్గొని వైఎస్ఆర్‌సిపి కండువా కప్పుకొంటారని ప్రచారం జరుగుతోంది. అయితే ఈప్రచారంపై సినీనటుడు అలీ ఎలాంటి ప్రకటన చేయలేదు.

కుట్రలో ఎవరున్నారో తేలాలి? : వైఎస్సార్సీ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త : వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కుట్రలో ఎవరున్నారో తేలాలని వైఎస్సార్సీసిపి సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని, ఇప్పటికైన ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. వాస్తవాలు బయటికి వస్తే అసలు కుట్రదారులు ఎవరో తెలుస్తుందన్నారు. శుక్రవారం వైఎస్సార్‌సిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వక్రమార్గంలో గెలవాలని ఏపి సిఎం చంద్రబాబునాయుడు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని వక్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అయితే ఈ హత్యాయత్నం కేసును కేంద్రం జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఏకు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రతిపక్షనేతపై దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే ప్రజలు భావించారన్నారు. దాడిజరిగిన గంటలోపే డిజిపి ఆర్ ్ప ఠాకూర్ ఎలాంటి విచారణ చేయకుండా కేసు పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ప్రతిపక్ష నేతపై జరిగిన దాడినిఎవరు చేశారో పోలీసులు విచారణ చేసి చెప్పాలని కానీ డిజిపికి కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. బాధ్యతగల సిఎం, డిపిజిలు వైఎస్ జగన్‌ను కనీసం పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. అలిపిరిలో చంద్రబాబుపై దాడి జరిగితే అప్పటి ప్రతిపక్షనేత, దివంగత నేత వైఎస్సార్..గాంధీ విగ్రహం దగ్గర విచారణ చేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అది మానవత్వమంటే అని ఆయన పేర్కొన్నారు. కానీ ప్రస్తుత సిఎం తీరు చూస్తుంటే బాధ్యులను రక్షించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు శ్రీనివాసరావుపై 307 సెక్షన్ వేసి వదిలివేయాలని చూస్తున్నారని వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

త్వరలో కోడి కత్తి కాదు, నారావారి కత్తిగా తేలుతుంది

హైదరాబాద్, జనవరి 04, ప్రభాతవార్త : విశాఖ ఎయిర్‌పోర్టులో వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్‌ఐఏకు అప్పగించడం శుభపరిణామమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ మిధున్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో హైకోర్టు ఈ విధంగా నిర్ణయించడం ఆహ్వానించదగ్గదని పేర్కొన్నారు.

వార్త

మూర్ఖుడు ఏదో దూరాన సుఖం ఉందని నమ్ముతాడు. వివేకవంతుడు అది తన పాదాల దగ్గరే ఉందని భావిస్తాడు.

- జేమ్స్ బప్పెన్ హామ్

అన్ని పార్టీల చూపు రైతుల వైపే!

ఆధునిక జీవన స్రవంతిలో విద్యుత్ఛక్తి ప్రాణవాయువు లాంటిది. కరెంటుదీపంవెలగని నాగరికత, మోటారు తిరగని వ్యవసాయం,పరిశ్రమ రంగాలను ఊహించలేం. అలాంటి కష్టాలను చాలావరకూ తొలగిపోయాయి. తెలంగాణ రాష్ట్రంలో అయితే 24 గంటలపాటు నిరంతర కరెంటు సరఫరా అవుతున్నది. రుణమాఫీ,రైతు బంధు, ఎరువులు ఇతర సబ్సిడీలు రైతులకు నూతన ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో రైతులను ఆత్మహత్యల బాటలనుంచి మళ్లించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. వారు నమ్ముకున్న భూమి వెనుక నేటి సమాజం ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం అండదండలతో విత్తనంనాటినప్పటినుండీ శ్రమ ఫలాలు విక్రయించుకునేదాకా తమ వెంట ఉన్నారనే విశ్వాసాన్ని వారిలోకలిగించాలి.

దామెర్ల సాయిబాబ

"కల్లాకపటం కాననివాడా, లోకం పోకడ తెలియనివాడా" అంటూ రైతులనుద్దేశించి ఓపాట రాస్తూ పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పదవుల స్థిరమని భ్రమసేవాళ్లు, నీవేదిక్కని ఒత్తురు పడవోయ్..రోజులుమారాయ్ అంటూ దాదాపు ఆరు దశాబ్దాల క్రితం ఒక సినీకవి ఆశాభావం వ్యక్తంచేసారు. ఆ స్థితి వచ్చేరోజు ఈ రోజులు మారే రోజులు ఆ కవి కల నిజమవడం కోసం ఇన్ని రోజులుగా రైతులు ఎంతో ఆశతో ఎదురుచూస్తూనే ఉన్నారు. ఆశనిరాశలమధ్య నిస్పృహలతో నీరసించి దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమది రైతుల సంక్షేమ ప్రభుత్వమని రైతు అభ్యున్నతే తమ ధ్యేయమని పాలకులు ఇన్నేళ్లుగా ఎంతగా చెప్పుకుంటున్నారో వ్యవసాయ రంగం అంతగా కుదేలైపోతున్నది. కానీ ఇటీవల వస్తున్న మార్పులు రాజకీయ నాయకులు చేస్తున్న వాగ్దానాలు, కొన్ని రాష్ట్రాల్లో అమలవుతున్న కార్యక్రమాలు రైతుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి.అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు వివిధ రాష్ట్రాల పాలకులు రైతుల వైపు చూస్తున్నాయి.అంతరంగంలో ఎలా ఉన్నా రైతుల వెన్నుదన్ను లేకపోతే ఎన్నికల్లో విజయం సాధించ లేమనే నమ్మకం అన్ని పార్టీల నాయకుల్లో క్రమేణా పెరుగుతుండటంతో ఆ వైపు అడుగులు పడుతున్నాయి. ఇందుకు ముందుగా అభినందించాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావునే. అంతకుముందు కూడా రైతులకు సబ్సిడీలు, రుణమాఫీలు అందించినా అంతగా అవి లక్ష్యసాధనలో రైతుల కష్టాలను తీర్చడంలో సఫలీకృతం కాలేదనే చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల వైపు ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నది. అన్నింటికంటే ముఖ్యంగా రైతు బంధు పథకంద్వారా ఏడాదికి ఎకరాకు పెట్టుబడి కింద ఎనిమిదివేల రూపాయలు అందించే కార్యక్రమం రైతులను ఆకర్షించింది. దేశంలో ఇలా రైతులకు నేరుగా పెట్టుబడి కింద నగదు అందించే కార్యక్రమం మొదలు కావడం ఇదేప్రథమం. ఇక రైతు బీమా కూడా ప్రయోజనకరంగానే ఉంది. ఎన్నో లక్షల కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఆత్మస్థైర్యాన్నిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం కూడా రైతులకు రెట్టింపు ఆదాయం చేకూర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రకటించింది. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు అందుకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. ఇక ఇతర రాష్ట్రాల్లోకూడా రైతుల వైపు ఆయా ప్రభుత్వాలు చూస్తున్నాయి. ఏఏ కార్యక్రమాలు చేయాలి? ఎలా రైతులను ఆదుకోవాలి? వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలను గురించి కూడా చర్చోపచర్చలు జరుపుతున్నారు. ఇందుకోసం సమీక్షలు సమావేశాలు పెట్టి నిపుణుల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఇక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మొన్న కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఏకంగా రెండులక్షల రూపాయల వరకూ రుణమాఫీ అమలుకు శ్రీకారం చుట్టారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రైతు బంధు పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇంతకాలం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేసి ఒకదశలో వ్యవసాయమే దండగ అన్న పెద్దలు కూడా ఇప్పుడు పూర్తిగా వ్యవసాయ రంగాన్ని ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించి రైతులను ఎలా కాపాడుకోవాలనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. ఏమాశించి ఇదంతా చేస్తున్నారో ప్రత్యేకంగా చర్చించనక్కర్లేదు. అందరికీ తెలిసిందే. ఏప్రయోజనం కోసం ఈ కార్యక్రమాలు చేపట్టినా అటు రైతులకు తద్వారా దేశానికి ఎంతోమేలు జరుగుతుంది. వాస్తవంగా విత్తే నాటి నుండి పంటలు అమ్ముకునే వరకూ అడుగడుగునా రైతులకు కష్టాలే. కరువు కాటకాల్లో తలతాకట్టుపెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు అల్లాడిపోతున్నారు. మొన్న పొగాకు, నిన్న పత్తి, నేడు మిర్చి,ఉల్లి ఇలా ఒక పంటేమిటి ప్రతి పంటా రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కూరగాయల పంటల రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. టమోటాలు కిలో రూపాయికి కూడా కొనేవారులేకుండాపోతున్నారు. ఉల్లి రైతులైతే ఈసారి 750 కిలోలకు రూ.1040 వస్తే ఆ డబ్బును ప్రధాన మంత్రికి మనీ ఆర్డరు చేసారు. అయితే ఇంతకాలం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసారని చెప్పలేం కానీ, సబ్సిడీలు ఇతర కార్యక్రమాలు ఏవి చేపట్టినా అవి క్షేత్రస్థాయిలో చేరేసరికి

ఒక్క మాట

నాలుగో వంతు కూడా అందడంలేదు. గ్రామీణ ప్రాంతంలోఉండి నాగలిపట్టి మడిలో తిరిగిన కుటుంబాల నుంచి వచ్చిన పెద్దలే చట్టసభలు మెట్లెక్కగానే పుట్టిపెరిగిన వ్యవసాయానికి తిలోదకాలిచ్చారు. రంగుల హరివిల్లులాంటి రాజకీయ రంగంలో కాలు మోపగానే ఇంతకాలం తమ ధర్మాన్ని మరిచారు. కర్తవ్యాన్ని విస్మరించారు. ఇలాంటిదుర్భర పరిస్థితిలో తెలంగాణముఖ్యమంత్రి చేపట్టిన రైతు బంధు అన్నింటికంటే ముఖ్యంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతులకు కొంతలో కొంత ఊరట కల్పించేందుకు నడుం కట్టారనే చెప్పవచ్చు. రాజకీయాల్లో ముఖ్యంగా ఎన్నికల సమయంలోఎన్నో వాగ్దానాలుచేస్తుంటారు. మరెన్నో ఆశలు కల్పిస్తుంటారు. అవన్నీ చేయలేమని వారికీ తెలుసు. అలాగే వినేప్రజలకు కూడా ఇవి అయ్యేవా, పోయ్యేవా, అనే సంశయంలో ఉంటారు. రైతుల రుణమాఫీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కానీ అటు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం కానీ ఇచ్చినమాట ప్రకారం రుణమాఫీ అందించేందుకు సహజంగానే ఇది రైతులకు కొంత ఊరట కలిగించింది. అయితే బ్యాంకుల హస్తలాఘవంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బంది పడ్డారు. వడ్డీలన్నారు. బ్యాంకు నిర్వహణ ఖర్చులన్నారు. బీమాలన్నారు. ఇలా కనపడని, కనపడే ఖర్చురాస్తూ అక్కడికక్కడే బుక్ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నారనే విమర్శ లున్నాయి. కనీసం ఇపుడు తెలంగాణ ప్రభుత్వం మాఫీచేస్తున్న లక్షరూపాయల విషయంలో గతంలా బుక్ అడ్జస్ట్‌మెంట్‌కాకుండా చర్యలు చేపట్టాలి. గత మాఫీలపై కూడా ఆడిట్ చేయించాలి. ఇక మిషన్ కాకతీయతోపాటు కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే నీటి సమస్యలు తీరే అవకాశాలు కల్పిస్తున్నాయి. ఇవన్నీ రైతులకు ఎంతోకొంత ఊరట కల్పిస్తాయి. వ్యవసాయాన్ని ముందుకు నడిపిస్తాయి.అయితే వీటితోనే సమస్య లన్నీ తొలగిపోతాయని భావించడం పొరపాటే అవుతుంది.ప్రకృతి చేస్తున్న బీభత్సంతోపాటు తోటి మానవుడు చేస్తున్న దగాతో రైతులు కుదేలవుతున్నారు. కళ్లముందు నాసిరకం విత్తనాలు పురుగుమందులతో రైతులను దోపిడీచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అందిన చోటల్లా అప్పులు చేసి తీరా పంట వచ్చే సమ యంలో విత్తనాలు నాసిరకమో, నకిలీవనో తేలడంతో తెలియక తెచ్చిన రోగానికి కొట్టిన మందులు బోగస్‌వి కావడంతో రైతు కుప్పకూలిపోతున్నాడు. మొన్న ఖరీఫ్‌లో కూడా ఈ నకిలీ రకం విత్తనాలు నాసిరకం పురుగు మందులు రైతులను నిలువునా ముంచాయి. ఎప్పటికప్పుడు నకిలీ నాసిరకం వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతామని చట్టాలను మరింత కఠినం చేస్తామని చెప్తు తున్నారే తప్ప ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితం అవు తున్నాయి. క్రిమిసంహారక చట్టంలో మార్పులు చేస్తూ 2017 డిసెంబరులో పెస్టిసైడ్‌మేనేజ్‌మెంట్ బిల్లు 2017 ముసాయిదాను కేంద్రం రూపొందించి నిపుణుల అభిప్రాయాన్ని కోరుతూ దాన్ని విడుదలచేసింది. ఇన్‌సెక్టిసైడ్స్ యాక్ట్ 1968, ఇన్‌సెక్టిసైడ్‌రూల్ 1971 తర్వాత దేశంలో కొత్త చట్టం రాలేదు. 2008లో రూపొం దించిన ఒక ముసాయిదానురైతు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిం చాయి. అదిచట్టరూపం దాల్చకుండానే ఆగిపోయింది. ఉన్న చట్టాలు దళారులకు కొందరు వ్యాపారులకు ప్రయోజనకరంగా ఉన్నాయే తప్ప రైతులను ఈ దగానుంచి రక్షించలేకపోతున్నాయి. ఏటా తెలుగు రాష్ట్రాల్లోనకిలీ నాసిరకం మందులు ఎరువులు విత్తనాలు, వ్యాపారం దాదాపు 500 కోట్లరూపాయలకుపైగా అవుతున్నదని అంచనా. ఇక అనుమతిలేని విత్తనాల పంపిణీలు తెలుగురాష్ట్రాల్లో ఇష్టానుసారంగా అమ్మకాలు సాగిస్తున్నాయి. రైతులను నిలువునా ముంచుతున్న ఈ దోపిడీని ఉక్కుపాదంతో అణిచివేయాలి. మరోకపక్క కరెంటు సమస్య దాదాపుపరిష్కారం అయినట్లే. ఆధునిక జీవన స్రవంతిలో విద్యుత్ఛక్తి ప్రాణవాయు వు లాంటిది. కరెంటుదీపంవెలగని నాగరికత, మోటారు తిరగని వ్యవసాయం,పరిశ్రమ రంగాలను ఊహించలేం. అలాంటికష్టాలను చాలావరకూ తొలగిపోయాయి. తెలంగాణ రాష్ట్రంలో అయితే 24 గంటలపాటు నిరంతర కరెంటు సరఫరా అవుతున్నది.రుణమాఫీ, రైతు బంధు, ఎరువులు ఇతర సబ్సిడీలు రైతులకు నూతన ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో రైతులను ఆత్మహత్యల బాటలనుంచి మళ్లించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. వారు నమ్ముకున్న భూమి వెనుక నేటి సమాజం ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం అండదండలతోవిత్తనం నాటినప్పటి నుండీ శ్రమ ఫలాలు విక్రయించుకునేదాకా తమ వెంట ఉన్నారనే విశ్వాసాన్ని వారిలో కలిగించాలి. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందుల సరఫరా విషయంలో పోలీసులను రంగంలోనికి దించాలి. వీటిపై ఉక్కుపాదం మోపకుండా మరెన్ని సమస్యలు తీర్చినా ప్రయోజనం ఉండదు. చేపట్టే కార్యక్రమాలు అవినీతికి ఆస్కారం లేకుండా అమలుచేయాలి. ప్రకృతి సహాయ నిరాకరణతోపాటు మానవ వంచనకు గురై కృంగి కృశించి పోతున్న రైతన్నలకు అభయ హస్తం అందించాలి. జరుగుతున్న పరిణామాలు రాజకీయ నేతల అడుగులు చూస్తుంటే ఆ సినీ కవి కలలుగన్న రోజులు వస్తున్నాయేమోననిపిస్తున్నది. ●

అంతర్ధానం అవుతున్న వన్యప్రాణులు!

దేశంలో అడవుల రక్షణకు అందులో ఉండే వన్యప్రాణుల సంరక్షణకు ఏటా వేలాది కోట్ల రూపాయల ధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, అన్నిటికంటే మించి రాజకీయజోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండటంతో అధికారులు ఒకదిక్కు, అడవులు ఒక దిక్కు అవుతున్నాయి. దీంతో దేశంలో అనేక ప్రాంతాల్లో కాకులుదూరని కీకారణ్యాలుగా ఉన్న అనేక అడవులు మైదానాలుగా మారిపోతున్నాయి. ఫలితంగా ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని, వాటినే ఆధారంగా చేసుకొని బతుకుతున్న పెద్దపులులు, చిరుత పులులు, దుప్పులు, జింకలు, కణిజులు, అడవిపందులు, కుందేళ్లు, నెమళ్లు ఒకటేమిటి సమస్తవన్యప్రాణులువేటగాళ్ల బారి నుంచి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అరణ్యాలలో ఆహారం కొరత ఏర్పడటంతో పులులు జనారణ్యాలపై పడి దాడికి తెగబడుతున్నాయి.ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. సాగుభూముల్లోకి వెళ్లడానికి కూడా జంకే పరిస్థితులు నెలకొన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగునున్న మహారాష్ట్రలోనూ, అభయారణ్యంలో ఉన్న గ్రామాల పరిస్థితి కంటికి కునుకులేకుండా చేస్తున్నది. తాడోబా అభయారణ్యంలోని పులులు తరుచుగాఅడవులు దాటి జనవాసాల్లోకి వస్తూ మనుషులపై దాడులు కొనసాగిస్తుండటంతో దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. వృద్ధాప్యంలో వేటకొనసాగించే సత్తువ లేకపోవడం, వ్యాధులబారినపడటం, దంతాలు, కాళ్లు విరగడం వంటి సందర్భాల్లోనే సహజంగా మనుషులపై దాడి చేయడానికి ప్రయత్నిస్తాయి. కానీ మనుషుల రక్తం రుచిమరిగిన పులులు, ఇతర జంతువులను వేటాడి భక్షించడానికి ఏమాత్రం ఇష్టపడవు. తాడోబా అడవుల్లో ఆహారంకొరత ఏర్పడటంతో దాడులకు తెగబడుతున్నాయి. యావత్‌మల్ జిల్లాలో ఐదేళ్ల వయస్సున్న పులి మనిషి రక్తానికి అలవాటు పడి పద్నాలుగుమందికిపైగా పొట్టన పెట్టుకున్నది. ఆ ప్రాంతాల్లో అడవులను నరికివేయడం కూడా పులుల దాడులకు దోహం ఇస్తున్నది. ఇటీవలనే హైదరాబాద్ నుంచి షూటర్‌నుంచి పిలిపించి ప్రత్యేకమైన ఏర్పాట్లతో ఆ పులిని కాల్చిచంపారు. 2017లో పులిదాడిలో మరణించిన వారు చంద్రపూర్ జిల్లాలో పదమూడు మందికాగా, 2018లో అది పదహారుకు పెరిగింది. ఇక దేశవ్యాప్తంగా పులులు, చిరుతపులుల దాడులు పెరిగిపోతూనే ఉన్నాయి. దీనికితోడు పులుల వధ కూడా ఎక్కువైపోతున్నది. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర పదిహేను పులిశరీరం విభాగాలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిలో కొన్నింటిని మందుల తయారీలో కూడా వాడుతున్నారు. మూఢనమ్మకాలు ముఖ్యంగా పులిచర్మం మీద కూర్చొని పూజ చేయడం మంచిదని, అలాగే పులిగోర్లు మెడలో ధరిస్తే భూతప్రేతాలు జోలికి రావనే అపోహలు పులుల వధను ప్రోత్సహిస్తున్నాయి. గతంలో విశాఖపట్నంలో ఒక సిద్ధాంతి ఇంట్లో దొరికిన పులిచర్మాన్ని ఇందుకు ఉదహరించవచ్చు. మూడు సంవత్సరాల వయస్సు ఉన్న ఆడపులిని చంపి చర్మాన్ని తీసారని అప్పట్లో అటవీ అధికారుల దర్యాప్తులో బయటపడింది. ఇందుకు కారణాలు పరిశీలిస్తే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు ఈ సిద్ధాంతి వద్దకు వెళ్లితే పులిచర్మంపై కూర్చొని ధ్యానం చేస్తే దివ్యత్వం లభిస్తుందని ప్రోత్సహించడంతో ఆయన సకల అవస్థలుపడి ఈ చర్మాన్ని సంపాదించారు. వేటను నిషేధించినా కూడా నేటికీ కొనసాగుతూనే ఉంది. ఒకప్పుడు ఆహారం కోసం ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానువుని జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెప్తుంది. కేవలం తన ఆకలి తీర్చుకోవడానికి ఆనాటి మానవుడు వేటాడేవాడని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానూ, తమ ప్రతిష్ట కోసం కొనసాగించారు. 1526 నుండి 1857 వరకు వేట జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేటమరింత సులభతరంఅయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో నలభైవేలకుపైగా పులుల సంఖ్య ఉండగా 72ప్రాంతానికి అది మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతోఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతో పాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేకమైన పథకాలు చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. కొంతకాలం ఈ వేటను కొంతమేరకు నియంత్రించినా ఇటీవల మళ్లీ పెరిగిపోయింది. గతఏడాది తెలంగాణ రాష్ట్రంలోని మహాదేవ్‌పూర్ అడవుల్లో జింకలను వేటాడి తీసుకువస్తున్న జీపును, స్మగ్లర్లనుపోలీసులు అదుపులోకి తీసుకున్నా ఆ తర్వాత ఆ కేసు ఏమైందో ఇప్పటికీ వెలుగుచూడలేదు. క్రిమిసంహారక మందులతో పులులను చంపే కొంత వేటకు ఏనాడో శ్రీకారంచుట్టారు. అన్ని కలిపి వన్యప్రాణులకు ముప్పు తెస్తున్నాయి. అడవులను, వన్యప్రాణులను రక్షించాల్సిన అధికారులను జనారణ్యం నుంచి తరలించాలి. చట్టానికి అవసరమైతే మరింత పదునుపెట్టాల్సిన అవసరం ఉంది.

సిక్కు వ్యతిరేక అల్లర్లకు పాల్పడిన వారిని కాంగ్రెస్ రక్షిస్తోంది. ఈ కేసులో నిందితులకు శిక్షపడాలని అంతా కోరుకున్నారు.దోషులకు శిక్షపడకుండా ఓ కుటుంబం సూచన మేరకు దస్త్రాలను దాచిపెట్టారు.



నరేంద్రమోడీ
ప్రధానమంత్రి

పాకిస్థాన్‌తో మంచి సంబంధాలు ఉండాలని కోరుకుంటున్నా, అది శత్రువులకు ఆశ్రయం ఇస్తోంది.



డొనాల్డ్ ట్రంప్
అమెరికా అధ్యక్షుడు

ప్రజాసైన్స్ ఉద్యమంతోనే సమానత్వం



యం.రాంప్రదీప్

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగితే కోట్లాది మంది భారతీయులు భారతీయులు టీవీలకు అతుక్కుపోతున్నారు. ఒకవేళ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే దేశవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటారు. అదే ఇస్రో అహర్నిశలు శ్రమించి ఏదైనా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి విజయవంతంగా పంపిస్తే కేవలం ప్రధాని, రాష్ట్రపతులే శుభాకాంక్షలు తెలియచేస్తారు. ఇస్రో విజయ వేడుకలని ఏ పాఠశాలలో నిర్వహించరు. దేశంలో ఏ వీధిలో చూసినా నాయకుల నిలువెత్తు విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. సమాజ శ్రేయస్సుకోరి పరిశోధనలు చేసే శాస్త్రవేత్తల ఫోటోలు విశ్వవిద్యాలయాల్లో కూడా పెద్దగా కన్పించవు. సాహిత్యంలో కూడా సైన్స్‌పై రచనలు తక్కువగానే వస్తున్నాయి. ఫలితంగా ప్రజలలో మూఢనమ్మకాలు మరింతగా పెరుగుతున్నాయి. 1988-1995 మధ్యప్రాంతంలో జ్ఞానవిజ్ఞాన వేదిక వంటి సైన్స్ ప్రచార సంస్థలు అక్షరాస్యత, మద్యపాన నిషేధం వంటి అంశాలపై గేయాలు, నృత్యాల రూపంలో గ్రామగ్రామాన పర్యటించి ప్రజలలో చైతన్యం కలిగించాయి. సమాంతరంగా ఇంద్రజాల ప్రదర్శనలు ఏర్పాటు చేసి మూఢనమ్మకాలని నియంత్రించడానికి విశేష కృషి చేశాయి. సమాజంలో వ్యక్తులుగా చాలా మంది తమకు తోచిన సహాయాన్ని ఇతరులకు చేస్తుంటారు.ప్రజలెదుర్కొనే సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాన్ని చూపించే కార్యక్రమాల్ని నిర్వహించాలి. ప్రజల విశ్వాసాలని, నమ్మకాలని అవహేళన చేయడం ద్వారా, తీవ్రంగా విమర్శించడం ద్వారా అభ్యుదయం వాదులు వారికి దగ్గరకాలేరు. విశాలమైన ప్రజాసైన్స్ ఉద్యమాలని ప్రారంభించాలి. వివిధ వ్యక్తుల భాగస్వామ్యంతో జ్ఞానవిజ్ఞాన వేదిక తిరువూరు, కదిరి, మంగళగిరి, చల్లపల్లి వంటి ప్రాంతాలలో వైద్య శిబిరాలని నిర్వహిస్తుంది. ఈ శిబిరాలకు విశేషమైన స్పందన లభిస్తుంది. ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం జనవరిలో జాతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలని నిర్వహిస్తుంది. ఈ సమావేశంలో కేంద్రం ఒక పటిష్టమైన జాతీయ సైన్స్ విధానాన్ని ప్రకటించేటట్లు అభ్యుదయ వాదులు కృషి చేయాలి. నేటి యువత ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా కార్యాచరణని రూపొందించాలి. కడప, చిత్తూరు, విశాఖపట్టణం, ఖమ్మం వంటి ప్రాంతాలలో సైన్స్ ప్రచారంలో యువత భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. విద్యార్థులతో సైన్స్ క్లబ్స్‌ని ఏర్పాటు చేయించడం ద్వారా వారిలో శాస్త్రీయ ఆలోచనలు పెంచవచ్చు. ప్రజాసైన్స్ ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాల్లో కదలిక తీసుకురావచ్చు. తద్వారా సైన్స్ ఫలాలు సామాన్యులకి అంది సమన్యాయం జరుగుతుంది. మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఇచ్చిన జైజవాన్, జైకిసాన్ నినాదానికి తోడు 1998లో ఎన్డీయే ప్రభుత్వం జైవిజ్ఞాన్ అనే పదాన్ని చేర్చింది. ఈ నినాదాన్ని ఆచరణలో నిజం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ●

ప్రజావాక్కు



నీటి సంరక్షణ రుసుం

వచ్చే అయిదేళ్లలో దేశవ్యాప్తంగా భూగర్భజలాల మట్టం గణనీయంగా పడిపోతాయన్న ప్రపంచ భూగర్భజలవనరుల అధ్యయన సంఘం నివేదిక ఆధారంగా ప్రభుత్వం వచ్చే ఏడాది జూన్ నుండి నీటి సంరక్షణ రుసుం వసూలు చేయాలని నిర్ణయించడం ముదావాహం. వ్యవసాయ, గృహ, సాయుధ బలగాల నీటి వినియోగానికి దీని నుండి మినహాయింపు ఇవ్వడం మంచి నిర్ణయం. పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, కార్యాలయ భవనాలు, హోటళ్లు, ఆస్పత్రులు అన్ని నిబంధనలకు పాతరేసి విచ్చలవిడిగా భూగర్భజలాలను తోడేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత నిర్ణయం కొంతవరకైనా మేలు చేస్తుంది. కాలుష్యకారక పరిశ్రమలకు డిజిటల్ ఫ్లామీటర్లు, డిజిటల్ వాటర్ లెవల్ రికార్డర్లు అమర్చుకోవడం,వాటర్‌ఆటోలు చేయించడం, పైకప్పులపై వాననీటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం వంటి నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా నియంత్రణా వ్యవస్థలను విధిగా ఏర్పాటు చేయాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

కాలుష్యాన్ని వెదజల్లుతూ, పర్యావరణ సంస్థ నిబంధనలను గాలికొదిలేసి, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలు రెండు తెలుగు రాష్ట్రాలలో వందల సంఖ్యలో వున్నా వాటిపైఎలాంటి క్రమశిక్షణా చర్యలు చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనత ప్రదర్శించడం బాధాకరం. కొన్ని కంపెనీల శుద్ధి చేయని రసాయన వ్యర్థాల్ని భూగర్భంలోనికి, సమీప చెరువులు, జలవనరులలోనికి యధేచ్ఛగా వదిలేస్తున్నాయి. మరికొన్ని కంపెనీలు యధేచ్ఛగా విషవాయువుల్ని గాల్లోకి వదులుతున్నాయి. వీటిపై ప్రజల నుండి పెద్దసంఖ్యలో పిసిబికి ఫిర్యాదులు ఇలాంటి కంపెనీలపై తక్షణం క్రమశిక్షణా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉంది.

-ఎం.కనకదుర్గ, తెనాలి,గుంటూరుజిల్లా

ప్రమాదం అంచులో ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థంపర్థం లేకుండాపోతుంది. ప్రజాస్వామ్యం అనే ముసుగులో ప్రజల హక్కులను, ఆదివాసీ అణగారిన వర్గాలను అణిచిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చివేస్తున్నారు.ప్రజకు ప్రశ్నించే తత్వాన్ని మరిచిపోయే విధంగా ప్రజలకు విపరీతంగా వివిధరకాల తాయిలాలనూఇచ్చి మభ్యపెడుతున్నారు.

-వూకె రామకృష్ణదొర, కరీంనగర్

వృద్ధులను ఆదుకోండి

దేశంలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఈపియస్-95 పింఛనుదారులకు చెల్లించాల్సిన కనీస పెన్షన్‌ను తొమ్మిదివేల రూపాయలుగా పెంచాలని గత అయిదేళ్లుగా ఉద్యోగస్తులు చేస్తున్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రస్తుతం మూడు వేల రూపాయలుగా ఇస్తున్న ప్రభుత్వం ద్రవ్యోల్బణం రోజురోజుకూ పెరిగిపోతూ, ధరలు ఆకాశయానం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మొత్తం ఏమూలకు సరిపోతుందో ఒక్కసారి ఆలోచించాలి. జాతీయ కుటుంబ సంస్థ తాజా సర్వే ప్రకారం కనీసం వెయ్యి రూపాయలకు నోచుకొని వారిసంఖ్య 18 లక్షలుగా ఉందని తేల్చిచెప్పింది. జీవితమంతా కష్టించి పనిచేసి, జీవిత చరమాంకంలో ప్రశాంత జీవితం గడిపేందుకు ఈ చిన్న మొత్తాలు ఏమూలకు సరిపోవు. కుటుంబ పరిస్థితులు మారిపోయిన నేపథ్యంలో వృద్ధులు వారి పిల్లల ప్రేమకు నోచుకోక, అనాదరణకు గురవుతున్నారు. వారు గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

నిఘా పెంచాలి

రెండు తెలుగు రాష్ట్రాలలో నకిలీ చిట్‌ఫండ్ కంపెనీల హవా అప్రతిహతంగా సాగుతోంది. అన్ని నిబంధనలను ఉల్లంఘించి అమాయకులైన ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపి లక్షల్లో డబ్బు వసూలు చేసి అనంతరం బోర్డు తిప్పేయడం ఆనవాయితీగా మారింది. వీరి రోజువారి వ్యవహారాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రెండు రాష్ట్రాలలో రిజిస్ట్రేషన్స్ కార్యాలయాలలో ప్రత్యేక మానిటరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయాలి. చిట్‌ఫండ్ కంపెనీల వ్యవహారం పట్ల ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-కె.రమణాచారి, నల్గొండ

ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించకూడదు

డిఎస్సీ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించకూడదు. ఆన్‌లైన్ పరీక్షల వల్ల గందరగోళంగా మారుతుంది. ఆన్‌లైన పరీక్షలవల్ల నిరుద్యోగుల జీవితాలు తారుమారవుతాయి. ఆన్‌లైన్ పరీక్షలు రద్దుచేయాలి.ఆన్‌లైన్ పరీక్షలు అర్థ రహితం, అసంబద్ధం, విశ్వసనీయతలేనివి. కాబట్టి ఒఎమ్ఆర్ షీట్ పద్ధతిలో డిఎస్సీ నిర్వహించాలి. అన్ని పరీక్షలు ఎమ్ఆర్ఒ షీట్లలోనే నిర్వహిస్తారు. దానిపై అందరికి అవగాహన ఉంటుంది. కనుక డిఎస్సీని కూడా ఇలాగే నిర్వహించాలి.

- ఓగుల సుజాత, అనంతపురంజిల్లా

గ్రామ ప్రథమ పౌరుడి రాక ఇక ఖాయం

పోలం సైదులు

గ్రామాలలో ప్రజాస్వామ్యం వికసించి, అది స్వయం సమృద్ధి సాధించినప్పుడే జాతి పురోగతమవుతుందని సెలవిచ్చారు మహాత్మాగాంధీ. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలలో స్వయం పాలన బాటపట్టించడం కోసం పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అంటే గ్రామాల అభివృద్ధి కొనసాగినప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అర్థం. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆ సమయం ఆసన్నమైనది. ఎన్నో అవాంతరాలను అధిగమించి ఎట్టకేలకు ఎలక్షన్ కమిషన్ రిజర్వేషన్స్ ఖరారు చేసి ఎన్నికలకు సిద్ధమైంది. జనవరి 21,25,29న మూడు విడతలుగా ఒక నెలలోపే సర్పంచులను నియమించబోతుంది. కానీ ఎన్నుకోబడే వ్యక్తులు ఎలా ఉండాలి? ఎవ్వరిని ఎన్నుకోవాలి? అనే సంగతి సమాజ నిర్మాతలను ఆవిష్కరించే ఓటర్లపైననే ఉన్నది. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసినా, అధికార బలంతో గట్టెక్కిన ఇలా ఎన్నో కారణాలతో గ్రామప్రథమ పౌరుడిగా ఎన్నికయ్యారంటే తన విధులేంటో, గతంలో దేశంలో గ్రామాల అభివృద్ధికి పాల్పడిన గ్రామప్రథమ పౌరుల గురించి తెలుసుకొని అదే బాటలో నిస్వార్థంగా పయనిస్తూ అభివృద్ధి బాట పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. దేశంలో, రాష్ట్రాలలో జరిగే ఎన్నికలు ఒక్కెత్తైతే గ్రామస్థాయిలో జరిగే ఎన్నికలు మరొక ఎత్తు అనడంలో ఎలాంటి సంశయం అక్కరలేదు. ఎందుకంటే రాష్ట్ర, కేంద్ర నాయకులు ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు ఎంత ఘాటుగా చేసుకున్న వ్యక్తిగతంగా ఒకరినొకరు స్నేహభావంతో మెలుగుతారు. అదే విషయాన్ని గ్రామస్థాయిఇలో చూసినట్లయితే ఒకరిపై నొకరుపగలు, ప్రతీకారాలు పెంచుకుంటూ తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారనడంలో ఎలాంటి అనుమానం లేదు. తమ పార్టీనేమన్న, పార్టీ నాయకుడినేమన్నా తమ కుటుంబ సభ్యులకంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ మెలుగుతుంటారు. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు నిర్వహించడం కంటే పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం కొంచెం కష్టమని చెప్పక తప్పదు. ఏదిఏమైనప్పటికీ సర్వం సిద్ధమైంది. రిజర్వేషన్స్‌లో తేడాలొచ్చాయని కొంత మంది కోర్టుమెట్లు ఎక్కారు. కానీ కోర్టు సైతం ఎన్నికలు జరపడానికే మొగ్గుచూపుతోంది. అలాంటప్పుడు గ్రామీణ ప్రజలు ఎంతో అప్రమత్తమై నిస్వార్థంతో, గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పుడు జరిగే



పంచాయతీ ఎన్నికలలో యువతే కీలకం కానున్నారు. గ్రామాలలో గ్రామ ప్రథమ పౌరులే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన గ్రామాల గురించి తెలుసుకొని, వాటిని ఆదర్శంగా తీసుకొని ఎన్నికైన సర్పంచులు వాటితోసహా, మారుతున్న కాలానుగుణంగా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, యావత్తు రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధిలో ఒకరికొకరు పాటుపడుతూ, గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, దేశాభివృద్ధి జరగాలంటే గ్రామాలాభివృద్ధి కీలకమని ప్రత్యక్షంగా రుజువు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. గ్రామ సభలను విజయవంతంగా జరిపి, పలు సమస్యలకు పరిష్కారమార్గాలను చూపుతూ ఆ సభలలో గ్రామంలోని ప్రతి ఒక్కరిని హాజరయ్యేటట్లు చేసి, గ్రామాభివృద్ధికి కృషి చేయాలి. పాఠశాలకు వెళ్లే వయసు వచ్చిన బాలబాలికలను పాఠశాలలో చేర్పించేటట్లు యంత్రాంగాన్ని తయారు చేసి గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేస్తూ విజయవంతం కావడం. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీరు అందేటట్లు చూడటం, జనాభా నియంత్రణలో భాగంగా దంపతులను ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలతో చాలని ప్రోత్సహిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయించడం, గ్రామంలోని ప్రతి పసిపిల్లలకు ప్రభుత్వం తరపున అందించే పోలియో చుక్కలు , టీకాలు, వివిధ వ్యాక్సిన్లు సకాలంలో అందరికి అందేటట్లు చూడటం, గ్రామంలోని ప్రతి కుటుంబానికి బ్యాంకులో ఖాతా తెరిచి నగదు నమోదు చేసుకోవడానికి ప్రోత్సహించడం, గ్రామంలో పారిశుధ్యానికి అధిక ప్రాముఖ్యతనిస్తూ ఎవ్వరికి ఎలాంటి అంటు రోగాలు రాకుండా జాగ్రత్తపడటం, గ్రామంలో అందరి సమేతంగా మద్యపానాన్ని నిషేధించి అభివృద్ధిలో పరుగులు తీసేవిధంగా తీర్చిదిద్దాలి. అంతకంటే ముందు గ్రామాలలో జరిగే ఈ పంచాయతీ ఎన్నికలలో స్నేహపూరిత పోటీని కలిగి ఉండాలే తప్ప ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా ఛాలెంజ్‌గా తీసుకొని అధిక ధనాన్ని ఖర్చు చేసి, మద్యాన్ని ఏరులైపారిస్తూ, తాను నష్టపోయి, ఇతరులను ఇబ్బందుల పాటుచేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది. గ్రామంలోని ప్రజలంతా కలిసికట్టుగా ఉండి అభివృద్ధిని కాంక్షిస్తూ వీలైతే ఎన్నికల అధికారులతో సహకరిస్తూ, పంచాయతీ ఎలక్షన్‌లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉన్నది. ●

ఉషోదయంతో ఉత్సాహం



ఆకసాన చంద్రుడు నడినెత్తి మీదకొచ్చి వాతావరణాన్ని చల్లబరుస్తున్నప్పుడు నిద్రకు ఉపక్రమిస్తే ఓ ఆరుగంటల సంపూర్ణ నిద్రతో ఉదయం ఆరింటికల్లా సూర్యుడితో పాటు మనమూ నిద్రలేవవచ్చు. ఈ అలవాటే ఎంతో ఆరోగ్యకరమైనది. ఇలా పద్ధతిగా లేస్తూ సూర్యోదయంతో మన దినచర్య ప్రారంభమైతే ఆరోజంతా ఉల్లాసమూ, ఉత్సాహమే.

ఉదయం ఆరు నుండి ఏడు గంటల లోపు


ఓ పావుగంట బెడ్‌రూమ్‌లోనే బాడీని రిలాక్స్ చేయగలగాలి. ఒకవిధంగా ఇది చిరు వ్యాయామమే అయినా నిద్ర మత్తు వదలి ఆక్టివేట్ అవుతాం. వివాహితులు భాగస్వామితో కబుర్లు చెప్పుకుని మంచం దిగవచ్చు. రూమ్‌మేట్స్ నాలుగు మాటలతో నిద్రకు స్వస్తి పలకవచ్చు. అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు ఇదే పద్ధతిని పాటించడం మంచిది. ఆ తర్వాత పదిహేను నిమిషాలు కాలకృత్యాలకు బ్రషింగ్‌తో బయటపడాలి. మరో తర్టీ మినిట్స్ మార్నింగ్ వాక్‌కి లేదా గార్డెనింగ్‌కి ఈ సమయంలో మనసును గందరగోళ పరచకుండా చక్కటి సంగీతం వింటూ మానసికంగా రిలీఫ్ పొందాలి. ఈ వాక్ వల్ల మనసూ, దేహమూ ఆక్టివేట్ అవుతాయి. భార్యతోను, పిల్లలతోను వాకింగ్‌కి వెళ్లగలిగితే మరీ మంచిది. వారితో గడిపినట్టూ అవుతుంది. లేదా సరదాగా ఉండే స్నేహితులతో మార్నింగ్ వాక్ ముగించవచ్చు. వాకింగ్‌కి వెళ్లనివారు జిమ్‌కి వెళ్లే సమయం ఇదే. ట్రెడ్‌మిల్ పైన వాక్ చేయాలన్నా, ఆసనాలు వేయాలన్నా ఈ అరగంటా చాలు.

- ఓ పావు గంట స్నానం
- ఓ ముప్పయి నిమిషాలు ధ్యానం లేదా పూజ.
- ఓ పదిహేను నిమిషాలు కేవలం వార్తలకే. చదివినా, విన్నా, చూసినా ఒక్కటే.

ఉదయం ఎనిమిది నుండి తొమ్మిది వరకు

- ఫిఫ్టీన్ మినిట్స్ ఎడ్యుకేట్ చేసే పత్రికా వ్యాసాలు, జర్నల్స్, మాగ్యజైన్స్ చదవటం, దీనివల్ల మన వృత్తి జీవనానికి సంబంధించిన అనేకానేక విషయాలు తెలుస్తుంటాయి. చోటు చేసుకుంటున్న కొత్త దృక్పథాలపై దృష్టి పెట్టవచ్చు. సమస్యా పరిష్కారానికి కొత్త మార్గాలు దొరుకుతాయి. సమర్థవంతంగా కార్యమగ్నం కావటానికి మరిన్ని మెలకువలు తెలుస్తుంటాయి. ఓ పావుగంట దినచర్యను ప్లాన్ చేసుకోవాలి. ఎంగేజ్‌మెంట్స్ బుక్ కానీ, నోట్‌పాడ్ కానీ దీనికి అనుకూలంగా ఉంటుంది. ఓ పావుగంట అల్పాహారం-బ్రేక్‌ఫాస్ట్ మరో పావుగంట రెడీ కావటానికి.

బ్రేక్‌ఫాస్ట్, రెడీ అయ్యే అరగంట సమయాన్ని ఫ్యామిలీతో గడపాలి. కలిసి ఉపాహారం తీసుకోవటం వల్ల సరదాగాను ఉంటుంది. రిలీఫ్‌గాను ఉంటుంది. కుటుంబంతో గడిపామన్న సంతృప్తీ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ఆహార అలవాట్ల ప్రకారం నూనెను ఎంత తక్కువ మోతాదులో ఉపయోగిస్తే అంత మంచిది. బ్రేక్‌ఫాస్ట్ సమయంలో 'హౌ టు బి ప్రొడక్టివ్ అండ్ ప్రొమోట్ క్రియేటివిటీ' అన్న విషయ ప్రధానంగా కుటుంబంతో మాటామంతీ సాగాలి. ఇక డ్రస్‌అప్-ఆనాటి దినచర్యకు అనుగుణంగా వస్త్రధారణ ఉండాలి. కలిసే వ్యక్తులను దృష్టిలో ఉంచుకుని రెడీ కావాలి. కేవలం పనికే పరిమిత మైనపుడు డ్రస్‌అప్ సింపుల్‌గా ఉంటే కంఫర్టబుల్‌గా ఉంటుంది. కొత్తవారిని కలవటానికి వెళ్లేటపుడు ఎంత ఉత్సాహంగా, ఎంతలా డ్రస్‌సెన్స్‌తో ఉంటామో అలా ప్రతీరోజు ఉండగలగటం వల్ల నీరస స్వభావం చోటు చేసుకోదు. ❐



21వ పాశురం

ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప
మాత్తాదే పాల్ శోరియుం పళ్లల్ పెరుం బశుక్కళ్
ఆత్తప్పడైత్తాన్ మగనే అఱివురాయ్
ఊత్తముడై యాయ్ పెరియాయ్, ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱ శుడరే తుయిలెళాయ్
మాత్తారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్
ఆత్తాతు వన్దున్న డిపణియు మాప్పోలే
పోత్తియాం వన్దోం పుగళ్‌న్దేలో రెమ్బావాయ్॥



ఇరవై ఒకటవ పాట
పిండకుండగనె పెనుకుండలందు
కుంభవృష్టిగ పాలు కురిసి కురిసి
అవని అంతయు తడసి ఆకశంబున కెగసి

తిరుప్పావై

పాల సముద్రము ముంచి పలుదెసల పరుగుతీసి
అద్భుతంబుగ తోచు పాడి పశువులున్న
ఆనందగోపుని గారాలపుత్రలెమ్మ
ఆశ్రితుల రక్షకై అవతరించినవాడ
దేదీప్యమానమై వెలుగువాడ
నాల్గువేదాలు చదివి నిన్నరయలేరు
వేదవేదాంగులైన నిన్ ఎరుగలేరు
తామసాదులు వచ్చి నీ పాదములజొచ్చి
శరణు శరణంచు వేడిరి బిక్కచచ్చి
మేల్కొనుము మేల్కొనుము మేల్కొనగరాదా!
నీకు మంగళం మంగళం పాడవచ్చితిమి
ఇహపరంబెరుగమని వేడవచ్చితిమి.

భావం: నందగోపాలుని వద్ద మంచి స్వభావము గల పెద్ద ఆవులు ఎన్నో కలవు. అవి పుష్కలంగా పాలిస్తాయి. అటువంటి నందగోపాలుని కుమారుడా మేలుకో! "అప్రమేయా, తేజస్వరూపా, నీ శత్రువులు బలముడిగి నీ వాకిట నీ పాదములను స్తుతిస్తున్నారు. మేము కూడా నీకు మంగళం పాడుటకు వచ్చియున్నాము. మేలుకో!" అని వెలుపలి గోపికలు కృష్ణుణ్ణి కోరుతున్నారు.

ఫలం: వేదార్థ జ్ఞానం. ❐

ఫిట్‌నెస్ కోసం సమతుల్య ఆహారం



సుఖమయ జీవితాన్ని గడపాలని ప్రతివారూ ఆశిస్తారు. అయితే దీనికి మూలాధారం వారి ఆహారపు అలవాట్లు. ఈ మూలాధార పరిస్థితులు సాధారణంగా శరీరంలో నిగూఢమైన కొవ్వు శాతం, శరీరాంగాల్లో ఉండే మాస్ సముదాయాల పరిమాణంపై ఆధారపడి ఉంటాయి. శారీరక పటిష్టత లేదా ఫిట్‌నెస్ అనే అంశంపై ఆసక్తి ఉన్న వారు సమతుల్య ఆహారం తీసుకో వడంపట్ల దృష్టి సారించాలి. అవసరానుగుణంగా ఎప్పటి కప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి.

అనారోగ్యం కలుగకుండా ఉండాలంటే ఆహారపు అలవాట్లను మార్చుకోవడం అవసరం. ఏవో కొన్ని సూచనలు పాటించినంత మాత్రాన ఎలాంటి అనారోగ్యం కలుగదని చెప్పడానికి వీలులేదు. అనారోగ్యం కలుగకుండా చేయడానికి ఈ సూచనలు కొంతమేరకు ఉపయోగపడతాయని చెప్పవచ్చు.

ఆహారంలో కొవ్వు పదార్థాలు, తీపి పదార్థాలు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. వివిధ రకా లైన ఆహార పదార్థాలను తగిన పరిమాణంలో తీసుకుంటూ ఉండాలి. రోజులో ఒకేసారి కాకుండా, నాలుగైదుసార్లు ఆహారాన్ని తక్కువ మొత్తాలలో ఆహారం తీసుకుంటూ ఉండాలి. ఆహారంలో కాయగూరలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే కారెట్లు, గుమ్మడి కాయ, విటమిన్ సి అధికంగా నిమ్మ, నారింజ, స్ట్రాబెర్రీ, కాబేజీ, కాలిఫ్లవర్ మొదలైనవి తీసుకోవాలి. రోజుకు రెండు లేదా మూడు సార్లు పాలు, పాల ఉత్పత్తులను తీసుకోవచ్చు.

రోజుకు 8 నుంచి 10 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవడం అవసరం. రెడ్ మీట్‌ను, కోడిగ్రుడ్డు లోని పసుపుపచ్చని భాగాన్ని తగ్గించి తీసుకో వాలి. ఇవి అధిక పరిమాణంలో తీసుకుంటే రక్తంలో కొలెస్టరాల్ శాతాన్ని పెంచుతాయి. ఆరోగ్యం విషయంలో ఎటువంటి ఆహార పదా ర్థాలను తీసుకుంటున్నామనే అంశంతోపాటు, వాటిని ఎలా తీసుకుంటున్నామనే విషయం కూడా ప్రధాన పాత్ర వహిస్తుంది. ఆహారాన్ని ఒకచోట కూర్చుని, చక్కగా నమిలి తినాలి. ఉదయం పూర్తిస్థాయిలో అంటే కడుపు నిండిందనుకునే స్థాయిలో బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలి.

మధ్యాహ్నం తక్కువ పరిమాణంలో లంచ్‌ను, అలాగే రాత్రి తక్కువపరిమాణంలో డిన్నర్‌ను తీసుకోవాలి.

ఈ మూడుపూటల మధ్యకాలంలో ఆకలిగా అనిపిస్తే, పండ్లు, శాండ్‌విచ్ వంటి పదార్థాలను తీసుకోవాలి. రాత్రి నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనాన్ని పూర్తి చేయాలి.

డైటింగ్ కూడా కొన్ని సమయాలలో స్థూలకాయాన్నే కలుగజేస్తుందని గ్రహించాలి. వెయిట్ రెగ్యులేటరీ మెకానిజం అనే ప్రక్రియ మన తినే ఆహార పదార్థాల అలవాట్లను నియంత్రించి శరీరానికి తగిన బరువు ఉండేలా చూస్తుంది. డైటింగ్ చేసే సమయంలో వెయిట్ రెగ్యులేటరీ మెకానిజమ్ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. తద్వారా శరీరానికి కావలసిన కెలోరిఫిక్ పరిమాణం కంటే తక్కువ లభించి శరీరంబరువు పెరుగుతుంది. ❐



కానుక

- కంద, పెండలం వంటి దుంపలను తరగడానికి ముందు చింతపండు నానబెట్టిన నీళ్లలో చేతులు తడుపుకొంటే దురదలు ఉండవు.
- రోజూ వాడని వెండి వస్తువులు నల్లగా రంగు మారుతుంటాయి. అలాంటప్పుడు వాటిని క్లీనింగ్ పౌడర్‌తో శుభ్రం చేసిన తర్వాత పచ్చిపాలతో కాని పాలు కలిపిన నీటితో కాని కడిగితే నలుపు వదులుతుంది. ❐

ఇష్టమైన పనులతో ఆనందమే

మనస్విని

నమస్తే మేడమ్, నాకు జీవితంలో అన్నీ ఉన్నాయి. అయినా జీవితం రొటీన్ అయిపోయింది. ఎందులోనూ ఉత్సాహంగా అన్పించటం లేదు. నేను ఆనందంగా ఉండాలంటే ఏంచెయ్యాలి. మీరు చాలాసార్లు ఆనందంగా ఉండాలని చెప్తూ ఉంటారు. - ఓ సోదరి

మీరు చాలామంది ప్రశ్న వేసారు. మీరు తప్పక ఆనందంగా ఉండగలరు. మీరు జీవితంలో నేర్చుకోవాలని అనుకుంటున్నారు. ఇది చాలామంది విషయం. జీవితం ధ్యేయం ఆనందంగా ఉండటమే. ప్రతిరోజూ ఆనందంగా ఉండాలి. జీవితం విలువను గ్రహించాలి. ప్రతిక్షణం విలువైంది. ముందుగా మీరు మిమ్మల్ని తెలుసుకోవాలి. ఆనందమే జీవిత పరమావధి. జీవితం చాలా సరళమైంది. కానీ చాలామంది జీవితంలో సమస్యలనే చూస్తారు. అది చాలా తప్పు, జీవితం ఆనందమైన కానుక. అమూల్యమైన వరం. ఎల్లప్పుడూ మీరు సంతోషాన్ని ఎంచుకోవాలి. మీకిష్టమైన పనులను చేసుకోవాలి. ఈ సృష్టి ఎంతో అందమైనది. ప్రకృతిలోని ఆనందాలను అనుభవించాలి.



మంచి ప్రకృతి సిద్ధమైన దృశ్యాలను చూచి, ఆనందించవచ్చు. దీనికి డబ్బులు ఖర్చుకావు. అడవిలోని అందాలు, సముద్రపు దృశ్యాలు ఎంతో నయనానందకరంగా ఉంటాయి. పైసా ఖర్చు లేకుండా, ఎంతో ఆనందాన్ని అనుభవించవచ్చు. ప్రేమ, ఆప్యాయతలను పంచుకోవాలి. గృహాన్ని ఆనందమయంగా మలచుకోవాలి. ఆటపాటల ద్వారా ఎంతో ఉత్సాహాన్ని పొందవచ్చు. ప్రతి పనినీ ఇష్టంగా చేయాలి. కష్టంగా కాదు. ఇష్టం లేకపోతే ఆ పని చేయవద్దు. సానుకూలంగా ఆలోచించాలి. ఎల్లప్పుడూ సంతృప్తిగా ఉండగలగాలి. ఈ బాధ నుంచి ఎలా బయటపడాలి?

నమస్తే మేడమ్, నాపేరు సౌమ్య. నేను గృహిణిని. మా పిల్లలు ఇద్దరూ అమెరికాలో ఉన్నారు. నాకు ఇంట్లో ఏమీ తోచటం లేదు. నాకు మా వారికి ఏమీ పడటం కూడా లేదు. ఇద్దరివీ పరస్పర విరుద్ధ భావాలు. మేమిద్దరం ఏమీ కలసి పని చేయలేకపోతున్నాం. ఇలా జీవితాంతం దిగులుగా బతకవలసిందేనా? నేను ఏం చేస్తే, నేను ఈ బాధ నుండి బయటపడగలను?

-సౌమ్య, వరంగల్

మీరు తప్పక మీ ఈ సమస్యను చక్కగా పరిష్కరించుకోగలరు. మీరు మీ సమస్యను అర్థం చేసుకొన్నారు. అది చాలామంచి విషయం. అంతేకాకుండా, మీరు మీ సమస్యను పరిష్కరించుకోవాలనుకుంటున్నారు. ఇది ఇంకా చాలామంచి పని. మీరు తప్పక మీ సమస్యను తేలిగ్గా పరిష్కరించుకోగలరు. ముందుగా మీరు జీవితంపై అవగాహన పెంపొందించుకోవాలి. మీ నైజాన్ని తెలుసుకోండి. ఆనందంగా ఉండటానికి ప్రయత్నించండి. మీరు మీ భర్తని అర్థం చేసుకోవాలి. మీరు మీ కాళ్లపై నిలబడాలి. మీ ఆనందానికి మీకు మీరే బాధ్యులు. మంచి ఆలోచనలతో జీవితాన్ని చక్కగా ఆస్వాదించండి. ప్రతిరోజూ మంచి కార్యక్రమాలలో పాల్గొనండి. ఇతరులకు సహాయం చేయండి. ప్రేమను పెంపొందించుకోండి. గృహాన్ని ఆనందంగామలచుకోండి. మంచి హాబీల ద్వారా జీవితాన్ని ఆనందమయం చేసుకోండి. నవరసాల జీవితాన్ని ప్లాన్ చేసుకోండి. ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలి. ఎవరో ఏదో చేసారని ఆశించవద్దు. అన్నీ మీకై మీరే చేసుకోండి. స్వతంత్రంగా జీవించాలి. ఎదుటివారిపై నిందలు వేయవద్దు. మీలో తప్పులు సరిచేసుకోండి. ఆత్మపరిశీలన వల్ల చాలా సమస్యలు పరిష్కరించుకోవచ్చు. చక్కని జీవనశైలి అలవరచ్చుకోండి. మంచి పథకాలతో ఆనందంగా జీవితాన్ని మలచుకోండి. ❐



డా॥ ఎం. శారద
సైకాలజీ ప్రొఫెసర్

ముత్యాల ముగ్గులు




17 చుక్కలు
9 వరకు
మధ్యచుక్కలు

పద్మ పుల్లమరాజు,
సీతారాంబాగ్
హైదరాబాద్



11 చుక్కలు
6 వరకు
(మధ్యచుక్కలు)

సంతోషి,
మనికొండ
హైదరాబాద్



19 నుండి 11 వరకు
మధ్యచుక్కలు

ఏడడుగుల అనుబంధం

వివాహం ఒక భౌతిక అవసరమే కాదు, సామాజిక బాధ్యత కూడా అని సామాజికులు నిర్వచిం చారు. ధర్మ, అర్థ, కామ, మోక్షాల సాధనకు వివాహమే మార్గదర్శి అని ఆధ్యాత్మికులు ప్రవచించారు. వివాహ వేడుకలోని సప్తపదిలో నూతన దంపతులు వేసే ఏడడుగులకు ఏడు అర్థాలున్నాయి. తొలి అడుగు శరీరబలంకోసం, రెండో అడుగు మానసికబలం కోసం, మూడో అడుగు కష్టమైనా, సుఖమైనా కలిసి బతకడం కోసం, నాలుగో అడుగు ఆరోగ్యం కోసం, అయిదో అడుగు పశుసంపదల వినియోగం కోసం, ఆరో అడుగు రుతుసంపదలను అనుగ్ర హించడం కోసం, ఏడో అడుగు హోమాన్ని చేసే అవధూతల ఆశీర్వాదం, అనుగ్రహం కోసం. ఇలా వైవాహిక బంధానికి పునాది అయిన సంప్రదాయాల వల్లనే మన వివాహ వ్యవస్థను అన్ని దేశాల వారూ గౌరవిస్తున్నారు. కొంతమంది విదేశీయులు వీటిని అనుసరిస్తున్నారు కూడా. నాటి పురాణ యుగం నుంచి నేటి పరమాణు యుగానికి వస్తే వేగవంతమైన బతుకు చక్రంలో సాగుతున్నది వివాహ బంధాలు. కొంతమంది విషయంలో తెగిపడి, విడివడి చేదు జ్ఞాపకంగా, అపశ్రుతిలా మారడం, మనం చూస్తున్నాం.ధర్మమార్గంలోనూ, అర్థసం పాదన లోనూ, దాని వినియోగంలోనూ దైహిక మానసి క కోర్కెలను సాధించడంలోనూ నా సహధర్మ చారిణిని అతిక్రమించను. వేరొకరితో కలిసి నన్ను అంకితం చేసుకోను అను వివాహ ప్రతిజ్ఞ దంపతులు మనస్సులో బలమైన ముద్రవే యాలి. స్వచ్ఛమైన ప్రేమ, ఒకరి పట్ల మరొకరికి నమ్మకం సడలని విశ్వాసం పునాదిగా ఏర్పడిన వివాహ బంధం సామరస్యంగా బలపడినప్పుడే ఆ దాంపత్యం నిండు నూరేళ్ల శుభప్రదంగా ముందుకు సాగుతుంది. నిండునూరేళ్ల మమతానురాగాల పంటగా కలిసి యుండుటకు కారణాలుగా పెద్దలు చెప్పారు. ❐



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తేరకెక్కిన ఫ్యామిలీ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వినయ విధేయ రామ'.. కియరా ఆద్వానీ హీరోయిన్‌గా నటించిన సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 11న విడుదల కానుంది. ఈసందర్భంగా కియారా అద్వానీ మీడియాతో మాట్లాడారు.

ఆయనకు సీక్రెట్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ కూడ ఉంది..

దర్శకుడు బోయపాటి శ్రీనుగారు ఈసినిమా స్టోరీ చెప్పినపుడు పూర్తి సినిమా చేసేశాననే ఫీలింగ్ వచ్చింది.. చాలా రోజుల తర్వాత ఒక మంచి ఫ్యామిలీ స్టోరీ విన్నాననిపించి వెంటనే ఓకే చెప్పాను. ఇంత స్టార్‌కాస్ట్ ఉన్న సినిమాలో నటించలేదు.. రామ్‌చరణ్, వివేక్ ఒబెరాయ్, ప్రశాంత్, ఆర్యన్ రాజేష్ , స్నేహ లాంటి 15 మంది టాప్ యాక్టర్స్‌తో నటించటం అనేది అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. సెట్స్ దగ్గర నుంచి ప్రతిదీ లార్జర్ దేన్ లైఫ్ అన్పించేలా సినిమా చాలా గ్రాండ్‌గా వచ్చింది..

బోయపాటిగారు ఇన క్రెడిబుల్ డైరెక్టర్.. నేచురల్ ఎలిమెంట్స్‌ను ప్రజెంట్ చేయటం వేరు. ఏదైతే నమ్మటానికి వీల్లేకుండా ఉంటాయో ,,వాటిని నమ్మేంతగా , ఫీలయ్యేంతగా మెస్మరైజ్ చేస్తే స్క్రీన్‌పై ఎలివేట్ చేయటం చాలా కష్టం.. అది బోయపాటి లాంటి ఫిల్మ్ మేకర్స్‌కే సాధ్యమవుతుంది.. ఇది కూడ ఆయన బ్రాండ్ సినిమానే..

నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం.. అందుకే నటినయ్యా.. కంప్లీట్‌గా అటు డ్యాన్స్.. కామెడీ పెర్ఫార్మ్ చేయటానికి మంచి స్కోప్ ఉన్న సినిమాలో పనిచేసే అవకాశం దొరికినపుడు చాలా హ్యాపీగా ఉంటుంది.. వినయ విధేయ రామ..చేసినందుకు కూడ అదే ఫీలింగ్...

సినిమాలో నాకు, చరణ్‌కు మధ్యకెమిస్ట్రీ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.. నా క్యారెక్టర్ పేరు సీత.. ఫ్యామిలీలో అందరి ముందు చాలా వియనంగా ఉంటూ..రామ్ ఏది చెప్తే అదీ అన్నట్టుగా ఉంటాను.. బయటకు మాత్రం చాలా డామినేటింగ్‌గా ఉంటాను.. మా కాంబినేషన్‌లో ఉండే సీన్స్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి.. సినిమాలో ఏను ఎంత టైమ్‌స్క్రీన్‌పై కన్పిస్తాను. అనేకన్నా.. కన్పించినంతసేపు నేను ప్లే చేసిన క్యారెక్టర్‌కు కావలిటీ ఉందా లేదా ..నా ప్రజెన్స్‌ని ఆడియెన్స్ ఫీలయ్యారా.. లేదా అని ఆలోచిస్తా..



సినిమాలో నాకు, చరణ్‌కు మధ్యకెమిస్ట్రీ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.. నా క్యారెక్టర్ పేరు సీత.. ఫ్యామిలీలో అందరి ముందు చాలా వియనంగా ఉంటూ..రామ్ ఏది చెప్తే అదీ అన్నట్టుగా ఉంటాను.. బయటకు మాత్రం చాలా డామినేటింగ్‌గా ఉంటాను.. మా కాంబినేషన్‌లో ఉండే సీన్స్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి..

బేసిగ్గా.. డ్యాన్స్ అంటే ఇష్టం కాబట్టి చరణ్ లాంటి డ్యానర్స్‌తో స్టెప్స్ వేస్తూ..చాలా ఎంజాయ్ చేశా... నాకు రామా వెడ్స్ సీత ఇప్పటి వరకు నేను చేసిన సాంగ్స్‌లో మోస్ట్ ఫేవరేట్ ..800 మంది డ్యాన్సర్లతో చాలా గ్రాండ్‌గా పిక్చరైజ్ చేశారు ఆ పాటని.

నాకైతే పర్టిక్యులర్‌గా ఒక లాంగ్వేజ్ ఆడియెన్స్‌కి స్టిక్ అవ్వాలనే ఆలోచన లేదు.. గ్లోబల్ ఆడియెన్స్‌ను ఎంటర్‌టైన్ చేయాలి.. లాంగ్వేజ్ ఏదైనా, స్క్రిప్టు బావుంటే అది డిజిటల్ ఫ్లాట్‌ఫామ్ అయినా నో అని చెప్పను..

భరత్ అనే నేను.. సినిమాకు ముందు నమ్రతా నన్ను వేరే సినిమాలకోసం అప్రోచ్ అయ్యారు.. కానీ అపుడు డేట్స్ అడ్జస్ట్ అవ్వకపోవటంతో కుదర లేదు.. ఎప్పుడైతే భరత్ అనే నేను ఆఫర్ వచ్చిందో ఎలాగైనా చేసేయాలనుకున్నా..

అర్జున్‌రెడ్డి రీమేక్‌లో నటిస్తున్నందుకు చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను.. సినిమాలో లాస్ట్ సీన్ నుంచి షూటింగ్ స్టార్ట్‌చేశారు.. సినిమాలో నేటివిటీకి తగ్గట్టు చిన్నచిన్న చేంజెస్ చేశారు.. సినిమా ఢిల్లీ బ్యాక్ డ్రాప్‌లో ఉంటుంది.

రామ్‌చరణ్ ఇన్‌స్టాగ్రామ్ అంటే చాలా ఇష్టం.. ఆయనకు సీక్రెట్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ కూడ ఉంది.. కానీ చాలా మందికి ఆ విషయం తెలియదు.



ఎన్టీఆర్ కథానాయకుడు
యు సర్టిఫికెట్

నందమూరి బాలకృష్ణ ప్రధానపాత్రలో నటిస్తున్న ఎన్టీఆర్ కథానాయకుడు చిత్రం సెనాసర్ పనులను పూర్తిచేసుకుని యు సర్టిఫికెట్ పొందింది.. ఎలాంటి సెన్సార్ కట్స్‌లేకుండా 2 గంటల యాభై నిముషాల నిడివితో చిత్రం జనవరి 9న విడుదల కాబోతోంది.. విద్యాబాలన్ , ప్రకాష్‌రాజ్, రానా దగ్గుబాటి, సుమంత్, కళ్యాణ్‌రామ్ తదితరులు ఈచిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తుండగా, జాగర్లమూడి క్రిష్ ఈచిత్రానికి దర్శకత్వం వహిం చారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ 10 మిలియన్ వ్యూస్‌తో మంచి స్పందన రాబట్టు కుంది.. సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.. ఎంఎం కీరవాణి సంగీతం సమకూరుస్తుండగా, జ్ఞాన శేఖర్ సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు.

తమిళంలో ఎన్టీఆర్ 'టెంపర్'



ఎన్టీఆర్ , పూరి జగన్నాధ్ కలయికలో వచ్చిన టెంపర్ సినిమా ఎన్టీఆర్‌ను హిట్ ట్రాక్‌లో ఎక్కించిన సినిమా అన్నది తెలిసిందే.. అయితే ఈచిత్రం ఇప్పటికే హిందీలో సింబా పేరుతో రణ్వీర్‌సింగ్ హీరోగా వచ్చింది.. పక్కా కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈసినిమా మొత్తానికి హిందీలో సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది.. ఇప్పటికే ఈ చిత్రం రూ.125 కోట్లకుపైగా వసూలు సాధించి ..ఇంకా కలెక్షన్లు రాబడుతూనే ఉంది.. కాగా తమిళ రీమేక్‌లో విశాల్ , రాశిఖన్నా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. టైటిల్ అయోగ్యం..మరి తెలుగు, హిందీ లాగే తమిళ్‌లో కూడ ఈచిత్రం సూపర్‌హిట్ అవుతుందని యూనిట్ నమ్మకంగా చెబుతోంది..



జయలలితగా 32 ఎపిసోడ్స్

దివంగత సిఎం జయలలిత జీవితం ఆధారంగా ఇప్పటికే ఏఎల్ విజయ్, ప్రియదర్శిని, భరతాయి రాజా ఇలా పలువురు దర్శకులు సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే.. అలాగే వారితోపాటు దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ కూడ జయలలిత బయోపిక్‌ను వెబ్‌సిరీస్‌గా తెరకెక్కిస్తున్నాని ఇటీవలే ఆయ ప్రకటించారు.. కాగా వెబ్‌సిరీస్‌గా జయలలిత జీవితాన్ని 32 ఎపిసోడ్స్ ఉండేలా రూపొందించాలని , దానికి సంబంధించిన స్క్రిప్టును కూడ ఆయన ఫైనల్ చేశారని తెలుస్తోంది.. ఇక జయలలిత పాత్రలో రమ్యకృష్ణ నటిస్తోంది.. జయలలిత లాంటి బలమైన వ్యక్తిత్వాని ప్రతిబింబించాలంటే రమ్యకృష్ణ లాంటి బలమైన నటి అయితేనే ఆ పాత్రకు పూర్తిన్యాయం జరుగుతుందని దర్శక, నిర్మాతలు భావించారట..అందుకే ఆమెను జయలలిత పాత్రలో నటింపజేస్తున్నారు.

ఎబిసిడి3లో యువ హీరోయిన్..




బాలీవుడ్ యువ హీరో వరుణ్ థావన్ నటించనున్న ఎబిసిడి 3 చిత్రంలో సారా ఆలీఖాన్ హీరోయిన్‌గా నటించనున్నట్టు తెలుస్తోంది.. ఇంతకుముందు ఈపాత్ర కోసం కత్రినా కైఫ్‌ను తీసుకోవాలనకున్నా.. ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోవటంతో ఇపుడు ఈ అవకాశం సారాను వరించిందని సమాచారం.. కాగా సారా ఖేదర్నాథ్, సింబా చిత్రాలతో వరుస విజయాలను సొంతం చేసుకుంది.. రెమో డిసౌజా తెరకెక్కించనున్న ఈచిత్రం కోసం వరుణ్ ఏకంగా రూ.21 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటు న్నారట.. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్న ఈచిత్రాన్ని 2డి తోపాటు 3డిలో కూడ తెరకెక్కించ నున్నారు.

మా కొత్త నిర్ణయం



మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా సభ్యులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వటం అందరికీ తెలిసిందే.. ఇప్పటి నుంచి మా సభ్యుడు తదనంతరం , సభ్యుని మొక్క సతీమణికి పెన్షన్‌ఇవ్వటం జరుగుతుందని తెలియజేయటానికి ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు.జనవరి 1వ తేదీనుంచి మా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అభినందనలు తెలియజేయటానికి ఆర్థికంగా వెనుకబడిన కొందరు మా సభ్యులు కార్యాలయానికి వచ్చిన మా అధ్యక్షుడు శివాజీరాజా, ఉపాధ్యక్షుడు బెనర్జీ, సంయుక్త కార్యదర్శి ఏడిద శ్రీరామ్‌లను కలిసి అభినందనలు తెలిపారు.

మరో ప్రోమోతో..



బాలయ్య నిర్మాణంలో క్రిష్ దర్శకత్వంలో మహానటుడు ఎన్టీఆర్ జీవితకథ ఆధారంగా ఆయన బయోపిక్ పార్ట్స్‌లో మొదటి పార్ట్ కథానాయకుడు జనవరి 9న విడుల కానున్న సంగతి తెలిసిందే.. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా క్రిష్, బాలయ్య, సీనియర్ నటుడు నరేష్, సుమంత్, కళ్యాణ్‌రామ్‌లకు సంబంధించిన ఓ ఇంటర్వ్యూ తాలూకూ ప్రోమోను యూనిట్ విడుదల చేసింది.ఈ ప్రోమోలో రానా తన పాత్ర గురించి వివరిస్తూ.. తనకు చంద్రబాబునే స్వయంగా తన జీవిత విశేషాలు గురించి చెప్పారని,, దాని వల్ల ఆయన పాత్రలో నాకు నటించటం చాలా ఈజీ అయ్యిందని రానా అన్నారు.. కీరవాణి సంగీతం సమకూరుస్తున్న ఈ బయోపిక్‌లో రెండోపార్ట్ మహానాయకుడు ను వచ్చేనెల 7న విడుదల చేయనున్నారు.



చాలా సమస్యలను ఫేస్ చేశా




కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం మణికర్ణిక.. జి స్టూడియోస్..కమల్ జైన్ నిర్మాణంలో జాగర్లమూడ క్రిష్, కంగనా రనౌత్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం జనవరి 25న విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాలో మాట్లాడారు.. చిత్రంలో నటి ప్రధాన పాత్రధారి కంగనా రనౌత్ మాట్లాడారు.. తెలుగులో ట్రైలర్ ఇంతకు ముందుగానే చూశానని, సౌండింగ్ డిఫరెంట్‌గా అన్పించిందన్నారు. అయితే క్యారెక్టర్స్‌కు తెలుగు వాయిస్ అందించిన ప్రతి ఒక్కరూ న్యాయం చేశారన్నారు.. విజయేంద్ర ప్రసాద్‌గారు కూడ ట్రైలర్‌పై వర్క్‌చేశారన్నారు. తెలుగులో ఓ పవర్ ఉంటుందని, అందుకే నేను బాహుబలిని తెలుగు, హిందీలో కూడ చూశానని తెలిపారు.. నేను ఈసినిమాను డైరెక్టు చేయటమనేది ప్లానింగ్ ప్రకారం జరగలేదని తెలిపారు. యాక్సిడెంటల్‌గా జరిగిందన్నారు. ఆగస్టులో రావాల్సిన ఈసినిమాను అనుకున్న సమయంలో పూర్తిచేయలేకపోయా మన్నారు.. ఆ సమయంలో క్రిష్‌గారు మరో ప్రాజెక్టు ఎన్టీఆర్ పూర్తిచేయాలిస ఉంది కాబట్టి సినిమాను జనవరిలో పూర్తిచేయాలని నేను డైరెక్టు చేశానని అన్నారు. క్రిష్‌గారు సినిమాను గొప్పగా తెరకెక్కి ంచారన్నారు.. ఆయన్ను నేను ఫాలో అయ్యానని అంతేనని తెలిపారు. టీం సహకారంతో సినిమాను పూర్తిచేశానని అన్నారు. తదుపరి కూడ నేను డైరెక్టు చేయాలనుకుంటున్నానని తెలిపారు. ఆ సినిమాను విజయేంద్రప్రసాద్ గారిని కథను అందించమని చెప్పానని తెలిపారు.. తప్పకుండా మేం కలిసి పనిచేస్తామన్నారు. రెండు నెలలు సినిమా కోసం చాలా కష్టపడ్డానని, మనం కోసం రక్తం ధారపోసిన వారి గురించి పట్టించుకోవటం లేదు.. వారు మన చరిత్ర..అలాంటి వారికి గౌరవం ఇవ్వాలి..అలా చరిత్ర మరుగున పడిపోయిన ఎందరో వీరులున్నారని అన్నారు. అలాంటి కారణం తోనే ఝాన్సీలక్ష్మీబాయి కథను సినిమాగా చేయాలని అనుకున్నాన ని తెలిపారు. .ఈసినిమా మేకింగ్‌లో చాలసమస్యలను ఫేస్ చేశానని తెలిపారు.. షూటింగ్ ప్రారంభంలోనే నా సుదుటిపై గాయమైందని, అలాగే డైరెక్టర్‌గా మారాలని కమల్‌గారు చెప్పినపుడు కూడ నేను ఇంత పెద్ద సినిమాను హ్యాండిల్ చేయగలనా అనే సందేహం కలిగిందన్నారు. అలాంటి సమయంలో చాలా ఆలోచించి నిర్ణయం తీసుకున్నానని వివరించారు. నిర్మాత కమల్ జైన్ మాట్లాడుతూ, ప్రస్తుతం చాలా బయోపిక్స్ రూపొందుతున్నాయని, వాటి సక్సెస్ శాతం కూడ ఎక్కువగానే ఉందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన బయోపిక్స్‌కు మణికర్ణికు మదర్ ఆఫ్ బయోపిక్స్ అని చెప్పవచ్చుఅని అన్నారు. ఈసినిమాను చేసే సమయంలో చాలా స్ట్రగుల్స్ ఫేస్ చేశామన్నారు. వాటన్నింటినీ దాటి చేసిన సినిమా ఇది అన్నారు. విజయేంద్ర ప్రసాద్‌గారు అద్భుతమైన స్క్రిప్టును అందించారన్నారు. చాలా మంచి టీం దొరికంది కాబట్టి ఈసినిమాను పూర్తిచేశామన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నటుడు ఆర్.నారాయణమూర్తి, తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు మాట్లాడారు.

పరిశోధనల్లో మేటి

పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలంలోని ఉనికిలి గ్రామానికి చెందిన బొల్లింపల్లి వెంకటేశ్వరరావు, మాధవిల కూతురు మేఘన ఇంటెల్ ఇంటర్నేషనల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఫెయిర్‌లో విజేతగా ప్రపంచానికి పరిచయమయింది. 75 దేశాల నుంచి యంగ్ సైంటిస్ట్‌లు పాల్గొనగా 2018 ఇంటెల్ ఫౌండేషన్ యంగ్ సైంటిస్ట్ అవార్డుతో పాటు 50 వేల డాలర్ల నగదు బహుమతిని గెలుచుకుంది. ఎనర్జీ స్టోరేజీపై నిర్వహించిన ఒక సెమినార్‌కు హాజరవటం మేఘన జీవితాన్ని మలుపు తిప్పింది. అప్పుడే సూపర్ కెపాసిటర్లు తయారు చేయాలనే కోరిక ఆమెలో కలిగింది. చౌకగా లభించే వస్తువులతో సూపర్ కెపాసిటర్లు తయారు చేయటాన్ని మేఘన లక్ష్యంగా పెట్టుకుంది. టీ పొడర్, మెలాసెస్, టానిన్, చిటికెడు భాస్వరం, నత్రజని పదార్థాలతో పొడర్‌ను తయారు చేసింది. దీన్ని ఎలక్ట్రోడ్లకు పూతగా వాడతారు. పనితీరులో మాత్రం ఇది ప్లాటినం బేస్‌డ్ ఎలక్ట్రోడ్‌తో సమానంగా పనిచేస్తుంది. ఇప్పటివరకూ విద్యుత్‌ను నిలువ చేసేందుకు ప్లాటినం, కార్బన్‌తో చేసిన ఎలక్ట్రోడల్‌లను సూపర్ కెపాసిటర్లలో వాడుతున్నారు. వీటి తయారీ, పరిశోధన రెండూ ఖర్చుతో కూడుకున్నవే. మేఘన కేవలం ఒక్క డాలర్ ఖర్చుతో విద్యుత్‌ను నిలువ చేయగలిగే సూపర్ కెపాసిటర్‌ను తయారు చేసింది. పూర్తిగా సహజ సిద్ధమైన పదార్థాలతో ఈ సూపర్ కెపాసిటర్‌ను





తయారు చేయటం వల్ల ఇది పర్యావరణహితమైనది కూడా. వీటిని రీ సైకిల్ కూడా చేయవచ్చు. బ్యాటరీలతో పోల్చితే చాలా వేగంగా రీచార్జ్ అవ్వటమే కాదు, శక్తిని అధికంగా విడుదల చేస్తాయి.

అమెరికాలోని అర్కన్సా స్టేట్ లిటిల్‌రాక్స్‌లో నివసిస్తున్న మేఘన భవిష్యత్తులో రసాయన, అర్థశాస్త్రాల్లో విద్యనభ్యసించటం ద్వారా ఆ రంగాల్లో నిష్ణాతురాలు కావాలనుకుంటోంది. స్టెమ్ ఫీల్డ్‌లో తన కెరీర్‌ను మలచుకోవటానికి లిటిల్‌రాక్స్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఆర్కన్సాలో స్టూడెంట్ రీసెర్చర్‌గా పనిచేస్తోంది. మేఘనకు పరిశోధనల్లోనే కాదు వ్యాపారం, సేవాకార్యక్రమాల్లో కూడా పాల్గొనటం ఇష్టం. మెంటార్‌గా తన తోటి విద్యార్థులకు సలహాలిస్తుంది. ఇందుకోసం ఆర్కాన్సాలో ఎంఐటీ లాంచ్ క్లబ్ శాఖను ప్రారంభించింది. మేఘన సంగీతకారిణి స్వయంగా పియానో వాయిస్తుంది. ఆర్థిక, పర్యావరణ సంబంధ చర్చల్లో తన వాదనను ప్రజల ముందుంచటంలో ఆమెకు తిరుగులేదు. ఈత పోటీల్లో కూడా పతకాలను గెలుచుకుంది. ఒక శాస్త్రవేత్తగా, పరిశోధకురాలిగా మేఘన తనను తాను తీర్చిదిద్దుకుంటోంది.

స్వచ్ఛ హిమాలయాల కోసం

హిమాలయాలకు వెళ్లి ట్రెక్కింగ్ చేసి అక్కడి అందాలతో సెల్ఫీ దిగాలని అందరి మనసుల్లో ఉంటుంది. ఇలా సెల్ఫీ తీసినప్పుడు అక్కడి అందమైన ప్రకృతితోపాటు చెత్త, ప్లాస్టిక్ సెల్ఫీలో వస్తే ఎలా ఉంటుంది. అందుకే పర్యావరణ కాలుష్యం అధికమై ఆ ప్రాంత ఉనికికే ప్రమాదం ఏర్పడింది. అందుకే ఈ పరిస్థితిని ఆపాలనుకున్నాడు ప్రదీప్ అనే యువకుడు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మనాలికి చెందిన ఈ యువకుడు 'హీలింగ్ హిమాలయ' పేరుతో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి హిమాలయాల్లో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నాడు. ఆసక్తి ఉన్న మరికొందరు వలంటీర్లను తీసుకుని ట్రెక్కింగ్ చేస్తూ అక్కడి పరిసరాలను శుభ్రం చేస్తున్నాడు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్నాడు. సేకరించిన మొత్తం వ్యర్థాలను చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్న కేంద్రాలకు అందిస్తున్నాడు. స్వచ్ఛహిమాలయాల కోసం ఈ యువకుడు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాడు. ఆసక్తి గల వారందరినీ కలుపుకుని హిమాలయాల్లో అందమైన ప్రదేశాల్లో చెత్త అనేది లేకుండా స్వచ్ఛంగా ఉండేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు.

అంతేగాక ఆ రాష్ట్రంలో ట్రెక్కింగ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాడు. సాధారణంగా ట్రెక్కింగ్‌కు ప్రత్యేక లక్ష్యమంటూ ఉండదు. ప్రదీప్ మాత్రం శుభ్రత కోసం ట్రెక్కింగ్ పిలుపుతో చైతన్యం కలిగిస్తున్నాడు. హిమాలయాల సందర్శనకు వచ్చేవారు దయచేసి సొంత



వాటర్‌బాటిల్ తెచ్చుకోమని, స్ట్రాస్, ప్లాస్టిక్ సంచులు వినియోగించవద్దని చెపుతున్నాడు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కూడా.



బాక్సర్ సోనియా



తర్వాత మరిన్ని సంచలన విజయాలు సాధించింది. అహ్మెట్ కామ్రెట్ టోర్నీలో ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత పిలావో భాసుమత్రెను కంగుతినిపించింది. అదే క్రమంలో ఆమె ఆ టోర్నీలో కాంస్య పతకం సొంతం చేసుకుంది. పొడగరి కావడం కూడా రింగ్‌లో సోనియా ఆధిపత్యం చెలాయించేందుకు ఒక కారణమైంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తనకన్నా సీనియర్లపై అనూహ్య విజయాలు నమోదు చేసిన సోనియా తొలి ప్రయత్నంలోనే ఫైనల్‌కు దూసుకెళ్లింది. సోనియా తండ్రి వ్యవసాయం చేస్తారు. అమ్మ గృహిణి. ఇంట్లో ఎవరూ బాక్సర్లు లేరు. కానీ నేను బాక్సర్ కావాలనుకున్నానంటుంది. జాతీయ చాంపియన్ నీతుతో పాటు కవిత చాహల్ ఎంతో సాయం చేశారు. భివాని క్లబ్ కోచ్ జగదీశ్ వల్లే ఈ స్థాయిలో ఉన్నానంటారు సోనియా. ప్రస్తుత భారత బాక్సర్లలో సోనియా చాలా తెలివైనది. ఎంత ఒత్తిడి ఉన్నా ప్రశాంతత కోల్పోదు. తన ప్రణాళిక ప్రకారమే ఆడుతుంది అన్న ప్రశంసలు ఉన్నాయి.



భారత బాక్సింగ్‌లో విజేందర్‌సింగ్, అఖిల్ కుమార్, జితేందర్‌సింగ్‌లాంటి వాళ్లు ఉన్న చోట హరియాణా అమ్మాయి సోనియా రింగ్‌లో ప్రత్యర్థికి చెమటలు పట్టిస్తోంది. వ్యవసాయ కుటుంబానికి చెందిన సోనియా అనుకోకుండా బాక్సింగ్‌లోకి వచ్చింది. పాఠశాలలో పిఇటి ప్రోద్బలం. కాంస్య పతక విజేత కవిత చాహల్ స్ఫూర్తితో సోనియా గ్లవ్స్ తొడిగింది. విశేషం ఏమిటంటే తాను ఆరాధించే కవిత చాహల్‌ని ఒక బౌట్లో సోనియా నాకౌట్ చేయడం. సోనియా ఉత్సాహం చూసి ఆమె తల్లిదండ్రులు భివాని బాక్సింగ్ క్లబ్ కోచ్ జగదీశ్ సింగ్ దగ్గరకు తీసుకెళ్లారు. భివానీ క్లబ్‌లో మరింత రాటుదేలిన సోనియా ఆ

రచనలకు ఆహ్వానం

యువచైతన్యం, ఆశలు, ఆశయాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, ఆసక్తి కలిగించే సంబంధిత అంశాలు, కొత్తపోకడలు తదితర విషయాలపై రచనలు'యువ' శీర్షికకు పంపండి. చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

ఆత్మవిశ్వాసమే ఆభరణం!

ఆత్మవిశ్వాసంతో ఉంటే ఆ ధైర్యమే వేరు. ఇది యువతకు ఎంతో అవసరం. యువతీ యువకులు భవిష్యత్తులో ఎన్నో సాధించాలను కుంటారు. అందుకు ముఖ్యంగా ఉండాల్సింది ఆత్మవిశ్వాసమే. కొన్ని సందర్భాలలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లు తుంటుంది. దాన్నుంచి బయటపడాలంటే కొన్ని మార్గాలు అవసరం. మనసు సానుకూలంగా ఉంటే అన్నీ సజావుగా సాగుతాయంటారు.

అందుకే ప్రతికూలంగా మాట్లాడేవారితో కన్నా సానుకూలంగా ఎప్పుడూ నవ్వుతూ ఉండి, ప్రోత్సహించేవారితోనే మాట్లాడాలి. చదువకుంటున్నా, ఉద్యోగం చేస్తున్నా సరే ఆత్మన్యూనత ఎదురు కాకూడదంటే మన నైపుణ్యాల్ని ఎప్పటికప్పుడు పెంచుకోవాలి. బలహీనతల్ని తగ్గించుకోవాలి. సాధించిన విజయాలను ఒక చోట రాసుకోవాలి. వాటిని అప్పుడప్పుడూ చూసుకోవాలి. అప్పుడే ఎంత కష్టమైనా సరే ఎలా సాధించామో తెలుస్తుంది. వైఫల్యాలు ఎదురైనప్పుడు అవన్నీ మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. చేసిన పొరపాట్లను చూసి బాధపడటం వల్ల ప్రయోజనం లేదు. వాటిని చూసి నవ్వుకోవడమే మంచిదని నిపుణులు అంటున్నారు. మరోసారి అవి చేయకుండా జాగ్రత్త పడాలి.

అంతే తప్ప బాధపడటం వల్ల మరింత ఆత్మన్యూనతకు లోనవ్వాల్సి వస్తుంది. అందుకే ఏ పనైనా ఆత్మవిశ్వాసంతో మొదలుపెట్టాలి.



గాగుల్స్

గాగుల్స్ అమ్మాయిలకైనా, అబ్బాయిలకైనా ఫ్యాషన్‌గా, అందంగా ఉంటాయి. వారు ఎంచుకునేవి కూడా అలాంటివే ఎన్నుకుంటారు. డ్రెస్‌లకు తగినట్లుగా ఎంచుకునే అవకాశం కూడా ఉంటుంది. అలాంటివి ప్రస్తుతం మార్కెట్లో రకరకాలు డిజైన్లతో అందుబాటులో ఉన్నాయి. వాటిలో కొన్ని మీ కోసం..















ఇన్వెస్టర్లకు నోరూరిస్తున్న స్టాక్స్ ఇవే..!

న్యూఢిల్లీ, జనవరి 4: మార్కెట్లో ఒక షేరు మీద పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ అంతర్గత విలువ కంటే తక్కువగా ఆ కంపెనీ స్టాక్ ధర ఉన్నప్పుడు కొనడమే మంచిది. దీన్నే కాంట్రారియన్ ఇన్వెస్టింగ్ అంటారు. ఇది నిజంగా పనిచేస్తుందని, విశ్లేషకులు కూడా ఒప్పుకుంటారు. ఒక రంగంలో పూర్తిగా నిరాశ అలుముకున్నప్పుడు ఆయా షేర్లు ఎంచుకోవడం కూడా మార్కెట్ల లాభాలకు దారితీస్తుంది. 2018లో పూర్తిగా నిరాశపరచిన షేర్లు చాలానే ఉన్నాయి. ఫండమెంటల్ పునాది బాగానే ఉన్నా, మార్కెట్ స్థితిగతులు, అంతర్జాతీయ పరిణామాలు, కాంట్రాక్టుల్లో ముందంజ లేకపోవడం వంటి వాటి వల్ల ఆయా షేర్లు మంచి పరితీరును సాధించలేకపోయాయి. కానీ, ఈ సంవత్సరంలో మాత్రం కొన్ని స్టాక్స్ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. వీటిలో కేపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సిమెంట్ రంగాలు ఈ ఏడాది మంచి లాభాలను సాధిస్తుందని ఎనలిస్టులు, బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. చాలా కాలం తర్వాత ప్రైవేట్ క్యాపెక్స్ విషయంలో సానుకూల పవనాలు వీస్తున్నాయి. వినిమయ సామర్థ్యం పెరగడంతో ప్రైవేట్ క్యాపెక్స్ వేగంగా వృద్ధి చెందుతుంది. ఇదే పాయింట్ ఇంజినీరింగ్, కేపిటల్ గూడ్స్ విషయంలో పనిచేస్తుంది. పలు కంపెనీల వద్ద ఉన్న కాంట్రాక్టు ఆర్డర్లు ఈ సంవత్సరం కార్యరూపం దాల్చనున్నాయి కాబట్టి, సిమెంట్, ఇనుము, రైల్వేలు, మెట్రో నిర్మాణం, బిల్డర్ల రంగం వంటివి వేగంగా పెరిగే అవకాశముంది. ఆటోమేషన్, పవర్‌సెక్టార్లు అత్యంత ప్రభావశీలంగా కనిపిస్తున్నాయని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. గత సంవత్సరం సిమెంట్ పరిశ్రమకు ఏ మాత్రం కలిసిరాలేదు. పెట్‌కోక్ ధరల పెరుగుదల, ఎగుమతులు, సరఫరా వంటి విషయాల్లో సమస్యలు, మితిమీరిన సరఫరా వ్యయాలు, ఫ్యూయల్ ఖర్చులు వంటి అంశాలతో సిమెంట్ రంగం కునారిల్లింది. రానునన రోజుల్లో పలు నిర్మాణ కాంట్రాక్టులు కార్యరూపం దాలుస్తాయి కాబట్టి, సిమెంట్ అమ్మకాలు వేగంగా పెరిగే అవకాశమున్నట్లు ఎనలిస్టులు అంచనా. నిర్మాణ రంగం పెరుగుతుంటే, సిమెంట్‌కు అధిక గిరాకీ ఏర్పడటం తథ్యం అని బ్రోకరేజ్ సంస్థలు అంటున్నాయి. గత సంవత్సరం నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి అంశాలు కూడా సిమెంట్ డిమాండ్‌ను హరించివేశాయి. సిమెంట్ రంగాని కున్న ప్రధాన వినియోగదారులు అయిన రియల్టర్లు కూడా, తమ వ్యాపారంలో మందగమనాన్నే ఎదుర్కొడంతో సిమెంట్ పరిశ్రమ చల్లారిపోయింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ పరిస్థితులను సిమెంట్ రంగం అధిగమించగలదనే బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. పెట్‌కోక్ ధరల తగ్గుదల, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరల తగ్గుముఖం వంటి అంశాలు సిమెంట్ పరిశ్రమ పెరగడానికి ఊతంగా మారవచ్చు. జిఎస్‌టి రేట్లు కూడా 28శాతం నుంచి 18శాతం శ్లాబులోకి మారితే, సిమెంట్ కంపెనీల షేర్లు మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలిసింది. ఇక 2018లో మౌలిక సదుపాయాల రంగం పూర్తిగా పరాజయం పాలైంది. అనేక మంది కాంట్రాక్టర్లు ఈ రంగం నుంచి తప్పుకున్నారు. మంచి ఆర్డర్లు ఉన్నప్పటికీ, ప్రాజెక్టులకు నిధుల సరఫరా ఆగిపోవడంతో వారు ముందంజ వేయలేకపోయారు. కానీ, 2019లో సార్వత్రిక ఎన్నికలు రానుండడంతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో నిర్మాణాలు పెరగవచ్చు. రానున్న 2నుంచి 3సంవత్సరాల కోసం మదుపు చేయాలనుకున్న వారు, సిమెంట్, ఇన్‌ఫ్రా, స్టీల్ రంగాలను పరిశీలించమని బ్రోకరేజ్ సంస్థలు, ఎనలిస్టులు పేర్కొంటున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
పిఎన్‌బి	81.30	4.43
టాటామోటార్స్	170.95	2.95
భారతీఎయిర్‌టెల్	322.45	2.85
ఎన్‌టిపిసి	145.75	1.64
అపోలోటైర్స్	233.40	2.44
వేదాంతా	192.90	2.63
బజాజ్‌ఆటో	2734.20	1.22
అంబుజాసిమెంట్స్	216.55	1.26
డిఎల్ఎఫ్	175.15	1.57
ఆయిల్‌ఇండియా	174.55	1.48
భెల్	71.40	0.92

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

హెచ్‌సిఎల్	932.35	-1.69
టెక్‌మహీంద్రా	681.10	-1.47
అదానీపవర్	50.05	-0.60
డాబర్‌ఇండియా	419.25	-0.65
టిసిఎస్	1876.85	-1.22
విప్రో	324.45	-0.32
హావెల్స్	678.55	-0.42
సన్‌ఫార్మా	433.80	-0.53
హెచ్‌పిసిఎల్	248.20	-0.04
ఏసియన్‌పెయింట్స్	1385.85	-0.81
విగార్డ్	217.05	-0.23

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (5 - 1 - 2019) (రిటైల్ ధర రూ.5.00	NECC RATES (Retail Price Rs.5.00)	
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

బులియన్ ధరలు

	4 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

యుఎస్ మార్కెట్లో అతిపెద్ద ఫార్మా టేకోవర్..!

న్యూఢిల్లీ, జనవరి 4: కేన్సర్ మందుల విక్రయాల్లో అగ్రగణ్యులైన బ్రిస్టల్ మైయిర్స్, సెల్జీన్ ఫార్మా, విలీనానికి రంగం సిద్ధమైంది. తాజాగా గురువారం బ్రిస్టల్ మయర్స్ ఓ ప్రకటన విడుదల చేస్తూ, సెల్జీన్ ఫార్మాను 74బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తున్నట్లు తెలియచేసింది. దీంతో ఫార్మా రంగంలోనే అతిపెద్ద డీల్‌గా ఈ కొనుగోలు నిలవనుంది. ఈ రెండు కంపెనీల షేర్లు గ్లోబల్ మార్కెట్లలో గత సంవత్సరం నష్టాలను చవిచూశాయి. క్లీనికల్ సెట్ బ్యాక్స్, వ్యాపార నిర్వాహణలో లోపాలు వంటివి ఈ రెండు దిగ్గజ ఫార్మా కంపెనీల షేర్లను నష్టాల్లో ముంచాయి. ప్రధానంగా దాదాపు 2.5బిలియన్ డాలర్ల కాస్ట్ సేవింగ్స్ కోసం జరగనున్న ఈ విలీనంతో లాభాలను ఆర్జించవచ్చని బ్రిస్టల్ మయర్స్ భావిస్తుంది. 2018లో బ్రిస్టల్ మయర్స్ షేర్లు 15.2శాతం క్షీణించగా, సెల్జీన్ దాదాపు 40శాతంపైగా క్షీణించాయి. బ్రిస్టల్ సంస్థకి చెందిన కేన్సర్ ఇమ్యునోథెరఫీ డ్రగ్ ఒప్దివో అమ్మకాలు భారీగా క్షీణించాయి. ప్రత్యర్థి కంపెనీ అయిన మెర్క్ అండ్ కో మందుల కిట్రుడా అమ్మకాలు పెరగడంతో ఎంతో లాభదాయకమైన అంకాలజీ మార్కెట్‌లో బ్రిస్టల్ నష్టాలను చవిచూసింది. ఇదే సమయంలో సెల్జీన్ క్లినికల్ ఫశ్రీయిల్యూర్స్‌ను ఎదుర్కొంది. అంతేకాకుండా 2022 నాటికల్లా సెల్జీన్ కంపెనీకి చెందిన ప్రధాన ఔషధం మైలోమా డ్రగ్, రెవ్లిమిడ్ వంటి




మందులను నిర్మూలించాల్సి రావడం కూడా సెల్జీన్‌ను నష్టాల్లో ముంచేసింది. గురువారం నాటి అమెరికన్ మార్కెట్లలో బ్రిస్టల్ స్టాక్ మరో 14 శాతం నష్టపోయి 44.77డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విలీన వార్త తెలియగానే, సెల్జీన్ షేర్లు అన్యూహ్యంగా పెరిగాయి. ఇవి 22 శాతం పెరిగి 81.31డాలర్లుగా ట్రేడవడం విశేషం.

నిఫ్టీ 8500కి పడిపోయినా..! ఇలా చేస్తే లాభాలు వస్తాయ్!

ముంబై, జనవరి 4: 1994లో ఎన్‌ఎస్‌ఇ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకూ, గత 5ఏళ్లుగా ప్రాఫిట్ లాభాలు అంతగా రాలేదనే చెప్పాలి. కానీ అదే నిఫ్టీలో 10ఏళ్ల పెట్టుబడుల మీద దాదాపు 80శాతం వృద్ధితో 10శాతం ప్రాఫిట్ లాభాలు వచ్చాయి. 1994నుంచి 2018వరకూ ఈ 24 ఏళ్లలో వార్షిక ఆదాయం సగటున 10శాతంకు మించి ఉందనే చెప్పాలి. మరి ఈ 2019 సంవత్సరంలో నిఫ్టీ ఎలా ఉండబోతుంది. ఏఏ స్టాక్స్ ప్రాఫిట్ లాభాలు ఇస్తాయనే దానిపై ఎనలిస్టులు ఒక విశ్లేషణ చేశారు. అది గత చరిత్రను ఒకసారి పరిశీలిస్తే, 2017లో నిఫ్టీ దాదాపు 30శాతం లాభాలను పంచింది. వీటిలో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్‌దే హవాగా ఉంది. కానీ 2018లో నిఫ్టీలో కొంత అస్థిరత కనబడింది. గ్లోబల్ మార్కెట్ల పరిణామాలు, క్రూడాయిల్ ధరల పెరుగుదల, రూపాయి మారకపు విలువ క్షీణత వంటివి స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగాల ను తీవ్రంగా నష్టపరిచాయి. ఇక ఈ 2019 సంవత్సరంలో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. సుస్థిర ప్రభుత్వం ఏర్పడితేనే, మార్కెట్లు స్థిరంగా ఉంటాయన్నది ఎనలిస్టుల భావన. ఎన్నికలకు ముందు నిఫ్టీ 8,500పాయింట్ల చేరువలో ఉండొచ్చని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 2019 ఎన్నికల్లో మార్కెట్లు పెరగవచ్చు. కార్పొరేట్ ఆదాయాలు పెరగొచ్చు. కాబట్టి, ఈఏడాదిలో ఇన్వెస్టర్లు ఏం చేయాలనే దాని మీద ప్రముఖ ఎనలిస్టులు మూడు మార్గాలను సూచిస్తున్నారు. మార్కెట్ క్షీణిస్తున్న సమయంలో మంచి షేర్లను ఎంచుకోవడం, క్రమానుగత పెట్టుబడిని మొదటపెట్టాలి. ఎందుకంటే పతనం తర్వాత మార్కెట్లు పెరుగుతాయి కాబట్టి. సానుకూల ధృక్పథంతో మార్కెట్లలోకి ప్రవేశించాలి. రానున్న 10ఏళ్ల కోసం ఇప్పుడే మీ ఈక్విటీ బ్రోకర్ ద్వారా, నిఫ్టీ ఇటిఎఫ్‌లలో క్రమానుగత పెట్టుబడులను పెట్టాలి అని సూచించారు.

స్మాల్‌క్యాప్ మిడ్‌క్యాప్‌లదే హవా



వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్డ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

రూ.2వేల నోట్ల ప్రింటింగ్ బంద్

న్యూఢిల్లీ, జనవరి 4: కేంద్ర ప్రభుత్వం రూ.2వేల నోట్ల ప్రింటింగ్ ఆపేసింది. కేవలం ముద్రణను మాత్రమే ఆపేసింది. అంటే ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న నోట్లు చలామణి అవుతూనే ఉంటాయి. అయితే రూ.2వేల కోట్ల చలామణిని మెల్లమెల్లగా తగ్గిస్తూ పూర్తిగా ఆపేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రూ.2వేల నోట్లను పన్ను ఎగవేత, మనీలాండరింగ్, అక్రమ నిల్వ కోసం ఉపయోగిస్తున్నారన్నది ప్రభుత్వం అనుమానం. అందుకే ముద్రణ ఆపేసింది. అయితే ముద్రణ ఆపేసినంత మాత్రాన రూ.2వేలనోట్లు చెల్లవని కాదు. అవి చెల్లుతాయి. చలామణిలో ఉంటాయి. నవంబర్ 2016లో రూ.500, రూ.1000నోట్లను రద్దు చేసినప్పుడు రూ.2వేలనోట్లను మద్రించింది కేంద్ర ప్రభుత్వం. అప్పుడు నగదు కొరతను తగ్గించడానికి రూ.2వేల నోట్లను విడుదల చేసింది. 2018 మార్చి నాటికి రూ.18.03లక్షల కోట్ల నగదు మార్కెట్లో చలామణిలో ఉంటే అందులో 37శాతం అంటే రూ.6.73లక్షల కోట్లు రూ.2వేల నోట్లు కాగా, 43శాతం అంటే రూ.7.73 లోల కోట్లు



రూ.500నోట్లు. మిగతావన్నీ చిన్న నోట్లు. రూ.2వేల నోట్ల ప్రింటింగ్ ఆపెయ్యడంతో, వాటిని రద్దుచేస్తారా అన్న అనుమానాలు సామాన్యుల్లో తలెత్తుతున్నాయి.

ఎరిస్ లైఫ్ ర్యాలీ



న్యూఢిల్లీ, జనవరి 4: దేశీయంగా షుగర్ వ్యాధి మానిటరింగ్ సేవలు అందించేందుకు వీలుగా మెడ్‌ట్రానిక్ ఇండియాతో చేతులు కలిపినట్లు దేశీయ ఫార్మాసంస్థ ఎరిస్ లైఫ్‌సైన్సెస్ తెలిపింది. దీంతో దేశీయంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు డయాబెటిస్ సంబంధ మానిటరింగ్ సేవలను మరింత సమర్థవంతంగా అందించనున్నట్లు తెలియచేసింది. ఇందుకు రెండు కంపెనీలకూ ఆయా విభాగాల్లో ఉన్న బలాలను వినియోగించనున్నట్లు తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.5శాతం పెరిగి రూ.696వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.710ని కూడా దాటింది. ఎరిస్ లైఫ్ కంపెనీలో ప్రమోటర్లకు దాదాపు 56శాతంవాటా ఉంది. ఇటీవల నీరసంగా నడుస్తున్న పేజ్ ఇండస్ట్రీస్ షేరు అమ్మకాలతో దిగాలు తీస్తోంది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 4 శాతం క్షీణించి రూ.22,685వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.24,000వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. జాకీ బ్రాండ్ దుస్తులను విక్రయించే పేజ్ ఇండస్ట్రీస్ షేరు గత నాలుగు ట్రేడింగ్‌లలో దాదాపు 11శాతం క్షీణించింది. నేటిట్రేడింగ్‌లో ట్రేడింగ్ పరిమాణం ఇప్పటివరకూ రెట్టింపయ్యింది.

డీలాపడిన ఫ్యూచర్ రిటైల్

ముంబై, జనవరి 4: ఆన్‌లైన్ ద్వారా ప్రొడక్టులను అమ్మకాలు జరిపే ఇ-కామర్స్ బిజినెస్‌పై కేంద్ర ప్రభుత్వం కఠిన నిబంధనలు రూపొందించడంతో ఫ్యూచర్ రిటైల్ షేర్లు డీలాపడ్డాయి. ఇటీవల ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో ప్రస్తుతం ఫ్యూచర్ రిటైల్ షేరు ఎన్ఎస్ఇలో 4శాతం క్షీణించి రూ.442 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.441 వద్ద 52వారాల కనిష్టానికి చేరింది. గత 8 ట్రేడింగ్‌లలో ఫ్యూచర్ రిటైల్ షేరు 19శాతం కుప్పకూలింది. డిసెంబరు 24న ఈ షేరు రూ.564 వద్ద ట్రేడయింది. విభిన్న డిపార్ట్‌మెంటల్ షాపుల ద్వారా దేశవ్యాప్తంగా కంపెనీ హౌస్ హోల్డ్, కన్జూమర్ వస్తువులు విక్రయించే సంగతి తెలిసిందే. భారీ డిస్కౌంట్లు, అతిచౌక ధరలను



ఆఫర్ చేయడం ద్వాఅర బిజినెస్ పెంచుకునే ఇ-కామర్స్ సంస్థలకు ప్రభుత్వం గతవారం చెక్ పెట్టింది. దీంతో కంపెనీలో 10శాతం వాటా కొనుగోలుకి ఒప్పందాన్ని కుదుర్చుకున్న గ్లోబల్ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెనకడుగు వేసే అవకాశమున్నట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ మార్గంలో ఫ్యూచర్ రిటైల్‌లో రూ.2000కోట్లతో వాటాను కొనుగోలు చేసేందుకు ఇప్పటికే అమెజాన్ ఆసక్తి చూపినట్లు వార్తలు వెలువడ్డాయి. కాగా, మారిన నిబంధనల నేపథ్యంలో ఫ్యూచర్ రిటైల్‌లో వాటా కొనుగోలు అంశాన్ని అమెజాన్ పునఃపరిశీలి స్తున్నట్లు తెలుస్తోంది.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 4: ఐఫోన్ల దిగ్గజం ఆపిల్ గైడెన్స్ కోతతో ఇచ్చిన షాక్ నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు కోలుకున్నాయి. గురువారం అమెరికా స్టాక్ మార్కెట్లు భారీగా క్షీణించిన్పటికీ ప్రారంభంలో ఉత్సాహంగా కొనసాగాయి. అయితే తర్వాత హెచ్చుతగ్గుల మధ్య కన్సాలిడేషన్ దారిలోనే సాగాయి. ఇన్వెస్టర్లు అధిక సమయం కొనుగోళ్లకే మొగ్గుచూపడంతో చివరికి లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 181పాయింట్లు పెరిగి 35,695వద్ద నిలవ గా, అదేవిధంగా నిఫ్టీ కూడా 55 పాయింట్లు పెరిగి 10,727 వద్ద నిలిచింది. నేటి ట్రేడింగ్‌లో ఆసియాలో మిశ్రమ ట్రెండ్ కనిపించినప్పటికీ, యూరోపియన్ మార్కెట్లు లాభాలతో ప్రారంభం కావడంతో దేశీయంగా సెంటిమెంటు బలపడినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఎన్ఎస్ఇలో ఐటి ఇండెక్స్ 1.25శాతం పతనం కాగా, మిగిలిన అన్ని రంగాలూ పుంజుకున్నాయి. పిఎస్‌యు బ్యాంకులు 2.3శాతం పుంజుకోగా, మెటల్, రియల్టీ, ప్రైవేట్ బ్యాంకులు, ఫార్మా 1.4శాతం నుంచి 0.7శాతం మధ్య పెరిగాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఇన్‌ఫ్రాటెల్, ఎస్‌బ్యాంకు, వేదాంతా, టాటామోటార్స్, ఎయిర్‌టెల్, ఒఎన్‌జిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటాస్టీల్, ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు 6 నుంచి 2శాతం మధ్య పెరిగాయి. అయితే హెచ్‌సిఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హీరోమోటో కార్ప్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, సన్‌ఫార్మా, ఎల్అండ్‌టి, హెచ్‌యుఎల్, విప్రో 2 నుంచి 0.5శాతం మధ్య నీరసించాయి. మార్కెట్లు లాభపడిన నేపథ్యంలో బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.5శాతం పెరిగింది. ట్రేడైన మొత్తం షేర్లలో 1340లాభపడగా, 1260నష్టాలతో ముగిసాయి. నగదు విభాగంలో గురువారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దాదాపు రూ.973 కోట్ల విలువైన షేర్లు విక్రయించగా, దేశీయ ఫండ్స్ రూ.34.5కోట్లు మాత్రమే ఇన్వెస్ట్ చేశాయి. బుధవారం ఎఫ్‌పిఐలు రూ.621కోట్లు, దేశీయ ఫండ్స్ రూ.226కోట్లు చొప్పున పెట్టుబడులను వెనక్కి తీసుకున్న సంగతి విదితమే.



ఆపిల్ పతనంతో అమెరికా మార్కెట్లకు షాక్

న్యూఢిల్లీ, జనవరి 4: నూతన సంవత్సరం 2019లో ఆర్థిక మందగమనానికి సంకేతంగా ఐఫోన్ల దిగ్గజం ఆపిల్ ఆదాయ అంచనాలలో కోతపెట్టడంతో అమెరికా స్టాక్ మార్కెట్లకు సెగ తగిలింది. డిసెంబరు త్రైమాసికంలో విక్రయాలు మొదట వేసిన 93నుంచి 86బిలియన్ డాలర్ల స్థానే 84బిలియన్ డార్లకు పరిమితంకావచ్చంటూ ఆపిల్ తాజాగా గైడెన్స్ ప్రకటించింది. చైనాలో అమ్మకాలు డీలాపడడం ప్రభావం చూపుతున్నట్లు తెలియచేసింది. దీంతో షాక్‌తిన్న ఇన్వెస్టర్లు మూకుమ్మడిగా అమ్మకాలకు పెరిగాయి. వెరసి గురువారం అమెరికా మార్కెట్లు ఏకంగా 3 శాతం తిరోగమించాయి. డోజోన్స్ 660 పాయింట్లు క్షీణించి 22,686వద్ద నిలవగా, ఎస్అండ్‌పి 62 పాయింట్లు దిగజారి 2,448వద్ద ముగిసింది. నాస్‌డాక్ కూడా 202పాయింట్లు క్షీణించి 6,463వద్ద స్థిరపడింది. ఆపిల్ దెబ్బకు టెక్నాలజీ ఇండెక్స్ 5 శాతం క్షీణించింది. 2011 ఆగస్టు తర్వాత ఇదే అత్యధిక నష్టం కాగా, ఫిలడెల్ఫియా సెమీ కండక్టర్ ఇండెక్స్ కూడా 6 శాతం క్షీణించింది. సిఇఒ టిమ్‌కుక్ అమ్మకాలు తగ్గనున్నట్లు వాటాదారులకు లేఖ ద్వారా తెలియచేసిన నేపథ్యంలో ఆపిల్ షేరు 10 శాతం కుప్పకూలింది. మరోవైపు డిసెంబరులో అమెరికా పారిశ్రామిక రంగం 2008 అక్టోబర్ తర్వాత గరిష్టస్థాయిలో నీరసించింది. పిఎంఐ గణాంకాలు రెండేళ్ల కనిష్టానికి చేరాయి. ఇప్పటికే చైనా ఆర్థిక మందగమన సంకేతాలు వెలువడ్డ కారణంగా ప్రపంచ ఆర్థిక మందగమనంపై ఇన్వెస్టర్లు ఆందోళనకు లోనైనట్లు విశ్లేషకులు చెబుతున్నారు. డిసెంబరు నెలలో కార్ల విక్రయాలు కూడా రివర్స్ గేర్‌లో సాగాయి. దీంతో ఆటో దిగ్గజాలు నష్టాల్లో నడుతున్నాయి. ఫోర్డ్ మోటార్ వాహన విక్రయాలు 9శాతం, జనరల్ మోటార్స్ విక్ర యాలు 3 శాతం చొప్పున నష్టపోయాయి. దీంతో జనరల్ మోటార్స్ షేరు 4 శాతం, ఫోర్డ్ మోటార్ షేరు 1.5శాతం చొప్పున దిగజారాయి. ఈ దారిలోనే ఇతర బ్లూచిప్స్ కేటర్‌పిల్లర్, బోయింగ్, 3ఎం కంపెనీ, డెల్టా ఎయిర్‌లైన్స్ కూడా నీరసపడ్డాయి. కాగా, ప్రత్యర్థి సంస్థ సెల్జీన్ కార్ప్‌ను 74బిలియన్ డాలర్లను కొనుగోలు చేసే ప్రణాళికలు ప్రకటించడంతో బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ 13శాతంపైగా క్షీణించాయి. అయితే సెల్జీన్ దాదాపు 21 శాతం పెరిగింది.

ఆపిల్ దెబ్బకు టెక్నాలజీ ఇండెక్స్ 5 శాతం క్షీణించింది



సేవలరంగం వృద్ధి అంతంతమాత్రమే!

న్యూఢిల్లీ, జనవరి 4: భారత్ సేవలరంగం వృద్ధి డిసెంబరునెలలో 53.2 పాయింట్లకు తగ్గింది. అంతకుముందునెలలో నాలుగున్నర మాసాల గరిష్టం అంటే 53.7 పాయింట్లకు చేరితే డిసెంబరులో స్వల్పంగా తగ్గింది. నియామకాలు పెంచుకున్నా సంస్థలకు కొత్త బిజినెస్ ఆర్డర్లు తగ్గడంతో కొంతమేర సేవలరంగం అంతగా వృద్ధిని నమోదుచేయలేదు. నిక్కీ ఐహెచ్ఎస్ మార్కెట్ సర్వీసెస్ పర్చేజింగ్‌మేనేజర్స్ సూచీ డిసెంబరు 53.2 పాయింట్లు జోడించుకుంది. నవంబరునెలనుంచ చూస్తే తగ్గింది. 50 పాయింట్లుకు పెరిగితే వృద్ధి తగ్గితే స్వల్ప క్షీణతగాను నమోదవుతుంది. వరుసగా వృద్ధి రేట్లు ఏడోనెలలో కూడా మార్పులు కనిపించాయి. త్రైమాసికం వారీగాచూస్తే మూడునెలల్లో వృద్ధి కనిపించడంతో సంస్థలు సైతం నియామకాలను పెంచుకున్నాయి. డిసెంబరులో కొంతసాను కూలత కనిపించినా ఆర్డర్లు కొత్తగా రాలేదు. ఉపాధి మాత్రమే కొంత పెరిగినట్లు కనిపిస్తోంది. ఉద్యోగాలు మినహా విస్తరణ రేట్ తగ్గిందనే చెప్పాలి. భారత్ సేవలరంగ విభాగంలో ఎక్కువగా విదేశీ డిమాండ్ ఆధారంగానే వృద్ధి కనిపిస్తుంది. ఉపసూచీలో కూడా గతనెలలో 53.3 పాయింట్ల నుంచి 52.7 పాయింట్లకు తగ్గింది. ఇక ఉత్పత్తిరంగపరంగాచూస్తే రెండేళ్ల గరిష్టస్థాయిలో నిలిచింది. అదికూడా నవంబరునెలతోపోలిస్తే తగ్గింది. 54.5 పాయంట్లు నవంబరు నెలలో నమోదుచేస్తే డిసెంబరులో 53.6 పాయింట్లకు తగ్గింది. ఇక ఉత్పత్తి వ్యయాలు కూడా పెరిగాయి. అయితే సేవలరంగానికి అందించిన సేవలకు వసూలుచేసేధరలు మాత్రం మళ్లీపెరిగాయి. సంస్థలు తమ క్లయింట్లసేవలకు అదనపు వ్యయం అవుతున్నట్లు చెపుతున్నాయి.



రూ.32కోట్ల ఇన్‌పుట్‌టాక్స్ క్రెంకర్యం!



న్యూఢిల్లీ, జనవరి 4: సిజిఎస్‌టి విజిలెన్స్ అధికారులు అక్రమ పద్ధతుల్లో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందుతున్న రాకెట్ గుట్టును వెలికితీసారు. సిజిఎస్‌టి అహ్మదాబాద్ దక్షిణ కమిషనరేట్ అధికారులు 38 ఏళ్ల నగరానికి చెందిన బిజినెస్‌మ్యాన్‌ను బోగస్ ఇన్వాయిస్‌లు జారీచేసినట్లు గుర్తించారు. సుమారు రూ.175 కోట్లమేర ఇన్వాయిస్‌లు జారీచేసి 32 కోట్ల మేర ఇన్‌పుట్‌టాక్స్ లబ్దిపొందినట్లు తేలింది. ముందస్తు తనిఖీ అధికారుల ప్రకారంచూస్తే నిందితుల నుంచి లిఖితపూర్వకమైన ఆధారాలు, సాక్ష్యాలు లభించిన వెంటనే దాడులకు ఉపక్రమించారు. సోదాలు కూడా విభిన్న ప్రాంతాల్లో నిర్వహించారు. నగరానికి చెందిన సమిర్‌హుస్సేన్ మితాయివాలా సుమారు 20 సంస్థలను ప్రారంభించారు. ఆయన వ్యక్తిగత వివరాలుతో దస్త్రాలు సృష్టించాడు. వివిద వ్యక్తుల వివరాలను సేకరించి జిఎస్‌టి నుంచి వచ్చే ప్రయోజనాలను రాబట్టుకున్నాడు. మితావాలాను సిజిఎస్‌టి చట్టం 2017 సెక్షన్ 69 ప్రకారం అరెస్టుచేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపించారు. ఈ నెల 16వ తేదీ వరకూ ఆయనకు జ్యుడిషియల్‌కస్టడీ విధించారు. వస్తు ఉత్పత్తులు ఎలాంటి రవాణాలేకుండానే ఇన్వాయిస్‌లు జారీచేసి ఇన్‌పుట్ టాక్స్‌క్రెడిట్‌ను పొందుతున్నట్లు తేలింది. మితావాలా అక్రమలావాదేవీల వ్యవహారం ఆరాతీస్తే ప్రతినెలా కొంత మంది వ్యక్తులకు కొంత సొమ్ములు చెలిస్తూ వారి డాక్యుమెంట్లను, వారు నిర్వహిస్తున్న సంస్థల పేర్లను వారిపేర్లతో వాడుకునేవాడు. వారి నుంచి దస్త్రాలు పొందిన తర్వాత జిఎస్‌టి రిజిస్ట్రేషన్‌కోసం ఆఫీస్‌ను అద్దెకు తీసుకుని వారిపేర్లపైనే బ్యాంకు ఖాతాలు ప్రారంభించేవాడు. కెవైసి దస్త్రాలు అందిన తర్వాత బ్యాంకు ఖాతా ప్రారంభించి, అద్దె అగ్రిమెంట్‌ను పూర్తిచేసుకుంటాడు. తదనంతరం జిఎస్‌టి రిజిస్ట్రేషన్ పొంది లావాదేవీలు షురూచేస్తాడు. ఒకసారి జిఎస్‌టి రిజిస్ట్రేషన్ వచ్చిన తర్వాత జిఎస్‌టిన్ నంబర్లను ఉపయోగించి ఇన్వాయిస్‌లు జారీచేసేవాడు. జిఎస్‌టి క్రెడిట్‌ను ఎలాంటి లావాదేవీలు లేకుండానే ఆర్థికలావాదేవీలు లేకుండానే చేస్తున్నట్లు గుర్తించారు. అన్ని చట్టపరమైన రిటర్నులను దాఖలుచేస్తూ ప్రభుత్వం నుంచి అదే స్థాయిలో ఐటిసిలను కూడా పొందాడు. విచారణలో మరిన్ని ఆధారాలు డాక్యుమెంట్లు లభించాయి. అంతేకాకుండా ఒక పెద్ద సిండికేట్ కొనసాగుతోందని, పేర్లకోసమే సంస్థలను ఏర్పాటుచేసి ఇన్వాయిస్‌ల జారీకోసం ఇవి పనిచేస్తున్నాయని కూడా దక్షిణ మండల కమిషనరేట్ అధికారులు గుర్తించారు. వీరంతా ఉత్పత్తులు సరఫరా చేయకుండానే ఇన్వాయిస్‌లు జారీచేసి ఐటిసి పొందుతుంటారు. అంతేకాకుండా నిందితుడు మితావాలా బయటి ప్రాంత సరఫరాల కింద కూడా ఇన్వాయిస్‌లు జారీచేసేవాడు. ఆసంస్థలు కూడా జిఎస్‌టి రిటర్నులు దాఖలుచేస్తూ అంతా చట్టబద్ధంగానే నడుస్తున్నట్లు సృష్టించారు. మొత్తం ఈ సొమ్ము అక్రమంగా పొందడంతో సిజిఎస్‌టి చట్టం కింద నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసే అధికారాలున్నాయి. గుజరాత్‌లో ఈ తరహా అరెస్టుల్లో ఇది రెండోది. సిజిఎస్టి వదోదర కమిషనరేట్ అంతకుముందు రూ.75కోట్లనకిలీ రాకెట్‌ను బట్ట బయలు చేసింది. జిఎస్‌టి ఇన్వాయిస్ రాకెట్ గుట్టురట్టు చేయడంతో పాటు కపద్వంజ్ కేంద్రంగా ఉన్న పారిశ్రామిక వేత్త అను అరెస్టుచేసారు. అంతకుముందు గతఏడాది అక్టోబరులోనే జిఎస్‌టిశాఖ అధికారులు జిఎస్‌టి కుంభకోణం నకిలీరాకెట్‌ను బట్టబయలుచేరారు. సుమారు రూ.10 వేలకోట్ల విలువైనరాకెట్‌లోభారీహస్తాలను బైటికి తెచ్చారు.

ఎన్‌సిఎల్‌టిద్వారా రూ. 80వేల కోట్ల బకాయిల వసూళ్లు

న్యూఢిల్లీ, జనవరి 4: దివాలా చట్టం ప్రయోగించి బకాయిల వసూలు మంచి ఫలితాలిస్తోందని, ఇప్పటివరకూ సంస్థల నుంచి బ్యాంకర్లకు రావాల్సిన 80వేల కోట్ల బాకీలు వసూలు అయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. ఎన్‌సిఎల్‌టి డేటాబేస్ ఆధారంగా మొత్తం 4452 కేసులు పరిష్కరించినట్లు వెల్లడించింది. ఈ కేసుల్లో మొత్తం రూ.2,02 లక్షలకోట్లు విలువైన కేసులు పరిష్కరించామని అన్నారు. 66 కేసుల నుంచి 80వేల కోట్లు రాబడితే మరో 70 వేల కోట్లు కూడా రికవరీ అవుతున్నదని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఈ మొత్తం వసూలుచేస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ కార్పొరేట్ దివాలా కేసులను స్వీకరిస్తున్నంతసేపూ మొత్తం 1322 కేసులు విచారణకు స్వీకరించిందని అన్నారు. మొత్తం 4452 కేసులు విచారణకు స్వీకరించే దశలోనే పరిష్కరించామని, 66 కేసుల్లో మొత్తం స్వాధీనం కోసం ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. మొత్తం 260 కేసులు నగదీకరణకు ఉత్తర్వులు జారీచేసినట్లు వెల్లడించారు. ఐబిసి అమలుకు వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన మొత్తం వివరాలను తన ఫేస్‌బుక్ ఖాతాలో వెల్లడించారు. మొత్తం 66 కేసుల్లో రుణదాతలు 80వేల కోట్లు రాబట్టుకోగలిగారని, ద్వారా రూ.70వేల కోట్లు రాబట్టుకోగలమని వెల్లడించారు. ఎన్‌సిఎల్‌టికి దాఖలైన కేసుల్లో విచారణకు స్వీకరించే కేసులనే పరిష్కరించి



కొన్ని 12 పెద్ద కేసులున్నాయని, భూషణ్ పవర్ అండ్ స్టీల్, ఎస్సార్ స్టీల్ ఇండియా కేసులు అడ్వాన్సు దశలో ఉన్నాయని అన్నారు. వీటినిసైతం ఈ ఏడాదిలోపే పరిష్కరించడం మొత్తం రూ.2.02 లక్షల కోట్లను పరిష్కరించినట్లు మంత్రి వివరించారు. దీనితో బ్యాంకుల్లోని ఎన్‌పిఎ ఖాతాలుసైతం తగ్గుతున్నాయని, రుణపరపతి విధివిధానాలుసైతం మారినట్లు వెల్లడించారు. రెండేళ్లలోనే ఎన్‌బిసి ద్వారా వసూళ్ల ప్రకియ సంతృప్తికరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒక విధమైన అరాచక వ్యవస్థను వదిలి వెళ్లిందని అన్నారు. వాణిజ్యపరమైన దివాలా ప్రక్రియపై జైట్లీ మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం రానిబాకీలు, మొండి బకాయిలను వసూలుకోసం ఐబిసిని ప్రవేశపెట్టిన తర్వాత మంచి ఫలితాలిచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయిలాపరిశ్రమల కంపెనీలచట్టాన్ని 1980లో అమలుచేసిందని, ఖాయిలా పరిశ్రమలను పునరుద్ధరించేందుకు నిర్దేశించిందని, కంపెనీల సంపద కరిగిన పరిశ్రమలకే ఈ చట్టం వర్తిస్తుందని అన్నారు. ఆచరణలో ఈ చట్టం ఘోరంగా విఫలం అయిందని అన్నారు. డెట్ రికవరీ ట్రిబ్యునల్ ఏర్పాటు ద్వారా బ్యాంకులు తమ బకాయిలను సత్వరమే వసూలు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అయితే ఈ ఏర్పాట్లు మరింత సమర్థంగా వసూలుకు ఆచరణసాధ్యం కావడంలేదని, అందువల్లనే ఎన్‌సిఎల్‌టికి కేసులను దాఖలు చేయడం ద్వారా మొత్తం బకాయిలు వసూలవుతున్నట్లు జైట్లీ వెల్లడించారు.

ఒక్కరోజులోనే బఫెట్‌కు యాపిల్‌షేర్లలో 400 కోట్ల డాలర్ల నష్టం

న్యూయార్క్,జనవరి 4: స్టాక్ మార్కెట్ గురు బర్క్‌షైర్ హాత్‌వే ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ అధినేత వారెన్ బఫెట్ యాపిల్ స్టాక్‌పై పెట్టిన పెట్టుబడుల్లో ఒక్కరోజే నాలుగు వందలకోట్ల డాలర్లు నష్టపోయినట్లు తేలింది. టెక్ దిగ్గజం యాపిల్ ఇంక్ గురువారం భారీగా దిగజారిన సంగతి తెలిసిందే. దీనితో బిలతియనీర్ వారెన్ బఫెట్ బెర్క్‌షైర్ మాత్‌వే సుమారు నాలుగు బిలియన్ డాలర్లు అంటే 400 కోట్ల డాలర్లు నష్టపోయిందని అంచనా. భారీ నష్టం చేకూరినా ఈ మెగా ఇన్వెస్టర్‌కు చీమకుట్టినట్లు కూడా లేదని తెలుస్తోంది. వారెన్‌బఫెట్‌కు యాపిల్ కంపెనీలో 2525 మిలియన్ల వాటాలున్నాయి. కంపెనీలో బఫెట్ రెండో అతపెద్ద వాటాదారుగా నిలిచారు. తన వాటాను పెంచుకునేందుకుగాను స్టాక్ ధరలు తగ్గేంతవరకూ వేచిచూసేధోరణితో ఉండేవారు. ఆసక్తికరంగా యాపిల్ వాటా బెర్క్‌షేర్ మొత్తం పోర్టుఫోలియలో 25.7శాతం వాటాతో ఉంది.యాపిల్ స్టాక్ మార్కెట్ విలువలు 700 కోట్లమేర పడిపోయాయి. అంతకుముందు కంపెనీ మార్కెట్ విలువలు 1.1 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. మార్కెట్లలో దిగజారిన తర్వాత సైతం యాపిల్‌లో పెట్టుబడులు పెట్టిన బఫెట్ కొనుగోళ్లు నిర్వహించారు. 2016 మొదటి త్రైమాసికం నుంచే ప్రారంభించారు. మొత్తం 98,11,747 షేర్లను కొనుగోలు చేసారు. అప్పటి నుంచి తన వాటాలను 2525 మిలియన్ షేర్లకు పెంచుకున్నారు. సెప్టెంబరు 30వ తేదీ నాటికి బఫెట్ యాపిల్‌లో పెట్టుబడులు సుమారు 57 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా. యాపిల్ ఐఫోన్‌లకు డిమాండ్ క్షీణిస్తున్న అంశంపై హెచ్చరించింది. చైనాలో అమ్మకాలు మందగించడంతో పదిశాతం ఇంట్రాడేలోనే షేర్లు ఒఊణించాయి. అంతేకాకుండా యాపిల్



షేర్లు 38.5శాతం క్షీణించి 232.07 డాలర్లుగా అక్టోబరు 3వ తేదీనాటికి నమోదయ్యాయి. ప్రస్తుత మార్కెట్‌ధరల ప్రకారం చూస్తే వారెన్ బఫెట్ వాటా చూస్తే 4 బిలియన్ డాలర్లు తగ్గినట్లు అంచనా. సెప్టెంబరు 30వ తేదీనాటికి 21.1 బిలియన్ డాలర్లున్న పెట్టుబడుల్లో నాలుగు బిలియన్లు తగ్గాయి.

విస్టా ఫార్మా, టాటామోటార్స్ పైపైకి


న్యూఢిల్లీ, జనవరి 4: డోఫిటిలైడ్ ఎఎన్‌డిఎ మందులకు యుఎస్‌ఎఫ్‌డిఎ అనుమతి కోంస వేచి చూస్తున్న వార్తల నేపథ్యంలో విస్టా ఫార్మాస్యూటికల్స్ షేరు జోరందుకుంది. ప్రస్తుతం బిఎస్‌ఇలో ఈ షేరు 5శాతం పెరిగి రూ.30.5 వద్ద ఫ్రీజయ్యింది. యుఎస్ సంస్థ బిడిల్ శాయర్ ఆర్థిక భాగస్వామ్యంతో 2017 సెప్టెంబరులో డోఫిటిలైడ్ మందుల అనుమతి కోసం విస్టా ఫార్మా దరఖాస్తు చేసుకుంది. గ్లోబల్ దిగ్గజం ఫైజర్ తయారీ టికోసిన్ ఔషధానికి జనరిక్ వెర్షన్ అయిన డోఫిటిలైడ్‌కు 20కోట్ల డాలర్ల మార్కెట్ ఉన్నట్లు అంచనా.



డిసెంబరులో యుఎస్ మార్కెట్లో జాగ్వార్ ల్యాండ్‌రోవర్ వాహన విక్రయాలు 24శాతం పెరిగినట్లు టాటా మోటార్స్ పేర్కొంది. 14,079యూనిట్లను విక్రయించినట్లు తెలియచేసింది. వీటిలో ల్యాండ్‌రోవర్ అమ్మకాలు 33శాతం పెరిగి 10,617యూనిట్లను తాకగా, జాగ్వార్ వాహనాలు నామమాత్ర వృద్ధితో 3462యూనిట్లు విక్రయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టాటామోటార్స్ షేరు పెరిగింది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 3శాతం పెరిగి రూ.171వద్ద ట్రేడవుతోంది.

జిఎంఆర్‌తో ఒప్పందం రద్దుచేసుకున్న మలేసియా సంస్థ

హైదరాబాద్, జనవరి 4: మలేసియా ఎయిర్ పోర్ట్స్ హోల్డింగ్ బెర్హాద్‌కు హైదరాబాద్ ఎయిర్ పోర్టులో ఉన్న 11శాతం వాటాను జిఎంఆర్‌కు విక్రయించేందుకు రద్దుచేసుకుంది. నిర్దిష్టమైన సమయంలోపు భారతీయ మౌలికవనరుల సంస్థ తన విధివిధానాలను పూర్తిచేయలేకపోవడంతో ఒప్పందాన్ని రద్దుచేసుకున్నట్లు వెల్లడించింది. మలేసియా ఎయిర్‌పోర్టు హోల్డింగ్స్ బెర్హాద్ సంస్థ ఈ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. అయితే జిఎంఆర్ మాత్రం సంస్థతో సంప్రదింపులు జరిపి కొత్త ఒప్పందం కోసం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించింది. 2018 ఫిబ్రవరిలో జిఎంఆర్ ఇన్‌ప్రా తన అనుబంధ సంస్థ జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్సు లిమిటెడ్‌ద్వారా మలేసియా ఎయిర్‌పోర్ట్సు హోల్డింగ్ బెర్హాద్‌తో ఒప్పందానికి వచ్చిందని సమాచారం. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో తనకున్న 11శాతం వాటాను జిఎంఆర్ ఇన్‌ఫ్రాకే విక్రయించాలన్న ఒప్పందం ఉందని చెపుతున్నది. జిఎంఆర్‌గ్రూప్ హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నడుపుతునన సంగతి తెలిసిందే. ఇక మలేసియా సంస్థ తాజా ప్రకటనలో ఈ వాటాకొనుగోలు ఒప్పందం దానంతటదే రద్దయిందని, కొనుగోలుదారు తన విధివిధానాలను భర్తీచేయలేకపోయినందున షేర్ పర్చేజ్ ఒప్పందం డిసెంబరు 31వ తేదీతో రద్దయినట్లు వెల్లడించింది. ఇకపై మలేసియా ఎయిర్



పోర్ట్స్ హోల్డింగ్ బెర్హాద్, ఎంఎహెచ్‌బి (మారిషస్) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఇకపై జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కేవలం వాటాదారులుగా మాత్రమే ఉంటారు. అయితే జిఎంఆర్‌గ్రూప్ ప్రతినిధి మాట్లాడుతూ సంస్థతో సంప్రదింపులు జరిపి ఒప్పందం పునరుద్ధరించుకునే యత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎయిర్‌పోర్టులో జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్సుకు 63శాతం వాటా ఉంది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వానికి 13శాతం చొప్పున వాటాలున్నాయి.

జిఎం బ్రూవరీస్ డౌన్, వాస్కన్ అప్

ముంబై, జనవరి 4: ఈ ఆర్థిక సంవత్సరం 2018-19 మూడవ త్రైమాసికంలో నికర లాభం 25శాతం క్షీణించి రూ.16.7కోట్లకు పరిమితమైనట్లు జిఎం బ్రూవరీస్ పేర్కొంది. మొత్తం వ్యయాలు రూ.26కోట్ల మేర పెరగడం దీనికి కారణమైనట్లు తెలియచేసింది. కాగా, ఆదాయం స్వల్పంగా 3.5శాతం పెరిగి రూ.449 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 12శాతం క్షీణించి రూ.635కిందకి చేరింది. ఇంట్రాడేలో రూ.660వద్ద గరిష్టాన్ని, రూ.628వద్ద కనిష్టానికి చేరింది. అదేవిధంగా వాస్కన్ ఇంజినీర్స్ కూడా గుర్గావ్‌లో గల స్కూల్ బిల్డింగ్‌తో పాటు ఎమినిటీ ప్లాట్‌ను రూ.36.5కోట్లకు విక్రయించినట్లు వాస్కన్ ఇంజినీర్స్ తెలిపింది. ఈ దారిలోనే బలేవాడి గ్రామంలోగల భూమిని కూడా విక్రయించినట్లు తెలియచేసింది. భాగస్వామ్య సంస్థలతో కలిసి రియల్టీ సంస్థ కీవెస్ట్‌కు విక్రయించిన భూమి విలువ రూ.100కోట్లలో కంపెనీకి



రూ.13కోట్లు లభించనున్నట్లు తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 3శాతం పెరిగి రూ.18వద్ద ట్రేడవుతోంది.

జెట్‌ఎయిర్‌వేస్‌కు తప్పని పతనం!

ముంబై, జనవరి 4: వాటర్, సూయేజ్ ట్రీట్‌మెంట్ యూనిట్ నిర్మాణ సంస్థ వా టెక్ వాబాగ్‌లో నార్వే ప్రభుత్వానికి నార్జెస్ బ్యాంకు 0.61శాతం వాటాను కొనుగోలు చేసింది. షేరుకి దాదాపు రూ.260 ధరలో 3.31 లక్షల షేర్లను నార్వే సెంట్రల్ బ్యాంకు నార్జెస్ కైవసం చేసుకున్నట్లు తెలియడంతో వాటెక్ షేరు జోరందుకుంది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈ షేరు 2.6శాతం పెరిగి రూ.261వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.266వరకూ పెరిగింది. నార్వే ప్రభుత్వానికి చెందిన పెన్షన్ ఫండ్‌ను నార్జెస్ బ్యాంకు నిర్వహిసు



్తుంటుంది. అడ్వాన్సుగా బుక్కయ్యే టిక్కెట్ల అమ్మకాల ద్వారా లభించే నిధులను బ్యాంకులు సెక్యూరిటైజ్ చేసుకోవచ్చని అప్పుల బాధలతో సతమతమవుతున్న జెట్‌ఎయిర్‌వేస్ తాజాగా ప్రతిపాదించినట్లు వార్తలు తెలియవచ్చాయి. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 4శాతం క్షీణించి రూ.238వద్ద ట్రేడవుతోంది. అయితే జెట్‌ఎయిర్‌వేస్ ప్రతిపాదన వాస్తవమైతే, దీనిని బ్యాంకుల కన్సార్షియం తిరస్కరించే అవకాశమున్నట్లు పరిశ్రమవర్గాలు పేర్కొంటున్నాయి.

స్థిరాస్తి వర్గీకరణ నిబంధనలు సడలించండి

న్యూఢిల్లీ, జనవరి 4: స్థిరాస్థి వర్గీకరణకు సంబంధించి రిజర్వుబ్యాంకు కొత్త మార్గదర్శకాలు సడలించాలని కోరుతున్నారు. ఫిబ్రవరి 12వ తేదీ జారీచేసిన సర్క్యులర్‌ను మరోసారి పునఃసమీక్షించాలని, ప్రత్యే కించి ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలకు ఈ విధానం షురూ చేయాలని చూడటం వల్ల ఆర్థిక సంక్షోభం పెరిగిపోతున్నదని అన్నారు. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్‌కు రెండు లేఖలు సైతం రాసారు. బ్యాంకింగ్ రంగ డిమాండ్లు ఏమిటన్న అంశాలను వివరిస్తూ ఒకటి లేఖరాస్తే మరోది ఐఎల్‌ఎఫ్‌ఎస్ రుణ బకాయిలు 60వేల కోట్లపై సడలింపులు ఇవ్వాలని కూడా కోరాయి. మా అవసరాలు అత్యవసర సడలింపులు ప్రతి ఏటా ఉంటాయని, అయితే ఈ ఏడాది ఆర్‌బిఐని ఫిబ్రవరి 12వ తేదీనాటి సర్క్యులర్‌ను పునఃపరి శీలించాలని కోరామని అన్నారు. దీనివల్ల ముందు ఎన్‌బిఎఫ్‌సి రంగానికి కొంత మేలు చేసినట్లవుతుందని అంచనా. ఐఎల్‌ఎఫ్‌ఎస్ బకాయిల భారంతో రిజర్వు బ్యాంకు ఎన్‌బిఎఫ్‌సి రంగానికి రుణపరపతిని కఠినతరం చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే ఎక్కువ శాతం ప్రభుత్వానికి ఆర్‌బిఐ గవర్నర్‌కు మధ్య పెద్ద అంతర్యు ద్ధమే నడిచింది. పిసిఎల కిందిక వాణిజ్య బ్యాంకులను తీసుకుని రావడం, ఎన్‌బిఎఫ్‌సికి రుణపర పతి కఠినతరం చేయడంతో పాటు బ్యాంకు వద్ద ఉన్న మూలధన రిజర్వులను ఆర్థిక లోటు కట్టడికి ప్రభుత్వం బదలాయించాలన్న డిమాండ్‌లపైనే ఆర్‌బిఐ, కేంద్ర ఆర్థికశాఖల మధ్య ఉప్పునిప్పుగా నడిచింది. దరిమిలా ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ రాజీనామా చేయడం ఆర్థిక సేవల కార్యదర్శిగా పనిచేసిన శక్తికాంతదాస్ రావడం జరిగిపోయాయి. ఇపుడు బ్యాంకింగ్‌రంగ పరిపుష్టిపై ఎక్కువ దృష్టిపెట్టిన శక్తికాంతదాస్ బ్యాంకింగ్ అధిపతులతో సమావేశం నిర్వహిం చారు. వీటితో పాటే కొత్త సంవత్సరంలో బ్యాంకర్లకు అవసరమైన వెసులుబాటును కూడా ఆయన ఫీడ్ బ్యాంక్ అడిగి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఫిబ్రవరి 12వ తేదీనాటి సర్క్యులర్ నుపునఃపరిశీలించాలని బ్యాంకర్లు ఆర్‌బిఐ గవర్నర్‌ను కోరినట్లు సమాచారం.

ఆర్‌బిఐకి బ్యాంకర్ల లేఖలు



అఫ్ఘానిస్థాన్‌కు భారత్ లైబ్రరీపై ట్రంప్ ఆక్షేపణ



వాషింగ్టన్, జనవరి 4: ఆఫ్ఘనిస్థాన్‌లో భారత్ ఎలాంటి ప్రయోజనం చేకూరని గ్రంథాలయం ఏర్పాటు కోసం నిధులు సమకూర్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను నిర్మించేందుకు భారత్ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఈ గ్రంథాలయం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ట్రంప్ తన కేబినెట్ సహచరులతో నిర్వహించిన సమావేశంలో ఆఫ్ఘనిస్థాన్ పరిస్థితులపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగా గ్రంథాల యం ఏర్పాటు..భారత ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమైన సమయంలో ఆఫ్ఘనిస్థాన్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారని, అందుకు కృతజ్ఞతలు తెలిపామని, కానీ భారత్ నిర్మించే గ్రంథాలయంతో కలిగే ప్రయోజనం ఏమిటని, ఎవరు ఉపయోగిస్తున్నారో కూడా తెలియదన్నారు. ట్రంప్ ఇంకా మాట్లాడుతూ ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లతో పోరా డేందుకు భారత్ సహా రష్యా, పాకిస్థాన్ వంటి దేశాలు సహకరించాలన్నారు. తాలిబన్ల తో శాం తి చర్చలు జరిపేందుకు ఇతర దేశాలు ప్రయ త్నించాలన్నారు. ఈ రంగాల్లో తోడ్పాటు... ఆఫ్ఘనిస్థాన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని 2017లో భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఒప్పందం కుదిరింది. 31 ప్రావిన్స్‌లలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఇరిగేషన్, తాగునీరు ఇతర రంగాల అభివృద్ధికి సాయం చేస్తామని భారత్ పేర్కొంది. ఇందులో భాగంగానే అక్కడి యువత కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసింది. దీనిపై ట్రంప్ విమర్శలు చేశారు. ట్రంప్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన భారత్... ఈ విమర్శలపై భారత్ కూడా ధీటుగానే స్పందించింది. కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఆయన వ్యాఖ్యలును ఖండించాయి. ఆఫ్ఘనిస్థాన్ పునర్నిమాణం కోసం భారత్ ఎంతగానో కృషి చేస్తోందని, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, కానీ అక్కడ 218 కి.మీ. పొడవైన రహదారి నిర్మాణం వంటి పెద్ద ప్రాజెక్టులకు భారత్ నిధులు సమకూరుస్తోంది. దీంతో పాటు సల్మా డ్యాం ఆఫ్ఘాన్ కొత్త పార్లమెంటు భవనం కోస ం కూడా భారత్ పెట్టుబడులు పెడుతోందిని, ఆ దేశ సైన్యానికి కాలాల్సి న ఆయుధ సంపత్తిని అందిస్తోందిని, వందలాదిమంది ఆఫ్ఘన్ భద్రతా సిబ్బందిని ఇస్తోందని తెలిపారు.

బీజింగ్‌లో చైనా,అమెరికా వాణిజ్య చర్చలు

బీజింగ్, జనవరి 4: చైనా,అమెరికా దేశాల నాయకులు వచ్చేవారం బీజింగ్‌లో చర్చలు జం ˇపనున్నారు. జనవరి ఏడు, ఎనిమిది తేదీల్లో



చైనా ,అమెరికా దేశాల నాయకులు కలిసి రెండు దేశాల ఆర్థికాంశాలపై, అంతర్జాతీయ ఫైనాన్షియల్ మార్కెట్ల గురించి చర్చలు జరపనున్నారు. అంతర్జాతీయంగా ఆర్థికరంగంలో వందల బిలియన్ డాలర్ల విలువైన సరుకులు, నిల్వాలు ఉంచాయి. కానీ ఆర్థికరంగంలో వృద్ధి రేటు మందగిస్తుందన్న భయంతో రెండు దేశాల మధ్య వాణిజ్యయుద్ధం మొదలైంది. కానీ ప్రస్తుతం రెండు దేశాల మధ్య వాణిజ్యయుద్ధం ముగి సింది. అమెరికా వర్తక ప్రతినిధి జెఫ్రీ గి్రీష్ చైనాకు వచ్చి చైనా నిర్మాణాత్మక చర్యలు చేపట్టనున్నట్లు చైనా కామర్స్ మినిస్టర్ వెల్లడించారు. గత సంవత్సరం అర్జెంటీనాలో జరిగిన సదస్సుల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు కలిసి డిసెంబరు ఒకటి నుంచి అమెరికాలోకి చైనా వస్తువులపై అదనంగా విధించిన 90 రోజుల టారిఫ్‌ను నిలిపివేయాలని నిర్ణయించి ఒప్పందాన్ని మార్చుకున్నారు. వాణిజ్యయుద్ధం ముగింపుపై చైనా, అమెరికా దేశాలు చర్చించేందుకు తేదీలను ఖరారు చేసుకున్నాయి. కానీ వాషింగ్టన్ మాత్రం చైనా వస్తువులు అమెరికాలోకి దిగుమతి చేసుకోవడానికి అదనంగా టారిఫ్‌ను డిసెంబర్ ఒకటి నుంచి వసూలు చేయాలన్న దానిని కొనసాగించవచ్చు. ఇందుకు బీజింగ్ ప్రతీకారం తీర్చుకోవచ్చు. ప్రపంచంలోనే ఆర్థికంగా అభివృద్ధిచెందిన రెండు దేశాలలో ఈవారంలో నష్టాలు వచ్చాయి. అమెరికా పరిశ్రమల నిర్వహణ డిసెంబరులో కంటే ఇప్పుడు క్షీణించిందని ఇన్స్టిట్యూట్ ఫర్ సప్లయ్ మేనేజ్‌మెంట్ (ఐఎస్ఎమ్) పేర్కొంది.

ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అజయ్‌మెకెన్ రాజీనామా



న్యూఢిల్లీ, జనవరి 4: ఆరోగ్యం సహకరించని కారణంగా ఢిల్లీ రాష్ట్ర అధ్యక్ష పదవికి అజయ్ మెకెన్ రాజీనామా చేశారు. ఆ రాజీనామాను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అనుమతించారని ఢిల్లీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు పేర్కొన్నారు. అజయ్ స్థానంలో ఢిల్లీ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన షీలాదీక్షిత్‌ను నియమించనున్నట్లు ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్)తో కలిసి కాంగ్రెస్ పార్టీ బిజెపి కూటమికి వ్యతిరేకంగా ఎన్నికల్లో పాల్గొనన్నుది. అజయ్‌మెకెన్ తన రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షుడికి ఇవ్వలేదని, కేవలం తాను పదవికి రాజీనామా చేయాలనే నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) తరపున ప్రచారం చేయనున్నట్లు వెల్లడించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీలోని సభ్యులు, మీడియా, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తనపై చూపించిన ప్రేమాభిమానాలకు అజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ అమేథిలో రెండు, మూడు రోజుల పర్యటన నిమిత్తం వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత అజయ్ స్థానంలో ఎవరిని నియమించాలనే నిర్ణయం తీసుకుంటారు. రాహుల్ గాంధీ నిర్ణయం ప్రకటించే వరకు అజయ్ ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు.

18 మెట్లు ఎక్కిన విదేశీ మహిళ.. మళ్లీ ఉద్రిక్తత



శబరిమలై, జనవరి 4: ఇటీవల ఇద్దరు మహిళలు శబరిమలై ఆలయంలోకి ప్రవేశించి, దర్శనం చేసుకున్న సంఘటన దుమారం రేపుతున్నది. వీరిలో ఒకరు శశికళ అనే మహిళ తాను మెనోపాజ్ దశలో ఉన్నానంటూ పోలీసులకు డాక్టర్ సర్టిఫికెడ్ చూపించింది. దాంతో ఆమె కుటుంబాన్ని భద్రత నడుమ ఆలయం వద్దకు తీసుకెళ్లారు. అయితే శశికళ మెట్ల పై వరకు మాత్రమే వెళ్లగలిగారు. అక్కడి నుంచి ఆలయం లోపలికి వెళ్లేందుకు అర్చకులు అనుమతి నిరాకరించినట్లు తెలిసింది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశించడంపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగుతోంది. గురువారం నాటి బంద్‌తో కేరళలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ ఆందోళనలు మిన్నంటడంతో రాష్ట్రమంతటా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ హిందూ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న క్రమంలోనే మరో మహిళ అయ్యప్పను దర్శించుకునేందుకు ప్రయత్నించింది. శ్రీలంకకు చెందిన శశికళ అయ్యప్ప సన్నిధానంలోని 18 మెట్ల ఎక్కింది. 46 ఏళ్ల శశికళ భర్త, కుమారుడితో కలిసి ఇటీవల శబరిమల వచ్చింది. తనకు రుతుస్రావం ఆగిపోయిందని మెనోపాజ్ దశలో ఉన్నానంటూ పోలీసులకు డాక్టర్ సర్టిఫికెట్ చూపించింది. దాంతో ఆమె కుటుంబాన్ని భద్రత నడుమ ఆలయం వద్దకు తీసుకెళ్లారు. గురువారం రాత్రి ఆలయం మూసివేతకు కొన్ని నిమిషాలకు ముందు ఈ ఘటన జరిగింది.కాగా, రెండు రోజుల క్రితం బిందు, కనకదుర్గ అనే మహిళలు శబరిమల ఆలయంలోకి ప్రవేశించి అయ్యప్పను దర్శించుకున్నారు. ఆ ఘటన తర్వాత కేరళలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని నిరసిస్తూ బీజేపీ, ఆర్‌ఎస్ఎస్‌తో పాటు పలు హిందూ సంఘాలు నిరసనలు చేపట్టాయి. ఇక గురువారం జరిగిన బంద్ హింసాత్మకం మారింది. కేరళవ్యాప్తంగా పలు చోట్ల జరిగిన ఘర్షణల్లో ఒకరు చనిపోగా.. పలువురికి గాయాలయ్యాయి. 750 మంది ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

కార్మికులు చనిపోయినా, బతికున్నా బయటకు తీసుకురండి: సుప్రీంకోర్టు

షిల్లాంగ్, జనవరి 4: మేఘాలయలోని మైన్స్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. వారు ఇరవై రోజుల క్రితం అందులో చిక్కుకున్నారు. వారిని బయటకు తెచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు గనిలో చిక్కుకున్న కార్మికులను కాపాడే విషయమై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీంకోర్టు స్పందించింది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి క్షణం లెక్కకు వస్తుందని, గనిలో చిక్కుకున్న వారి ప్రాణాలతో ఉన్నా, లేకున్నా సరే వారిని బయటకు తేవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ కార్మికులు ప్రాణాలతో బయటపడాలని న్యాయస్థానం ప్రార్థించింది. వారిని కాపాడేందుకు చేపట్టిన సహాయక చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. సహాయచర్యలపై తాము సంతృప్తిగా లేమని, ఇది చాలా తీవ్రమైన అంశమని, జీవన్మరణ సమస్య అని, కార్మికులు చిక్కుకుని చాలా రోజులు గడుస్తున్నా ప్రభుత్వం సహాయక చర్యల కోసం ఆర్మీని ఎందుకు కోరలేదని, కార్మికులు బతికున్నా, చనిపోయినా సరే వారిని బయటకు తీసుకురావాలని , వారంతా ప్రాణాలతో బయటపడాలని ఆ దేవుణ్ని ప్రార్థిస్తున్నామని కోర్టు తెలిపింది. ర్యాట్ హోల్: 12 రోజుల క్రితం మైన్స్ లో చిక్కుకున్న 15మంది, రెస్క్యూ ఆపరేషన్ గనిలో చిక్కుకున్న కార్మికుల విషయంలో ప్రతి సెకండ్ విలువైనదని, వారిని బయటకు తెచ్చేందుకు తక్షణ, సమర్థమైన సహాయకచర్యలు అవసరమని పేర్కొంది. ఈ విషయాన్ని తక్షణమే పరిశీలించాలని సోలిసిటర్ జనరల్ ను ఆదేశించింది. కార్మికులను బయటకు తెచ్చేం దుకు చేపట్టిన చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని పేర్కొంది.



వెండితెరపై మోడీ బయోపిక్

ముంబయి, జనవరి 4: ఇటీవల ప్రముఖల జీవితగాథలతో సినిమాలను విడుదల చేస్తున్నారు. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో ఎన్టీఆర్ బయోపిక్ విడుదలైంది. ఇలా సెలబ్రిటీలు, ప్రముఖ రాజకీయ నాయకుల బయో పిక్‌లతో సినిమాలు విడుదల అవుతున్నాయి. దీంతో ప్రస్తుతం దేశ వ్యాప్తంగా అ న్ని ఇండస్ట్రీస్‌లో బయోపిక్స్‌లో బయెపిక్స్ ట్రెండ్ నడుస్తోంది. ఇప్పటికే కొన్ని విడుదలకు రెడీగున్నాయి. మరికొన్ని సెట్స్‌పై ఉన్నాయి. తాజాగా జాబితాలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బయోపిక్ త్వరలో పట్టాలెక్కనుంది. ఇప్పటికే మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బయోపిక్ త్వరలో విడుదల కానుంది. ఇంకోవైపు దివంగత సీఎం వైయస్. రాజశేఖర్ రెడ్డి పాద యాత్ర నేపథ్యంలో 'యాత్ర' సినిమా తెరకెక్కుతోంది. దాంతో పాటు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధానిగా దారి తీసిన పరిస్థితులపై 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమా తెరకెక్కింది. ఇప్పటికే ఈ సినిమాపై వివాదాలు ముసురుకున్నాయి.

ప్రభుత్వ కార్యక్రమాలన్నిటికీ దూరంగా ఉండండి: సచిన్‌కు శివసేన సూచన!



బొంబాయి: క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కోచ్ రమాకాంత్ అచ్రేకర్ 87 ఏళ్ల వయసు లో తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ముంబైలో ఆయన కన్నుమూశారు. ఆయన అంత్య క్రియలు నిన్న జరిగాయి. ఈ కార్యక్రమానికి సచిన్, వినోద్ కాంబ్లీలతో పాటు పలువురు మాజీ క్రికెటర్లు హాజర య్యారు. మరోవైపు, అచ్రేకర్‌కు అధికారిక లాం ఛనాలతో అంత్య క్రియలు జరగక పోవడాన్ని పలువురు తప్పు పడుతు న్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంపై శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. ద్రోణాచార్య, పద్మశ్రీ పురస్కారాలను అందుకున్న వ్యక్తికి మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా? అని మండి పడ్డారు. అచ్రేకర్ పట్ల ప్రభుత్వం అగౌరవంగా వ్యవహరించిందని అన్నారు. ప్రభుత్వ కార్య క్రమాలన్నింటికీ సచిన్ దూరంగా ఉండాలని సూచించారు. ఈ అంశంపై మహారాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, కమ్యూనికేషన్ గ్యాప్ వల్లే తప్పిదం జరిగిందని తెలిపారు. జరిగిన దానికి చింతిస్తున్నామని అన్నారు. అచ్రేకర్ అంత్యక్రియలకు ప్రభుత్వం తరపున ఈయన హాజరయ్యారు. అయితే తీవ్ర అనారోగ్యంతో ఉన్న సుమన్ ఆ సర్టిఫికేట్ తీసుకోకుండా విమానం ఎక్కేందుకు ఎలా అనుమతించారన్న విషయమై పోలీసులు, విమానాశ్రయ అధికారులు విచారణ చేస్తున్నారు.

టిడిపి ఎంపీలకు ములాయం మద్దతు



న్యూఢిల్లీ, జనవరి 4: ఎంపీకి ప్రత్యేక హోదాతో పాటు, విభజన హామీలన్నిటినీ నెరవేర్చాలంటూ పార్లమెంటులో టీడీపీ ఎంపీలు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, 14 మంది టీడీపీ ఎంఎలను సభ నుంచి నిన్న స్పీకర్ సుమిత్రా మహాజన్ నాలుగు రోజుల పాటు సస్పెండ్ చేశారు. దీంతో, ఈరోజు వారంతా పార్లమెంటు ప్రాంగణంలో ప్లకా ర్డులు పట్టుకుని ఆందోళన చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిˆరేకంగా నినా దాలు చేశారు. ఈ సందర్భంగా వారి వద్దకు సమాజ్ వాదీ పార్టీ వ్యవ స్థాపకుడు ములాయం సింగ్ వచ్చారు. ఎంపీల ఆందోలనకు తన మద్దతు ప్రకటించారు. వారితో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు టీడీపీ ఎంపీలకు ములాయం సింగ్ మద్దతు.. అనుకూలంగా నినాదాలు!

మోడీ పాలనలో భద్రత లేదని చెప్పారో బాంబులతో లేపేస్తా!: బిజెపి ఎమ్మెల్యే



వార్నింగ్ ఉత్తరప్రదేశ్, జనవరి 4: ఉత్తరద్రేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే విక్రమ్ సైనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో భద్రత కరువైందని చెప్పేవారిని బాంబులతో లేపేయాలని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ ప్రపంచవ్యాప్తంగా నీరాజనాలు అందుకుంటున్నారని తెలిపారు. కానీ కొందరు ద్రోహులు మాత్రం భారత్‌లో రక్షణ లేదంటూ వ్యాఖ్యానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లంతా ఎక్కడ క్షేమంగా ఉంటామని భావిస్తారో, అక్కడికే వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. లేదంటే తనకు హోంశాఖ ఇవ్వాలని, ఒకవేళ తనకు హోంశాఖ ఇస్తే ఇలా మాట్లాడుతున్నా వారందరిని బాంబులతో లేపేస్తానని హెచ్చరించారు. బీజేపీ తప్పా మిగతా అన్ని పార్టీలు వందే మాతరం గీతాలాపనను విమర్శిస్తు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీలో వందేమాతరం ఆలాపనపై సంప్రదాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడాన్ని తప్పుపట్టారు. చివరగా ఇదంతా తన వ్యక్తిగత వ్యాఖ్యలనీ, దీనికి పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు.

సహజీవనం ఇష్టపూర్వక శృంగారం, పెళ్లి చేసుకోకుంటే రేప్ కాదు: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, జనవరి 4: సహజీవనం చేసి పెళ్లాడకపోతే అది అత్యాచారం కాదని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సహజీవనం అత్యాచారం ఎలా అవుతుందని అభిప్రాయపడింది. జహజీవనం చేస్తున్న మహిళ ఇష్టపూర్వకంగానే ఓ పురుషుడితో శృంగారంలో పాల్గొంటే దాన్ని అత్యాచారంగా పరిగణించలేమని తేల్చి చెప్పింది. ఇలాంటి సందర్భాల్లో బాధితురాలు ఫిర్యాదు చేస్తే న్యాయస్థానం చాలా జాగ్రత్తగా ఆచితూచి కేసును పరిశీలించాలని పేర్కొంది.



ఇద్దరు ఇష్టపూర్వకంగా సహజీవనం చేసి, ఇష్టపూర్వకంగా శారీరకంగా కలుస్తున్నారని చెప్పారు. భాగస్వామిని పెళ్లి చేసుకోకుంటే అత్యాచారంగా పరిగణించలేం. మహారాష్ట్రకు చెందిన ఓ నర్సు వైద్యుడిపైన వేసిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు స్పష్టతనిచ్చింది. సహజీవనం చేస్తున్న పురుషుడు తప్పనిసరి పరిస్థితుల్లో భాగస్వామిని పెళ్లి చేసుకోకుంటే అప్పటి వరకు వారి మధ్య ఉన్న సంబంధాన్ని అత్యాచారంగా పరిగణించలేమని జస్టిస్ ఏకె సిక్రి, జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసునుకొట్టి వేసింది. పరస్పర అంగీకార శృంగారం.. అత్యాచారానికి, పరస్పర అంగీకిర శృంగారనికి చాలా తేడా ఉందని ధర్మాసనం కీలక వా ఖ్యలు చేసింది. భర్త చనిపోయిన అనంతరం సదరు నర్సు కొన్నాళ్ళుగా వైద్యుడితో ప్రేమలోపడి అతనితో సహజీవనం చేస్తోందని, వారి మధ్య ఇష్టపూర్వక శృంగారం కొనసాగుతోందని పేర్కొంది. ఆ తర్వాతే నిర్ణయం.. ఇటువంటి కేసుల్లో బాధితురాలు ఫిర్యాదు చేసిన వెంటనే నిందితుని మాయలో ఆమె పడిపోయిందని కాకుండా, ఆ వ్యక్తి నిజంగా ఆమెను వివాహం చేసుకోవాలను కున్నాడా లేక కోరిక తీర్చుకునేందుకు తప్పుడు మార్గం ఎన్నుకున్నాడా? అతని తీరులో దురుద్దేశం ఏదైనా ఉందా? అన్న అంశాలను కూలంకుషంగా పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది.

బెంగళూరు వెళ్తూ విమానంలో బాలుడు మృతి

కోల్‌కత్తా,జనవరి 4: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తా నుంచి బెంగళూరు వెళ్లే విమానంలో ఓ టీనేజ్ బాలుడు అపస్మారకస్థితిలోకి వెళ్లి, ఆ తర్వాత మృతి చెందాడు. కోల్‌కతాకు చెందిన ఆ బాలుడు చికిత్స కోసం వెళ్తూ చనిపోయాడు. పదహారేళ్ల సుమన్ పల్ వైద్య చికిత్స కోసం బెంగళూరు కు విమానం ఎక్కాడు. కోల్‌కత్తాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి విమానం టేకాఫ్ అయిన కాసేపటికే అతను అపస్మారకస్తితిలోకి వెళ్లాడు. దీంతో విమానాన్ని వెంటనే మళ్లీ ట్యాక్సీ బేలో ల్యాండింగ్ చేశారు. అపస్మారక స్థితిలో ఉన్న సుమన్‌ను అతని కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారి సూచ న మేరకు అక్కడి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే సుమన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనా రోగ్యంతో బాధ పడుతున్న ప్ర యాణికులు విమానంలో ప్రయా ణించాలంటే ఫిట్‌టు ప్లై సర్టి ఫికెట్ పొందాల్సి ఉంటుంది. అయితే తీవ్ర అనారోగ్యంతో ఉన్న సుమన్ ఆ సర్టిఫికెట్ తీసుకోకుండా విమానం ఎక్కేందుకు ఎలా అనుమతించారన్న విషయమై పోలీసులు, విమా నాశ్రయ అధికారులు విచారణ చేస్తున్నారు.



కర్ణాటక మంత్రి డికె శివకుమార్‌ను 3 గంటలు విచారించిన అధికారులు

బెంగుళూరు: కర్ణాటక జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ కుటుంబానికి ఐటీ అధికారులు మరో షాక్ ఇచ్చారు. గతంలో జరిపిన ఐటీ దాడులకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు తమ కార్యాలయానికి రావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. నిన్న డీకే శివకుమార్‌ను మూడు గంటల పాటు విచారించారు. మరోవైపు, శివకుమార్ తల్లి గౌరమ్మను విచారణకు రావాలంటూ ఆదేశించారు. కనకపుర ప్రాంతంలోని దొడ్డహాలహళ్లి నివాసానికి ఐటీ అధికారులు వెళ్లారు. ఆమె అక్కడ లేకపోవడంతో ఇంటికి నోటీసులు అంటించారు. మరోవైపు, కక్షపూరితంగానే శివకుమార్ కుటుంబంపై ఐటీ దాడులు నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.

జనవరి 10కి అయోధ్య కేసు వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 5: అయోధ్యకు సంబంధించిన కేసు ఈనెల 10వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై చీఫ్ జస్టీస్ రంజన్ గొగోయ్, జస్టిస్ ఎస్‌కే కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన అయోధ్య కేసు విచారణ కేవలం నిమిషం పాటు జరిగింది. కేవలం 60 సెకన్లలోపే కేసు విచారణను పదో తేదికి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. అయోధ్య కేసుకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై చీఫ్ జస్టీస్ రంజన్ గగోయ్, జస్టిస్ ఎస్‌కే కౌల్ నేత ృత్వంలోని ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. అయితే ఎలాంటి వాదనలు చేపట్టకుండానే కేసు విచారణను జనవరి 10కి వాయిదా వేసింది. ఈ కేసు విచారణ కోసం ఈ నెల 10న కొత్త బెంచ్ ఏర్పాటు చేయనున్నట్లు జస్టిస్ రంజన్ గొగోయ్ పేర్కొన్నారు. విచారణ ప్రక్రియపై నూతన ధర్మాసనమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటిం చారు. దీంతో పాటు అయోధ్యకేసుపై అత్యవసర విచారణ చేపట్టాలని హరినాథ్ అనే న్యాయవాది నవంబర్ 2018లో వేసిన పిటిషన్‌ను కూడా కోర్టు తిరస్కరించింది. అయోధ్య కేసుపై అత్యవసర విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇంతకు ముందే తిరస్కరించిన సంగతి అందరికీ తెలిసిందే. అయోధ్య కేసుకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై జనవరి మొదటివారంలో విచారణ చేపడˇతామని ఏ బెంచ్ విచారణ చేస్తుందో అప్పుడు చెబుతామని గతేడాది అక్టోబర్ 29న సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే కేసు ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోని ముందుగా విచారణ చేపట్టాలని అఖిల భారత హిందూ మహాసభ (ఏబీహెచ్ఎం) కోరినా కోర్టు అందుకు తిరస్కరించింది. అలాగే కేసును ఐదుగురు జడ్ీ్జల విస్తృత ధర్మస నానికి బదిలీ చేయాలని దాఖలైన పిటిషన్‌ను ముగ్గురు జడ్జీల ధర్మాసనం 2:1 మెజార్టీతో సెప్టెంబర్ 27న తిరస్కరించింది. అయోధ్య రామమందిర నిర్మానం, బాబ్రీ మసీదుకు దాఖలైన కేసులకు సంబంధించి 2001ల అలహా బాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. వివాదాస్పద 2.7 ఎకరాల భూమిని సున్నీ వక్స్ బోర్డ్, నిర్మోహి అఖారా, రామలల్లా సంస్థలకు సమానంగా పంచాలని తీర్పులో పేర్కొంది. అయితే అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ సు ప్రీంకోర్టులో 14 పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే కేసు విచారణను మాత్రం జనవరి మొదటివారంలో ప్రారంభిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బెంచ్‌ను కూడా అప్పుడే నిర్ణయిస్తామని పేర్కొంది.








Career
విద్య-ఉపాధి-వికాసం

ప్రతిభకు దరఖాస్తే దర్పణం!



చదువు పూర్తి చేసి సర్టిఫికెట్లు సంపాదించడం ఒకెత్తయితే సరైన ఉద్యోగం ఎంచుకొని స్థిరపడటం మరోఎత్తు. ఏళ్లతరబడి చదివిన చదువు సార్థకత మంచి ఉద్యోగ సంపాదనే. ఉద్యోగాన్వేషణ అనుకున్నంత సులువేమీ కాదు. ఎందుకంటే కొన్ని సార్లు నిరుద్యోగులు విసుగుచెందే పరిస్థితికూడా ఉంటుంది. కాని సొంత సామర్థ్యం, నైపుణ్యాలకు తగిన ఉద్యోగం సాధించాలంటే అభ్యర్థులకు ముందస్తు సన్నద్ధత తప్పనిసరి. వాస్తవానికి నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగాన్వేషణ కూడా కీలకపాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. ఈ తరుణంలో ఉద్యోగ వేటలో ముందు రూపొందించుకోవాల్సిన అంశాలను తెలుసుకుందాం.

కాలంలోమార్పులు

ప్రస్తుతం జాబ్ మార్కెట్‌చాలా డైనమిక్‌గా మారిపోయింది. ఫలితంగా ఉద్యోగ స్వభావం, కొనసాగింపు, ప్రాధాన్యతల్లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. గతంలో ఒక వ్యక్తి ఓ ఉద్యోగంలో చేరితే 20 నుంచి 30 సంవత్సరాలపాటు అదే కొలువులో కొనసాగేవారు. కాని ప్రస్తుతం ఎవరూ స్థిరంగా ఒకేచోట, ఒకే ఉద్యోగంలో ఉండటంలేదు. ప్రపంచీకరణ, పోటీతత్వం ఫలితంగా ఒక ఉద్యోగి ఐదేళ్ల కాలవ్యవధిలోనే సగటున రెండు, మూడు కంపెనీలు జీతాల భారం తగ్గించుకునేందుకు సీనియర్లను సాగనంపి తక్కువ జీతానికి వచ్చే ఫ్రెషర్‌్స‌కు అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిల్లో జాబ్ సంపాదించడం ఎకెత్తయితే దానిని నిలబెట్టుకోవడం మరోఎత్తు అవుతుంది. ఉద్యోగంలో స్థిరపడేందుకు మొదట్నుంచే నిర్దిష్ట సన్నద్ధతతో పాటు పలు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సా న అవసరముందంటున్నారు నిపుణులు.

ఉద్యోగాన్వేషణ భాగంగా సర్టిఫికేషన్స్, రిస్కిల్లింగ్ వంటి అంశాలకు ఇటీవల కాలంలో అధికప్రాధాన్యం లభిస్తోంది. వాస్తవానికి ఇవే కీలకంగా మారుతున్నాయి. కాబట్టి ఆయా డొమైన్స్‌లో వస్తున్న కొత్త సర్టిఫికేషన్స్ తెలుసుకొని పూర్తిచేయడం ద్వారా పోటీని తట్టుకొని నిలబడొచ్చు. రీస్కిలింగ్ వల్ల కొత్త టెక్నాలజీలను అందుకొని వినూత్నంగా, నూతన ఉత్సాహంతో పనిచేసే సామర్థ్యాలు లభిస్తాయి. తద్వారా జాబ్ అన్వేషణ సమయంలో ఉద్యోగార్థులకు విజయాలు చేరువయ్యే అవకాశాలుంటాయి.

రెజ్యూమ్:

ఫస్ట్‌ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్.కాబట్టి ఉద్యోగాన్వేషణలో రెజ్యూమ్ ద్వారానే మొదటి అభిప్రాయం ఏర్పడుతుంది. అందుకే రెజ్యూమ్ తయారీలో తగిన శ్రద్ధ పెట్టాలి. రెజ్యూమ్ సంక్షిప్తంగా, రిక్రూటర్లను ఆకట్టుకొనేలా సూటిగా, స్పష్టంగా ఉండాలి. చాలామంది రెజ్యూమ్ పూర్తిగా నైపుణ్యాల సమాహారంగా మార్చేస్తున్నారు. నిజానికి రెజ్యూమ్‌ను మొత్తం చదివే సమయం రిక్రూటర్లకు ఉండదు. అందుకే అభ్యర్థులు తమ అనుభవాన్ని, కీలకమైన నైపుణ్యాలను వరుస క్రమంలో పేర్కొనాలి. అదేవిధంగా రెజ్యూమ్‌ను రాసేటప్పుడు యాక్టివ్ వాయిస్‌ను ఉపయోగించాలి. రెజ్యూమ్‌లో విద్యార్హతలతోపాటు సర్టిఫికేషన్లు, ఎక్స్‌ట్రా కరికులర్ ఆక్టివిటీస్ కూడా పేర్కొనాలి.



కవర్ లెటర్

ప్రస్తుతం కంపెనీలు అభ్యర్థులను కవర్ లెటర్ పంపమని కోరుతున్నాయి. ఇందులో ఆ ఉద్యోగానికి మీరు ఎలా సరిపోతారో చెప్పాలి. అదేవిధంగా ఉద్యోగం పట్ల మీకున్న ఆసక్తి, నిబద్ధతలను తెలియజేయాలి. ఇతరులతో పోల్చితే ఆ ఉద్యోగానికి మీరెంతవరకు అర్హులో,ఉద్యోగంలో చేరడానికి గల కారణాలు చెప్పాల్సి ఉంటుంది. కవర్ లెటర్ సుదీర్ఘంగా, వ్యాసంలా కాకుండా ఒక పేజీలో సంక్షిప్తంగా, స్పష్టంగా రాయాలి. కవర్ లెటర్ రైటింగ్‌కు మంచి ఫాంట్‌ను ఎంచుకోవాలి. కవర్ లెటర్‌ను మొత్తం ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దాలి.

వ్యక్తిత్వం : ఉద్యోగ అన్వేషణలో వ్యక్తిత్వ వికాసం కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీని గురించి చాలా మందికి అవగాహన ఉండటం లేదు. వ్యక్తిత్వ వికాసంలో భాగమైన స్వీయ ఆసక్తి, పరిజ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు, కెరీర్ లక్ష్యాలు, ఉద్యోగ ఎంపికలో కీలకంగా మారుతున్నాయి. కాబట్టి ఉద్యోగార్థులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు, కెరీర్ లక్ష్యాలను ముందుగా అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత తమకు సరిపోయే ఉద్యోగం కోసం ప్రయత్నాలు ప్రారంభించాలి. అప్పుడే వేగంగా కొలువును దక్కించుకోవడంతోపాటు కెరీర్ సైతం సుస్థిరంగా సాగుతుంది. కొలువుల వేటలో ముందుగా స్వీయ ఆసక్తిపై స్థిరమైన అభిప్రాయానికి రావాలి. ఒకసారి ఆసక్తి గుర్తించగలిగితే అభ్యర్థులు సరైన దిశలో ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించొచ్చు. దాంతోపాటు అభ్యర్థులు ముందుగా సొంత పరిజ్ఞానంపై స్పష్టత తెచ్చుకోవాలి. ఒక ఉద్యోగానికి దరఖాస్తు చేసే ముందే ఆ ఉద్యోగం మీ సామర్థ్యాలకు సరిపోతుందా లేదా అని పరీక్షించుకోవాలి. దీనివల్ల సమయం కలిసిరావడంతోపాటు మరో అవకాశాన్ని వెతుక్కునే వీలుంటుంది. ఇంటర్వ్యూ చేసేవారు అభ్యర్థి ఇష్టాలు, ఉద్యోగం కోసం చేసిన ప్రయత్నాలను తెలుసుకునేందుకు ప్రశ్నలు అడుగు తారు. అప్పుడు ఉద్యోగార్థులు తమ అనుభవాలను సంక్షిప్తంగా చెప్పగలగాలి.

నెట్‌వర్కింగ్, బ్రాండింగ్ :

ఉద్యోగప్రయత్నాల్లో విజయం సాధించాలంటే స్వీయ బ్రాండింగ్ తప్పనిసరి. ఈ బ్రాండింగ్ మీ నైపుణ్యాలను తెలిపేదిగా ఉండాలి. లింక్డిన్, ఇతర సోషల్ మీడియా ద్వారా సొంత ఇమేజ్ సృష్టించుకోవాలి. బ్లాగ్స్, లింక్డిన్‌లో ఆర్టికల్స్ రాయడం, సదస్సులు, సెమినార్లలో స్పీచెస్ ఇవ్వడం ద్వారా స్వీయ బ్రాండింగ్ పెంచుకోవచ్చు.

ఉద్యోగాన్వేషణలో రిఫరెన్స్‌లు సైతం ముందువరుసలో నిలుస్తున్నాయి. కాబట్టి మీ రంగంలోని సీనియర్లతో సోషల్ మీడియా ద్వారా సత్సంబంధాలు కొనసాగించాలి. అదే విధంగా గతంలో మీతో కలిసి పనిచేసినవారు కూడా రిఫరెన్స్ పరంగా కీలకంగా మారుతారు. దీంతోపాటు సదరు కంపెనీ మేనేజర్లు, రిక్రూటింగ్ టీంతో సోషల్ మీడియా ద్వారా టచ్‌లో ఉండటం లాభిస్తుంది.

ప్రొఫైల్ అప్‌డేట్:

ఆన్‌లైన్ జాబ్ సర్చింగ్‌కి సంబంధించి జాబ్‌పోర్టల్స్, పలు సామాజిక మాధ్యమాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వీటిలో లింక్డిన్‌తోపాటు నౌకరీ, ఇండీడ్, టైమ్స్‌జాబ్, మాన్‌స్టర్ జాబ్ పోర్టల్స్‌ను ప్రధానంగా చెప్పకోవచ్చు. చాలామంది వీటిద్వారా ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్నా. తమకెలాంటి ఇంటర్వ్యూ కాల్స్ రావట్లేదని వాపోతున్నారు. ఇక్కడగుర్తించాల్సింది ఏంటంటే అభ్యర్థులు ఆయా జాబ్ పోర్టల్స్‌లో ప్రొఫైల్‌ను పూర్తిస్థాయిలో అప్‌డేట్ చేసినప్పుడే రిక్రూటర్లని ఆకట్టుకోగలుగుతారు.

ఎడ్యుకేషన్ :బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలకు సంబంధించి మీ విద్యార్హతలను వరుస క్రమంలో పేర్కొనాలి. దీంతోపాటు సర్టిఫికేషన్లు చేసినట్టయితే వాటిని తప్పనిసరిగా పేర్కొనాలి.

అప్‌లోడ్స్:

జాబ్‌పోర్టల్స్‌లో రెజ్యూమ్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. దీంతోపాటు మీకు సంబంధించిన ఎక్స్‌ట్రా కల్చరల్ ఆక్టివిటీస్ వీడియోలు, ప్రజెంటేషన్లు, స్పీచెస్‌ను అప్‌లోడ్ చేయడం లాభిస్తుంది. లింక్డిన్, ఇతర జాబ్ పోర్టల్స్‌లో చాలా మంది ప్రొఫైల్ ఫోటోను పెట్టట్లేదు. రిక్రూటర్లను ఆకట్టుకోవాలంటే తప్పనిసరిగా ఫోటోను అప్‌డేట్ చేయాలి. సదరు ఫోటో పూర్తి ప్రొఫెషనల్‌గా ఉండాలి. ఫేస్‌బుక్, ఇతర సామాజిక మాధ్యమాల్లో వాడే ఫోటోలను జాబ్‌పోర్టల్స్‌లో వాడకూడదు. బ్లేజర్ లేదా మంచి ఫార్మల్ డ్రెస్ లో దిగిన ఫోటోలను మాత్రమే అప్‌లోడ్ చేయాలి. ఈ విధంగా చేయడం ద్వారా రిక్రూటర్లకు మంచి అభిప్రాయం కలుగుతుంది. దీనితోపాటు ఉద్యోగార్థులు జాబ్ పోర్టల్స్‌లో ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేసేటప్పుడు అక్షర దోశాలు, వ్యాకరణ దోషాలు లేకుండా జాగ్రత్తపడాలి.

పనితోనే సాధన..సాధిస్తేనే సంతృప్తి!



ఈ ప్రపంచంలో మొట్టమొదటి గురువు శ్రీకృష్ణుడే, భయంతో, బాధతో ఇబ్బంది పడుతూ పూర్తిగా బలహీన పడిన అర్జునుడికి ధైర్యాన్ని చెప్పి. కర్తవ్యాన్ని భోధించి, కొత్త ఆలోచనలకు దారిచూపి శ్రీ కృష్ణుడు ప్రపంచంలోనే మొట్టమొదటి గురువుగా మారిపోయాడు. శ్రీ కృష్ణుడు ఏం చెప్పాడో తెలుసా? ఎవరి పనిని వారే చేసుకోవాలని.మీ పనులు ఇతరులు చేయలేరు అని,మీకు ఆకలేస్తుంది,భోజనం చేయాలి. వెంటనే మీరు భోజనం చేస్తారు. అంతేకాని మీకు బదులుగా మరొకరు భోజనం చేస్తే మీకు కడుపు నిండదు కదా! దానివల్ల మీ ఆకలి చల్లారదు కదా? అంటే మీ కర్తవ్యాన్ని మీరే నిర్వర్తించాలి అన్నమాట. ఒకరికొకరు సహకరించడం ఒకరి కష్టాలను మరొకరు పంచుకోవడం అనేది అంతా భ్రమ. ఒకరికి మరొకరు ఏమీ కారు. అంతేకాదు ఒకరికి మరొకరు ఏమి చేయలేరు కూడా ఎందుకంటే ఎవరి జీవితాలు వారివి మీకు కష్టం వచ్చిన సమయంలో మీరు కోరుకునే వ్యక్తి, లేదా మిమ్మల్ని ఇష్టపడి, ప్రేమించే వ్యక్తి మీ వెంట ఉంటాడా? ఉండలేరు కదా! అప్పుడు మీ కష్టాన్ని మీరే ఓర్చుకోవాలి. మీకు ఎదురైన ఆపదనుంచి మీరే రక్షించుకోగలగాలి. ఈ బంధాలన్నీ మనం ఏర్పరచుకున్నవి పైగా ఇవన్నీ కృత్రిమ మైనవి. అందుకే శ్రీకృష్ణుడు ఏం చేసాడో తెలుసా? కురుక్షేత్రంలో తాను కేవలం రథసారధిగా మాత్రమే ఉంటానని, ఎవరికీ ఏ విధమైన సహాయం అందిచనని అర్జునుడితో ముందే చెప్పాడు, యుద్ధం చేస్తే ఏదో జరిగి పోతుందని ఎందుకు భయపడుతావు, ఏది ఎలా జరగాల్సి ఉంటే అది జరిగిపోతుంది. కానీ భయపడుతూ కూర్చేన్నంత మాత్రాన జరగవలసింది జరగకుండా నిలిచిపోదు. ఒకదానిలో విజయం సాధించాలంటే కొన్ని సుఖాలకంటే మనకు లభించే విజయం ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది. కాబట్టి మనం కర్తవ్యాన్ని మనం నిర్వర్తించుకుంటూపోవాలి. అంతేకని ఎప్పుడు అధైర్యాన్ని ఆహ్వానించకూడదు. దేనికీ భయపడి పారిపోకూడదు. ఒక వేళ పారిపోతే అందరూ ఎమంటారో తెలుసా ? పలాయనవాదిగా మీ పై ముద్రవేస్తారు. అటువంటి నిందలు మీపై రాకూడదు. అనే అభిప్రాయం మీలో ఉంటే దేనైన్నా ధైర్యంగా ఎదుర్కొవడాన్ని మీరు అలవాటు చేసుకోవాలి. సంతోషాన్ని ఎలా అనుభవిస్తారో, దుఃఖాన్ని కూడా అదే విధంగా అను భవించాలి. మీకో విషయం తెలుసా దుఃఖం కూడా మనకు ఎన్నెన్నో గుణపాఠాలు నేర్పిస్తుంది. ధైర్యంగా ఎలా ఉండాలో చెప్పేది కూడా కష్టాలే, చీకటి తరువాత వెలుగు సమయంగా వచ్చినట్టే పేదర్కిం తరువాత ఐశ్వర్యం కష్టం తరువాత సుఖం కూడా తప్పకుండా మన వద్దకు వచ్చితేరుతుంది. కాబట్టి నేపు ఏం జరుగుతుందో అని భయపడుతూ కూర్చో కుండా గతంలో జరిగిన దానికి బాధపడకుండా వర్తమానంలో నీ బాధ్య తలను ధైర్యంగా చేపట్టాలి. అదే నీ కర్తవ్యం గతంలో ఎందరో జన్మించారు మనెందరో మరణించారు భవిష్యత్తులో ఇంకెందరో పుడతారు, మరణిస్తారు. ఇదంతా సహజం గాజరిగిపోతుంది. వీటన్నింటినీ ఎవరు అడ్డు కున్నా నిలిచి పోయేవి కాదు అందుకే ఇప్పుడు నీ పనిని సమర్థవంతగా చేమడమే నీ కనీస బాద్యత ఈ పందుశం ప్రపంచం లోని అన్ని జీవరాశులకు వర్తిస్తుంది.

ఈవాక్యాలకు మనుషులంతా ఉత్తేజితులు కావాలి, కేవలం అర్జునుడికి శ్రీకృష్ణుడు చెప్పిన నీతి అనుకుంటూ రోజుకో భగవద్గీత శ్లోకం చదివి దండం పెట్టుకుంటే సరిపోదు. అందులో ఉండే అర్థాన్ని తెలుసుకోగలగాలి, అంతేకాదు. ఆ నీతిని అర్దం చేసుకుని ఆచరణలో పెట్టాలి. విశ్వవ్యాప్తంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు అందిచేది ఆచ రణలో పెట్టాలి. విశ్వవ్యాప్తంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు అందిచేది కూడా ఇదే.

ఒకరికొకరు సహకరించడం ఒకరి కష్టాలను మరొకరు పంచుకోవడం అనేది అంతా భ్రమ.

చేయవలసిన పని నిర్భయంగా చేసుకుంటూ పోవాలి. అంతేకాదు ఏపని చేయకుండా ఇంటివద్ద రోజుల తరబడి కూర్చోవడం కూడా సరికాదు. పనిచేయడమే ప్రతి మనిషికి అవసరం. ఎందుకంటే మన శరీరంలో వుండే ప్రాణం పోతుంది. కాని ఆత్మ అటువంటిది కాదు. ఇది ఎండకు ఎండదు, నీటికి తడవదు, అగ్నికి దహించుకుపోదు. పాత చొక్కా విప్పి కొత్త చొక్కా వేసుకున్నట్టు ఈ ఆత్మ కూడా ఒక శరీరం నుంచి మరో శరీరంలోకి మారుతుది. ఆత్మ కూడా ఒక శరీరం నుంచి మరో శరీరంలోకి మారుతుంది. ఆత్మకు చావు, పుట్టుకలు ఉండవని శ్రీకృష్ణు ఉద్భోధిస్తాడు. అటువంటప్పుడు ఎందుకు భయపడటం. తాత్కాలింగా ఉండే ఈ శరీరానికి ఏదో ఇబ్బంది కలుగుతుందని ఊహిస్తూ దిగులుపడుతూ కూర్చో కూడదని అంటాడు. విజ్ఞానవంతుడికి మరణం కూడా లేదు. అయితే మన శరీరానికి మాత్రమే బాల్యం యవ్వనం, వృద్ధాప్యం ఉంటుంది. అందుకే తెలివిగలవారి మాటలను, చేతలను ప్రపంచం ఎప్పుడూ గమనిస్తుంటుంది. వారి సందేశాలను మాటలను ఈ సమాజం తరతరాలుగా గుర్తుంచుకుంటుంది. పదే పదే తలచుకుంటుంది. అంటే ప్రజల నాలుకల పై ఉన్నంత కాలం వారు జీవించి ఉన్నట్టే కదా? స్వామి వివేకానందుడు, బుద్ధుడు మభాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ కోవకు చెందినవారే, వారి శరీరాలు మన మధ్యలేవు. కాని వారు చెప్పిన మంచి మాటలు మనందరికీ మార్గదర్శకాలు. అంటే వారి మంచి మాటల ద్వారా మనందరి మధ్యే ఉన్నట్టు కదా? అందుకే మన

కాలానికి విలువ నివ్వాలనుకొనే వారు ప్రప్రథమంగా కాలాన్ని వినియోగించే పద్ధతులను మార్చుకొంటే ప్రయోజనం ఉంటుందని నమ్మాలి. తాము కాలాన్ని వినియోగించే విధానాన్ని సమీక్షించడానికి సిద్ధపడాలి.

లోపాలను గుర్తించండి

కాలం సరిపోవడం లేదని భావం కలిగినప్పుడు తప్పు తమలో ఉండవచ్చునే అభి ప్రాయంతో పురోగమించగలగాలి. పరిస్థితులను వ్యక్తులను నిందించడానికి ముందు తమలో లోపాలను గుర్తించడానికి ప్రయత్నించాలి. మనను మనం ఎదుర్కొనడానికి చిత్తశుద్ధి, ఆత్మస్థైర్యం అవసరం. మన లోపాలను సరిదిద్దుకోకుండా సమర్థించుకొంటూ ఇతరులలో మార్పులు తీసుకురాలేం. ముఖ్యంగా చెడు అలవాట్ల ప్రభావం మన దృష్టికి రాదు. అట్టి అలవాట్లు మన సహజ లక్షణాలనిపిస్తాయి. లక్ష్యాలు, గమ్యాలు లేని జీవన విధానానికి కాలం సరిపోదు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం జీవితాన్ని గడపటానికి అలవాటు చేసుకొంటే కాలం మన ఆధీనంలో ఉంటుంది. కాలానికి విలువ వస్తుంది.కొండనయినా ఒక పథకం ప్రకారం చిన్న చిన్న రాళ్లుగా పగలగొట్టవచ్చు. పథంక లేకపోతే ఎంతకాలం శ్రమించినా ఆశించిన ఫలితం లభించదు. సమస్యను నిర్దిష్టంగా నిర్వచించగలిగితే పరిష్కారాలు కూడా నిర్వచనంలో అంతర్లీనంగా కనిపిస్తాయి. అప్పుడు కాలాన్ని పరిష్కారాన్వేషణలో పటిష్టంగా ఉపయోగించుకోవచ్చు. సమస్యను సంపూర్ణంగను, సమగ్రంగాను దర్శించలేనివారు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేరు. ఉత్తమ పరిష్కారాలను కనుగొన లేరు. కాలానికి తగిన విలువనివ్వలేరు. ఎవరికి వారే తమ సమస్యలను గుర్తించగలగాలి. వాటిని స్పష్టంగా నిర్వచించగలగాలి.

బిహెచ్‌ఇఎల్‌లో ఖాళీలు

ఉత్తరాఖండ్ లోని భారతహెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వివిధ ట్రేడ్ విభాగాల్లో ఖాళీగా ఉన్న ట్రేడ్ అప్రెంటిస్‌ల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. **ఖాళీలసంఖ్య:** 443, **విభాగాలవారీగా ఖాళీలు:** ఫిట్టర్-154, టర్నర్-44, మెషినిస్ట్-104, వెల్డర్-49, ఎలక్ట్రీషియన్-61, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్-3. మోటార్ మెకానిక్ వెహికిల్-1, కార్పెంటర్-1, ఫౌండ్రీమ్యాన్-15 ఉన్నాయి. **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదోతరగతితోపాటు ఎన్‌సివిటి/ ఎస్‌సివిటి నుంచి సంబంధిత ఐటిఐ ట్రేడుల్లో ఉత్తీర్ణులై ఉండాలి. ఫిట్టర్/ మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్ ట్రేడులకు పదోతరగతి స్థాయిలో మాథ్స్, సైన్స్ సబ్జెక్టులను చదివి ఉండాలి. **ఎంపికవిధానం:** అకడమిక్ ప్రతిభ/ ఇంటర్వ్యూద్వారా, దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో అభ్యర్థులు మొదట రిజిస్ట్రేషన్ చేసుకోవల్సిన **వెబ్‌సైట్:** www.apprenticeship.gov.in **ఆఖరుతేదీ:** జనవరి 13, **ఇంటర్వ్యూ తేదీలు:** ఫిబ్రవరి7- మార్చి 16 వరకు. **వెబ్‌సైట్:** htttps://careers.bhelh-wr.co.in



బిఎస్‌ఎఫ్‌లో మెడికల్ ఆఫీసర్లు..

బోర్డర్ సెక్యూరిటి ఫోర్స్ (బిఎస్‌ఎఫ్)లో కాంట్రాక్టు ప్రాతిపదికన స్పెషలిస్ట్, డెంటల్ సర్జన్స్, జనరల్ డ్యూటి మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

పోస్టులు: జనరల్ డ్యూటి మెడికల్ ఆఫీసర్-59 ఖాళీలు జీతం:నెలకురూ.75,000/- **అర్హత:** ఎంబిబిఎస్, ఇంటర్న్‌షిప్ చేసినవారు స్పెషలిస్టులు-18 **ఖాళీల విభాగాలు:** మెడిసిన్, సర్జరీ, జి అండ్‌ఖ రేడియాలజిస్ట్, సైకియాట్రిక్, పాథాలజీ, అనెస్థీషియా, ఆప్తాల్మాలజీ. **జీతం:** నెలకు రూ. 85,000/ డెంటల్ సంర్జన్-2 పోస్టులు **అర్హతలు:**బిడిఎస్‌లో కనీసం60 శాతంమార్కులతో ఉత్తీర్ణత,పిజి ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. **జీతం:** నెలకు 75,000/ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా ఇంటర్వ్యూద్వారా **ఇంటర్వ్యూతేదీలు:** జనవరి14నుంచి18 వరకు

వెబ్‌సైట్ :http://bsf.nic.in...

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

అడ్వాన్స్‌డ్‌డిప్లొమాలు..

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ. (ఎన్‌ఐఇఎల్‌టి) అడ్వాన్స్ కోర్సుల్లోప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది. **కోర్సులు:** అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ పిజి డిప్లొమా ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్ డిజైన్, విఎల్‌ఎస్‌ఐ ఎంబెడెడ్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇండస్ట్రియల్ సిస్టమ్ డిజైన్ వీటితోపాటు అడ్వాన్స్‌డ్ డిప్లొమా (3/4 నెలలు), సర్టిఫికెట్ కోర్సులు ఉన్నాయి. **అర్హతలు:** బిఇ/ బిటెక్, ఎంసిఎ, ఎమ్మెస్సీ లేదా తత్సమాన కోర్సు లేదా డిప్లొమా ఉత్తీర్ణులు, క్యాంపస్/ఆఫ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ సపోర్ట్ ఉంటుంది. ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో రాయితీ ఉంటుంది. హాస్టల్ వసతి ఉంటుంది. **దరఖాస్తువిధానం:** ఆన్‌లైన్‌లో **వెబ్‌సైట్:** http:// nielt,gov.in'''

జన్మభూమిని అడ్డుకొన్న వైఎస్సార్సీ నేతలు

- గత జన్మభూమి కార్యక్రమంలో ఎలాంటి హామీలు నెరవేర్చలేదు
- వైఎస్సార్సీ-టిడిపి నాయకులు మధ్య తీవ్ర స్థాయి వాగ్వాదం
- వైఎస్సార్సీ టిడిపి నేతలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు



జన్మభూమి వల్ల ఎలాంటి ప్రయోజనం లేదంటూ పోలీసులతో వాగ్వాదం చేస్తున్న వైఎస్సార్సీ నేత గురుప్రసాద్

వెంకటగిరిరూరల్ (నెల్లూరు) జనవరి4 ప్రభాతవార్త: గత మూడు సంవత్సరాలుగా వెంకటగిరి మండలంలోని పెట్లూరు గ్రామంలో సమస్యలు పరిష్కారం కాక గ్రాస్తులు తీవ్ర ఇబ్బందులు పాడుతున్నారు.గత జన్మభూమి కార్యక్రమంలో పెట్లూరు ఎలాంటి హామీలు నెరవేర్చలేదని వైసిపి నాయకులు గురుప్రసాద్ మరియు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం లో అధికారులు గ్రామం లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చర్చిస్తుండగా మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని తాము సాగు చేసుకొన్న వరి సాగు కు నీరు ఇవ్వలేదని ఎమ్మెల్యే అంటు రైతులు వైసిపి నేతలు జన్మభూమి అధికారుల పై తిరగబడటంతో అక్కడే ఉన్న తెలుగు దేశం నాయకులు వైసిపి నేతలకు ఎదుర్కోవడంతో గోడవ తీవ్ర స్థాయికి చేరుకోవడంతో అక్కడే ఉన్న ఎస్ఐ కె కె నాయుడు తన సిబ్బందితో వైసిపి నేత గురుప్రసాద్ టిడిపి నేత మధు ను అదుపులోకి తీసుకొని వెంకటగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.దీంతో ఆగ్రహం తో గ్రామస్తులు పోలీస్ స్టేషన్ చేరుకొవడంతో ఎస్ఐ వారిని వదిలివే శారు.గత కొద్ది సంవత్సరాలుగా పెట్లూరు గ్రామంలో కనీసం మౌలిక వసతులు కూడా లేకుండా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నట్లు వైసిపి నాయకులు గురుప్రసాద్ అన్నారు.గ్రామంలో నమస్యలు పరిష్కారంలో అధికారులు ,పాలకులు విఫలం అయ్యారని అందుకే జన్మభూమిని అడ్డుకోవడం జరిగిందన్నారు.ప్రభుత్వ పథకాలు ఒక్కరి అందరూ జన్మభూమి కమిటి వారే దోచుకొన్నరని ఆరోపించారు.అంతే కాకుండా నీరు చెట్టు పనులు అంత అవినీతి మయం అని గ్రామంలో త్రాగు నీరు లేదు సాగు నీరు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిదంగా గ్రామంలో ప్రభుత్వ పథకాలు ఒక్కటి కూడా ఆమలు కావడం లేదని .సమస్యలు పరిష్కారించాలని పలుమార్లు తాహశీల్దార్‌కు ఎంపిడిఒకు పిర్యాదులు చేసిన పట్టించుకోలేదన్నారు. సమస్యలు పరిష్కరం కాకుంటే గ్రామస్తులు అందురు వెంకటగిరిలోని తాహశీల్దార్‌కు ఎంపిడిఓ కార్యాయాలవద్ద నిరసన,ధర్నా కార్యక్రమాలు వైఎస్సార్సీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్ట బోతున్నట్లు తెలియజేశారు.

చంద్రబాబు తాజా స్కాం చుక్కల భూములు

- పేదల చేతుల్లో నుండి పెద్దలకు
- ఎన్నికల లబ్ధికోసమే శంకుస్థాపనలు
- వైఎస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేత బొత్స

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో చుక్కల భూముల వ్యవహారం తాజా కుంభకోణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్సా సత్యన్నారాయణ తెలిపారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాల గూర్చి వస్తున్న ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు సంబంధిత మంత్రులు ముందుకు రావడం లేదని విమర్శించారు. నిరుపేదల చుక్కల భూముల పేరుతో వాటిని సీఎం చంద్రబాబునాయుడు తన సామాజిక వర్గానికి, తాబేదార్లకు దక్కేలా చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఒక ప్రకటనలో సదావర్తి భూముల తరహాలోనే ఇప్పుడు చుక్కల భూములను దక్కించుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నా యని. గతంలో సదావర్తి భూములను కాజేసే ప్రయత్నాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అడ్డుకుని విజయం సాధించిందన్నారు. నిరుపేదలకు చెందిన ఆ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను అప్పట్లో అడ్డుకున్నా మని చెప్పారు. కాగా అగ్రిగోల్డ్ విషయంలో కోర్టు పరిధిలో లేని ఆస్తులను కొనుగోలు చేయడం, కుదువ పెట్టడం ద్వారా వచ్చే నిధులను 5 వేల రూపాయల చొప్పున డిపాజిట్ దారులకు చెల్లించే ఆలోచన ఉందని ప్రకటించారని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తమ పార్టీ తొలినాటి నుండి ఒకే వైఖరితో ఉందని, మొత్తం బాధితుల్లో 20 వేల రూపాయలను డిపాజిట్ చేసిన బాధితులు 80 శాతం పైగా ఉన్నారని, వారికి డబ్బు చెల్లిస్తే ఆదుకున్నట్లు అవుతుందని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ కేసు పరిష్కారం కాకుండా వైఎస్సార్ కాంగ్రెస్ అడ్డుపడుతోందని, వారి ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెడుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల తరపున తొలినుండి పోరాడుతున్నామని, వారికి న్యాయం జరిగే వరకూ ఇది ఆగదని స్పష్టం చేశారు.

అంతర్‌జిల్లా దొంగలముఠా అరెస్ట్

- ఏడుకిలోల వెండి, ఆటో స్వాధీనం
- నాలుగు సెల్‌ఫోన్లు సహా నలుగురి అరెస్ట్
- పరారీలో ఉన్న ఇరువురి కోసం గాలింపు



పోలీసులు స్వాధీనం చేసుకున్న వెండినగలు

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: నగల వ్యాపారుల దృష్టి మరల్చి వెండి, బంగారు ఆభరణాల చోరీకి పాల్పడు తున్న ఆరుగురు సభ్యుల ముఠాకు చెందిన నలుగురిని శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏడు కిలోల వెండి పట్టాగొలుసులతోపాటు ఒక ఆటో నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీన పరుచుకున్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఎసిపి చక్రవర్తి వెల్లడించిన వివరాల మేరకు అరెస్ట్ అయిన ముఠాలో ఒక మహిళ కూడా ఉన్నారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేటకు చెందిన మాస్ అన్నపూర్ణ, శ్యాంబాబులతోపాటు రూరల్ జిల్లా నడికుడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన మాస్ తిరుపతి, దుగ్యాల అశోక్‌లను అరెస్ట్ చేశారు. పరీరీలో ఉన్న ఇస్సిపేటకు చెందిన రాధ, పూలమ్మల కోసం పోలీసులు గాలిస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో ముగ్గురు మహిళలు 2011లో ఒక ముఠాగా ఏర్పడి జమ్మికుంట, హుజురాబాద్, కోరుట్ల పెద్దపల్లి, బెల్లంపల్లి, మంచిర్యాలలో వెండి, బంగారునగలు కొంటున్నట్లు చెబుతూ వెండి పట్టాగొలుసులను దొంగిలించినట్లు చెప్పారు. 2015లోనే వీరిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. విడుదలైన తరువాత మళ్లీ పెద్దపల్లి, బెల్లంపల్లి, మంచిర్యాల, వరంగల్ పరిధిలో 10 నేరాలు చేశారు. వీరు తాము దొంగిలించిన వెండి పట్టాగొలుసులను విక్రయించేందుకు వరంగల్ రావడంతో అరెస్ట్ చేసినట్లు ఎసిపి తెలిపారు. ఇలా అంతర్‌జిల్లా ముఠాలో పలువురిని అరెస్ట్ చేశామని ఆయన తెలిపారు.

అట్టహాసంగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలు

నందిగామ,జనవరి4,ప్రభాతవార్త: జన్మభూమి కార్యక్రమాలు నందిగామ డివిజన్‌లో అట్టహసంగా జరుగుతున్నాయి. నందిగామశాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నియోజకవర్గం లోని నాలుగుమండలాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వికలాంగులు,వితంతువులకు,వృద్ధులకు ఆమె సామాజిక ఫించన్లు అందచేసారు.సాహుమిక అన్న ప్రసాన కార్యక్ర మాల్లో ఎంఎల్ఎ సౌమ్య స్వయంగా పలువురు పిల్లలకు పౌష్టికాహా రం అందచేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యా ప్తంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమలుచేస్తున్న సంక్షేమా కార్యక్రమాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు.సాగునీటి సమస్య పరిష్కారం కోసం రాష్ట్రభారీనీటిపారుదలశాఖామాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు విశేషకృషిచేస్తున్నారన్నారు.జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. అడవిరావులపాడులో ఎంపిడివో బి.సుమమాలిని మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చే ప్రతి అర్జీని పరిశీలించి,అర్హులకు లబ్ది అంద చేస్తామన్నారు.మునగచర్లలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ఎస్ రామకృష్ణ, పాల్గొన్నారు.నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు.ఆయా వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాలు సాగాయి.ఈ కార్యక్రమాల్లోశాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. పురపాలకసంఘం చైర్మన్ వై.పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో కమీషనర్ మల్లేశ్వరరావు,శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీనివాసరెడ్డి,ఎఎంసీ చైర్మన్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి), ఎస్సీ ఆర్సీ అధ్యక్షులు చిరుమామిళ్ళ చైతన్యకుమార్(చిన్ని) చైతన్య చారిటబుల్ ట్రస్టు అధ్యక్ష,ఉపాధ్యక్షులు సంఘమిత్ర,గౌతమి వివిధశాఖల అధికారులు,వైస్‌చైర్మన్ వడ్డెల్లి అశోకా,కౌన్సిలర్లు చాకిరిశ్రీను,శ్రీనివాసాచారి,కొండూరు లక్ష్మీవెంకట్రావు,మనబోతు శ్రీరామ తదితరులు పాల్గొన్నారు.ఎనిమిదవ వార్డులో కౌన్సిలరు శాఖమూరు స్వర్ణలతావంశీధర్ ఆధ్వర్యంలో సందడిగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు.,ఖాజా,గౌస్, ఉపసర్పంచిఖాజా తదితరులు పాల్గొన్నారు.నందిగామ మండల గ్రామాల్లో శాసన సభ్యులు తంగిరాలసౌమ్య,మున్నేటి తీర గ్రామాల్లో ఎంఎల్ఎ శ్రీరాంరాజగోపాల్(తాతయ్య)లపర్యవేక్షణలో మండల ఎఎంసీ అధ్యక్షులు చిరుమామిళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి.ప్రజలు పలుసమస్యలపై ప్రజలకు అర్జీలు అందచేసారు.ప్రయోజనదారులకు ఆయా సభలో చంద్రన్న సంక్రాంతి కానుకలను శ్రీనివాసరావు తహసీల్దార్, ఎంపిడివోలతో కలిసి అందచేసారు.



జన్మభూమి,అభివృద్ధికార్యక్రమాల్లో శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

కంచికచర్లలో..

కంచికచర్లమండలంలోని వివిధ గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు ఘనంగా జరుగుతున్నాయి.పౌష్టికాహార ప్రదర్శన లు,ఆరోగ్యశిబిరాలు జరుగుతున్నాయి. శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య,జెడ్పీటీసీ సభ్యులు కోగంటిబాబు,ఎఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ,ఎండివో వూ.పిచ్చిరెడ్డి,ఇన్‌చార్జిఎంపీపీ అల్లాడి కోటేశ్వరరావుపాల్గొన్నారు.వికలా ంగులు,వితంతు వులు, వృద్ధుల కు సామాజిక పెన్షన్లు,అందచేసారు.

వీరులపాడులో..

వీరులపాడు మండలంలో జన్మభూమి గ్రామసభలు అట్టహసంగా జరుగుతున్నాయి.ప్రజలు రెవెన్యూసమస్యలు ప్రధానంగా అధికారులను నిలదీస్తున్నారు.రేషన్‌కార్డులు, సామాజిక పెన్షన్లు పంపిణీచేస్తున్నారు.ఈ కార్య క్రమాల్లో ఎంపీపీ పాటిబండ్లజయపాల్,జెడ్పీటీసీ సభ్యులు షహనాజ్‌బేగం, తహసీల్దార్ లతీఫ్‌పాషా ఎండివో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడులో....,

చందర్లపాడు మండలంలో వేడుగా సాగుతున్నాయి.ఆయా గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు.తంగిరాల సౌమ్య,జెడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, ఎంపీపీ రవి,ఎండివో వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు,తెలుగుదేశం జిల్లా ప్రధానకార్యదర్శికోటవీరబాబు పాల్గొన్నారు.

రంగులు మార్చటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఊసరవెల్లిని మించారు

□ మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు



వైఎస్సార్సీ నేత జగన్ పాదయాత్ర ప్రారంభ దృశ్యం

నందిగామవీరులపాడు,జనవరి4,ప్రభాతవార్త: రంగులు మార్చటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఊసరవెల్లిని మించిపోయారని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు ఆరోపించారు.ఆయన పరిపాలనా విధానాలు ప్రజాకంటకంగా ఉన్నాయన్నారు.నందిగామ నియోజకవర్గ వైకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహనరావు తలపెట్టిన అయిదు రోజుల పాదయాత్ర శుక్రవారం జుజ్జూరులోని ఎస్సీ ఆవాశిత ప్రాంతం నుంచి లాంఛనంగా ప్రారంభమయ్యింది.ఈ ఆరంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వసంత నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ పరిపాలనా విధానాలపై నిప్పులు చెరిగారు. రాజకీయాల్లో వెన్నుపోటు సంస్కృతికి ఆద్యుడు చంద్రబాబు అన్నారు.పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్ పదవిని ఊడగొట్టిన ఘనుడన్నారు.ఎన్టీఆర్ పేరు ఉచ్చరించటానికి కుడా అర్హత చంద్రబాబుకు లేదన్నారు.2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బూచిగా చూపించి జనసేన, బిజెపిల సహకారం తో ఎన్నికల్లోకి గెలిచారన్నారు.ఇప్పుడు తాను ఎపికి శత్రువుగా ప్రజలను నమ్మించిన కాంగ్రెస్‌తో పొత్తుకు వెంపర్లాడుతున్నాడన్నా రు.ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు భరోసా కల్పించటంతో పాటుగా వాటిని పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి మాత్రమే ఉందన్నారు.జగన్ మహానేత బాటలో నడుస్తున్నారన్నారు.ఆయనను ప్రజలు ఆమోదిం చారని ప్రజాసంకల్ప పాదయాత్ర స్పష్టం చేసిందన్నారు.వైఎస్ కుటుంబం నీతికి,నిజాయితీకి కట్టుబడి వుందని వారు అధికారంలోకి రావటం ఖ్యామన్నారు.అవినీతికి ముసుగు కప్పేందుకు చంద్రబాబు అనేక యాతనలు పడుతున్నాడన్నారు.వచ్చే ఎన్నికల్లో 175 సీట్లలో వైకాంగ్రెస్ పార్టీ 150 సీట్లును గెలుచుకుంటుంద న్నారు. రానున్న ఎన్నికల్లో వైకాం గ్రెస్ పార్టీ గెలుపు చారిత్రక అవసరమని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ జగన్ అన్నారు.వీరుల పాడు మండలం 2019 ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర వహిస్తుందన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని బహుకరించిన సవితమ్మ

పెనుకొండ, జనవరి 4 ప్రభాతవార్త: తండ్రి ఆశయాలను కొనసాగించడానికై ఎస్ఎస్ఆర్ ట్రస్టు స్థాపించి పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు పట్టణానికి చెందిన టిడిపి నాయకురాలు సవితమ్మ.. ఆమె తండ్రి మాజీ మంత్రి దివంగత రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రొద్దం మండలం దొడగట్టలో స్థాపించనున్న రూ.1,20 లక్షల భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, రొద్దం ఎంపిపి పద్మావతిఅక్కులప్ప, రొద్దం సింగిల్ విండో అధ్యక్షులు టైలర్ ఆంజనేయులు, ట్రస్టు సభ్యులకు, దొడగట్ట ఎమ్మార్పీఎస్ నాయకులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

290 కిలోల గంజాయి పట్టివేత

నర్సీపట్నం (విశాఖపట్నం), జనవరి 4 ప్రభాతవార్త : గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్న 290 కిలోల గంజాయిని నర్సీపట్నం ఎక్సైజ్‌శాఖ పోలీసులు శుక్రవారం మాటు వేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ డి.వి.జి. రాజు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సిబ్బందితో పాటు ఎస్ఐ సూర్యచంద్రమురళి ఆధ్వర్యంలో రూట్‌వాచ్ చేస్తుండగా డౌనురు చెక్‌పోస్టు వద్ద ఏపీ31 టిబ్ల్యూ 8741 ఐసర్ వ్యాన్‌లో తరలిస్తున్న 290 కిలోల గంజాయిని పట్టుబడిందన్నారు. చిలగడదుంప లోడుతో ఐదు కేజీల చొప్పున 55 ప్యాకెట్లతో ఈ గంజాయిని హైదరాబాద్, తుని, తదితర ప్రాంతాలకు ఈ గంజాయి లారీ పట్టుబడిందన్నారు. ఈ ఘటనలో లోతుగెడ్డకు చెందిన డ్రైవర్ వంతల శ్రీనును అదుపులోకి తీసుకున్నామన్నారు.

రాష్ట్రంలో మహిళాభివృద్ధికి పెద్దపీట



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి పవన్‌కుమార్‌రెడ్డి

యాడికి, జనవరి 4 ప్రభాతవార్త : రాష్ట్రంలో లోటుబడ్జెట్ వున్నా మొక్కవోని ధైర్యంతో అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ మహిళావృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు వెళుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్పర్శ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలోసంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం యాడికలో భారీ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సి పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఒక్కొక్కటి తీర్చుతున్నానని పేర్కొన్నారు. ముఖ్యంగా స్పర్శ సంస్థ ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని జె.సి అశ్మిత్‌రెడ్డిని అదేశించారు. అనంతరం జె.సి అశ్మిత్ మాట్లాడుతూ ఛాలెంజ్ చేసి చెబుతున్నా తాడిపత్రి అభివృద్ధి చేసిన ఘనత ఒక్క జె.సి బ్రదర్స్‌కే దక్కుతుందన్నారు. ఎవరు ఏది చేశారో చూసి గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా ఎన్నుకోవాల్సిన అవసరం మీపై వుందన్నారు. ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ తాడిపత్రి మార్క్ మండలాల్లో కూడా చేస్తామన్నారు. వేసవిలో ఇకపై తాగునీటి సమస్యే లేకుండా చేస్తానని హామి ఇచ్చారు. ప్రభుత్వం కూడా మహిళలు ముందంజలో వుండాలనే సంకల్పంతో వారికి వడ్డీ లేని రుణాలు అందచేయడం జరుగుతోందన్నారు. పసుపు కుంకుమ కింద 10 వేల రూపాయలు చెల్లించారు. తాను ఇకపై పోటీ కేవలం కౌన్సిలర్‌గా వుంటానని, జె.సి అశ్మిత్ పోటీగా వుంటారని చెప్పారు. అనంతరం వేలాది మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి వెంకటేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ పవన్‌కుమార్, ఎంపిపి వేలూరి రంగయ్య, మాజీ ఎంపిపి చౌదరి, బాల రమేష్‌బాబు, చవ్వా గోపాల్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గం అధ్యక్షులు ఎస్‌వి రవీంద్రారెడ్డి, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ అనిల్‌కుమార్, కన్వీనర్ మాదాల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడమే చంద్రన్న ధ్యేయం

- ఎవరెన్ని కుయుక్తులు పన్నినా రెండోసారి చంద్రబాబే సిఎం
- బిజెపి ప్రభుత్వం రాష్ట్రాన్ని నిలువునా మోసం చేసింది
- మంత్రి పరిటాల సునీత



గొందిరెడ్డిపల్లిలో జన్మభూమి మా ఊరులో మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 4 ప్రభాతవార్త: సమాజంలో అనాదికాలంగా వేళ్లూనుకుపోయిన పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడమే చంద్రన్న ధ్యేయమని.. ఎవరెన్న కుయుక్తులు పన్నినా రెండోసారి చంద్రబాబు సీఎం కావడం తథ్యమని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాదు మండలం గొందిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మండల కన్వీనర్ నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి మిడతల శీనయ్య అధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మంత్రి పరిటాల సునీత హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ విభజనతో నష్టపోయిన ఏపీని అదుకోవాల్సిన బీజేపీ ప్రధాని మోడీ నాలుగేళ్లలో ఒక్క పైసా నిధులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేశారన్నారు. అయినా చంద్రబాబు మొక్కవోని దీక్షతో ఇతర దేశాల ప్రతినిధులతో చర్చించి నిధులు రాబట్టిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రతి పక్షాలు మనుగడ సాధించుకునేందుకు గ్రామాల్లో ప్రజలకు ఎన్ని అబద్ధాలు చెప్పినా వినేవారు ఒక్కరూ లేరన్నారు. పార్టీలకతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. గ్రామాలు, పార్టీలో చిన్నచిన్న సమస్యలేమైనా ఉన్నా సర్దుకుంటామన్నారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడకూడదని సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, నిరుద్యోగులకు అండగా ఉన్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గానికి మూడోసారి ఎమ్మెల్యేగా తానే ఉంటానని.. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత తనదేనన్నారు.

సేవ్ శబరిమల కోసం క్యాండిల్ ర్యాలీ

పెనుకొండ, జనవరి 4 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేరళలోని శబరిమలలో మొన్న జరిగిన పరిణామాలను నిరసిస్తూ పట్టణంలోని అయ్యప్పస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వామి మోహన్ మాట్లాడుతూ ఆలయ ధర్మాన్ని కాపాడే నిమిత్తం సేవ్ శబరి మల కార్యక్రమాన్ని కొవ్వొత్తుల ద్వారా నిరసన తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. పురాతన కాలం నుంచి వస్తున్న ఆలయ సంప్రదాయాలను కాపాడాలంటూ నినాదాలు చేశారు.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పార్థన్న

పెనుకొండ, జనవరి 4 ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ఎమ్మెల్యే బి.కె.పారసారథి మారారు. గత 70ఏళ్లలో ఎవ్వరూ చేయనటువిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. మండలంలోని దుద్దేబండలో రూ.40 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డుకు, వాల్మీకి కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేశారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొంటూ ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం కోసం అధికారులను ఆదేశిస్తూ ముందుకు సాగుతున్నాడు.

ప్రత్యేకాధికారులను నియమించారు



పశ్చిమగోదావరిజిల్లా పూలపల్లి పంచాయితీ కార్యాలయం

పాలకొల్లు (పశ్చిమగోదావరిజిల్లా), జనవరి 4, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీల్లో ప్రత్యేకాధికారుల వ్యవస్థ వచ్చి 5నెలలయినా మున్సిపాల్టీల్లోను, కార్పోరేషన్లలోను గ్రామాల విలీనం ఊసు లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచ్‌ల వ్యవస్థను గత ఏడాది ఆగస్టు నెలలో రద్దు చేశారు. వారి స్థానంలో ప్రత్యేకాధికారుల వ్యవస్థ తీసుకొచ్చారు. దీంతో పురపాలక సంఘాల్లోను, కార్పోరేషన్లలోను సమీప గ్రామాల విలీనం సుగమం అవుతుందని బావించిన ప్రజానీకానికి నిరాశే ఎదురవుతోంది. గ్రామాల విలీనం అయితే మున్సిపాల్టీల గ్రేడులు పెరుగుతాయి. తద్వారా ప్రపంచబ్యాంకు నిధులు వస్తాయి దీంతో విలీన గ్రామాలతో పాటు ప్రస్తుతం ఉన్న పట్టణమంతా మౌళిక సౌకార్యాలు పెరుగుతాయి. అయితే ఈ విలీనం మాటను సర్కార్ ఎత్తకపోవడంతో పురపాలక సంఘ సమీపప్రజలు నిరశనలు వ్యక్తం చేస్తున్నారు. ఎంతసేపూ రాజకీయ లబ్దికోసం విమర్శనాస్త్రాలు సంధించుకోవడం తప్ప గ్రామాల విలీనం పట్టించుకోక పోవడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. రాష్ట్రంలో 12,919 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయితీలన్నిటికి ప్రత్యేకాధికారులను నియమించారు. అలాగే రాష్ట్రంలో 110 మున్సిపాల్టీలు, 16 మున్సిపల్‌కార్పోరేషన్లు ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ఉన్న సమయంలో అయితే సమీప మున్సిపాల్టీల్లో ఉన్న గ్రామాలను విలీనం చేస్తే పాలకవర్గాలు అడ్డు పడి కోర్టులకు వెళ్లే అవకాశం ఉంది. ఈ తరుణంలో ప్రత్యేకాధికారులు ఉన్న సమయంలో అయితేనే గ్రామాల విలీనం సాధ్యపడుతుంది. కావున ఈ సమయంలో విలీనం మాట మర్చిపోవడం దురదృష్టకరమని పలువురు రాజకీయనేతలు సైతం వ్యాఖ్యా నిస్తున్నారు.ఇప్పటికే మున్సిపాల్టీల్లోను, కార్పోరేషన్లలోను సమీపంలో 3నుండి5 కిలోమీటర్ల వరకు గల గ్రామాలను విలీనం చేయడానికి ప్రతిపాధనలు ఎపిలో కొన్నిపంచాయితీలు తీర్మాణాలు చేసి ఇచ్చేశాయి. కొన్ని మున్సిపాల్టీలు, కార్పోరేషన్లు కూడా తీర్మాణాలు చేశాయి. అయితే జివో రాకపోవడంతో ఆప్రక్రియ నిలిచిపోయింది. కావున ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా విలీన ప్రక్రియను పూర్తిచేయాలని కోరుతున్నారు. ఇపుడు విలీన ప్రక్రియ చేయకపోతే మళ్లీ 5ఏళ్లు వెనక్కే: రాష్ట్రంలో పురపాలకసంఘాల సమీప గ్రామాలను సమీప పురపాలక సంఘాల్లోను, అలాగే సమీప కార్పోరేషన్లలోను విలీనం చేయకపోతే మళ్లీ మరో 5ఏళ్లు పాటు విలీన ప్రక్రియ నిలిచిపోతుందని, తద్వారా అభివృద్ధి వెనక్కివెళ్లిపోతుందని, పలువురు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు సైతం చెబుతున్నారు. పంచాయితీలకు ప్రత్యేకాధికారులు ఉన్న సమయంలోనే గ్రామాల విలీనం జరగాలని అంటున్నారు. అదీ ఈనెలాఖరులోగానే జరగాలంటున్నారు. ఈనెలాఖరు దాటితే ఫిబ్రవరి నెల మొదటి వారంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌లు అనంతరం, సాధారణ ఎన్నికలు, అనంతరం స్థానిక ఎన్నికల కోడ్‌లు వచ్చేస్తాయని పలువురు చెబుతున్నారు. కావున గ్రామాలను పురపాలక సంఘాల్లోను, అలాగే సమీప కార్పోరేషన్లలోన విలీనం చేసే ప్రక్రియను యుద్ధప్రాతిపదికన జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని పలు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

చకచకా సాగుతున్న 'జన్మభూమి-మాఊరు'



బకులూరులో విఆర్వో, గ్రామస్తుల మధ్య వాగ్వివాద దృశ్యం

కొయ్యూరు (విశాఖపట్నం), జనవరి 4, ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం ఈనెల 2 నుంచి మండలంలో చకచకాసాగుతుంది. మండల ప్రత్యేకాధికారిణి పార్వతమ్మ పర్యవేక్షణలో తహశీల్దార్ నైటింగేల్ లీడర్‌గా ఒకటీం, ఎంపిడిఓ ఎస్‌కె రహిమాన్ లీడర్‌గా మరొకటీంగా అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు చేపట్టారు. ఈనెల 2,3 తేదీల్లో గడబపాలెం, డౌనూరు, మూలపేట, చిట్టింపాడు, ఆర్.కొత్తూరు, ఆడాకుల, కొమ్మిక, కంతారం పంచాయితీల్లో కార్యక్రమం జరగ్గా మూడోరోజైన శుక్రవారం మండలంలోని బకులూరు, బాలారం పంచాయతీల్లో తహశీల్దార్ నైటింగేల్‌టీం అధికారులు, పెద మాకారం, కినపర్తి పంచాయతీల్లో ఎంపిడిఓ ఎస్‌కె రహిమాన్ టీం అధికారులు పాల్గొన్నారు. కినపర్తిలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారిణి పార్వతమ్మ గ్రామంలో నిర్మించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌ను ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ కొండబాబుతో కలిసి పరిశీలించారు. అనంతరం జన్మ భూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల కొరకు నిర్వహిస్తున్న గ్రామసభలకు తహశీల్దార్ నైటింగేల్ డుమ్మా కొడుతున్నారని, ఆమె తీరుపై గతంలో ఐటిడిఎపిఓకి ఫిర్యాదుచేశామని, మరలా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు వివరించారు. చిన్న చిన్న సంఘటనలు మినహా జన్మభూమి కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. మాజీమంత్రి మణికుమారి శుక్రవారం కినపర్తి సభలో పాల్గొనగా, తొలిరోజు గడబపాలెంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవివి ప్రసాద్ పాల్గొన్నారు.

నిడదవోలులో రూ.201 కోట్లతో ఆర్వోబి నిర్మాణం

- 7వ తేదీన సిఎంచేతుల మీదుగా శంకుస్థాపన
- ఉభయ గోదావరి జిల్లాల వారధగా ఆర్వోబి
- తీరనున్న వాహనదారుల కష్టాలు
- ఇచ్చిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి


నిడదవోలు రైల్వేగేటు వద్ద భారీగా నిలిచిపోయిన వాహనాలు (ఫైల్)

నిడదవోలు (పశ్చిమ గోదావరి) జనవరి 04 ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని రైల్వే గేటు వలన దశాబ్దాల కాలంగా ప్రజలు పడుతున్న కష్టాలకు ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, ఎమ్.పి. మాగంటి మురళీమోహన్, మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తిల కృషి ఫలితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో తాము చేసిన వాగ్దానాల నిలుపు కుంటూ 201 కోట్ల రూపాయలతో ఆర్వోబి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో 7వ తేదీ సోమవారం నాడు ముఖ్యమంత్రి ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. సౌత్ సెంట్రల్ రైల్వేలో ప్రధాన జంక్షన్‌గా ఉన్న నిడదవోలు రైల్వేస్టేషన్ మీదుగా సుమారు 300 రైళ్ళు నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో గూడెం రోడ్‌లో ఉన్న రైల్వేగేటు వలన వాహనదారులు నిత్యం అనేక ఇబ్బందులకు గురిఅయ్యేవారు. ఈ రైల్వేగేటు తరచు వేసి ఉండడం వలన అనేక మంది ముఖ్యులు, ఉన్నత అధికారులు సైతం ఈ గేటు బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలు ప్రతీ ఎన్నికలలోనూ వచ్చిన ప్రజా ప్రతినిధులను, అధికారులను రైల్వేగేటు స్థానే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు ఎంత మందికి విన్నవించుకున్న అది జరగని సమస్యగానే నిలిచిపోయింది. గత ఎన్నికలలో విజయం సాధించి 2015 జనవరి 18వ తేదీన రాష్ట్రంలోనే స్మార్ట్ విలేజ్ పథకానికి చెందిన ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు స్వగ్రామం అయిన వేలివెన్నును స్మార్ట్ విలేజ్‌గా ప్రకటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిడదవోలు వరకు 18 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి నిడదవోలు సభలో పాల్గొన్నారు. ఆ సభలో ఎమ్.పి. మాగంటి మురళీమోహన్, ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి ద్రులు తమ ప్రసంగాలలో అనాదిగా ఈ నిడదవోలు పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మూసివేసిన ఆర్టీసి డిపో పునరుద్దరించాలని, ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని పెంచి పక్కా భవణం నిర్మించాలని, రైల్వేగేటు స్థానే ఆర్వోబి నిర్మాణం చేపట్టాలని, ఈ మూడు సమస్యలు పరిష్కరించాలని ఉద్వేగభరితమైన ప్రసంగంతో ముఖ్యమంత్రిని కోరగా తప్పకుండా సహకరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆర్టీసి డిపో పునరుద్దరించి,మూడు కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంచి నూతన భవణాన్ని నిర్మించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నిడదవోలుకు బైపాస్‌గా ఉపయోగపడే విధంగా తాడేపల్లి గూడెం రోడ్డు మీద నుండి వయా పశ్చిమ డెల్టా కాలువగా మీదుగా రాజమండ్రి వెళ్ళేందుకు రైల్వేగేటు పైనుండి వై ఆకారంలో ఆర్వోబి డిజైన్ చేయగా రైల్వేశాఖ 46 కోట్ల రూపాయలు, 155 కోట్లు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేశారు. ఇటీవల టెండర్ల దశను పూర్తిచేసుకున్న ఆర్వోబి ఒక పక్క రైల్వే నిర్మాణ పనులు ప్రారంభం కాగా, 31వ తేదీన ఎమ్.పి మాగంటి మురళీ మోహన్, ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు భూమిపూజ నిర్వహించగా, 7వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. ఉభయ గోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న నిడదవోలు మీదుగా ఆర్వోబి నిర్మాణం జరిగితే తాడేపల్లి గూడెం నుండి రాజమండ్రి వెళ్ళేవారికి సుమారు 50 కిలో మీటర్లు కలిసి రావడంతో పాటు ఎంతో సమయం ఆదా అవుతుంది. ఇచ్చిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతా పూరితమైన స్వాగతం పలికేందుకు నిడదవోలు నియోజకవర్గం సమాయత్తం అవుతున్నది. వేలాది మంది జనం చంద్రబాబు సభలో పాల్గొని ఆయనకు తమ కృతజ్ఞతలు తెలుపనున్నారు.

ఇచ్చిన మాట నిలుపుకున్నారు: ఎమ్.పి మాగంటి మురళీ మోహన్ : నియోజకవర్గ ప్రజలు కోరిక మేరకు ఆర్వోబి కోసం ప్రజలు అడిగిన దాని ప్రకారం ఆర్వోబి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంఖుస్థాపన చేయనున్నా మని, పార్లమెంట్ సభ్యునిగా తన పరిధిలో ఆర్వోబి నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని అన్నారు.

చంద్రబాబు అంకుటిత దీక్షతో సాధించాం: ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు : ఆర్వోబి నిర్మాణానికి డిల్లీ వరకు అనేక మంది అధికారుల చుట్టూ అనేక సమస్యలు పరిష్కారానికి పలువురు అధికారులు చూపిన అభ్యంతరాలకు సమాధానాలు వెతుక్కుంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు చొరవతో ఆయన ఇచ్చిన హామీ మేరకు ఆర్వోబి సాధించగలిగామని ఆయన అన్నారు. తన కృషి, శ్రమ మీద తనకు నమ్మకం ఉన్నదని, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఆర్వోబి సాధించ గలిగామని అన్నారు. ఆర్వోబి సాధించేందుకు సహకరించి చిన సంఘాలకు, వివిధ పార్టీల నాయకులకు, అధికా రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణ ప్రజల పోరుడిగా కృతజ్ఞతలు : మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి : నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక సంవత్సరాల సమస్యలకు పరిష్కారం చూపి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికు, సాధించిన ఎమ్.పి మాగంటి మురళీ మోహన్,ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావులకు పట్టణ ప్రజల పోరునగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. రాజకీయాలే కాదు ప్రజా సమస్యలు పరిష్కారమే తమ ధ్యేయమని ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేసి నవ్యాంధ్ర నిర్మాణానికి అంకుటిత దీక్షతో పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా ఉందాం. 7వ తేదీన సభాకార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలి.

జన్మభూమి - మాఊరు

చిలమత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని వీరాపురం గ్రామంలో శుక్రవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ విదేశాల నుంచి సైబీరియన్ పక్షులు వస్తూ ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. వాటిని అభివృద్ధి చేయడానికి హంద్రీనీవా కాలువ ద్వారా నీరు ఇవ్వాలని, వచ్చిన పర్యాటకులకు సైబీరియన్ పక్షులను చూడడానికి వీలుగా ఉండేటట్లు టవర్ కూడా ఏర్పాటు చేయాలని ఈ చర్యలు ప్రభుత్వం ద్వారా చేస్తే మండలం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని పాల్గొన్న అధికారులకు, నాయకులు గ్రామ ప్రజలు వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నారు. అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. నీటి సమస్య ఎక్కువగా ఉందని అధికారులకు విన్నవించారు. సమస్యలను త్వరలోనే తీరుస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మారుతిప్రసాద్, ఎంపిడిఒ నరేంద్రకుమార్, విద్యుత్‌శాఖ ఎఇ ప్రభాకర్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజధానికి పర్యాటకుల సందడి

- సచివాలయంలో సెల్ఫీల హడావుడి


సచివాలయానికి సందర్శకుల తాకిడి

వెలగపూడి సచివాలయం,జనవరి4,ప్రభాతవార్త : అమరాతి రాజధానికి వివిధ జిల్లాలనుంచి విచ్చేసే పర్యాటకుల సందడితో సచివాలయ ప్రాంగణం కళకళలాడి పోతుంది.నూతనంగా నిర్మించే అమరావతి రాజధాని అభివృద్ధిని ప్రత్యక్షంగా ప్రజలకు తెలియజేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుకూలంగా సీఆర్డీఎ ఏర్పాటు చేసింది.అందులో భాగంగా వివిధ జిల్లాల నుండి రోజు హైకోర్టు భవనాలు,నిర్మాణాలు,సచివాలయ నిర్మాణాలపై వివరిస్తూ వారికి ప్రభుత ్వం చేసే అభివృద్ధికి స్థానికంగా సహకరించిన రైతాంగం,వారికి ప్రభుత్వం కల్పించిన వసతులపై కూడా ఒక గైడ్ ద్వారా వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.ముందుగా రాజధాని శంకుస్థాపన ప్రాంతం నుంచి రైతులకు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లు వాటి అభివృద్ధి, ఆర్థికపరిస్థితి, మెరుగైన జీవన విధానాలకు ప్రభుత్వం అందించిన అండదండలపై సవివరంగా తెలియజేస్తూ వారికి ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారు.మరి ముఖ్యంగా సీఆర్డీఎ పిరిధిలోని మహిళలకు వృత్తినైపుణ్యతలో శిక్షణ ఇస్తూ వారికి శాశ్వతంగా ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ సంకల్పాన్ని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికాభివృద్ధిని గాడిలో పెడుతున్న తీరును తెలియ జేస్తున్నారు. రాజధాని పరిధిలోని నిరుపేదలకు నిర్ ్మించే డబుల్‌బెడ రూమ్ ప్లాట్లు నిర్మాణాలు సీఆర్డీఎ పరిధిలో మొత్తం 10వేల కుటుంబాలకు శాశ్వత గృహనిర్మాణాలు అందిసు్తన్నామని ప్రజలకు వివరిస్తున్నారు. సందర్శకులు సచివాలయ పరిధిలో బ్యాటరీ వాహనంపై పర్యటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లేపాక్షి ప్రాంతంలో హైదరాబాద్ మహిళ హత్య?

- విచారణకు వచ్చిన తెలంగాణ పోలీస్ బృందం
- ఆర్నెల్ల క్రితం ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంత మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలోగల తిరుపతమ్మ అనే మహిళ అనంతపురం జిల్లా లేపాక్షి మండలం కంచిసముద్రం ప్రాంతంలో ఉన్న హంద్రీనీవా కాలువ వద్ద హత్యకు గురైందన్న సమాచారంతో శుక్రవారం తెలంగాణ పోలీసులు సా ్థనిక పోలీసుల సహాయంతో వెతకడం ప్రారంభించారు. ఆరు నెలల క్రితమే ఈ ఘటన జరుగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహేశ్వరం ఎస్ఐ నరసింహులు, హిందూపురం అర్బన్ సిఐ సుబ్రమణ్యం తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.

గత ఏడాది జులైలో తిరుపతమ్మ(50) బెంగళూరులోని యలహంకలో ఉన్న తన కూతురు యాదమ్మను కలుసుకునేందుకు హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ట్రైన్‌లో బయలుదేరింది. కాగా రాత్రి వేళ ప్రయాణం కావడంతో బెంగళూరు సేషన్ వచ్చిందని పొరపాటుగా ఆమె భావించి హిందూపురం రైల్వేస్టేషన్‌లో దిగింది. ఒంటరిగా ఉన్న ఆ ప్రయణికురాలికి సాయం చేస్తున్నట్లు హిందూపురం పట్టణం సదాశివనగర్‌కు చెందిన నరసింహులు నటించాడు. బెంగళూరు వెళ్లడానికి దారి చూపిస్తానని మభ్యపెట్టి ఆ తరువాత ఆమె వద్ద సొమ్ములు కాజేసి లేపాక్షి మండలానికి తీసుకెళ్లి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో చెబుతున్నారు. ఇదిలా ఉండగా 5-7- 2018న తిరుపతమ్మ కుమార్తె యాదమ్మ ఫిర్యాదు మేరకు తెలంగాణ ప్రాంతం మహేశ్వరం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

ఆ దర్యాప్తులో ఆమె కాల్‌డేటా ఆధారంగా హిందూపురం ప్రాంతంలో ఆమె పొరపాటున ట్రైన్‌లోనుంచి దిగిందని హిందూపురం ప్రాంతం సదాశివనగర్‌కు చెందిన నరసింహులు హత్య చేశాడని విచారణలో తెలిసి అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నిందితుడిని వెంటబెట్టుకుని శుక్రవారం పోలీసులు లేపాక్షి మండలం కంచిసముద్రం ప్రాంతంలో ఉన్న హంద్రీనీవా కాలువ వద్దకు వెళ్లారు. తాను ఇక్కడే శవాన్ని పూడ్చిపెట్టానని నిందితుడు చెప్పినట్టు తెలిసింది. అయితే పోలీసులు గాలించినా శవం ఆచూకి లభించకపోవడంతో శనివారం మరలా ఇక్కడ విచారణ చేయనున్నారు.

దంతచికిత్సలకు సంచార వాహనం ప్రారంభం

పుట్టపర్తిటౌన్, జనవరి 4 ప్రభాతవార్త : సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ ద్వారా జరుగుతున్న సంచార వైద్య సేవలలో భాగంగా దంత చికిత్సల కోసం నూతన సంచార వాహనాన్ని ప్రారంభించారు. శు క్రవారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ మండపంలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా మహాసమాది చెంత ట్రస్ట్ సభ్యులు ఆర్‌జేరత్నాకర్, ప్రసాద్‌రావు, వైద్యులు నరసింహన్, నూతన వాహనానికి పూజలు నిర్వహించి వైద్యులకు అందజేశారు. ఈ సంచార వాహనం ద్వారా పుట్టపర్తి చుట్టుపక్కల గల 12 మండలాల్లోని గ్రామ ప్రజలకు ప్రత్యేక అత్యాధునిక దంత వైద్యులచే సేవలందించనున్నారు. ఈ వాహనంలో అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామీణ పేద ప్రజలకు వరంగా నిలవనుందని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. భగవాన్ సత్యసాయిబాబా స్వయంగా తన చేతులు మీదుగా ఈ సంచారవాహనానికి 2004లో ప్రారంభించగా,ఈ దంత వైద్యులు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందుబాటులోకి తెచ్చింది.

న్యూఢిల్లీలో ఈనెల 5న అష్టోత్తర శతనామార్చన, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం

- ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి
- ఎపి భవన్‌రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్

అమరావతి, జనవరి 4, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం సౌజన్యంతో న్యూఢిల్లీలోని గోల్ మార్కెట్లోని శ్రీ బాలాజీ మందిర్, ధ్యాన్‌మందిరంలో ఈనెల 5 శనివారం ఉదయం 11 గంటలకు అష్టోత్తర సహస్రనామార్చన సేవ, సాయంత్రం 5.30గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్నిఏర్పాట్లు పూర్తి చేశామని ఏపి భవన్‌రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్‌ప్రకాష్ తెలిపారు. శ్రీ వేంక టేశ్వం స్వామి వారి దేవస్థానం, ద్వారకా తిరుమల, పశ్చిమ గోదావరి జిల్లా, శ్రీ బాలాజీ మందిర్, గోల్ మార్కెట్ న్యూఢిల్లీ వారి సమన్వ యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ భవన్ ఆధ్వర్యంలో అష్టోత్తర నామార్చన, శ్రీవేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ద్వారకా తిరుమల దేవస్థానం నుండి విచ్చేసిన ఆలయ కార్య నిర్వహణాధికారినేతృత్వంలోని అర్చకబృందం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా అమలు

- సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి మావూరు ఉద్దేశ్యం
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కిమిడి కళావెంకటరావు


ప్రభాతవార్త ప్రతినిధి -విజయనగరం : రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరో విడత జన్మభూమి కార్యక్రమం ద్వారా వివిధ గ్రామాలలో అర్హులైన వారందరికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందించాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు కిమిడి కళావెంకటరావు అన్నారు. శుక్రవారం పాచిపెంట మండలం పాంచాలి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరో విడత జన్మభూమి గ్రామసభకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎనో ్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తరువాత కేంద్ర ప్రభుత్వంతో పాటు నాలుగు సంవత్సరాలు కలిసి పని చేసినప్పటికీ విభజన హామీలు అమలు పరచకపోవడంతో బయటకు వచ్చి విభజన హామీల కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. రోజుకు 18 గంటల వరకు పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రా ష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి స్త్రీలకు నెలకు రూ. వెయ్యిరూపాయలు, వికలాంగులకు, రూ.1500లు, ఎవరైన సహజ మరణం సంభవిస్తే రూ.రెండు లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ ఐదు లక్షలు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవద్వారా రూ. ఐదులక్షల వరకు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా మహిళలకు రూ.13 వేల కోట్లు బ్యాంకు రుణాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి డ్వాక్రా గ్రూపునకు రూ.7.50 లక్షలు నుంచి పది లక్షల వరకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. నదులు అనుసంధానంలో రాష్ట్రంలో అత్యంత కరువు జిల్లాయైన అనంతపురంనకు పట్టిసీమ ద్వారా నీరు అందించడం ద్వారా జిల్లా అభివృద్ధి దశలో పయనిస్తుందని ఆయన తెలిపారు. భారతదేశంలో రాబడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్‌వన్‌ఫ్యూ ఉందని, అభివృద్ధి, సంక్షేమంలో కూడా నంబర్‌వన్‌గా ఉండాలంటే ప్రజలు సహకారం అవసరమన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. తోటపల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగిందని, పెద్దగెడ్డ ఎడమ కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మాపురం గ్రామ రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర భూగర్భగనులశాఖమంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణరంగరావు మాట్లాడుతూ రాబోయే రోజులలో కోరుకున్న అభివృద్ధి జరిగే విధంగా ప్రణాళికలు తయారు చేసి దానిని అమలు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్నాఇకి కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, ఎన్నో ఇబ్బందులు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సామాజిక సాధికారిత సంక్షేమ, అందుబాటులో ఉన్న వనరులను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నాలుగున్నరేళ్ళలో సంక్షేమ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అద్భుతాలు చేసిందని, విభజన కష్టాలు, ఆర్థిక లోటు, వనరుల కొరత వెంటాడుతున్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎప్పుడూ వెనుకడుగు వేయడం లేదని ఆయన తెలిపారు. నాలుగున్నరేళ్ళగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమంపైనే లక్ష కోట్లు రూపాయలు వెచ్చించి రైతులకు రూ.24 వేల కోట్లు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయం, ముఖ్యమంత్రి యువనేస్తం వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌ఫర్సన్ శోభాస్వాతిరాణి మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌తో ఉన్నప్పటికీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆమె అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా జిల్లాలో వెయ్యి కిలోమీటర్ల సి.సి రోడ్లు నిర్మించుకోవడటంతో పాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు యూనిట్లు ఏర్పాటు చేసుకుని చెత్తలేని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతికుటుంబం నెలకు పది వేల రూపాయలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపకల్పన చేసిందన్నారు. ఆదరణ పథకం ద్వారా జిల్లాలో వివిధ కులవృత్తులు చేసుకునే వారికి పనిముట్లు అందించడం జరిగిందని తెలిపారు. ఐదు విడతల జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటని పరిష్కరించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం సాంఘిక సంక్షేమశాఖ ద్వారా ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలుగా 1753 మంది విద్యార్థులకు రూ.22 లక్షలు, ఉత్తమ లభ్యత పాఠశాలల విద్యార్థులకు 1232 మందికి రూ కోటి యాభై లక్షలు, పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు కింద 2585 మందికి రూ.రెండు కోట్లు ఆరు లక్షలు, ఉచిత విద్యుత్ కింద వంద యూనిట్లు లోపు వాడిని 21 వేల మందికి రూ.ఒక కోటి ఏడు లక్షల చెక్కులను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలను 663 మందికి రూ.కోటి 34 లక్షలు, ఎస్‌బిఐ సెక్టార్ల కింద ముగ్గురికి రూ.ఆరులక్షలు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ దా ్వరా పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాల కింద 5111 మందికి రూ.ఒకకోటి 15 లక్షలు, గిరిజన సంక్షేమశాఖ ద్వారా పీమెట్రిక్ ఉపకాం వేతనాలు కింద 3350 మంది రూ. 1 కోటి 24 లక్షలు, ఉత్తమ లభ్యతా పాఠశాలలకు 704 మందికి రూ.ఒకకోటి 11 లక్షలు, పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాల కింద 5255 మందికి రూ.ఆరు కోట్లు 14 లక్షలు మొత్తం 41665 మందికి రూ.15 కోట్లు 91 లక్షలు విలువగల చెక్కులను అంద జేశారు. ఆదరణ పథకం కింద రూ. ఒకకోటి 40 లక్షలు, బి.సి ఇబిసిలకు రూ.పది కోట్ల యాభై లక్షలు, డిఆర్‌డిఎ పథకాల కింద 5982 మందికి రూ.15 కోట్ల 48 లక్షల చెక్కులను మంత్రులు చేతుల మీదుగా అందజేశారు. గర్భిణీ మహిళలకు ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి సీమంతం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి లబ్దిదారులకు యూనిట్లను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, గుమ్మడి సంధ్యారాణి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.పి.భంజ్‌దేవ్, టిడిపి అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడు, సాలూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి, నెడ్‌క్యాప్ ఎం.డి. కమలాకరరావు, పాచిపెంట మండలం ప్రత్యేకాధికారి ఉద్యానశాఖ ఉపసంచాలకులు శ్రీనిసులు, డిఆర్‌డిఎ పి.డి కె.సుబ్బారావు, గృహ నిర్మాణసంస్థ ప్రత్యేకాధికారి ఉద్యాన శాఖ ఉప సంచాలకులు శ్రీనివాసులు, డిఆర్‌డి పి.డి కె.సుబ్బారావు, గృహ నిర్మాణ సంస్థ పి.డి మార్గరేట్, సాంఘిక సంక్షేమశాఖ డి.డి కె.సునీల్ రాజ్‌కుమార్, బి.సి కార్పొరేషన్ ఇ.డి .ఆర్.వి. నాగరాణి, ఎంపిపి పిన్నింటి ప్రసాద్, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

27న కన్యాకుమారిలో శ్రీవారి ఆలయ మహాకుంభాభిషేకం

తిరుమల, జనవరి4 ప్రభాతవార్త ప్రతినిధి: శుక్ర వారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన డయల్‌యువర్‌ఇవో కార్యక్రమంలో ముందుగా టిటిడి ఇవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడారు. ఈనెల 27 కన్యాకు మారిలో శ్రీవారిఆలయ విగ్రహప్రతిష్ట , మహాకుంభాభిషేకం, తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారిలో రూ. 22.50 కోట్లతో నూత నంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జనవరి 27వతేదీన విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకం నిర్వహి స్తామ న్నారు. మార్చి 13న హైదరాబాద్‌లో శ్రీవారి ఆలయ విగ్రహప్రతిష్ట జరుగుతుందని, ప్రత్యేక దర్శనాలు, జనవరి 8, 22 వతేదీల్లో వృద్ధులు, దివ్యాంగులకు దర్శనం కల్పిస్తా మన్నారు. జనవరి 9, 23వ తేదీల్లో 5ఏళ్ళ లోపు చంటిపిల్లల తల్లిదండులకు దర్శనం కల్పిస్తామన్నారు. ఒంటిమిట్టలోని శ్రీకోంద రామాలయానికి సంబంధించి రూ.60.65 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టాం, ఇప్పటివరకు ఆలయ అభివృద్ధికోసం 15.70 కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ. 9కోట్లతో ఆలయం వద్ద వాహనమండపం, మహారథం మరమ్మతులు,వేచి వుండే గదులు, టికెట్ కౌంటర్లు, నూతన ధ్వజస్తంభం, కార్యాలయ భవనం, వసతి భవనం నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రూ. 36 కోట్ల వ్యయంతో శాశ్వత కల్యాణవేదిక నిర్మాణంతో పాటు అక్కడ మరుగుదొడ్లు, వంటగదులు, పార్కింగ్ స్థలాలు, ప్రహరీనిర్మాణం, ప్రవేశ ఆర్చి,నీటి వసతి, లైటింగ్ తదితర పనులు చేపడతాం, ఆలయ నిర్మాణం దెబ్బతినకుండా గోపురాల పునరనుద్దరణ, ఫ్లోరింగ్, లైటింగ్ ఏర్పాటు పనుల కోసం పురావస్తు శాఖతో ఒప్పం దం కుదుర్చుకున్నామని ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఓ సస్పెన్షన్

- దేవాయశాఖ సూపరింటెండెంట్ బదలీ
- నకిలి దస్త్రాల బాగోతం


పరిపాలనా విభాగ భవనం

శ్రీకాళహస్తి,జనవరి 4 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఓ హేమామాలినిని సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఆలయ ఇఓ ఉత్తర్వులు జారి చేశారు. కాగా దేవాదాయశాఖ ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న సూపరింటెండెంట్ శాఖను బదిలి చేసినట్లు ఇక్కడ సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారిని తప్పుడు సమాచారంతో తప్పుడు నివేదికలతో తప్పుదారి పట్టించినందుకు క్రమశిక్షణ చర్యగా సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేసినట్లు ఇఓ శ్రీరామరామస్వామి వివరణ ఇచ్చారు.ఈ చర్యలకు కారణం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎం.రాధాకృష్ణ,జె.చంద్రశేఖర్‌లు తమను కాంటాక్టు కార్మికులుగా గుర్తించాలని ఎస్ ఎస్ ఆర్ రేట్లను మంజూరు చేయాలని కోరుతూ 2015 అక్టోబర్ 26న దరఖాస్తు చేసుకున్నారు. వీరిద్దరు కంప్యూటర్ ఆపరేటర్లుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేస్తున్నట్లు తమ దరఖాస్తులో పేర్కొన్నారు. దీని మీద కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన తాఖీదులతో ఫైల్ కదిలింది.దీని మీద రిమార్కుల్ని కమిషనర్ కార్యాలయం కోరింది.దీని మీద ఇక్కడి దేవస్థానం నుంచి తమకు అనుకూలమైన వారి ద్వారా అనుకూలంగా జవాబు రాయించుకున్నారు. ప్రస్తుతం దేవాదాయశాఖ మంత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కెయి కృష్ణమూర్తి వద్దకు వెళ్ళి మొరబెట్టుకొని వారి అభ్యర్థనను పరిశీలించాలని ఓ ఉత్తర్వులు జారి చేయించుకున్నారు. ఇక్కడి ఆలయం నుంచి ఆర్ నెం. ఏ1/908/2013తేది 03.07.2018 న ఇక్కడి ఆలయం నుంచి అనుకూలంగా ఫైల్ సిద్ధం చేసుకున్నారు.ఇందుకు మద్దతుగా ఓ ఉద్యోగి గతంలో డి.డిస్.నెం. ఏ3/17650/05తేది 26.04.2005 కమిషనర్ ఉత్తర్వులతో కంప్యూటర్‌ఆ పరేటర్‌గా పని చేస్తున్నట్లు పొందు పరుచుకున్నారు. కాబట్టి ప్రస్తుతం ఆలయంలో అవసరం కూడా ఉందని శ్రీకాళహస ్తీశ్వరాల యం నుంచి నివేదికల్ని దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపుకున్నారు. అక్కడ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఇక్కడి ఆలయంలో జీతాలు తీసుకోవటంతో ఇక్కడ సుమారు 20 సంవత్స రాలుగా కనీస వేతనం లేకుండా పని చేస్తున్న ఉద్యోగులు భగ్గుమ న్నారు.

తీగలాగితే డొంకంతా కదలినట్లు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇద్దరు ఉద్యోగులు తమ పలుకుబడిని ఉపయోగించి తమను ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం నియమించుకొనుటకు పంపిన ఫైలు నిదానంగా వస్తుందనుకుని కదలించి ఉంటే బాగుండేది. కానీ ఆ ఇద్దరు తొందరపడ్డారు. దేవాదాయశాఖ సూపరింటెండెంట్ నుంచి ఓ ఉత్తర్వులు జారి చేయించు కున్న ట్లు చర్చించుకుంటున్నారు. అదే కమిషనర్ ఉత్తర్వులుగా ఇక్కడి ఉద్యోగులు భావించటంతో ఇక్కడి ఇద్దరిని ఎస్ఎస్ఆర్ రేట్లను మంజూరు చేయటంతో ఉద్యోగులు రగిలిపోయారు. వెంటనే రంగంలో దిగారు. ఆ ఉత్తర్వులు ఎలా వచ్చాయనే భావంతో పరిశీ లించారు. దాంతో 'దేవాదాయశాఖ నుంచి వచ్చిన ఉత్తర్వులు తప్పుడువని' నిర్ధారణ అయ్యిం ది. అయితే ఇక్కడి ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించి ఆది నుంచి గందరగోళంగా మారిం ది. ఇక్కడి ఆలయానికి చేరిన ఉత్తర్వులు 'నకిలీ' వని నిర్ధారణ అయ్యింది. రికార్డులు పరిశీలించి ఇఓకు పంపే ఉద్యోగి ఎఇఓ. ఈ అంశంలో అస్మదీయులకోసం ఎఇఓ సాహసం చేసి నట్లు సమాచారం. పదోన్నతులు, ఎస్ఎస్ఆర్ రేట్ల భాగోతం భగ్గుమనటంతో ఈ అంశంపై విచారణకు తిరుపతి ఆర్‌జెసి, గతంలో ఇక్కడ పని చేసిన ఇఓ డి.భ్రమరాంబను విచారణ అధికారిగా నియమించారు. ఆమె ఇక్కడకు వచ్చి సమగ్ర విచారణ జరిపారు. ఆమె విచారణలో కూడా ఇక్కడకు చేరిన ఉత ్తర్వులు నకిలీవని తేలినట్లు సమాచారం.దాంతో ఉన్నతాధికారిని తప్పుదారి పట్టించిన ఎఇఓ హేమమాలినిని శుక్రవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేశారు. కాగా ఫార్ సంతకం పెట్టి పంపిన దేవాదాయశాఖ ప్రధాన కార్యాలయం సూపరింటెంటెంట్‌ను సీటు బదిలి చేసినట్లు సమాచారం.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మామూలే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఇఓల వద్ద బంట్రోత్తులుగా ఉంటూ వారికి సేవలందించే ఉద్యోగులకు బహుమానంగా వారిని అవుట్ సోర్సింగ్ నుంచి ఎస్ ఎస్ ఆర్ రేట్ల ప్రకారం పెంచమని నివేదికలు పంపి వారి అవసరం ఎంతో ఉందని పేర్కొంటూ కమిషనర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు రప్పించుకొని అందజేయటం పరిపాటి.ఈ నేపథ్యంలోనే గత ఏడాది ఇక్కడ నుంచి బదిలి అయిన ఇఓ ప్రస్తుత ఆర్‌జెసి తన వద్ద సిసిగా పని చేసిన ఉద్యోగిని ఇంజనీరింగ్ విభాగంలో మరో ఉద్యోగిని ఎస్ ఎస్ ఆర్ రేట్ల ప్రకారం ఇవ్వాలని నివేదికలు పంపుకున్నారు. ఎంతో కాలంగా తాము శివయ్య పాదాల చెంత పని చేస్తుంటే కనికరించిన అధికారులు వారి వద్ద సపరిచర్యలు చేసే వారిని అందలం ఎక్కించటం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

ఇఓ వివరణ: శ్రీకాళహస్తీశ్వరాలయం ఎఇఓ హేమమాలిని సస్పెండ్‌కు సంబంధించి ప్రభాతవార్త ఇఓ శ్రీరామరామస్వామిని వివరణ కోరగా ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి తప్పుడు నివేదికల్ని ఇచ్చి ఉన్నతాధికారిని తప్పుదారి పట్టించి వ్యవస్థను అభాసుపాల్జేయటానికి ప్రయత్నించినందుకు సస్పెండ్ చేసినట్లు వివరణ ఇచ్చారు. సూపరింటెండెంట్‌గా ఉన్న హేమమాలిని ఇటీవలే పదోన్నతి పొంది ఎఇఓ అయ్యారు. ఆమె పదోన్నతిపై వివాదం ఉంది. ఆమెకన్నా ముందు ఇద్దరు సూపరింటెండెంట్లు అర్హులైనప్ప టికి వారిని పక్కన పెట్టి హేమమాలిని పదోన్నతి పొందటం పై కూడా వివాదాలున్నాయి.

పార్లమెంటు ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలి

కాంగ్రెస్ ఒబిసి సెల్ చైర్మన్ చిత్తరంజన్‌దాస్



శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టి కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ చిత్తరంజన్‌దాస్

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే అది ఆయన పతనానికి నాంది పలుకుతుందని టీ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ప్రభుత్వం బీసీల సర్వే చేయలేదా ? అని ప్రశ్నించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తగా ధర్నా చేస్తామని తెలిపారు. బీసీలను బలహీన పరిచేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నాయనీ, ఇందుకు వచ్చే ఎంపీ ఎన్నికలలో తగిన ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుందని పేర్కొన్నారు. బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని తీర్మానం చేశామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే తమ లక్ష్యమనీ, ఫిబ్రవరిలో రాహుల్ గాంధీ అధ్యక్షతన ఢిల్లీలో జాతీయ బీసీ గర్జన సభ జరుగుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ శాశ్వతంగా దూరమవుతుందనీ, ఆ పార్టీకి ఘోర భంగపాటు తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా రాష్ట్రంలో 52 శాతంగా ఉందనీ, అలాంటప్పుడు పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను 23 శాతానికి ఎలా పరిమితం చేస్తారని ప్రశ్నించారు. బీసీలను రాజ్యాధికారానికి దూరం చేసే కుట్ర జరుగుతోందనీ, దీనికి పంచాయతీ ఎన్నికలలో సీఎం తగిన ఫలితాన్ని అనుభవిస్తారని ఈ సందర్భంగా చిత్తరంజన్ దాస్ హెచ్చరించారు.

8, 9 తేదీల్లో జరిగే సమ్మెకు సిపిఐ మద్దతు

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త శకార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెకు తమ పార్టీ మద్దతు ఇస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఈ సమ్మెలో అన్ని రంగాలకు చెందిన కార్మికులు, రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనబోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అణచివేతకు అద్దం పడుతోందన్నారు. మూడుసార్లు సమ్మె చేస్తే ప్రధాని మోదీకి చీమ కుట్టినట్లు కూడా లేదని చెప్పారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. మోదీ హఠావో దేశ్‌కా బచావో అనే నినాదంతో జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.

టూరిజం కార్మికులను రెగ్యులర్ చేయాలి

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : పర్యాటక శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ కార్యవర్గ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. యూనియన్ అధ్యక్షులు వివిఎస్ బోస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. 2014లో ఇచ్చిన హామీ ప్రకారం టూరిజంలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయకుండా దగా చేసిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా మొండి చెయిచూపిందని చెపా్పరు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా టూరిజం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కూడా పిఆర్‌సిని అమలు చేయాలని వెల్లడించారు. కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు పోరాటం చేయాలని తెలిపారు.

జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లో 'నారాయణ' జైత్రయాత్ర



నారాయణ విద్యార్థులతో ఆ విద్యా సంస్థల ఎండి సింధూర నారాయణ

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త : హోమీబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జూనియర్ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, అస్ట్రానమీ ఒలింపియాడ్స్ మొదటిదశ ఫలితాలతో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. స్కూల్ స్థాయి నుండి జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లో అత్యధికంగా 23 సెలక్షన్స్‌తో సంచలనం విజయం నమోదు చేశారు. అలాగే ఫిజిక్స్, కెమిస్ట్రీ, అస్ట్రానమీ ఒలింపియాడ్స్‌లో నారాయణ స్కూల్ విద్యార్థులు కాలేజ్ విద్యార్థులతో పోటీపడిన ఫిజిక్స్‌లో ఒలింపియాడ్‌లో ఒక సెలక్షన్, కెమిస్ట్రీ ఒలిండియాడ్‌లో ఒక సెలక్షన్ అస్ట్రానమీ ఒలింపియాడ్‌లో 4 సెలక్షన్స్ సాధించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రకటించిన అన్ని స్కూల్ స్థాయి సెలక్షన్స్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరూ ఒక్క నారాయణ విద్యార్థులే కావటం గమనార్హం. విజయం సాధించిన విద్యార్థులందరూ నారాయణ ప్రతిష్టాత్మక ప్రోగ్రామ్స్ అయిన సిఓ-స్పార్క్ , ఒలింపియాడ్, ఇ-టెక్నో, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌లో తర్ఫీదు పొందిన వారేనని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా.పి. సింధూర నారాయణ పేర్కొన్నారు. స్కూల్ స్థాయిలో దేశవ్యాప్తంగా ఎక్కడ, ఎలాంటి పోటీపరీక్ష నిర్వహించినా నారాయణ విద్యార్థులు మొదటి వరుసలో నిలవటం అనవాయితీగా వస్తోందన్నారు. పోటీ ప్రపంచంలో నారాయణ విద్యార్థులను సాటిలేని విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సింధూర నారాయణ మా ట్లాడుతూ స్కూల్ విద్యా విధానంలో తీసుకొచ్చిన మార్పులు నేడు సత్ఫలితాల్ని అందిస్తున్నాయన్నారు. విద్యా రంగంలో ఓ నూతన ఒరవడిని ప్రవేశపెట్టి సంచలన విజయాలకు నారాయణ కేంద్రబిందువుగా మారిందన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవితను అందించటమే ధ్యేయంగా ముందుగా సాగుతున్నామన్నారు. ప్రాథమికదశ నుండే సైన్స్‌కు సంబంధించిన సబ్జెక్టుల్లో బేసిక్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పూర్తిస్థాయి నాలెడ్జ్ ఉండేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. థియరీతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు ప్రాధాతన్య ఉండేలా ల్యాబ్స్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు. కాన్సెప్ట్, డెఫినేషన్, ఫార్ములాను గుర్తుంచుకునే విధంగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టుల్లో నూతన ఆవిష్కరణ దిశగా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా సాధారణ విద్యార్థులతో అద్భుతాలు ఆవిష్కరిస్తుండటం నారాయణ అవలంభిస్తున్న విద్యా ప్రమాణాలక ఈ ఫలితాలు అద్దం పడుతున్నాయన్నారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను రోజువారీ పాఠ్యాంశంలో భాగంగా అందించడం ద్వారానే నేడు టాపర్స్‌గా నిలుస్తున్నారని చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు అభ్యర్థుల వేట

- గతంలో పోటీ పడ్డవారు ప్రస్తుతం వెనుకంజ
- టీఆర్ఎస్ ప్రభంజనమే కారణమంటున్న పరిశీలకులు
- రాహుల్‌గాంధీ ఆదేశంతో కసరత్తు ప్రారంభించిన నేతలు

మహబూబ్‌నగర్, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి : గ్రామ పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు కాంగ్రెస్ అధ్యక్షులను నియమించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ కూడా ఆదేశించడంతో జిల్లా అధ్యక్ష పదవులను భర్తి చేసే క్రమంలో అధ్యక్ష పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు అభ్యర్థుల వేట ప్రారంభించారు. గతంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవీ కోసం ఎంతో మంది నాయకులు పోటీ పడ్డారు. ఈ సారి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపడితే ఖర్చులు భరించడంతోపాటు పెద్దగా ఒరిగేది ఏమీ లేదని భావించి ఆ పదవుల కోసం ఆసక్తి చూపడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు జిల్లాలకు డీసీసీ అధ్యక్షులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఒబేదుల్లా కొత్వాల్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. గద్వాల జోగులాంబ జిల్లాలో రెడ్డి సమాజిక వర్గానికి చెందిన పటేల్ ప్రభాకర్‌రెడ్డి, వనపర్తి జిల్లాలో బీసీ సామాజిక వర్గానికిచెందిన శంకర్ ప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ వంశీకృష్ణలు జిల్లా అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఆయా జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించడంలో సఫలీకృతమయ్యారు. కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకుల ఏకాభిప్రాయంతో డీసీసీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. గతంలో పైన పేర్కొన్న నాయకులందరూ ఎంతో ఉత్సాహంగా పదవులను నిర్వర్తించారు.

ఈసారి కూడా కాంగ్రెస్ జిల్లా పీఠంపై అభ్యర్థులు ఎవరనే దానిపై స్పష్టత కనిపించడం లేదు. రెండేళ్ల క్రితం జిల్లా అధ్యక్ష పదవి కోసం ఆయా జిల్లాల్లో తీవ్రంగా పోటీ పడిన నేతలు ఈ సారి మాత్రం ఆ పదవీకి దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఘోర పరాభవం చెందడంతో టీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసే పార్టీ అనుకూలమైన, సమర్థవంతమైన అభ్యర్థులను డీసీసీ అధ్యక్షులుగా నియమించాలని ఆదేశాలు అందాయి.

ఈ దిశగా నాలుగు జిల్లాల్లో అభ్యర్థుల వేట ప్రారంభమైంది. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి డీకే. అరుణ, సీనియర్ నాయకులు డాక్టర్ మల్లురవి, డాక్టర్ చిన్నారెడ్డి , డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి తదితరులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై ఆసక్తి చూపిస్తున్నప్పటికిని ఆశావహులు మాత్రం ఎందుకో వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది.

నాడు సై అన్న నేతలు నేడు నై అంటూ తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలిసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా టీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగి సర్పంచ్‌లు అధికార పార్టీలోకి మొగ్గు చూపించే అవకాశం ఉందని భావించి డీసీసీ అధ్యక్ష పదవీ చేపట్టడం పట్ల నిరాసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది.

పంచాయతీ ఎన్నికల్లో రెచ్చిపోతున్న నేతలు

పోటీకి నిలబడితే తాట తీస్తాం !
ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని బెదరింపులు

తాండూరు, జనవరి 4, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీ ఎన్నికలలో కొందరు నేతల రెచ్చిపోతున్నారు. తాండాలలో ఏకగ్రీవంగా సర్పంచును ఎన్నుకోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నారు.

ఏకగ్రీవంగా కాకుండా ఎన్నికల్లో పోటీ చేస్తే తాట తీస్తామని హెచ్చరింపులు కొనసాగిస్తున్నారు. ఏకగ్రీవానికి బేరసారాలు కుదిర్చేందుకు కూడ పెద్ద తలలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సూత్రదారులుగా మారారు. ఏకంగా గ్రామ పంచాయితీ ఏకగ్రీవానికి రూ. 12.5లక్షలకు వేలం కుదిర్చారు.

ఈ సంఘటన శుక్రవారం తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం బోజ్యానాయక్ తాండా గ్రామ పంచాయితిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై తాండా వాసులు మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. తమ గ్రామ పంచాయితీ రూ.12.5లక్షలకు అమ్ముడు పోయిందని, ఎవరైనా దిక్కరించి పోటి చేస్తే కర్రలతో కొట్టి చంపేస్తామని బెదిరిస్తున్నారని పలువురు తాండా వాసులు పోలీసులను ఆశ్రయించారు. ఇటీవల ప్రభుత్వం తాండాలను నూతన పంచాయితీలుగా ఏర్పాటు చేసింది. వందశాతం గిరిజనులు ఉన్న తాండాలను గిరిజనులకే రిజర్వేషన్‌లు కల్పించింది. అయితే, గిరిజన తాండాకు చెందిన కొందరు పెద్ద మనుషులు గ్రామపంచాయితీని ఏకగ్రీవం చేద్దామని భావించారు, గ్రామంలో చర్చలు కొనసాగించారు. గ్రామ పెద్దలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి ఏకగ్రీవంగా సర్పంచును ఎన్నుకునేందకు వేలం నిర్వహించారు. వేలంలో రూ. 12.5లక్షలకు నిర్ధారించారు. వేలం కట్టుబాటును దిక్కరించి ఏవరైనా పోటీలో నిలబడితే కర్రలతో కొట్టి చంపుతామని గ్రామస్తులతో పేర్కోనడంతో వారు పోలీసులకు లికిత పూర్వకంగా ఫిర్యాదు కూడ చేశారు. ఈ విషయం తాండూరు నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది.

నష్టనివారణపై ఆర్టీసి నిపుణుల కమిటీ సమావేశం

కార్మిక సంఘాల పలు సూచనలు

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : తెలంగాణ ఆర్టీసీని లాభాల బాట పట్టడానికి..నష్టాల నివారణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 12 మంది సభ్యులతో కూడిన నిపుణుల కమిటీ-2018 శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ఆర్టీసీలోని వివిధ సంఘాలను ఈ కమటీ ఆహ్వానించారు. ఆయా సంఘాల నాయకులు 31 సూచనలతో కూడిన లేఖను అందించారు. అందులో ప్రధానంగా డిపోల నష్టాలకు కారణాలను సూచించారు. వాటి నివారణకు పలు సూచనలు చేశారు. వీటిని అమలుచేస్తే నష్టాన్ని నివారించవచ్చన్నారు. షెడ్యూల్ చేసే విధానంలో ఆర్టీసీ అధికారులు తప్పటడుగులు వేస్తున్నారనీ, కాబట్టి షెడ్యూల్ విధానం వికేంద్రీకరణ చేస్తే తప్పకుండా ఆర్టీసీ ఆర్థికంగా అభివృద్ధి చెందు తుందని వారు కోరారు. ఆర్టీసీ బస్సులు ఆదాయం కోసం నడపాలని తప్ప కిలోమీటర్ల కోసం నడపటాన్ని వారు తప్పుపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వార్షిక బడ్జెట్‌లో ప్రతి ఏడాది ఆర్టీసీకి 1% ప్రొవిజన్ కేటాయించాలని, ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలను ఏ నెలకానెల చెల్లిస్తే నష్టాన్ని నివారించవచ్చన్నారు. ఆర్టీసీ నష్టాలకు ప్రభుత్వ విధానాలే తప్ప ఆర్టీసీ కార్మికులు కాదన్నారు. అందువల్ల ప్రభుత్వ పరంగా ట్యాక్స్‌లు తగ్గించే విషయంలో కానీ, బస్సుల కొనుగోలు చేయటంలో ఆగ్యుమెంటేషన్‌లో సహకారం అందించాలని సూచించారు. ప్రస్తుతమున్న 3 వేల కోట్ల నష్టాలను ప్రభుత్వం టేకోవర్ చేస్తూ పెరుగుతున్న డిజిల్ భారాన్ని ప్రభుత్వం భరించేటట్లయితే నష్ట నివారణ జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లెవెలుగు బస్సులపై వస్తున్న నష్టాలను ప్రభుత్వమే భరించాలని, ప్రతిఏటా 5% ఛార్జీలు పెంచుకునే విధంగా ప్రభుత్వం అనుమతిస్తే బాగుటుందని ఆయా కార్మిక సంఘాల నేతలు ఈ కమిటీకి సూచించారు. వీటితోపాటు ఇంకా అనేక విషయాలను కమిటీ ముందు చర్చించారు. కాగా ఈ కమిటీ ఇంకా పలు ప్రజా సంఘాలు, రవాణా సంబంధ సంస్థలతో చర్చించి..త్వరలో రా ష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందని సమాచారం.

రైల్వేలో భారీ సంఖ్యలో ఉద్యోగాలు

- రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ

సికింద్రాబాద్ (మెట్టుగూడ) జనవరి 4, ప్రభాతవార్త : రైల్వేలో ఖాలీగా ఉన్న పలు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఉద్యోగ ప్రకటను రైల్వే మంత్రిత్వ శాఖ శుక్రవారం జారీ చేసింది. 13,487 జూనియర్ ఇంజనీర్లు(ఐటి), డిపో మెటిరీయల్ సూపరింటెండెంట్ (డిఎంఎస్), కెమికల్ ఈ మెటిరీయల్ అసిస్టెంట్(సి.ఎం.ఇ) పోస్టులకు సంభందిందచి ప్రకటన జారీ చేసింది. జూనియర్ ఇంజనీర్లు(జెఇ), జూనియర్ ఇంజనీర్లు (ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ), డిపో మెటిరీయల్స్ సూపరింటెండెంట్(డిఎమ్ఎస్), కెమికల్ మెటిరీయల్ అసిస్టెంట్(సిఎంఎ) కెమికల్ మెటర్జికల్ అసిస్టెంట్ పోస్టుల కోసం ఉద్యోగ ప్రకటనను వెలువడించింది. రైల్వే మంత్రిత్వ శాఖ 13,487 ఖాలీల్లో నియామకాల కోసం ఉద్యోగ ప్రకటనను జారీ చేయగా 7వ పేస్కేల్ ప్రకారం పోస్టు స్కేల్ రూ.35,400, రూ.1,12,400 రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (అర్అర్‌బి)వెబ్ సైట్ ద్వార నోటీఫి కేషన్‌ను జారీ చేశారు. భారత దేశం నలుమూలల నుంచి ఈ ఉద్యోగాలకు దరఖాస్తులు పంపుకోవచ్చు. ఉద్యోగాలకు దరఖాస్తులు పంపుకోవడానికి అర్హత- గుర్తింపు పొందిన విధ్యా సంస్థలు జారీ చేసినవై, రైల్వే ప్రత్యేకంగా సూచించిన సబ్జెక్టుల్లో మూడేళ్ల డిప్లొమా లేదా వివిధ రకాల సబ్జెక్టులు కలిగిన ప్రాథమిక ఇంజనీరింగ్ డిప్లొమా. డిపో స్టోర్స్ సూపరింటెండెంట్ ఉధో ్యగానికి అర్హత, గుర్తింపు పొందిన యూనివర్సిటీ, విధ్యాసంస్థ నుంచి ఏదైనా సబ్జెక్టులో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ డిప్లొమా ఇంజనీరింగ్ డిప్లొమా బదులుగా ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడ ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. జూనియర్ ఇంజనీరింగ్ పోస్టులకు అర్హత గుర్తింపు పొందిన యూనివర్సిటీ, విధ్యా సంస్థ జారీ చేసిన ఏదైన మూడు సంవత్సరాల కోర్సు లేదా తత్సమానమైన పిజిడిసిఎ, బిఎస్‌సి(కంప్యూటర్స్) బిటెక్ (కంప్యూటర్ సైన్స్)డిఓఇఏసిసి బి లేవెల్ కోర్సు, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్ ఉద్యోగానికి అర్హత ఏదైన గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 45 శాతం మార్కులతో బౌతిక రసాయన శాస్త్రాల్లో బ్యాచిలర్ డిగ్రి,వివిద ఉద్యోగాలకు వైద్య సంభంధ ప్రమాణాలు ఏ-3,బి1,బి2, సి1 వయస్సు 01-01- 2019 నాటికి 18-33 సంవత్సరాల మధ్య ఉండాలని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్.రాకేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా దారం అమ్మినా, నిల్వ ఉంచినా ఐదేళ్ల జైలు

- అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ పృథ్వీరాజ్

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : చైనా దారం (చైనా మాంజా) అమ్మడం, నిలువ, రవాణా చేసినా ఐదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకూ జరిమానా విధిస్తామని అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ కేఝూ పృథ్వీరాజ్ హెచ్చరించారు. మాంజా వాడకం వల్ల మనుషులు, పక్షులకు హాని జరిగితే 3 నుండి 7 ఏళ్ల వరకూ జైలు శిక్ష, 10 వేల జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని నిషేధించినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, అయితే పతంగుల వల్ల పర్యావరణం, పక్షులకు హాని కలుగకుండా చూడాలన్నారు. చైనా దారం వాడకం వల్ల తీవ్ర అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసేందకు గ్లాస్ కోటింగ్‌తో ఉన్న నైలాన్, సింథటిక్ దారాన్ని వాడుతున్నారని, వీటివల్ల పండుగ తర్వాత ఎక్కడికక్కడ ఈ వ్యర్థాలు మిగిలిపోయి పర్యావరణం, పక్షులకు హాని జరుగుతోందన్నారు. దారంలో చిక్కుకున్న పక్షలు విలవిల్లాడి చనిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటితోపాటు మనుషులు కూడా గాయపడుతున్నారని వెల్లడించారు. ఈనేపథ్యంలో ఇతర శాఖల సమన్వయంతో మాంజా వాడకాన్ని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్జీవోల సహకారంతో అందరికీ అవగాహన కూడా కల్పిస్తున్నామని వివరించారు. గత మూడేళ్లలో 900 కిలోల వరకూ చైనా దారాన్ని సీజ్ చేశామని, 123 కేసులు నమోదు చేశామని తెలిపారు.

ఇందులో హైదరాబాద్ పాతబస్తీలోనే ఎక్కువ కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. చైనా దారం దిగుమతి వల్ల స్థానికంగా కాటన్‌తో పతంగుల దారం తయారు చేసేవాళ్లు ఉపాధి కోల్పోతున్నారని చెప్పారు. చైనా మాంజా రవాణా చేసే వాహనాలను ఊడా సీజ్ చేస్తామని తేల్చిచెప్పారు.

చైనా దారం అమ్మకాలు, నిల్వ, రవాణా వివరాలు తెలిస్తే అటవీ శాఖ టోల్ ఫ్రీ నెంబర్లు 040-23231440, 18004255364కు తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో అదనపు పీసీసీఎఫ్పీ సీంద్ర సర్వర్గం శ్రీనివాస్, అటవీ శాఖ ఓఎస్డీ శంకరన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆటోవాలాలపై పోలీసుల కొరడా

పోలీసు శాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటూ ఉత్తర్వులు

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: జంట నగరాలలో అడ్డగోలుగా, ఎలాంటి పత్రాలు లేకుండా సంచరించే ఆటోలపై, లైసెన్స్ లేకుండా ఆటోలు నడిడే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా నగరంలోని లక్షా 40 వేల ఆటోలను సిటీ ట్రాఫిక్ పోలీసు విభాగంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 17వ తేదీ నుంచి మొదలవుతుందని, దీనిని అని ్న ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. నగరంలో తిరిగే ఆటోలలో చాలా వాటికి సరైన పత్రా లు లేవని, చాలా వాటి కండీషన్ సరిగ్గా లేదని, ఇంకొన్నింటికి తప్పుడు పత్రాలు వున్నాయని, ఇదే సమయంలో చాలా మంది ఆటో డ్రైవర్లకు లైసెన్స్ లేదని ఆయన తెలిపారు. దీంతో పాటు చాలా మంది ఆటో డ్రైవర్లు ప్రయాణీకులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని కమిషనర్ తెలిపారు. చాలా మంది ఆటోవాలాలు పార్కింగ్ కేంద్రాలలో కాకుండా ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలుపుతూ వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా వ్యవహరిస్తున్నారని, ఇది రహదారి భద్రతకు మరింత ప్రమాదంగా మారుతోందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆటో యజమానులు తమ ఆటోలను పోలీసు శాఖలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. ఇందుకుగానూ ఆర్‌సితో పాటు డ్రైవర్ లైసెన్స్, గుర్తింపు కార్డును సమర్పించాలని ఆయన కోరారు. అన్ని ఆటోలు తప్పనిసరిగా క్యుఆర్ స్టిక్టర్‌ను అందరికి కనిపించే విధంగా అతికించాలని, ఇది ఆటోల గుర్తింపు కోసం ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు.

ఎస్టీ, ముస్లిం రిజర్వేషన్లు ఎటు పోయాయి?

కాంగ్రెస్ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ



హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ యాభై శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్సు తీసుకువచ్చి వారికి తీవ్ర అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు సాకుతో బీసీ రిజరేవ్షన్లను తగ్గించారనీ వారిపై ప్రేమ ఉంటే రివ్యూ పిటిషన్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలు, గిరిజనులకు సైతం భారీగా రిజర్వేషన్లను పెంచిన కేసీఆర్ అవి ఎటుపోయాయో చెప్పాలని డిమాండ్ చేశారు. వీటి కోసం ప్రధాన మంత్రి నరే ంద్ర మోడీని ఒప్పిస్తాననీ, ఆయన ఒప్పుకోకుంటే జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేసయినా సాధిస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ అబద్దాలు కొన్ని రోజులే నడుస్తాయనీ, ఆయన ప్రజలను ఎప్పటికీ మోసం చేయలేరని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యానికి సంబంధించి కారణాలను ఒకటి రెండు రోజుల్లో సమీక్షించుకుంటామని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఇటీవల జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటామని తెలిపారు.

బిసి ఉద్యోగులకు ఏవీ పదోన్నతులు?

పాలకుల వివక్ష అసలు కారణమన్న ఆర్.కృష్ణయ్య

విద్యానగర్, జనవరి 4, ప్రభాతవార్త: బలహీన వర్గాల ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు కల్పించే వరకు పోరాటం చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ .క ృష్ణయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ బిసి విద్యుత్ ఉద్యోగుల మహాసభలు ఈ నెల 7వ తేదీన రాజధానిలో జరుగుతాయని, ఇందులోనే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. శుక్రవారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు లేవన్నారు. మండల్, నాచీయప్పన్ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఏలాంటి న్యాయపరమైన అవరోధాలు లేకున్న బిసిలపై ఉన్న వివక్షతోనే క్రిమీలేయర్ తొలగింపు, పదోన్నతులు వంటి సమస్యలను పరిష్కరించడం లేదని వ్యాఖ్యానించారు. దేశ జనాభాలో 50 శాతానికి మించి బలహీన వర్గాలు ఉన్నప్పటికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వీరి ప్రాతినిధ్యం 14 శాతానికి మించి లేదన్నారు. అన్ని శాఖలలో బిసిల పట్ల వివక్ష కొనసాగుతుందన్న ఆయన రిజర్వేషన్‌ల లక్ష్యం ఆర్థికాభివ ృద్ధి కాదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలన్నారు. సామాజిక హోదా పెంచడంలో ఇది ఒక భాగమని చెప్పిన ఆర్.క ృష్ణయ్య క్రిమిలేయర్‌ను ఎత్తివేసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దిశగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉద్యోగులను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు.

కాగా ఈ నెల 7వ తేదీన నాంపల్లి ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో బిసి విద్యుత్ ఉద్యోగుల మహాసభలు జరుగుతాయని, ఈ సభలకు బిసి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుమారస్వామి, వెంకన్నగౌడ్‌లు కోరారు. గుజ్జ క ృష్ణ, యాదగిరి, చంద్రుడు, అశోక్‌కుమార్, రవీందర్, నీల వెంకటేశ్, అనంతయ్యతోపాటు వివిధ జిల్లాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అసద్‌పై అనుచిత వ్యాఖ్యలు..

దిగ్విజయ్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. అసద్‌పై చేసిన వ్యాఖ్యలను అభ్యంతకరంగా పరిగణించి దిగ్విజయ్‌పై నాంపల్లి కోర్టు జారీచేసిన నాన్ బెయిలబుల్ వారంట్‌ను హైకోర్టు శుక్రవారం సస్పెండ్ చేసింది. నాంపల్లి కోర్టు జారీ చేసిన వారంట్‌ను ఎత్తివేయడంతో పాటు, దీనిని అమలు చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించిం ది. డబ్బుల కోసమే అసదుద్దీన్ వివిధ రాష్ట్రాలలో ఎన్నికల్లో పోటీ చేస్తారని దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపడం తెలిసిందే. దీనిపై అసద్ నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేయగా, దీనిని విచారించిన కోర్టు దిగ్విజయ్‌పై నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేయడం విదితమే. కాగా ఈ వారంట్ రాజకీయ వర్గాల్లో కలకలం రేపగా హైకోర్టు దీనిని రద్దు చేయడంతో దిగ్విజయ్‌కు ఊరట లభించింది.

ప్రజాసంక్షేమం కోరేది ఒకే ఒక్కడు వైఎస్సార్సీ నేత జగన్

నియోజకవర్గం పాదయాత్ర చేపట్టిన వైవిఆర్

గుంతకల్లు, జనవరి 4, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం కోరుకుంటున్న పార్టీ ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని, ప్రజాసంక్షేమంతో సురక్ష,సుభిక్ష పాలన సాగించగల సత్తా గల నేత ఒకే ఒక్కడు వైకాపా నేత జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రజలు గుర్తించాలని, ప్రస్తుతం పాలన సాగిస్తున్న దుష్టరాజకీయ చతురత గల తెలుగుదేశం పార్టీని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని వైకాపా శ్రేణులు మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి (వైవిఆర్)లు పిలుపునిచ్చారు. శుక్రవారం వైవిఆర్ నివాసం నుండి ఆయనతో పాటు ముఖ్యఅతిథిగా అనంతవెంకట్రామిరెడ్డి హాజరుతో ఉదయం పట్టణంలోని గొప్ప మహిమాన్వితమూర్తి హాజరత్ మస్తాన్‌వలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామం శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయన పాదయాత్రకు మద్దతునిస్తూ వందలాది జనసందోహంతో పాదయత్రను సాగించారు. ఈక్రమంలో దారిపొడువునా ఆయన ప్రజలను సాదర ంగా పలుకరింపుతో రానున్న రోజులు మనవేనంటూ, దుష్టరాజకీయ చతురత గల తెలుగుదేశం పార్టీని రాష్ట్రం నుండి తరిమివేయాలని పిలుపునిస్తూ పాదయాత్రను కొనసాగించారు. పలు గ్రామాలలో బహిరంగసభల ఏర్పాటుతో ముఖ్యమంత్రిగా జగన్ సారథ్యంలో వైకాపా యొక్క నవరత్నాలు సద్వినియోగం చేసుకునేందుకు వైకాపాను తప్పక గెలిపించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో పార్టీపై చైతన్యం తెచ్చారు. దారిపోడువునా ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ వైవిఆర్ నాయకత ్వం వర్ధిల్లాలని, ముఖ్యమంత్రిగా జగన్ కావాలని, ఎమ్మెల్యేగా వైవిఆర్ కావాలని జయజయధ్వానాలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి. మొదటిరోజు పాదయాత్ర ముగించారు. రెండవరోజు శనివారం ఉదయం శ్రీ కనుమ పెద్దమ్మ దేవాలయం వద్ద నుండి పాదయాత్రను సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

శబరిమలై ప్రయాణంలో దుర్గం వాసులు ఇద్దరు మృతి

కళ్యాణదుర్గం, జనవరి 4, ప్రభాతవార్త: శబరిమలై యాత్రకు వెళ్లి స్వామి అయ్యప్పస్వామి దర్శనం దైవదర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన గోపాల్(29) రాజశేఖర్(12) అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. దైవదర్శనం కోసం వెళ్లిన తమ బంధువులు వెళుతున్న వాహనం తమిళ నాడులోని దిండిగల్ చెక్‌పోస్టు వద్ద స్టీరింగ్ విరిగి పోవడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సంఘటన బంధువుల్లో తీవ్ర మనో వేదనకు గురి చేయడంతో విషాదం అలుముకుంది.

ఎపి కొత్త హైకోర్టులో తొలి తీర్పు

అమరావతి,జనవరి4,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : హైకోర్టు ఏర్పాటు అనంతరం శుక్రవారం ఐఎంఎల్ గోడౌన్లలో 40శాతం హమాలీలు తీసుకోవాలని వేసిన పిటీషన్‌ను హైకోర్టు బెంచ్ శుక్రవారం తిరస్కరించింది.ఈ కేసును ఇప్పటికే అడ్మిట్‌అయిన ఈ కేసును హియరింగ్ కొత్తకేసులు కూడా ఫైల్ చేసేలా ఉంటాయని ఇదివరకే ప్రకటించారు.ఈ కేసును సింగిల్ జడ్జి బెంచ్‌కే వెళ్ళాలని హైకోర్టు సూచించింది.గతంలో ఇచ్చిన తీర్పుపై హమాలీల సంఘ డివిజన్ బెంచ్‌కు వెళ్ళింది.ఆ బెంచ్ తీర్పు తిరస్కరించడంతో రాష్ట్ర విభజన తర్వాత ఏపిలో ఏర్పాటుచేసిన హైకోర్టులో ఇదే తొలితీర్పు అని చెప్పవచ్చు.

సిఎం దావోస్ పర్యటనకు లైన్ క్లియర్

ఏపి సీఎం నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనపై కేంద్రం ఆంక్షలు విధించి శుక్రవారం ఏమి జరిగిందో ఏమోకాని దావోస్‌కు వెళ్లవచ్చని కేంద్రం లైన్ క్లియర్ చేసింది.ప్రతి ఏడాది తరహాలో 14,15మంది ప్రతినిధులతో బాబు ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు హాజరు కావచ్చని అక్కడ జరిగే ఏడురోజుల పాటు సదస్సులో పాల్గొనవచ్చని తిరిగి ఏపి ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర విదేశాంగ శాఖ ఏపి ప్రభుత్వాన్ని కోరింది.

'ఆయేషా' కేసు : విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌ను కలిసిన సిబిఐ డిఐజి, ఎస్‌పిలు

విజయవాడ క్రైం,జనవరి 4, ప్రభాతవార్త: ఆయేషా మీరా హత్య కేసును హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న సిబిఐ అధికారులు శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ద్వారకా తిరుమలరావును కలిసారు. సిబిఐ డిఐజి చంద్రశేఖర్,ఎస్‌పిలు ఆయనను కలిసి కేసుకు సంబంధించిన వివరాలతో పాటు, శాఖాపరంగా వారికి కావల్సిన సహాయ సహకారాలు,ఉండటానికి వసతి తదితరాలను కోరారు. వారికి కావల్సిన అన్ని సహాయ సహకారాలందిస్తామని సిపి ద్వారకాతిరుమలరావు పేర్కొన్నారు.

మిషన్ కాకతీయకు ఇరిగేషన్ సెంట్రల్ బోర్డ్ అవార్డు



న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న శ్యామ్‌సుందర్

❑ కేంద్రమంత్రి చేతుల మీదుగా అందుకున్న శ్యామ్‌సుందర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్, జనవరి 4: కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్(సిబిఐపి) అవా ర్డును ఈ ఏడాదికి తెలంగాణ మైనర్ ఇరిగేషన్ శాఖకు దక్కింది. న్యూఢిల్లీలో శుక్రవారం సాయం త్రం జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ సింగ్ చేతుల మీదుగా ఈ అవార్డును కె.శ్యామ్‌సుందర్‌కు అందించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్(సిబిఐపి) జ్యూరీ ఇటీవలనే కె.శ్యామ్ సుందర్‌ను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు కోసం ఎంపిక చేసింది. సాగునీటి వనరుల నిర్వహణలో మెరుగైన పనితీరును ప్రదర్శిస్తూ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పున రుద్ధరణకు పాటు పడుతున్నందుకు ఈ అవార్డు లభించింది. సాగునీటి రంగంలో విశేష కృషి చేసి దేశంలోనే తెలంగాణ మైనర్ ఇరిగేషన్ పలు రంగాల్లో అగ్రగామిగా నిలిపినందుకు ఈ అవార్డు కోసం కె.శ్యామ్‌సుందర్‌ను ఎంపిక చేసినట్లు బోర్డు ప్రక టించింది. నీటిపారుదల నిల్వలు, సరస్సుల పునరుద్దరణ విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అవార్డు దక్కించుకున్న మిషన్ కాకతీయ, అవార్డుల కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజ నీర్ కె.శ్యామ్‌సుందర్ మీడియాతో మాట్లాడుతూ మార్చి 12,2015లో కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో ఈ పథకానికి సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేశారని, సిఎం కెసిఆర్ దూరదృష్టితో మిషన్ కాకతీయ పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. గ్రామీణ జీవనాన్ని బలోపేతం చేసే దిశలో సిఎం కెసిఆర్ ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారని,మిషన్ కాకతీయ సాధిస్తోన్న విజ యాలను తెలుసుకునేందుకు రాజస్తాన్,మధ్యప్రదేశ్,ఉత్తరాఖండ్,తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఆసక్తి చూపించాయని శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. 8వేల 7 వందల కోట్లతో 27,167 చెరువుల పునఃరుద్దరణ పనులను చేపట్టామని,మిషన్ కాకతీయతో భూగర్భ జలాల నిల్వలు పెరిగాయని తెలిపారు. చెరువుల్లో నీరు ఇంకిపోయే సామర్థ్యం 4 నుంచి 7 రోజులు పెరిగిందని, చెరువు పూడికి తీసిన మట్టి తరలింపులో దాదాపు 9 వందల కోట్లు ప్రభుత్వం సేవ్ చేసిందని శ్యామ్‌సుందర్ చెప్పారు. రైతులు స్వచ్ఛందంగా ఆ మట్టిని వారి పొలాల్లో పోసుకున్నారని, ఇప్పటికే రెండుసార్లు మిషన్ కాకతీయ ఫలితాలు రాష్ట్ర ప్రజలు చూశారని ఆయన తెలిపారు.కేంద్రం మిషన్ కాకతీయకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఇండస్ట్రీయల్,ఫార్మసీ కంపెనీ లు, ప్రజలు స్వచ్ఛందంగా మిషన్ కాకతీయ ట్రస్ట్‌కు రూ.17 కోట్లు ఇచ్చారని శ్యామ్ సుందర్ తెలిపారు. కొత్త చెరువుల తవ్వ కాలు,గొలుసు కట్టు చెరువుల అభివృద్దిని త్వరలో చేపట్టనున్నట్లు శ్యామ్‌సుందర్ వెల్లడించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్, సిబిఐపి ఉపాధ్యక్షుడు మసూద్ హుస్సేన్,కార్యదర్శి వి.కె.కంజిల్లా,కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యుపి సింగ్, సాంప్రాదాయేతర ఇంధన వనరుల శాఖ కార్యదర్శి ఆనంద్ కుమార్,కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతకు గొప్ప వేదిక జన్మభూమి

మూడోరోజు నిర్వహణపై టెలికాన్ఫరెన్సులో ఎపి సిఎం చంద్రబాబునాయుడు

అమరావతి, జనవరి 4, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : పరిపాలనలో పారదర్శకతకు, ప్రజాభిప్రాయానికి జన్మభూమి గొప్ప వేదిక. వినూత్న ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు జన్మభూమికేంద్రం. గత 2 రోజుల జన్మభూమి గ్రామ సభల్లో ప్రజా స్పందన బాగుంది. ఇదే స్ఫూర్తి ఇకపై కూడా కొనసాగించాలి అని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు 3వ రోజు నిర్వహణపై తన నివాసం నుండి శుక్రవారం టెలికాన్ఫరెన్సు న నిర్వహించారు. మీ ఊరికి ఏం కావాలి..? మీ వార్డులో ఇంకా ఏంచేయాలి..? ప్రజలనుండే అభిప్రాయ సేకరణ జరపాలన్నారు. అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేస్తున్నాం, నిర్ధిష్టమైన కార్యాచరణ చేపడుతున్నామన్నారు.

ప్రజాసేవకు జన్మభూమి అద్భుత అవకాశం

ప్రజాసేవకు జన్మభూమి అద్భుత అవకాశం. దీనిని ప్రజాప్రతినిధులు, అధికారులంతా అందిపుచ్చు కోవాల న్నారు. సులభతర వాణిజ్యంలో ఏపి దేశంలోనే నెంబర్ వన్‌గా వచ్చిందన్నారు. లీక్వాన్ యు స్కూల్ సర్వే వెల్లడించింది. ఇదే సర్వేలో గతేడాది 5వ స్థానంలో ఉన్నామన్నారు. ఈ ఏడాది నెంబర్‌వన్‌గా వచ్చామన్నారు. ప్రతి ఏటా 15% వృద్ధి సాధించాలనిలక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 11.22% సాధించాం. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. నిన్న 1,05,000 మందికి వైద్య శిబిరాల్లో చికిత్స అందించారు. 1,90,668 పశువులకు వెటర్నరీ క్యాంపుల్లో చికిత్స జరిపారు. జన్మభూమిపై ఓవరాల్ శాటిస్‌ఫాక్షన్ 79శాతం ప్రజల్లో వుంది. వైద్య శిబిరాల పట్ల ప్రజల్లో 72% సంతృప్తి బాగుంది. గ్రామ సభల్లోచర్చ అర్ధమయ్యిందని 89శాతం అన్నారు. ఆటల పోటీల పట్ల 62.5% మంది, సాంస్కృతిక పోటీల నిర్వహణపై 63.53శాతం సంతృప్తి వుందని అధికారులు వివరించారు.

తాగునీటి ఎద్దడి నివారించాలి

దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించాలి,వేసవికి ముందే జాగ్రత్తలుతీసుకోవాలి. ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు.

పేదలసంక్షేమానికి పెద్ద ఎత్తున కృషిచేశామన్నారు. ఏయే వర్గాలకు ఎంత మేర సంక్షేమం చేశామో ప్రజలకు వివరించాలని దిశానిర్దేశంచేశారు. ఈ సందర్భంగా సిఎం టెలికాన్ఫరెన్సులో ర్యాండమ్ సర్వే చేయించారు. జన్మభూమిలో ఆనందంగా పనిచేస్తున్నారా అని అధికారులను ప్రశ్నించగా 98శాతం మంది జన్మభూమిలో ఆనందంగా పనిచేస్తున్నామని చెప్పారు.

అదే సంతోషం, సంతృప్తి ప్రజల్లో కూడా కన్పించాలని సిఎం ఆకాంక్షించారు.

ఈ టెలికాన్ఫరెన్సులో ప్రభుత్వ రపధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ, వివిధ శాఖల అధికారులు అహ్మద్ బాబు, రామాంజనేయులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

27 మంది ఆర్థికనేరస్తుల పరార్



న్యూఢిల్లీ, జనవరి 4: మొత్తం 27 మంది వ్యాపారవేత్తలు, ఆర్థికనేరగాల్లు విదేశాలకు పరారీ అయ్యారని ఆర్థికశాఖ సహాయ మంత్రి శివ్‌ప్రతాప్‌శుక్లా పార్లమెంటుకు వివరించారు. ఇంటర్‌పోల్‌ను వీరందరికి రెడ్‌కార్నర్‌నోటీసులు జారీచేయాలని సంప్రదించామన్నారు. మొత్తం 27 మంది లో 20 మందికి రెడ్‌కార్నర్‌నోటీసులు జారీచేసి వారిని గుర్తించి భారత్‌కు రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్‌పోల్ ఎనిమిది మందిపై రెడ్‌కార్నం నోటీసులు జారీచేసిందని, అంతేకాకుండా ఆరుగురిపై నేరస్తుల అప్పగింత కింద విజ్ఞప్తులు పంపించామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట ప్రకారం దరఖాస్తులు పరిశీలించామని, పరారీలోని ఆర్థికనేరస్తుల చట్టం 2018 ప్రకారం ఏడుగురిపై కేసులు నమోదుచేసామన్నారు. లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్‌కోర్టు విజయ్‌మాల్యాను లండన్‌నుంచి భారత్‌కు రప్పించేందుకు సిఫారసుచేసిందని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ బ్యాంకులను రుణాలిచ్చేముందు అంటే రూ.50 కోట్లకు పైబడిన రుణాలిచ్చేముందు వారి పాస్‌పోర్టులకాపీలుకూడా తీసుకోవాలని ఆదేశించామని,ప్రమోటర్లు, డైరెక్టర్ల పాస్‌పోర్టులు విధిగా తీసుకోవాలని సూచించామని, అలాగే కంపనీ ధృవీకరించిన ప్రముఖుల పాస్‌పోర్టులు సైతం తీసుకోవాలని కోరామన్నారు.

భూ ఆధార్‌పై ఆర్డీఓ కార్యాలయంలో శిక్షణా తరగతులు

పెనుకొండ, జనవరి 4, ప్రభాతవార్త : పెనుకొండ డివిజన్ పరిధిలోగల మీసేవ ఆపరేటర్‌లు, తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కం ప్యూటర్ ఆపరేటర్‌లకు భూ ఆధార్‌పై అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. రాబోయే కాలంలో భూ ఆధార్ ఎంతో ముఖ్యం అని ప్రతిఒక్క రైతు భూ ఆధార్ అనేది ఎంతో ఉపయోగపడుతుందని అందుకోసమే ముందుగానే కంప్యూటర్ ఆపరేటర్‌లకు, మీసేవ ఆపరేటర్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. మొదట భూ ఆధార్ ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలంటే ఆధార్‌కార్డుకు మొబైల్ లింకు ఉండాలని అలాంటప్పుడు భూ ఆధార్‌ను డౌన్‌లోడు చేసుకోవచ్చని తెలిపారు.

ఎపిలో 9 మంది డిఎస్పీలకు బదలీలు

విశాఖ సిటీ ఈస్ట్ ఎసిపిగా జి.పూర్ణచంద్రరావు

ప్రభాతవార్త, విశాఖపట్నం : ఏపీలో విధులు నిర్వహిస్తున్న 9మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ఆర్‌పి ఠాగూర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న డిఎస్పీ కె.రమేష్ బాబును విజయవాడ సిటీ నార్త్ ఏసీపీగా బదిలీ చేశారు. సిఐడిలో డియస్పీగా ఉన్న కె.శ్రీహరి బాబును గురజాల ఎస్‌డిపిఓగా బదిలీ చేశారు. ఏసీబీ డియస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌వివి ప్రసాదరావును అనకాపల్లి ఎస్‌డిపిఓగా బదిలీ చేశారు. ఏసీబీ డియస్పీగా విధులు నిర్వహిస్తున్న జి.పూర్ణచంద్రరావును విశాఖ ఈస్ట్ ఏసీపీగా నియమించారు.

రాజమండ్రి అర్బన్ నార్త్ డియస్పీగా ఉన్న ఎ.శ్రీనివాసరావును బాపట్ల ఎస్‌డి పిఓగా, కర్నూల్ ఎస్సీ,ఎస్టీ సెల్ డియస్పీగా ఉన్న కె.ఎస్. వినోద్‌కుమార్‌ను తిరుపతి వెస్ట్ డియస్పీగా బదిలీ చేశారు. గుంటూరు అర్బన్ డియస్పీగా విధులు నిర్వహిస్తున్న పి.స్వామ్య లతను పుత్తూరు ఎస్డీపీఓగా, గుంతకల్లు డియస్ఆర్పీలో ఉన్న పి.ఎన్ బాబు ను అనంతపురం ఎస్డీపీఓగాను, ఒంగోలు పీటీసీ డియస్పీగా ఉన్న ఎం ఖాసీమ్ సాహెబ్‌ను గుంతకల్లు ఎస్డీపీఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

శ్వేతపత్రాలపై చర్చకు సిద్ధమా ?

❑ ప్రత్యేకత ఇవ్వడం ఎవరివల్లా కాదు
❑ మీట్ ది ప్రెస్‌లో మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్

ప్రభాతవార్త, విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన శ్వేతపత్రాలపై దమ్ముంటే చర్చకు రావాలని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ సవాల్ చేశారు. శ్వేతపత్రం అంటేనే చర్చ అని, ఇప్పటివరకూ మీరు విడుదల చేసిన పత్రాలపై రాజకీయ పార్టీలతో కాకుండా ఐఏఎస్‌లతో చర్చలకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదో చెప్పాలన్నారు. విశాఖ జర్నలిస్టుల ఫోరం ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూనే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఆయన మనస్సులో ఉన్న మాటలను కూడా పాత్రికేయులకు వివరించారు. పోలవరం, రాజధాని నిర్మాణం, ఇరిగేషన్, అన్నా క్యాంటీన్లు, మధ్యాహ్న భోజనం పథకంతోపాటు ఇతర పథకాలపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వం సిద్ధంగా ఉందా అంటూ ప్రశ్నించారు. ఎల్‌ఈడీ బల్బు 600, సెల్ ఫోన్ 7000, అని శ్వేతపత్రంలో చూపించి ప్రజా ధనాన్ని ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. గతంలో 2018 కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తానని చెప్పిన చంద్రబాబు ప్రస్తుతం 2019 మే నాటికి నీరిస్తామని చెప్పడం పట్ల ఆయన మండిపడ్డారు. డ్యాం కాని రిజర్వాయర్ కాని లేకుండా సాగునీటిని ఎలా ఇస్తారని తనకు అర్థం కావడం లేదన్నారు. కేవలం ప్రజలను మోసగించేందుకే మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. పోలవరం పూర్తి అయినా పెద్ద పెద్ద వరదలు వచ్చినా నీరు ఇవ్వడం సాధ్యం కాదన్నారు. మే నెలలో ఎన్నికలు అయిపోతాయి కాబట్టి మే నెలాఖరు నాటికి పోలవరం ద్వారా నీరిస్తామని చెప్తున్నారని ఇది కూడా బాబు మైండ్ గేమ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గెలుస్తారో లేదో ఎవరికి తెలుసునని నిజంగా పోలవరం పూర్తి అయితే మే ముందుగానే నీరు ఇవ్వవచ్చు కదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేంద్రం అన్యాయంచేసిందని దేశ వ్యాప్తంగా అన్ని పార్టీల మద్దతు కూడగడుతున్న చంద్రబాబు ఆయన రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీని కేంద్రంపై పోరాడదాం రా అంటూ ఎందుకు పిలవలేక పోతున్నారని ప్రశ్నించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ ఏ ప్రాధిపదికన కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారో ప్రజలకు స్పష్టత చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక వేళ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడం జరగదని ఆయన తేల్చి చెప్పారు. రాజకీయాల్లో ప్రిన్సిపల్ పాటించరని ఎన్నికల ముందు ఒకలా, గెలిచిన తరువాత మరోలా మాట్లాడడం అన్ని పార్టీలకు సర్వసాధారణమన్నారు. దీనికి ప్రధాన ఉదాహరణ 1998లో జరిగిన సంఘటన తార్కాణమన్నారు. తాము అధికారంలోకి వస్తే బాబును జైల్లో పెడతామని 1998లో వెంకయ్యనాయుడు చెప్పారని తీరా చంద్రబాబుకి 12 ఎంపి సీట్లు రావడంతో వీరిని తీసుకు వెళ్ళి బీజేపీలో అందలం ఎక్కించారన్నారు.



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్


మానుకోటలో నక్సల్స్ అడుగుపెడితే పద్మవ్యూహంలో చిక్కినట్టే

ఫలిస్తున్న ఎస్‌పి కోటిరెడ్డి వ్యూహం.. చిక్కుతున్న అజ్ఞాత దళ నేతలు
పోలీసుల అధీనంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రాము?

ప్రభాతవార్తప్రతినిది-మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలో నక్సల్స్ తమ కార్యకలాపాలు నిర్వహించా లంటేనే సాద్యం కాకుండా జిల్లా పోలీసులు అడుగడుగున అడ్డుతగలటమేగాక జిల్లాలో బలమైన వేగులను నియ మించుకోవడం వారిద్వారా ఎప్పట్టికప్పుడు నక్సల్స్ కదిలికలపై నిరంతరం నిఘాను కొనసాగించడంతో నక్సల్‌కు తమ కార్యకలాపాలను అమలుచేయడంకష్టంగా ఉండటం ఇదే సమయంలో పార్టీని బలోపేతం చేయడంకోసం జిల్లాలో అడుగుపెడితే పోలీసులవలలో చిక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది అది మావోయిస్టులైనా, న్యూడెమోక్రసికి చెందిన పెద్దచంద్రన్న, రాయలవర్గంకు చెందిన అజ్ఞాత దళ నేతలు కేంద్రకమిటి,రాష్ట్రకమిటి జిల్లాకార్యదర్శులు దళకమాండర్లు చివరికి దళసభ్యులు పోలీసుల చక్రబందం నుండి తప్పించెకోలేకపోతున్నారు. ఎస్పీ నంద్యాల నంద్యాల కోటి రెడ్డి జిల్లాలో రెండుసంవత్సరాలుగా విదులు నిర్వహిస్తున్నారు.

ఈ ప్రాంతంలో జిల్లాలో ప్రదానంగా బయ్యారం, గార్ల, గుడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలో అజ్ఞాతనక్సల్స్ కదిలికలికలు ఉండటంతో ఎస్పీ ప్రత్యేకదృష్టి కేంద్రీకరించడం వారి కదిలికలపై సమాచారంరాబట్టి చాకచక్యంగా అజ్ఞాదదళాలను తుపాకులతో సహాఅదుపులోకి తీసుకోవడంతో వారి కార్యకలాపాలు రోజురోజుకు తగ్గుముఖంపడుతున్నాయి. మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి హరిభూషన్‌కొరియర్లను అదేవిదంగా వారివద్దఉన్న రివ్వాల్వర్‌తో ముగ్గురిని పోలీసులు అరెస్టచేసిన విషయంవిదితమే ఈ ముగ్గురిని కూడా గంగారం మండలంలోనే పట్టుకున్నారు, ఇక ఎన్డికి చెందిన నక్సల్స్‌కు సంబందించి గార్లమండల కేంద్రంలో అపార్టీ రీజనల్‌కార్యదర్శి అజ్ఞాతదళనేత మదునుఅరెస్టుచేశారు తర్వాత జైలునుండి బయటకు వచ్చిన మదు తిరిగి అడవిబాటపట్టాడు కాని పోలీసులు కేవలం రెండునెలలోపే అరెస్టుచేశారు. ప్రస్తుతం జైలులో ఉన్నాడు. అజ్ఞాతదళనాయకుడు మహబూబాబాద్ జిల్లాకార్యదర్శి గోపి మహబూబాబాద్ వచ్చి తిరిగి పోతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. గంగారం మండలం మడగూడెం అడవుల్లో తుపాకులతో ఉన్న అరుగురు దళసభ్యులతో పాటు వారివద్దఉన్న తుపాకులతోసహ పోలీసులు తమ అదీనంలోకి తీసుకున్న విషయం విదితమే. దాదాపుగా పోలీసులకు అడివిపైన నక్సల్స్ కదిలికలపైన గట్టిపట్టు ఉందనేచెప్పుకోవాలి. ప్రతాప్‌అనే దళనేతను ఖమ్మం వరంగల్ జిల్లాల దళనేత పుల్లన్నను మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి దళనేత ప్రకాష్‌ను.ఇంకా లింగన్న. విక్రంలను చాకచక్యంగా అరెస్టలు చేయడంలో మహబాబాద్ పోలీసులది అందేవేసిన చేయిగానే చెప్పుకోవాలి. నిరంతం కూబింగ్‌ఒకవైపు వ్యాహత్మకంగా వలపన్ని పట్టుకోవడం మరొక ఎత్తుగా వ్యహరిస్తూ జిల్లాలో అజ్ఞాత దళాలకదికలకు బ్రేకులు వేస్తున్నారు. పోలీసుల తీరు చూస్తుంటే బారతంలో అభిమన్యుడు గుర్తుకు వస్తున్నాడు. అజ్ఞాతనక్సల్స్ జిల్లాలో ఏమూలకు వచ్చినా తక్షణమే సమాచార ం రాబట్టుతున్నారు. నక్సల్స్ జిల్లాలో కార్యకలాపాకుగాని లేదా అనారోగ్యరీత్యా షెల్టర్‌కోసం వచ్చినా తిరిగిమరల అడవివైపు పోవడం సాద్యంకావడంలేదు. పోలీసులవలలోపడాల్సిందే. అభిమన్యుడు బారతయుద్దంలో కౌరవులతో యుద్దం చేయడానికి పోయి వారితో పోరిడి తిరిగి వెనుతిగి రావడానికి దారిదొరకలేదు పద్మవ్యూహంలోనే చిక్కుకున్నాడు నేడు ఈ జిల్లాలో నక్సల్స్ పరిస్థితి అదేరీతిలోనే ఉంది జిల్లాలోఅడుగుపెడితే తిరిగిపోవడం సాద్యం కావడంలేదు,భద్రాద్రికొత్తగూడెం జిల్లాలకార్యదర్శి అజ్ఞాతదళనేత మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బాలాజిపేటకు చెందిన సింగరబోయిన వీరభద్రం యలియాస్ రామునుశుక్రవారం తెల్లవారుజామున దోర్నకల్‌మండలం యన్నారంలో ఒక ఇంట్లోఉన్నాడనే పక్కాసమాచార ం అందుకన్న పోలీసులు అరెస్ట్‌చేశారుఅయితే పోలీసులు ఇంకా అరెస్ట్‌ను దృవీకరించలేదుగాని ఎన్డి పెద్దచంద్రన్న వర్గం పార్టీ మాత్రం పోలీసులు అరెస్ట్‌చేసిన రామును వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్‌చేస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంతోపాటు వారికి బలంఉన్న మండలాలలో గ్రామాలలో ప్రదర్శనలు చేపట్టారు. ప్రస్తుంత జిల్లాలో రెండు అజ్ఞాదధళాలు మాత్రమే సంచరిస్తున్నాయి. ఇందులో పెద్దచంద్రన్న వర్గానికి చెందిన అశోక్ రాయలవర్గానికి చెందిన సూర్యంలు మాత్రమే ఉన్నారు,దాదాపురెండు సంవత్సరాల కాలంలో 10మందికీలకనేతలను ఇంకా దళసభ్యులను తుపాకులను కూడాపట్టు కోవడంలో జిల్లా ఎస్పి నంద్యాల కోటిరెడ్డి పాత్రకీలకం.

సోషల్ మీడియాలో కోహ్లీ,అనుష్కల హల్‌చల్



న్యూఢిల్లీ: నాలుగు టెస్టుల సిరీస్ కోసం టీంఇండి యా ఆస్ట్రేలియా పర్యట నలో ఉండగా.. ఆస్ట్రే లి యాతో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌ల్లో కెప్టెన్ విరాట్ కోహ్లీ పరుగుల పారిస్తున్నాయి. ఆయితే కోహ్లీ భార్య అనుష్కశర్మ కూడా ప్రస్తుతం ఆస్ట్రేలి యాలో ఉన్నారు. సిడ్నీ మైదానంలో ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరుగుతున్న నాలుగు టెస్టులో కోహ్లీ ఆడుతుండగా అనుష్క శర్మ నవ్వుతూ సందడి చేశారు. కెమెరా ఆమె వైపు తిప్పగానే అనుష్క సిగ్గుపడూ కళ్లకు చేతులు అడ్డపెట్టుకొని నవ్వారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. నూతన సంవత్సర వేడుకలను కోహ్లీ అనుష్క ఆస్ట్రేలియాలో జరుపుతున్నారు. కొత్త ఏడాదిలో కోహ్లీ, అనుష్క దిగిన మరో ఫోటో వైరల్ అవుతుంది. ఈ ఫోటోను అనుష్క శర్మ తన ట్వీట్టర్‌లో పోస్ట్ చేసింది. నాలుగో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ పరుగుల వరద పారించారు. మొదటి ఇన్నింగ్స్ 622-7 వద్ద టీం ఇండియా డిక్లేర్ చేసింది.

చోక్సీ థాయిలాండ్‌ఫ్యాక్టరీ జప్తుచేసిన ఇడి



న్యూఢిల్లీ, జనవరి 4: పంజాబ్‌నేషనల్ బ్యాంకులో 13వేల కోట్ల కుంభకోణంలో కీలక నిందితుడుగా ఉన్న గీతాంజలి జెమ్స్ అధినేత మెహుల్‌చోక్సీకి చెందిన థాయిలాండ్‌ఫ్యాక్టరీని జప్తుచేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ప్రకటించింది ఈ ఫ్యాక్టరీ విలువ 13 కోట్ల రూపాయలుగా ఉంటుందని అంచనావేసింది. ప్రస్తుతం పరారీలో ఉన్న మెహుల్‌చోక్సీ యాంటిగ్వాలో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. చోక్సీతోపాటు ఆతని మేనల్లుడు ఇతరులు వివిధక్రిమినల్ చట్టాలపరిధిలో దర్యాప్తులను ఎదుర్కొంటున్నారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోనం బైటికి వచ్చిన వెంటనే వీరిరువురూ విదేశాలకు పరారీ అయిన సంగతి తెలిసిందే. వీరిద్దరిపైనా ఇడి. సిబిఐ కేసులు నమోదయ్యాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధిలో ఫ్యాక్టరీ ఆవరణను అబ్బేక్రెస్ట్ థాయిలాండ్‌కు సంబంధించిన కంపెనీని గీతాంజలి గ్రూప్ కంపెనీలు నిర్వహిస్తున్నాయి. ఈ చట్టంపరిదిలో జరుగుతున్న విచారణల్లో అబ్బేక్రెస్ట్ థాయిలాండ్ పంజాబ్‌నే షనల్‌బ్యాంకు నుంచి అందిన 92.3 కోట్ల ఎల్‌ఒసిలద్వారా అనధికారి కంగా లబ్దిపొందిందని ఇడి అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ ఫ్యాక్టరీ విలువ రూ.13.14 కోట్లుగా ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టరేట్ ఈకేసును మనీ లాండరింగ్ నిరోధక చట్టంపరిదిలో దర్యాప్తు చేస్తోం ది. ఇడి దర్యాప్తు అధికారులు న్యాయపరంగా లెటర్స్ రొగేటరీస్‌ను జారీచేసి ఈ విదేశీ కేంద్రంగా ఉన్న ఆస్తులను జప్తుచేసినట్లు తెలుస్తోంది. పంజాబ్‌నేషనల్ బ్యాంకునుంచి అందిన ఫిర్యాదుమేరకు 13వేలకోట్ల కుంభహాకోణంపై సిబిఐ, ఇడి రెండు విభాగాలు దర్యాప్తుచేస్తున్న సంగతి తెలిసిందే. కరిబియన్ దేశం అయిన యాంటిగ్వా, బార్బుడా దేశాల్లో చోక్సీ తలదాచుకుంటున్నాడు. ఈ జప్తుతోమొత్తం పంజాబ్‌నేషనల్‌బ్యాంకు కుంభకోణానికి సంబంధించి మొత్తం 4765 కోట్లు జప్తుచేసినట్లు తేలింది. తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఇడి వెల్లడించింది.

ఈ పార్లమెంటు సమావేశాల్లోనే
పౌరసత్వ బిల్లుకు సవరణలు తెస్తాం

❖సిల్చార్‌లో ప్రధానిమోడీ



శుక్రవారం సిల్చార్ ర్యాలీలో పాల్గొన్న ప్రదాని మోడీ

గౌహతి, జనవరి 4: పార్లమెంటు శీతాకాలసమావేశాల్లోనే పౌరసత్వ బిల్లుకు సవరణలు ఆమోదం పొందేటట్లు ప్రభుత్వంకృషిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. పౌరసత్వ బిల్లు కొందరి తీవితాలతోముడిపడి ఉందని, గతంలో కొందరికి జరిగిన అన్యాయాన్ని సవరించేందుకు ఈ బిల్లుకు సవరణలు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. పార్లమెంటులో సత్వరమే ఈ బిల్లు ఆమోదం పొందుతుందన్న నమ్మకం తనకు ఉందని మోడీ వెల్లడించారు. అస్సాంలోని బారక్ లోయలోని సిలిచార్‌లో జరిగిన ర్యాలీలో మోడీ పాల్గొనిప్రసంగించారు. బెంగాలీలు అధికంగా ఉన్న బారక్ బ్యాలీలో అస్సాంలోని 33 జిల్లాల్లో మూడు జిల్లాలుపరిధిలో ఉంది. ఇక్కడినుంచి ఉన్న ప్రజల్లో అత్యధికశాతం మందిని జాతీయ పౌరపత్ర ంనుంచి మినహాయించారని, ఇపుడు తాను వారిని ఈపౌరపత్రం లోచేర్చేందుకు నిర్ణయించామన్నారు. గతంలో అనేక తప్పులు దొర్లాయని దేశ విభజన సమయంలోనే ఈ తప్పులుజరిగాయని అన్నారు కొంతమంది ప్రజలు కొన్ని ప్రాంతాల్లోనే ఉండిపోయారని, వారికి అనేక సమస్యలు ఎదురయ్యాయని అన్నారు. భారతదేశంలో అలాంటివాటిని సరిచేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. భరతమాత తమను పరిరక్షిస్తున్న విశ్వాసం వారిలో కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇపుడు పౌరసత్వ బిల్లు ఆమోదం పొందితే జాతీయ పౌరపత్రం, అస్సాం ఒప్పందంలలో వివాదం తలెత్తుతుందని అంచనా. అయితేప్రధాన మంత్రి వ్యాఖ్యలతో ఈ బిల్లు ఆమోదంపై తీవ్రస్థాయి నిరసనలు తలెత్తే అవకాశం ఉందని కూడా చెపుతున్నారు. అస్సాంలోని మెజార్టీబ్రహ్మపుత్ర లోయలో ఎక్కువ మంది ఈ బిల్లును ఆశిస్తున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే ముస్లిమేతర వలస పౌరులు బంగ్లాదేశ్, పాకిస్తాన్, అఫ్గనిస్తాన్ నుంచి వచ్చినవారు కూడా పౌరసత్వం పొందగలుగుతారు. 2014 డిసెంబరు 31నాటికి వచ్చినవారికి ఈ అవకాశం ఉంటుంది.జాతీయ పౌరపత్రం బిల్లు అస్సాం ఒప్పందానికి భిన్నంగా ఉంది. 1985లో జరిగిన అస్సాం ఒప్పందం ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సంతకాలుచేసారు. అఃల అస్సాం విద్యార్థియూనియన్లు ఆరేళ్లపాటు అస్సాంలో చేసిన ఉద్యమంవల్ల రక్తపుటేరులు చిందించిన ఫలితంగా ఒప్పందం జరిగింది. 1971 మార్చి 24తర్వాత అస్సాంలోనికి వచ్చిన అక్రమ వలసదారులను తొలగిస్తామని, వారిని తిరిగి వెనక్కి అప్పగిస్తామని ప్రకటించారు. ఎన్ఆర్‌సిలో కూడా అదే కటాఫ్ తేదీని నిర్ణయించారు. ఎన్ఆర్‌సిని ఆధునీకరించేక్రమంలో మీలో అత్యధికశాతం మంది ఎక్కువ సమస్యలు ఎదుర్కొన్నారరని మీకు ఎందో ఆందోళనగా ఉందని, అయితే మీందరికీ నేను సంపూర్ణ హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఎవరినైతే ఎన్ఆర్‌సినుంచి మినహాయించారో వారందరినీ చేరుస్తామని ప్రకటించారు. ఎన్ఆర్‌సి దస్త్రాలకు సంబంధించి సుప్రీం కోర్టుకుసైతం అనేక విన్నపాలు చేసామని వాటన్నింటినీ కోర్టుపరిగణనలోనికి తీసుకున్నదని వెల్లడించారు. దీనిఫలితంగానే దరఖాస్తుదారుల ఇబ్బందులన్నింటినీ తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. మోడీ ర్యాలీలో మాట్లాడుతూ మణిపూర్‌లో స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన అందరికీ ఘనని వాళులర్పించారు. భారత్‌లోని మొట్టమొదటి తాత్కాలికప్రభుత్వం ఆజాద్ హింద్‌ఫౌజ్‌ను ఈశాన్య ప్రజలే ఎక్కువ స్వాగతించారని గుర్తుచేసారు. మొత్తం 1500 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల్లో కొన్ని ప్రారంభించిన మోడీ మరికొన్నింటికి శంకుస్థాపనచేసారు.

భూమిని నాశనం చేసే సామ్రాజ్యవాద శక్తులను తరిమి కొడతాం

✸విశాఖలో ప్రకృతి సేద్యం రైతు సదస్సులో రచయితలు, కవులు, కళాకారుల హెచ్చరిక



ఎరువుల భాగోతం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రకృతి వ్యవసాయ రైతులు రచయితలు, కళాకారులు

ప్రభాతవార్త, విశాఖపట్నం: ప్రకృతిని, భూమిని, పర్యావరణాన్ని నాశనం చేసే సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్యాన్ని తరిమి కొడతామని ప్రజా రచయితలు, కవులు, ప్రకృతి సేద్యం రైతులు నినదించారు. శుక్రవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం అంబేద్కర్ అసెంబ్లీ హాలులో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం, రైతులు, కవులు, రచయితల సదస్సునకు ఉభయ రాష్ట్రాల కవులు, ప్రకృతి సేద్యం రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన ప్రజాగాయకులు గద్దర్ మాట్లాడుతూ భూమి కోసమే భారత యుద్ధం జరిగిందని, భూమి కోసమే శ్రీకాకుళం నక్సల్‌బరీ పోరాటం జరిగిందని, భూమిని కాపాడుకోవడం కోసమే ప్రకృతి సేద్యం యుద్ధంలో ప్రజలు భాగస్వాయమ్యం కావాలని రైతులకు, మేథావులకు, యువతకు పిలుపునిచ్చారు.భూమిని నుంచి బువ్వ పుట్టిందని, బువ్వ ప్రకృతిపై ఆధారిపడి ఉందన్నారు. విదేశాల్లో తిరస్కరించిన రసాయనాల కంపెనీలను ప్రభుత్వం రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకడం దురదృష్టకరమన్నా సేంద్రీయ ఎరువులతోనే వ్యవసాయ ఉత్పత్తి కొనసాగాలన్నారు. రైతు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతు సమస్య రైతుది కాదన్నారు. రైతు సమస్య రాజకీయ సమస్యగా మారిందన్నారు. రాజకీయ సమస్య అంతర్జాతీయ సమస్యగా మారుతుందని గుర్తు చేస్తూ సామ్రాజ్యవాద దోపిడిని తన ఆట పాటల ద్వారా ప్రదర్శించారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అభివృద్ధి అన్నది భూమికి, రైతుకు బరోసా ఇచ్చేవిధంగా దిగువ స్థాయి నుంచి అభివృద్ధి జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రజా కవి జయరాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న విజ్ఞానం విశ్వవిద్యాలయాల్లో నుంచో, పుస్తకాల్లో నుంచి ఉట్టిపడలేదన్నారు. ఈ ప్రపంచ జ్ఞానం అంతా ప్రకృతి పైనే ఆధారపడి ఉందన్నారు, చివరకు రచనలు చేస్తున్న ప్రజాకవులు, కళాకారులు సృష్టిస్తున్న సాహిత్యం అంతా ప్రకృతి నుంచే జాలువారుతుందన్నారు. ప్రకృతికి సంబంధించి, భూమికి సంబంధించి, నయనానికం సంబంధించి. మానవ విలువలకు సంబంధించి పలుకు గేయాలను ఆలపించి రైతలను ఉత్తేజుతులన్ని చేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గోరేటి వెంకన్న మాట్లాడుతూ తమ సాహిత్యం అంతా ప్రజలకొరకే నన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తరాం ధ్ర, రాయలసీమ అభివృద్ధిలో వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఉత్తరాంధ్రలో అరకు, ఉద్దానం, సముద్రం, ఓటు హక్కు ఇలా అనేక అంశాలపై తన దైన శైలిలో గేయాలను ఆలపించారు. ప్రముఖ సినీగాయకులు, ప్రకృతి సేద్యం రైతు. రచయిత అందేశ్రీ మాట్లాడుతూ తెలంగాణ పోరాటనికి ఆద్యం పోసిన గాయకులు, కవులు అంతా ఒక చోట చేరి ప్రకృతి సేద్యంకోసం, పర్యావరణం కోసం కాపాడుకోవడం కోసం ఉత్తమ సదస్సులు జరగడం శుభ పరిణామమన్నారు. ఒకప్పుడు ప్రజా ఉద్యమాల్లో పని చేసిన కాలంతో విశాఖ జైలుకు వెళ్లానని గుర్తు చేశారు. ఆనాటి పాలకుల దోపిడికి, నేటి పాలకుల దోపిడికీ పెద్ద తేడా లేదన్నారు. ప్రజలంతా ప్రకృతిని ప్రేమించాలని పిలుపు నిచ్చారు. తాను రాసిన అనేక గేయాలను పాడి సభికులను ఉత్తేజ పర్చారు. ప్రజా కవి వంగపండు ప్రసాద్ మాట్లాడుతూ గతంలో తాను భూమి భాగోతం నృత్య రూపకం ప్రదర్శించిన సమయంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. మళ్లీ బహుళ జాతి కంపెనీల పుణ్యాన రసాయనాల ఎరువులు వాడటం వల్ల భూ సార నాశనం అతుందన్నారు. దీని ద్వారా రైతు బతకు చిద్రం అవుతుందన్నారు. అందుకే ఎరువులు భాగోతం నృత్య రూపకం రాశానన్నారు. దీనికి రౌతు వాసుదేవరావు దర్శకత్వం వహించారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎం. ప్రసాదరావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు భరోసా ఇచ్చే విధంగా పాలకులు పథకాలు రచించాలన్నారు. వ్యవసాయ రంగంతో సోమనాథ్ కమీషన్ సిఫార్సులను అమలు చెయ్యాలన్నారు.దేశానికి అన్న పెట్టే రైతు బతకు దయనీయమైతే దేశ ప్రగతి దెబ్బ తింటుందన్నారు. ఈ సదస్సుకు జట్టు సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ డి. పారినాయుడు అధ్యక్షత వహంచారు. అనంతరం సదస్సులో ఎరువుల భాగోతం, ప్రకృతి మనుగడపై వివిధ దేశాల శాస్త్రవేత్తలు రాసిన పరిశోధనాత్మక తెలుగు వ్యాసాల సంపుటిని వేదకపై ఉన్న ప్రముఖులు అవిష్కరంచారు. ఈ సదస్సులో హైదరాబాద్ సాధికారిత సంస్థ నిర్వాహకులు పవన్‌జీ, ప్రజాగాయకులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలల ప్రిన్సిపాల్ ఆచార్య కె, రామ్మోహనరావు, ఆచార్యులు కె.పి సుబ్బారావు, డాక్టర్ మదన్ మోహన్, రౌతు వాసుదేవరావు, డీపీఎం సత్యన్నారయణ, శ్రీకాకుళం ఉద్యమానికి మూలాధారమైన కొండబారిడి గ్రామాన్ని విచ్చేసిన మంజుల సదస్సులో మాట్లాడారు. గాయకులు ఉదయ్ భాస్కర్,ఎరవుల భాగోతం నృత్యరూపకం కళాకారులు బి.శశిభూషణరావు, పూడి విశ్వనాథ్, యామల శ్రీనివాసు, గొల్లు మురళి,శేఖర్, సత్యవతి,గీతాంజలి, దివ్య, ఉమా, సన్యాసిరావు (సింగర్), రామారావు, (మ్యూజిక్), జట్టు సభ్యులు ఎస్.ఎన్. ఆర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రా ష్ట్రాల రైతులు, కవులు, కళాకారులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లోక్‌పాల్‌కు సెర్చ్ ప్యానెల్ ఏర్పాటు



న్యూఢిల్లీ, జనవరి 4: లోక్‌పాల్ సెర్చ్ ప్యానెల్‌ను ఏర్పాటుచేసామని, ఈ ప్యానె ల్ సొంత నియమ నిబంధనలు రూపొం దిస్తుందని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. లోక్‌పాల్ నియామకప్ర క్రియకు సంబంధించి ఇప్పటివరకూ చేపట్టి న కార్యాచరణపై సమగ్ర నివేదిక దాఖలుచేయాలని సుప్రీం శుక్రవారం ఆదేశం చింది. దీనితోప్రభుత్వం 2018 సెప్టెంబరులోనే లోక్‌పాల్‌కు సెర్చ్‌కమిటీ ఏర్పా టుచేసామని వెల్లడించింది. అవినీతినిరోధక వ్యవస్థకు అత్యున్నత సంస్థగా లోక్‌పాల్ ఛైర్మన్‌పదవికి అభ్యర్థులను వడపోస్తుందని వెల్లడించి ంది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనాప్రకాష్ దేశాయ్ అధ్యక్షతన ప్యానెల్ పనిచే స్తున్నదన్నారు. సెప్టెంబరు 27వ తేదీ వ్యక్తిగత శిక్షణ విభాగం నోటిఫికేషన్‌జారీచేసిందని, కమిటీ సభ్యులను వెల్లడించినట్లు వివరించింది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఆర్ సింగ్ యాదవ్, మాజీ సొలిసిటర్‌జనరల్ రంజిత్‌కుమార్, మాజీ ఎస్‌బిఐ ఛైర్‌పర్సన్ అరుంధతీ భట్టాచార్య, ఐఎఎస్ అధికారి డా.లలిత్ కెపన్వర్ మాజీ ఐపిఎస్ అధికారి ఎస్ఎస్ ఖండ్వాలా,ప్రసారభారతి ఛైర్‌పర్సన్ ఎ సూర్యప్రకాష్, ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎఎస్ కిరణ్‌కుమార్‌లతో కూడిన కమిటీని రూపొంది ంచింది .చీఫ్‌జస్టిస్‌రంజన్ గగోయ్ అధ్యక్షతన ఉన్న బెంచ్ ఆటార్నిజనరల్ కెకెవేణుగోపాల్‌కు ఆదేశాలు జారీచేస్తూ అఫిడవిట్ దాఖలుచేయాలని కోరింది. ఇందుకు సంబంధించి సమగ్ర అఫిడవిట్ దాఖలుచేయాలని చీఫ్‌జస్టిస్ ఆదేశిం చారు. తదనంతరం కోర్టు ఈ కేసు విచారణను జనవరి 17వ తేదీకి వాయిదావేసింది. న్యాయవాదిప్రశాం త్‌భూషణ్ ఎన్‌జిఒ కామన్‌కాజ్ తరపున లోక్‌పాల్ చట్టాన్ని అనుసరించి పారదర్శక విధానంలో సర్చ్‌కమిటీ, నియామక విధానాన్ని వెల్లడించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. అయితే సెర్చ్ కమిటీలో పొందు పరిచిన పేర్లను వెబ్‌సైటల్‌లో వెల్లడించలేదని న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ వెల్లడించారు. ప్రభుత్వ శాఖల్లోను, రాజకీయ వ్యవస్థల్లోను అవినీతిని అంతమొందించేందుకు అంబుడ్స్‌మెన్ తరహాలో ఒక అత్యున్నతస్థాయి లోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటుచేయాలని వచ్చిన డిమాండ్‌పై జులై 24వ తేదీ గత ఏడాది సుప్రీం కోర్టు ప్రభుత్వ వైఖరిని వెల్లడించాలనికోరింది. లోక్‌పాల్ నియామకానికి సంబంధించిన పూర్తి వ్యవహారాన్ని తెలియజేయాలని ఎప్పటి లోపు నియమిస్తారన్న సుప్రీం ఆదేశాలపై ప్రభుత్వం ఇది అత్యంత సంక్లిష్టమైన విధానమని తెలిపింది. ప్రభుత్వ పాలనా యంత్రాంగం, బీమా, బ్యాంకింగ్, న్యాయ శాఖ, యజామాన్యం వంటి వాటినుంచి నిపుణులను కమిటీలో నియమించాలని 50శాతం రిజర్వేషన్లు పాటిం చాలని కోరారు. ఎస్‌సిఎస్టీ ఒబిసి,మైనార్టీలు మహిళలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని డిమాండ్ వచ్చింది. అయితే ఎంపిక ప్యానెల్ ఈ అంశాన్ని తుపరిసమావేశంలో చర్చించా లనినిర్ణయించిందనికేంద్రం వెల్లడించింది.

నగదు అవార్డులు ఉత్తుత్తివేనా..!

ఛండీఘడ్, జనవరి 4: క్రీడాకారులు పతకాలు సాధిస్తే వారిపై వరాలు కురిపించడంప్రభుత్వ పెద్దలకు చాలా సహజంగానే వస్తున్న పరిణామం. గెలిచిన హడావుడి అయిపోయాక ఆ క్రీడాకారులను పట్టించుకోని సంఘటనలు అనేకం. ఇపుడు ఒక భారత యువ షూటర్ మనుబాకర్‌ను ఇలాంటి అనుభవమే ఎదుర్కొంటున్నది. కామన్‌వెల్త్‌గేమ్స్‌లో పసిడితో పాటు యూత్ ఒలింపిక్స్‌లో పతకాలపంట పండించినపుడు హర్యానా ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. మనుబాకర్ స్వర్ణపతాకం గెలవడంతో హర్యానాక్రీడాశాఖమంత్రి అనిల్‌విజ్‌మనుబాకర్‌కు రెండుకోట్ల నజరానాను ప్రకటించారు.చ అంతేకాకుండా గత ప్రభుత్వాలు క్రీడాకారులను పట్టించుకోలేదని, పతకాలుసాధిస్తే కేవలం పదిలక్షలు మాత్రమే ఇచ్చి సంతృప్తిపరిచేవారని కానీ తమ ప్రభుత్వం క్రీడాకాలరులను ప్రోత్సహించే లక్ష్యంతో మనుబాకర్‌కు రెండుకోట్ల నజరానా ప్రకటిస్తున్నట్లు ట్వీట్ చేసారు. అయితే ఇప్పటివరకూ తనకు ఎలాంటి ఆర్థికసాయం అందలేదని, మంత్రిగారూ మీరు ప్రకటించిన నజరానా నిజమా లేక ఉత్తిదేనా అంటూ శుక్రవారం మనుబాకర్ ట్వీట్‌చేసారు. అంతేకాకుండా గతంలోమంత్రిచేసిన ట్వీట్‌కు సంబంధించిన స్క్రీన్‌సాట్‌లను కూడా పోస్టుచేసారు.

ఛత్తీస్‌గఢ్ స్పీకర్‌గాచరణ్‌దాస్ మహంత్



రాయ్‌పూర్, జనవరి 4: ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం మొదలయ్యాయి. స్పీకర్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చరణ్‌దాస్ మహంత్‌ను స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అంతకుముం దు కాంగ్రెస్, జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్(జె), బిఎస్‌పి ఎమ్మెల్యేలు, బిజెపికి చెందిన ఒకేఒక ఎమ్మెల్యే పున్నులాల్ మొహ్లేలతో ప్రొటెమ్ స్పీకర్ రామ్‌పుకార్ సింగ్ ప్రమాణస్వీకారం చేయించారు. మిగతా బిజెపి ఎమ్మెల్యేలు తమ పార్టీ లెజిస్లేచర్ సమావేశంలో పాల్గొన్నందున శాసనసభకు హాజరుకాలేదు. ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టిఎస్ సింగ్ డియో, హోంమంత్రి తామ్రధ్వ జ్ సాహె, ఇతర ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీ కారం అయ్యాక ఛత్తీస్‌గఢ్ ఐదవ అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకున్నారు. సిఎం బాఘేల్, వ్యవసాయ శాఖ మంత్రి రవీంద్ర చౌబే, జనతా కాంగ్రెస్, చత్తీస్‌గఢ్ (జె) ఎమ్మెల్యే ధర్మజి త్‌సింగ్ స్పీకర్ ఎన్నికకు ప్రతిపాదన ప్రవేశపెట్టగా, హోంమంత్రి తామ్రధ్వజ్ సాహు, పాఠశాల విద్యాశాఖ మంత్రి ప్రేమ్‌సాయి సింగ్ టేకమ్, జెసిసి (జె) ఎమ్మెల్యే రేణుజోగి మద్దతు పలి కారు. స్పీకర్ పదవికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపిగా ఎన్నికైన మహంత్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆ తర్వాత ఆయన ఇతర బిజెపి ఎమ్మెల్యే లతో ప్రమాణం చేయించారు. స్పీకర్‌గా ఎన్నిక య్యా క మహంత్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని పార్టీల సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

మామిడి పూత.. దాగుడు మూత!

- ఆందోళనలో మామిడి రైతులు
- దశల వారీగా పూస్తున్న పూత
- వాతావరణంలో వస్తున్న మార్పులే కారణం

కడప, జనవరి 04ప్రభాతవార్త:రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయం సాగు చేయాలంటేనే కర్షకులు హడలిపోతున్నారు. ఏడాది ఏడాదికి కరువు విలయదాండవం చేస్తోంది. వరుణ దేవుడు రాయలసీమ ప్రాంతమంటానే చినుకు రాల్చకుండా పగపట్టాడు. పృథ్వీ ఉగ్రరూపం దాల్చి పచ్చని పంట పొలాలను నిట్ట నిలువునా దహించేస్తున్నాడు. వర్షాలు కురవకపోవడంతో రాయలసీమ ప్రాంతంలోనే చెరువులు, కుంటలు ఏడారిని తలపిస్తున్నాయి. ఎటు చూసిన బీడు భూములు దర్శనమిస్తున్నాయి. కర్షకులకు మాత్రం సేద్యంపై మక్కువ చావక పుడిమి తల్లిని నమ్ముకొని వ్యవసాయాన్ని సాగిస్తున్నారు. సేద్యం జూదంగా మారి పోయింది. మొన్న ఖరీఫ్, నిన్న రబీ, నేడు మామిడి రైతులను కన్నీళ్లు, కష్టాలపాలు చేస్తోంది. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు పోతున్న వారి ఫలితం మాత్రం ఫలించలేదు. రైతన్నల కడండ్లపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. రాయలసీమ ప్రాంతంలో మామిడి తోట సాగు రమారామి ఒక లక్షా 92 వేల ఎకరాలలో సాగుచేస్తోంది. కడప, చిత్తూరు జిల్లాల్లో సుమారు లక్షా 30 వేలు ఎకరాల్లో మామిడి సాగులో ఉంది. ప్రతి ఏడాది ఈ రెండు జిల్లాల్లో సుమారు కోట్ల రూపాయల వ్యాపారం కొనసాగుతుంది. డిసెంబర్‌లో రావలసిన మామిడి పూత దోబూచులాడుతోంది. దశల వారిగా కోతకు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కడప జిల్లాలో 20 శాతం కూడా పూత పూయలేదు. 28 వేల ఎకరాలు పైబడి మామిడి తోటలు సాగులో ఉన్న పూత కాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. రైల్వేకోడూరు, సుండ్రుపల్లి, వీరపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం, చక్రాయపేట,పెనగలూరు, రామాపురం, రాజంపేట, నందలూరు, కడప ప్రాంతాల్లో ఎక్కువగా మామిడి తోటలను పెంచుతారు. రైల్వేకోడూరు సుమారు 1200 వేల ఎకరాలు, సుండ్రుపల్లి 13 వేలు, లక్కిరెడ్డిపల్లి 10 వేల ఎకరాల్లో ఎక్కువగా మామిడి తోటలను పెంచుతున్నారు. గత ఏడాది దశల వారిగా మామిడి దిగుబడి రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది అయిన మామిడి బాగా దిగుబడి వస్తుందని రైతులు ఆశపడ్డారు. జనవరి మాసం పూర్తి కావస్తున్న ఎక్కడా మామిడి తోటల్లో పూత కనిపించలేదు. రాయచోటి, రైల్వేకోడూరు, కడప ప్రాంతాల్లో కొన్ని తోటల్లో మాత్రమే అక్కడక్కడ పూత కనిపిస్తోంది. ఇప్పటికే రైతులు వేల రూపాయలు ఖర్చు చేసి మామిడి తోటల్లో దుక్కులుదున్నారు. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలం పూర్తిగా ఎండిపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి బ్యాంకుల ద్వారా నీటిని తరలించుకొని వచ్చి చెట్లను కాపాడుకుంటున్నారు. సుండ్రుపల్లి, వీరబల్లి, లక్కిరెడ్డిపల్లి, రామాపురం ప్రాంతాల్లో నీరు లేక ఐదేళ్లు పైబడిన మామిడి చెట్లు నిలువునా ఎండిపోయాయి. ఉన్న చెట్లను కాపాడడానికి రైతులు భగీరత ప్రయత్నం కొనసాగిస్తున్నారు. ఖరీఫ్, రబీలో తీవ్రంగా నష్టపోయిన రైతులు మామిడి తోటనైనా చేసిన అప్పులు తీరిపోతాయని ఇప్పటికైనా మరింత అప్పులు చేసి మామిడి తోటలను సంరక్షణ చేస్తున్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులకు కారణం, ఉష్ణోగ్రతల తేడా తేమ శాతం తక్కువగా ఉండడంతో మామిడి పూత ఆలస్యంగా వస్తుందని అధికారులు ఉచిత సలహా ఇచ్చారు. వాతావరణ మార్పుకు చేపట్టవలసిన చర్యల గురించి రైతులకు అవగాహన సదస్సులు కలి ్పంచడంలో ఉద్యానవన శాఖలో అశ్రద్ధ స్పష్టంగా కనిపిస్తోంది. మన దేశంతో పాటు ఇతర దేశాలలో రైల్వేకోడూరు, వీరబల్లి, లక్కిరెడ్డిపల్లి, రాయలసీమ ప్రాంతానికి చెందిన బెనిషా రకానికి భారీ గిరాకీ ఉంది. చిత్తూరు జిల్లాకు చెందిన మామిడి పంటల కు భారీ గిరాకీ ఉండడంతో ఈసారి మామిడి వ్యాపా రం జోరుగా ఉంటుందని వ్యాపారస్తులు కూడా ఎదురు చూస్తున్నారు.

సభలో గొడవ చేయబోమని హామీ ఇస్తే 45 మంది ఎంపిల సస్పెన్షన్ ఎత్తివేత!

◆లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్



న్యూఢిల్లీ, జనవరి 4: లోక్‌సభలో గందరగోళ పరిస్థితులు తలెత్తనీయబోమని స్పీకర్ సుమిత్ర మహా జన్‌కు సస్పెన్షన్‌కు గురైన ఎఐఎడిఎంకె, టిడిపికి చెందిన 45 మంది ఎంపిలు హామీ ఇచ్చి నట్టయితే వారి సస్పెన్షన్ ఎత్తేసే అవకాశం ఉన్నది. ఎఐఎడిఎంకె, టిడిపిలకు చెందిన 45 మంది ఎంపిల సస్పెన్షన్‌ను ఉపసంహరించాలని ఎఐఎడిఎ ంకెకు చెందిన డిప్యూటీ స్పీకర్ ఎం.తంబిదురై స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. 'సభ్యులు నిబంధనలను ఉల్లంఘిస్తే మీకు అన్ని హక్కులు ఉన్నాయి. వారిని మీరు ఇంతకుముందే శిక్షించారు. సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాల్లో పాల్గొనేలా సస్పెన్ష న్‌కు గురైన సభ్యులను అనుమతించాలని నేను విన్నవిస్తున్నాను. దయచేసి వారి సస్పెన్షన్‌ను ఉపసంహరించండి' అని ఆయన కోరారు. తంబిదురై విజ్ఞప్తికి స్పందించిన స్పీకర్ మహాజన్.. ఈ విషయమై అన్ని పార్టీల నేతలతో చర్చిస్తానని అన్నారు. 'సస్పెన్షన్లు ఎత్తివేసేందుకు నేను సిద్ధమే, కానీ సభ్యుల నుంచి హామీ కావాలి. నేనేమీ కాదనడంలేదు. మనం తప్పకుండా సమావేశం అవుదాం.' అని స్పీకర్ అన్నారు. సస్పెన్షన్ ఉపసంహరణ అంశంపై అన్ని పార్టీల నేతలు చర్చిస్తారని పార్లమె ంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ అన్నారు. టిడిపి, ఎఐఎడిఎంకెకు చెందిన సభ్యులు సభలో గందరగోళ పరిస్థితులు సృష్టించి ప్రతులను చింపేసి సభాధ్యక్ష స్థానంవైపు విసిరేయడంతో సభను వెంటవెంటనే నాలుగుసార్లు సమావేశపరిచి ఆ రెండు పార్టీలకు చెందిన 21 మంది ఎంపిలను గురువారం స్పీకర్ సుమిత్రామ హాజన్ సస్పెండ్ చేశారు. తమ తమ డిమాండ్లకు మద్దతుగా.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహో దా కోసం టిడిపి ఎంపిలు, కర్ణాటకలోని కావేరీ నదిపై ప్రతిపా దిత డ్యామ్‌ను వ్యతిరేకిస్తూ ఎఐఎడిఎంకె సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని ఆందోళన చేయడంతో స్పీకర్ మహాజన్ వారిపై సస్పెన్షన్ వేటు వేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.